# శ్రీ రామాయణ రహస్యం

(తెలుగు అనువాదం)

6



ప్రసంగికులు

పూజ్యశ్రీ రామచంద్ర డోంగరే శాస్త్రి

ఓం నమః శివాయ

ఓం

"శ్రీ సీతాసమేత శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః"

# శ్రీ రామాయణ రహస్యం

(తెలుగు అనువాదం)

ప్రసంగికులు

పూజ్యశ్రీ రామచంద్ర డోంగరే శాస్త్రి

హిందీ ముద్రణ : శ్రీ ప్రభావతి ట్రస్టు - మద్రాసు

తెలుగు అనువాదం : శ్రీ వేంకటేశ్వర ఆధ్యాత్మిక గ్రంథాలయం
ముద్రణ నవనగర్, పార్వంచ

ఈ గ్రంథము తిరుమల తిరుపతి దేవస్థానం
తిరుపతి వారి ఆర్థిక సహాయంతో ముద్రింపబడినది

ప్రకాశకులు :


శ్రీ వేంకటేశ్వర ఆధ్యాత్మిక గ్రంథాలయం
శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం
నవభారత్, యన్.ఐ.ఐ.యల్. కాంపౌండ్ పోస్టు
పాల్వంచ - 507 154
ఖమ్మం జిల్లా, ఆం.ప్ర.

ప్రథమ ముద్రణ : నవంబర్ '92

ప్రతులు : 2,000 కాపీలు

ముద్రణ :
సాగర్ ప్రింటర్స్, విజయవాడ - 520 006.

"సత్కర్మలు సదాచేయుట జీవన భద్రతకు ముఖ్యమైన సాధనం"



పూజ్య శ్రీ రామచంద్ర డొంగరే శాస్త్రీ

ఓం నమః శివాయ

# మనవి

1. పూజ్యశ్రీ డొంగరే మహారాజ్ వారి ఆశీస్సులతో శ్రీ రామాయణ రహస్యంను హిందీలో ముద్రించి శ్రీ ప్రభావతీదేవి ట్రస్టు వారు హిందీ పాఠకులకు యెనలేని సేవ చేసియున్నారు. వారి కృషి గణనీయమైనది, వారికి నా హృదయ పూర్వక నమస్కృతులు.

2. గ్రంథ ఔన్నత్యమును బట్టి ఇట్టి గ్రంథము తెలుగు పాఠకుల వినియోగార్థము కలిగిన విజ్ఞానముతో తెలుగులోనికి తర్జుమా గావించుట జరిగినది.

3. సంశయాంశ విషయ వివరణకై మూలమైన రామాయణ రహస్యం హిందీ ముద్రణను మరియు నివేదనలో నుదహరించిన ఇతర గ్రంథములను పరిశీలించ ప్రార్థన.

4. ఈ అనువాదమునందలి దోషములు సవరించుకొని ఇందలి సద్విషయములను గ్రహించవలసినదిగా పాఠకులకు విజ్ఞప్తి. గ్రంథమునకుగల సకల సుగుణములు పూజ్య శ్రీ శ్రీ శ్రీ డొంగరే మహారాజ్ వారి యొక్క అనుగ్రహమే. అట్టి పుణ్యాత్ములను దర్శించలేక పోయినను ఈ అనువాద గ్రంథమును వారి పాద పద్మములపై నుంచు ఒక పుష్పముగా సమర్పించుకొనుచున్నాను.

5. పూజ్యశ్రీ శ్రీ శ్రీ డొంగరే మహారాజ్ వారి జీవిత విశేషము మరియు చిత్ర సేకరణలో హితోధికముగా తోడ్పడిన బరోడా వాస్తవ్యులు వారి సహోదరులు గౌరవనీయులైన డా. ప్రభాకర్ డొంగరే గార్కి మరియు వారి సహచరులైన పూజ్యశ్రీ భరత్ దాస్‌జీ మహారాజ్ వార్కి నా హృదయ పూర్వక పాదాభివందనములు.

6. గ్రంథ అనువాదమును సంస్కరించి యెంతో, దోహదకారియైన శ్రీమతి పి. రత్నావతి గార్కి మరియు తగు సలహా నొసంగి ప్రోత్సహించిన ఇతర మిత్రులకు నా మనఃపూర్వక కృతజ్ఞతలు.

7. గ్రంథ ముద్రణకు ఆధ్యాత్మిక సేవా భాగంగా అనేక విధముల సహకరించిన జిజ్ఞాసులందరికి కరుణా సముద్రుడు, సర్వాంతర్యామి అయిన శ్రీ సీతా రామచంద్ర ప్రభువు వారి మరియు పరమ పూజ్యులైన శ్రీ శ్రీ శ్రీ డొంగరే మహరాజ్ వారి యొక్క దివ్యానుగ్రహం సదా ప్రాప్తించుగాక.

8. గ్రంథమును అతి స్వల్ప వ్యవధిలో అత్యంత ఉన్నతంగా రూపొందించి శ్రీ స్వామివారి ద్వితీయ వర్ధంతికి అందించిన శ్రీ సాగర్ ముద్రణాలయం యజమాని శ్రీ శిరిపురపు పాండురంగ సాగర్ గార్కి మరియు వారి సిబ్బంది అందరికి శ్రీ సీతారామచంద్ర ప్రభువు మరియు పూజ్య శ్రీ డొంగరే మహరాజ్ వారి యొక్క దివ్యాశీస్సులు సదా ప్రాప్తించుగాక.

9. ఈ గ్రంథ ముద్రణకు తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి వారు అందచేసిన ఆర్థిక సహాయమునకు వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఇట్లు

**పొట్లూరి వెంకటేశ్వరరావు.**

# నివేదన (తొలిపలుకు)

పూజ్యులు, లోకవంద్యులు అయిన శ్రీ డోంగరే మహారాజ్‌గారి భక్తిపూర్వకమైన సేవ, మహాత్మ్య పూర్ణమైనది. తన ప్రతిభా సంపన్నమైన పాండిత్యము మరియు, భక్తి ప్రవచనముల ద్వారా, సామాన్య ప్రజలలో కూడ, సదాచారము, సత్ చింతన వ్యాపింపచేసిన ఘనత వారిదే.

ఈ ఉపాదేయ గ్రంథము "శ్రీ రామాయణ రహస్యం" పూజ్యశ్రీ డోంగరే మహారాజ్‌గారి, సుప్రసిద్ధ గుజరాతీ గ్రంథము, తత్వార్థ రామాయణము ఆధారముగ ప్రచురింపబడినది. మూల గుజరాతీ గ్రంథమునకు ఇది యథాతథముగ అనువదింపబడలేదు. తత్వార్థ రామాయణమును, అహమ్మదాబాదులోని, ధర్మసేవా తత్పరులగు కుటుంబము వారు ప్రచురించిరి.

దేశ భాష అయిన హిందీలో ఈ గ్రంథము ముద్రించుటకు, శ్రీ నానాలాల్ భట్‌గారి ప్రయత్నం వలన, కార్క్ ఇండస్ట్రీస్ ఛారిటీ ట్రస్టు, మద్రాసు వారికి పూజ్యశ్రీ డోంగరే మహారాజ్‌గారు దయతో తమ సమ్మతిని ఇచ్చిరి. పూజ్యశ్రీ రవి శంకర మహారాజ్, శ్రీ ప్రభుదాస్ పట్వారి (మాజీ గవర్నరు, తమిళనాడు) మరియు శ్రీ పాంచాల్ కూడ మూల గ్రంథము నుండి, పూర్తి సహకారం పొందుటకు అనుమతించిరి.

కార్క్ ఇండస్ట్రీస్ ట్రస్టు, ఈ గ్రంథమును అందముగా ముద్రించుటకు, పూర్తి అధికారమును ప్రభావతీదేవి ట్రస్టుకు ఇచ్చినందులకు, మా ట్రస్టు ఉపాధ్యక్షులయిన స్వర్గీయ నానాలాల్ భట్‌గారికి, కార్క్ ఇండస్ట్రీస్ ట్రస్టు వారికి కూడ, మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెల్పుకొనుచున్నాము.

ఈ గ్రంథ ప్రచురణకుగాను, మాకు హిందీ భాగవత రహస్యం ప్రచురణ సమితి మద్రాసు నుండి లభించిన ఆర్థిక సహకారమునకు, వారికి మా కృతజ్ఞతలు.

ఉత్తర భారతదేశములో భాగవతము కంటే రామాయణము విశేష ప్రాచుర్యము పొందినది. హిందీ భాషకు, హిందీ అభిమానులకు సేవచేసే ఈ అమూల్య అవకాశము, మా ట్రస్టుకు రాముడు ప్రసాదించెను. అందులకు మేము శ్రీరాముని దివ్యచరణారవిందములకు, కృతజ్ఞతతో, సవినయముగ వందన సమర్పణ చేయుచున్నాము.

దాసానుదాసుడు,
**శోభాకావల్ దాస్,**
59, ప్రభావతి ట్రస్టు,
గోవిందప్ప నాయకన్ స్ట్రీట్, మద్రాసు.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | మానవ శరీరం యొక్క గొప్పతనము | 1 |
| 2. | అంతట ఈశ్వరుడే నిండి ఉన్నాడు | 4 |
| 3. | భక్తి యొక్క అనేక రూపములు | 8 |
| 4. | ధర్మం యొక్క మర్యాదను పాటించుట | 11 |
| 5. | తల్లి-దండ్రుల సేవ చేయుట మరియు భక్తి | 16 |
| 6. | శ్రీరాముని యొక్క బంధు ప్రేమ | 20 |
| 7. | శ్రీరాముని యొక్క దయ | 23 |
| 8. | శ్రీరాముని యొక్క ఇంద్రియ నిగ్రహము | 24 |
| 9. | శ్రీరాముని యొక్క సరళత్వము | 27 |
| 10. | సీతాదేవిని విడచి పెట్టుట | 30 |
| 11. | రామాయణ కథ | 33 |
| 12. | జగజ్జనని, లోకమాత సీతాదేవి | 34 |
| 13. | సీత యొక్క అమృత వాక్కు | 36 |
| 14. | సీతాదేవి యొక్క పతివ్రత ధర్మము | 37 |
| 15. | లోకమాత సీతాదేవి | 39 |
| 16. | సీతారాముల నిత్య సంయోగము | 41 |
| 17. | శ్రీ రామాయణ దర్శనము | 43 |
| 18. | శ్రీరాముడు మరియు శ్రీశ్యాముడు | 45 |
| 19. | రామ లీల మరియు కృష్ణ లీల | 48 |
| 20. | రామాయణ సత్సంగము | 53 |
| 21. | ఆదికవి వాల్మీకి | 59 |

**22.** మోక్షమునకు 7 మార్గములు 62
**23.** పరమాత్మ ఆనంద స్వరూపమై యున్నాడు 72
24. జయ విజయుల యొక్క శాపము 77
25. నీవంటి పుత్రుడే కావలెను 80
26. భగవంతునికి నారద శాపము 81
27. రామావతారము యొక్క ముఖ్య కారణము 87
28. బాల కాండ : సూర్యవంశము 89
29. ప్రభువు జన్మించుట 91
30. రాముని యొక్క బాల్య లీలలు 96
31. విద్యాధ్యయనము 101
32. రాముని ఇవ్వమని కోరుట 103
33. రాముని యొక్క వైరాగ్యము 107
34. వశిష్ఠుని యొక్క ఉపదేశము 111
35. సద్గురువు యొక్క మహిమ 115
36. రామలక్ష్మణుల కాపలా 120
37. సీత యొక్క స్వయంవరము 123
38. శ్రీరాముని వివాహము 130
39. రాజ్యాభిషేకమునకు ఏర్పాట్లు 133
40. అయోధ్యలో విఘ్నేశ్వరి 136
41. రెండు వరముల నిచ్చుట 140
42. అరణ్యమునకు వెళ్ళుట 145
43. దశరథ మహారాజు ప్రాణత్యాగము 152
44. రఘుపతి సేవయే మనకు శ్రేయోదాయకము 155

45. చిత్రకూటపు త్రోవలో 159
46. జీవుడు ఈశ్వరునితో కలియుట 162
47. అరణ్య కాండము - అత్రి మరియు అనసూయ 166
48. ఋషుల యొక్క సత్సంగము 173
49. పంచవటి నివాసము 174
50. రామచంద్రుని యొక్క ఉపదేశము 177
51. రావణుని యొక్క మోసము 179
52. రాముని యొక్క లీల 184
53. సీత యొక్క వియోగము 186
54. ప్రేమమూర్తి శబరి 191
55. భక్తికి 9 సాధనములు . 200
56. కిష్కింధ కాండ - జీవునకు మరియు ప్రభువునకు స్నేహము 204
57. సీతాదేవిని వెదకుట 210
58. సుందర కాండ - హనుమంతుడు సముద్రమును దాటుట 213
59. ఉత్తమమైన భక్తిని చూపించుట 216
60. లంకాదహనం 218
61. లంకా కాండము - రాఘవం శరణం గతః 222
62. లంకలోని యుద్ధం 225
63. వా రాక్షసులందరికి ముక్తి లభించును 227
64. ఉత్తర కాండము - రామ రాజ్యము 229
65. మీరు ఎవరై ఉన్నారు 232

ఓం నమః శివాయ

ఓం నమః శివాయ

# శ్రీ రామాయణ రహస్యం

(తెలుగు అనువాదం)

ఓం

శ్రీ గణేశాయ నమః

శ్రీ సరస్వత్యై నమః

శ్రీ గురుభ్యో నమః

ఓం

నమో వాసుదేవాయ

శ్రీ కృష్ణ శరణం మమ

పరమాత్మ

శ్రీరాముని దర్శించుట వలననే

మానవ జీవితం సఫలమగును

*** *** ***

## ఓం నమః శివాయ

పరమాత్మ శ్రీరాముని దర్శించుట వలననే మానవ జీవితము సఫల మగును. శ్రీరాముడు సద్గుణ సంపన్నుడు. శ్రీరాముని సేవించువారు, ఆయన సద్గుణములను జీవితంలో పాటించువారు, ఆ ప్రభువునకై సదా చార పరాయణులై జీవించువారు, ఆ స్వామి దర్శనభాగ్యం పొందగలరు. శ్రీరాముని సేవించకుండ దర్శనం పొందుట అసంభవము. పరమా త్ముని దర్శించుట, ఆయనను పొందుట, మానవుని యొక్క అత్యంత ఉన్నతమైన కోర్కె.

మానవునికి తన జీవిత లక్ష్యమేమిటో పూర్తిగా తెలియుట లేదు. అతనికి ఈ జీవితంలో నా కర్తవ్యమేమిటి? నేనేమి చేయుచున్నాను, నేనేమి చేయాలి, నా జీవిత లక్ష్యమేమిటి? నేనెటు పయనించుచు న్నాను. మొదలగు సంగతులు కూడ తెలియుటలేదు.

### 1. మానవ శరీరం యొక్క గొప్పతనము:-

ఆహార పానీయములు సేవించుట, ఆటపాటలు, వంశాభివృద్ధి ఇవియే మానవ జీవితం యొక్క లక్ష్యములా? ఇవి యన్నియు పశుపక్ష్యాదులు కూడ చేయుచున్నవి. ఆహార వ్యవహారముల జ్ఞానము పశుపక్ష్యాదులకు కూడ కలదు. పశువులు కూడ శారీరక సుఖములు పొందును. మాన వుడు కేవలము భోగలాలసుడయినచో పశువునకు, మనుష్యునకు తేడా ఏమి ఉన్నది? మానవునకు ఒక నిర్దిష్టమైన లక్ష్యమున్నది. అది ఆత్మను పరమాత్మలో ఐక్యము చేయుటయే.

మనుష్యుడు తన జీవిత లక్ష్యమును నిర్ణయించుకొనవలయును. ఒక నిర్ణీతమైన లక్ష్యం లేని జీవితం, నావికుడు లేకుండ నడుచు నావ వంటిది. మానవుడు ఒక లక్ష్యమును నిర్ణయించుకొని, ఆ లక్ష్య సాధనకు నిరంతరము కృషి చేయువలయును. మానవశరీరము ఐహిక సుఖములనుభవించుటకు కాదు. నిరంతరము భజన సలుపుచు, పరమా త్ముని దర్శించుటకు లభించినది. ఈ మానవ దేహము శ్రీరాముని

దర్శనం పొందుటకు ఒక ఉపకరణం మాత్రమే. పరమాత్ముని సందర్శించుట కొఱకు సాధన చేయనివాడు పశుప్రాయులు. అట్టివారు మనుష్యులనబడరు.

కోతిలో గల సద్గుణములు, విగ్రహము, మానవునిలో కాగడా పెట్టి వెదకినను కానరావు. కోతికి ఎంత ఆకలిగా యున్నప్పటికీ, అది రామాఫలముకాని, సీతాఫలము కాని తినదు. ఎందుచేతననగా, ఆ ఫలములలో, వానియొక్క ఆరాధ్యదేవుని నామము కలసియున్నది. కాని మనిషి, ఉచితముగ లభించినచో భోజనము చేయుటకు కూడ సంకోచించడు. ఆత్మనిగ్రహములేని వ్యక్తులు ప్రభుభక్తికి అనర్హులు. అట్టివారి జీవితం వ్యర్థం.

జీవుడు అనేక జన్మలనుండి సంసార సుఖమును పొందుచు వచ్చుచున్నాడు. అదే సుఖమును పశుపక్ష్యాదులు కూడ పొందుచున్నవి. మానవునికి తీపి వలన కల్గు సుఖమే పందికి మలము తినుటలో కల్గును. పశుపక్ష్యాదులు కూడ సంతానము పొందుచు సంసార సంబంధమైన పనులన్ని చేయుచు సౌఖ్యములనుభవించును.

మానవునిలో మాత్రం ఒక విశిష్టత కలదు. అతను అభిలషించిన, ఆలోచనను సద్వినియోగ పరచుకొని భక్తిని పొందవచ్చును. భక్తిలో గల సుఖం కుక్క మరియు పిల్లులకు లభించదు. పశువులకు వానియొక్క స్వరూప జ్ఞానం లేనప్పుడు అవి భగవంతుని ఎట్లు తెలిసికొనగలవు? మానవుడే భగవంతుని తెలిసికొనగలడు. అతడు మాత్రమే ఇది పాపమనియు, ఇది పుణ్యమనియు విచక్షణతో గ్రహించగల్గును. పశువు జన్మ పాప ఫలమును అనుభవించుటకు లభించును. పిల్లి అనేక ఎలుకలను చంపును అయినను దానికి పాపము అంటదు. కాని అదే మానవుడు, ఏ జీవికైన హింస కల్గించినచో అతడు పాపియగును. పశువులకు చాల తక్కువ జ్ఞానముండును. అవి 3 సం. తరువాత తమకు జన్మనిచ్చిన తల్లిని కూడ మరచిపోవుచున్నవి.

పాప పుణ్యములు మానవ శరీరము వలననే జరుగును. భగవంతుడొ

తగిన విచక్షణా జ్ఞానము గల మానవుడు పాపమును విడచి, ఎల్లప్పుడు భక్తిని పొందవచ్చును. భవిష్యత్తును గురించిన ఆలోచన కూడ ఒక్క మానవుడు మాత్రమే చేయుగలడు.

మానవునికి ఈ శరీరం పరమాత్మ అత్యంత కరుణతో అనుగ్రహించెను. ఇంద్రియములను తన స్వాధీనములో నుంచుకొనని మానవుల జీవితం అత్యంత దుఃఖ భాజనమగును. క్షణభంగురమైన యీ మానవజీవితంలోనే శాశ్వతమైన పరమాత్మను పొందవచ్చును. "అనేక రకములయిన శరీరములను నేను సృష్టించినాను. కాని వాటన్నిటిలో, మానవ శరీరమన్న నాకు అత్యంత ప్రీతికరమని" భగవంతుడు చెప్పుచున్నారు. మానవుడు అన్ని ఫలములకు మూలము. అంతేకాదు సకల పురుషార్థములకు సాధనము కూడ. కోటి ఉపాయముల వల్లనైన పొందలేని ఈ ఉత్తమమైన ఓడ వంటి శరీరమునకు, గురువు నావికుని వంటివాడు. భగవంతుని దయకు పాత్రుడైనప్పటికి, అనుకూల వాతావరణములో నడుచు గురువు మార్గదర్శి అయినప్పటికి, మనిషి ఈ అమూల్యమైన జీవన నౌకను పొంది కూడ, భవసాగరమును దాటలేకున్నాడు. భగవంతుడు మానవదేహమును ఇచ్చి జీవునిపై కరుణ చూపెను. ఇప్పుడు జీవుడు తనపై తాను కరుణించుకొనవలయును.

మనుష్యుడు తనకు తాను మిత్రుడు కావచ్చును లేక శత్రువు కావచ్చును. శ్రీరాముని దర్శించుట కొరకు ఎవరైతే సాధన చేయురో వారికి చివరి దశలో చాల పశ్చాత్తాపము కల్గును. వారికి రాముని దర్శనం వల్లనే శాంతి లభించును. శ్రీరాముడు లేకుండ విశ్రాంతి లభించదు.

పరమాత్మ దర్శనం మానవునికి మాత్రమే లభించును. దేవతలకు లభించదు. స్వర్గంలో పుణ్యం క్షీణించును. స్వర్గంలోనికి వెళ్ళిన దేవతలు పుణ్యఫలమును మాత్రమే అనుభవింతురు. కాని తపస్సు చేయరు. మానవుడొక్కడే భక్తి పూర్వక జీవితమును గడిపి భగవంతుని పొందగలడు. స్వర్గంలో వేరే పుణ్యం లభించదు. భక్తి మనుష్య శరీరం ద్వారానే

చేయువగును. స్వర్గం భోగభూమి అక్కడ భక్తి చేయలేము.

## 2. అంతట ఈశ్వరుడే నిండియున్నాడు :-

భూమండలంలో భక్తి సాధన చేయుటకు భారతదేశము అత్యంత శ్రేష్ఠమైనది. భారతదేశము భక్తితో నిండిన భూమి. భారతదేశములో అవతరించినన్ని అవతారములు మరి ఏ దేశములోను జరుగలేదు. దేవతలు కూడ భగవంతుడు దయతో మాకు భారతదేశములో జన్మ ననుగ్రహించవలయునని కోరుకొందురు. దేవతలు పుణ్యం క్షీణించిన మానవునిగాను, మానవుడు పుణ్యం నశించిన పశువుగాను జన్మింతురు. అందుచేత దేవతలు కూడ భారతదేశములో జన్మ లభించవలయునని, దీనిద్వారా మేము భగవంతుని స్మరణ, భక్తి చేయగలిగి దివ్యానందము పొందవలెనని వాంఛింతురు.

ఈ మానవ దేహం విషయభోగములననుభవించుటకు లభించలేదు. విషయసుఖం ఒక్క క్షణం కొరకు స్వర్గం వలె నుండి చివరకు దుఃఖము నిచ్చును. విషయ భోగములకు దాసులయిన మనుష్యులు అమృతమును కోల్పోయి విషమును తీసికొనుచున్నారు. మానవదేహం పరమాత్మ యొక్క దర్శనం కొరకు మాత్రమే.

పరమాత్మ దర్శనం వల్ల గొప్ప శాంతి లభించును.

మీరు మందిరంలో భగవంతుని దర్శనం చేసికొనుటకు వెళ్ళుట మంచిది కాని దేవాలయములో భగవానుని దర్శించినంత మాత్రముననే భగవంతుని పూజ అయిపోయినదని భావించరాదు. "కుమారా! నీవు రోజుకు 3 సార్లు నా దర్శనము చేసికొనుటకు వచ్చుచున్నావు, కాని నేను 24 గం. నీ యొక్క దర్శనం చేసికొనుచున్నాను." ఈ సంగతి మీకు తెలియుదని భగవంతుడు చెప్పుచున్నాడు.

మందిరంలో భగవంతుని దర్శనం చేసికొనుట వలన సాధారణ శాంతి లభించును. కొంతమందికి దర్శనం చేసికొనునప్పుడు కోపము కూడ వచ్చును. శాస్త్రములలో భగవంతుని సమక్షంలో కోపగించకూడదని

వ్రాయబడియున్నది. మందిరంలో దగ్గరగా మాట్లాడుట వలన భగవం తునికి బాధ కల్గును. సాధారణ దర్శనం చేసికొనువారికి మందిరంలో భగవంతుని యొక్క మూర్తి మాత్రమే కన్పించును. కాని ప్రత్యక్ష పర మాత్మ కన్పించదు.

మందిరంలో భక్తిభావనతో భగవంతుని దర్శనం చేయుండి. భగవం తుని దర్శించునప్పుడు, నేను ప్రత్యక్ష పరమాత్మను దర్శించుచున్నాను. మన యొక్క యజమానికి ప్రేమతో నమస్కరించుచున్నాను. నేను భగవంతునిచే సృష్టించబడినాను. ఆయనకు నాపై దయగల్గినది, అను తాదాత్మ్య భావం ఉండవలయును. మనం అన్ని వదలి భగవంతుని కథ వినుచున్నాము. భగవంతునికి నాపై చెప్పలేనంత కరుణ కలదు. ఈ భావనతో ఆయన సహాయమును గుర్తించుకొనుచు దర్శించ వలయును. దర్శనం చేసికొనునప్పుడు, పూర్తి ఏకాగ్రతతో పరిలనయనములతో, దర్శనం చేయుటవలన, సంపూర్ణమైన హృదయానందము కల్గును.

మందిరంలో ఏ భావనతో భగవంతుని దర్శించుచున్నామో, అదే విధంగా సర్వత్ర, ప్రతి మానవునిలోను, ఆ పరమాత్మయే నిండియు న్నాడను, విశ్వజనీనమైన, యీ పరమాత్మభావం మన హృదయంలో దృఢంగా నాటుకొని ఉండవలెను.

మానవ శరీరంలో భగవంతుడు ప్రకాశించకున్న మనుష్యుడు మాట్లా డజాలడు. మీరు శాంతముగ కథ వినుచున్నారు. మీ లోపల ప్రకాశించు చున్న భగవంతుడు మీరు వినుటకు శక్తినిచ్చుచున్నాడు. మందిరంలో నున్న పరమాత్మయే ఈ జగత్తులోని ప్రతిప్రాణిలోను చైతన్యరూపుడై నివసించుచున్నాడు.

మందిరంలో భగవంతుని దర్శించిన పిమ్మట ఏ మనుష్యుని శరీర భావంతో చూడవద్దు. వారిలో చైతన్యరూపుడై ఉండు భగవంతుని చూడుము. అతడు యువకుడా లేక వృద్ధుడా నల్లనివాడా లేక ఎర్ర నివాడా, స్త్రీయా లేక పురుషుడా అను భావముతో చూసిన మీ దృష్టిలో వికారం కలుగవచ్చును. అందరి శరీరంలో భగవంతుడు విరాజి

ల్లుచున్నాడని ఎల్లప్పుడు తెలిసికొనుచుండవలయును.

బయట ఈశ్వరుడు కన్పించని వారికి దైవమందిరములో నున్న మూర్తిలో కూడ ఆ జగన్నాథుడు కన్పించడు. మన పరిసరములలో మాట్లాడుతూ, తిరుగుతూ ఉన్న వ్యక్తులలో భగవద్భావము పొందలేని వారు దేవాలయమందలి మూర్తిలో కూడ ఎప్పటికీ భగవంతుని కాంతి పొందజాలరు.

శ్రీరాముడు పువ్వులలో నివసించును. రాళ్ళు-పువ్వులు కూడ జడములే. కాని పువ్వుల మీద పాదము మోపుటకు సంకోచము ఎందుకు కల్గును? నిత్యం మనము పూజ సేయు భగవంతుడే, ఆ పూవులలో సుగంధ రూపంలో విరాజిల్లుచున్నాడను భావన, అందరు కలిగియుండవలయును.

సనాతన ధర్మం జడ పదార్థములో కూడ ఈశ్వరుడు నివసించుచున్నాడని చెప్పుచున్నది. భగవంతుడు సర్వాంతర్యామి కాని మీరు భగవంతుని దర్శనం చేసికొనలేకున్నారు. వైష్ణవులు భూమిపై పాదము మోపక మునుపే పృథ్వీమాతకు నమస్కరింతురు. భగవంతుడు భూదేవి యొక్క భర్త. జరుగుచున్నటువంటి ఈ సృష్టి మొత్తం ఈశ్వరుని స్వరూపమై యున్నది.

గుజరాత్‌లో "ద్వారకానాథ్" విలసిల్లుచున్నట్లే దక్షిణమున బాలాజీ విరాజిల్లుచున్నాడు. ద్వారకానాథుడు, బాలాజీ ఇద్దరు నాల్గుచేతులు కల్గిన రూపములో నున్నారు. దక్షిణదేశ ప్రజలు సాధారణముగ సం.నకు ఒక సారి బాలాజీ దర్శనమునకు తప్పక వెళ్ళుదురు. బాలాజీ యొక్క పేరు తిరుపతి బాలాజీ". త్రిరూప పతి అను సంస్కృతపదమునకు పర్యాయ పదమే తిరుపతి.

చైతన్య రూపియైన పరమాత్మ అంతట నిండియున్నాడు. అన్నిటి లోను నివసించును. నీటిలోను భగవంతుడు గలడు. నీటికి ఏ రుచిగలదో అది భగవంతుని స్వరూపము. దాహముతో బాధపడు వ్యక్తికి నీటికి

బదులు వెయ్యిరూపాయలివ్వమాయెనను అతడు పట్టనే కోరును.

జడ వస్తువులోను భగవంతుడు కలడు. ఒకే స్థలంలో భగవంతుని దర్శించువారు సాధారణ వైష్ణవులు. కాని జడములోను, చైతన్యము లోను సర్వత్ర భగవంతుని దర్శించువారు ఉత్తమ వైష్ణవులు. అన్నిటిలోను భగవంతుని దర్శించుట అలవాటు చేసికొనిన మనస్సు పవిత్రముగ నుండును. ఈ రోజులలో మనస్సును పవిత్రముగ నుంచుట చాల కష్టము. విద్యాధికులకు పామరులకు కూడ మనస్సు చెడిపోయినది. మీ మనస్సును పవిత్రముగ నుంచుకొనవలెనన్న అన్నిటిని భగవంతుని దృష్టితో చూచుట అలవాటు చేసికొనవలయును. ప్రతి శరీరంలోను నివసించు చున్న భగవంతుని నేను వాంఛించుచున్నాను.

భగవత్ దృష్టితో జగత్తును చూడుము. మహాత్మా తులసీదాసుకు జగత్తులో "సీతా రాములు" తప్ప మరియేమీ గోచరించెడిది కాదు. అందువలన ఆయనకు జగత్తులోని అన్ని ప్రాణులలోను "సీతా రాముల యొక్క భావం దృఢమయ్యెను. ప్రతి మనిషిలోను పరమాత్మను దర్శించుట అసాధారణ దర్శనం." అటువంటి అసాధారణ దర్శనం వలననే మనసులో శాంతి స్థిరముగ నిల్చును.

ఈ విధముగ భగవంతుని దర్శించుట అలవాటు చేసికొన్నప్పుడు తప్పక సర్వత్ర మీరు ఈశ్వరుని చూడగల్గు రోజు వచ్చును.

మందిరములో భగవంతుని దర్శించువారికి భగవంతుని వియోగము కూడ కల్గును. ఎందుచేతననగ మందిరములో ఉండు భగవంతుడు వియోగము కూడ పొందును. కాని తమ ఆత్మ స్వరూపంలో పర మాత్మను దర్శించువారికి, భగవంతునితో వియోగం కలుగదు, ప్రభువు యొక్క వియోగమే గొప్ప జబ్బు. ఈ రోగమునకు ఔషధం ప్రతి ఒక్కరిలోను భగవంతుని దర్శించుట అలవాటు చేసికొనుటయే. ప్రతి ఒక్కరిలో ప్రభుదర్శనం చేయుచు జ్ఞాని తనలో గల భగవంతుని దర్శించ గల్గును. అందుచేత అతనికి భగవంతునితో వియోగం కలుగదు. అట్టి వారికి ఆనంద స్థితి కల్గును.

పెద్ద పెద్ద సాధువుల వద్ద ఏమీ ఉండదు. దీని మూలమున వారి శాంతికి భంగము కలుగదు. వారు ఎల్లప్పుడు ఆనందముతో నిండి యుందురు. దీనికి కారణం వారు, పరమాత్మ తమ హృదయములో నున్నట్లు తెలిసికొనుటయే! మనుష్యుని వద్ద లక్ష లేక రెండు లక్షల రూపాయలున్నట్లయిన శాంతి లభించినట్లయితే భగవంతుడు లక్ష్మీపతి, అదున సాన్నిధ్యం లభించిన ఎంతో శ్రేష్ఠమయిన శాంతి లభించును. పర మాత్మను తనలో దర్శించగల్గినవారికి సంసారమనే ఈ భవసాగరమును దాటుట సులభము.

పాత్రలో గల నీటిని పారబోయవచ్చును కాని ఆ నీటిలో కల ఆకాశ మును మీరు తీయలేరు. ఆత్మస్వరూపములో పరమాత్మను దర్శించుట అపరోక్ష దర్శనమనబడును. అందువలననే ఒక గోపిక తన సఖితో నేనే శ్రీకృష్ణుడనని చెప్పుకొనెను. ఆ పరోక్షదర్శనం వలన తీరని ఆనందము కల్గును. దీనివలన జీవుడు కృతార్థుడగును. దేవాలయములో భగవంతుని దర్శించిన తరువాత మీరు వ్యక్తులలో కూడ భగవంతుని దర్శించండి. ఈ సమభావం మనసులో ఉంచుకొని వివేకముతో పనులు చేసినచో, ఏదో ఒక రోజున మీకు మీ లోపలనే పరమాత్మ యొక్క దర్శనం కలుగును.

## 3. భక్తి యొక్క అనేక రూపములు :-

గుజరాతులో ఒకరి నొకరు పరస్పరము కలిసినప్పుడు "కృష్ణ-కృష్ణ" అని సంబోధించుకొందురు. ఉత్తర భారతదేశంలో ఏ యిద్దరైన కలి సినప్పుడు, "రామ రామ" అని చెప్పు ఆచారము కలదు. రెండుసార్లు "రామ రామ" అని చెప్పుటలో గల ఉద్దేశ్యము నాలోను, మీలోను కూడ ఒకే రాముడు నివసించుచున్నాడని తెలుపుటయే. ఈ భావం తలంచిన మనసుకు తీరని శాంతి లభించును. జీవుని సందర్శించినంత మాత్రముననే భగవంతుడు జ్ఞప్తికి వచ్చు వారే నిజమైన వైష్ణవులు. ప్రతి వ్యక్తిలోను రాముడు నివసించుచున్నాడని గుర్తుంచుకొని, దర్శనం చేసికొన్నచో, మీ యొక్క ప్రతిపని భక్తిమయమగును.

ఇంటిలో పనివాడు ఏదైన తప్పు చేసిన మనము అతనిని శిక్షింతుము కాని అదే తప్పు మన పిల్లవాడు చేసిన సర్దుకొందుము. పని పిల్లవాని లోను, మన పిల్లవానిలోను కూడ ఆ పరమాత్మయే విరాజిల్లుచున్నట్లు గుర్తించుకొనవలయును. ధ్వనిలాగే ప్రతిధ్వని కూడ, అట్లు ప్రతికూల ముగ ఇతరులతో ప్రవర్తించుచున్న మీరు చేయు పని పవిత్రమగును, అట్టి భక్తిలో ఆనందము కలుగును. శ్రీరాముని సేవించుటలో, భగవంతునికి, గంధము, పుష్పములు సమర్పించుటతో భక్తి సంపూర్ణము కాదు. భక్తి సలుపుటలో అది ఒక క్రియ మాత్రమే. అందరి యందు భక్తిభావము జనించినపుడే నిజమైన భక్తి కల్గును. మనుష్యులు పూజలు చేయుదురు కాని పనులు భక్తి శ్రద్ధలతో పవిత్రముగ చేయరు. పనులకు పూజకు ఎక్కువ వ్యత్యాసము లేదు.

ఫలానా సమయంలో పని అని, ఫలానా సమయంలో పూజ అని చేయక అన్ని స్థలములలో ఎల్లప్పుడు భక్తి కలిగియుండవలెను.

లౌకిక సంబంధమైన అన్ని పనులు పూర్తి అయిన తరువాత లభించు సమయంలో చేయు పూజను "మర్యాద భక్తి" అందురు. కాని వాస్తవ ముగ పని, భక్తి వేరు కాదు. భక్తులు బజారులో కూరలు తెచ్చుటకు వెళ్ళుదురు. ఇది కూడ భక్తియే అగును. ప్రతి పనిలోను ఈశ్వరునితో అనుసంధానము కలిగి యుండవలెను. దీనిని "పుష్టి భక్తి" అందురు.

భగవానుని స్మరణ చేయుచు ఇంటిపనులు చేయుట కూడ భక్తి అగును. ఈ నివాసము భగవంతునిది. ఈ యింటిలో చెత్త చెదారమున్న భగవంతుడు కోపగించును. మనం భుజించుటకు ముందు శ్రీమన్నారాయణుడు భుజించునను భావంతో భోజనము తయారు చేసిన భోజనము కూడ భక్తి అగును. చాలమంది అమ్మలు మా కుటుంబము పెద్దది, రోజంతా వంటయింటిలోనే గడచిపోవుచున్నది. అందువలన మేము భగవంతుని సేవ మరియు పూజ చేయలేకున్నామని చెప్పెదరు. కాని అందరిలోను భగవంతుని దర్శించుచు, అందరికి సేవ చేయుట కూడ భక్తి అగును. భగవంతుని సేవించుట కొరకు 'పని'

విచారపడవలసిన అవసరము లేదు. భగవంతుని గురించి ఏ పని చేసినప్పుడైతే అది భక్తి అగును. పని గొప్పదికాదు కాని ఆ పని వెనుకనున్న భక్తిభావము గొప్పది. ఆలయములో కూర్చొని మాలజపం చేస్తూ, వ్యర్థచింతన చేసేకన్నా దానికి బదులుగ ఆ దేవుని ప్రాంగణమంతయు కసువూడ్చి పరిశుభ్రము చేయుట ఎన్నోరెట్లు శ్రేష్ఠమైన పని.

పనిచేయువలెనన్న ఆ పనిలో వివేకము, ఏకాగ్రత అవసరము, శరీరము బడలికగా నున్న మనస్సు కూడ అలసిపోవును. అప్పుడది వేరే పని కొఱకు వెదకును. భక్తి సలుపుటకు మనం చేయు పనిని విడువ వలసిన అవసరము లేదు కాని మీరు చేయు ప్రతి పనిని భక్తిమయం కావించుకొనవలయును.

పెద్దపెద్ద మహర్షులు కూడ ప్రథమమున కర్తవ్యపాలన చేయుచుండిరి. వారు పని చేయుచునే భగవంతుని దర్శించిరి. నామదేవుడు దర్జీ పని చేయుచుండెను. గోరా కుమ్మరి. అతడు మట్టిపాత్రలు చేసెడివాడు. కబీరు సాలె. అతడు నేత పనిచేసెడివాడు. సేనా నావికుడు క్షౌర వృత్తి చేసెడివాడు.

కొనువారిలో కూడ భగవంతుని అనుభూతి పొందవలయును. పూర్వ కాలమున గొప్ప జ్ఞానం కల బ్రాహ్మణులు కూడ వైశ్యులయింటికి 'సత్సంగ' నిమిత్తమై వెళ్ళెడివారు. "జాజలి" ఋషికథలో ఒక రోజు అతనితో ఆకాశవాణి సత్సంగము కొఱకు జనకపురిలోని "తులాధార" అను వైశ్యుని దగ్గఱకు వెళ్లమని చెప్పెను. ఆ సమయంలో 'తులాధార' దుకాణములో కూర్చొనియుండెను.

అతడు 'జాజలి' ఋషిని మీరు "ఆకాశవాణి" విని వచ్చారా? అని అడిగెను. 'జాజలి' ఋషికి ఆశ్చర్యము కలిగి, 'తులాధార'ని మీ గురు వెవరని అడిగెను. అప్పుడు తులాధార "నా వృత్తియే నాకు గురువని చెప్పెను. త్రాసు యొక్క కర్ర సరిగా ఉంచెదను. ఎక్కువ కొలత తీసి కొనను. దుకాణంలో తీసికొనుటకు ఎవరు వచ్చిన వారిని భగవంతుని అంశముగ భావించి వ్యవహరింతును. ఎక్కువ లాభము వేసికొనను.

వా తల్లి దండ్రులను పరమాత్మ స్వరూపులుగ భావించి వారి యొక్క సేవ చేయుచున్నానని" చెప్పెను.

పనిచేయునప్పుడు ఈశ్వరుని మరువకున్న మీ పని కూడ భక్తియగును. కొంతమంది దుకాణములో 'ద్వారకానాథుని' పటము పెట్టెదరు. అది చాల మంచిదే. కాని పరమేశ్వరుడు మనం చేయు క్రియాకలాపము లన్నియు చూచునని తెలిసికొని పనిచేయుట చాల ముఖ్యము. జీవితంలో ధర్మం ముఖ్యం. మిగిలినవన్నీ అనవసరం.

శ్రీరాముడు మానవ సమాజమునకు ధర్మశిక్షణ యిచ్చుటకై ఈ జగత్తులో జన్మించెను. రాముని యొక్క పుట్టుక రాక్షసుల యొక్క సంహారము కొరకు జరుగలేదు. శ్రీరాముడు పరమాత్మ. ఆయన సంకల్ప మాత్రమున పూర్తి ప్రపంచమును తృటికాలములో భస్మీపటలము చేయగలడు. కాని శ్రీరాముడు మనుష్యునిగా ఉండి, మానవులలో అంతర్లీనంగా ఉన్న మోహమనే రావణుని నశింపజేసి, వారికి ధర్మశిక్షణ గరపుటకు ఉద్భవించెను.

## 4. ధర్మం యొక్క మర్యాదను పాటించుట :-

జీవితంలో ఆదర్శవంతమైన ధర్మాచరణ జనులకు తెలియజెప్పుటకు రాముడు జన్మించెను. రాముడు ధర్మమూర్తి. శ్రీరాముడు ఈశ్వరుడైనప్పటికి, సమాజమునకు ధర్మశిక్షణ యిచ్చుటకు, ప్రభువు అన్ని మర్యాదలను పాటించెను.

ధర్మము యొక్క మర్యాదను పాటించు వారి మనస్సు పవిత్రమగును. అంతేకాదు వారిలో భక్తికూడ ఉదయించును. ఈ రోజులలో ఆలయములకు చాలమంది వెళ్ళుచున్నారు. పుస్తకముల ద్వారా జ్ఞానప్రచారం పెరిగినది. పూర్వకాలమున అట్లులేదు. క్రమబద్ధముగ సంధ్యావందనము చేయుట, గాయత్రీ మంత్రమును పఠించుట, బ్రహ్మచర్యమును పాటించుట, సద్గురువునకు సేవచేయుట, మొదలగు పద్ధతులు ఉండెడివి. ఇట్లు చేసిన వారికి జ్ఞానం లభించెడిది.

ఈ రోజులలో జపము, గురుసేవ మొదలగునవి అవసరం లేకున్నవి. విశ్రాంతిగ కుర్చీలో కూర్చొని, పుస్తకములు చదివి, 'జ్ఞాని' అగుచున్నారు. మరియు జ్ఞానసంబంధమైన ప్రసంగములు చేయుచున్నారు. అయినప్పటికి నిజమైన శాంతి పొందలేకున్నారు. దానికి కారణం ఒక్కటే! నేటి మానవుడు స్వధర్మమును ఆచరించుట లేదు. ధర్మము యొక్క మర్యాదను పాటించుటలేదు.

భోజనము చేయకుండ దానిని గురించి మాట్లాడినంత మాత్రమున ఎలా కడుపు నిండదో అలాగే జ్ఞానికి ఆచరణ లేకుండ మాట్లాడినంత మాత్రమున శాంతి లభించదు. జ్ఞానమును జీవితంలో ఆచరించవలయును. ధర్మమును పాటించవలయును. స్త్రీ, స్త్రీ యొక్క మర్యాదను, పురుషుడు పురుషుని యొక్క మర్యాదను పాటించవలయును. అప్పుడు మాత్రమే ఎల్లరకు శాంతి లభించును.

ధర్మమునకు భక్తితో ఎటువంటి విరోధము లేదు. మీరు స్వధర్మమును సరిగా పాటించినప్పుడే భక్తియొక్క విలువ తెలియును.

మనుష్యుడు ఎక్కువ కులం లేక గోత్రంలో జన్మించినప్పటికి, వారి జ్ఞానం, ధనం, మరియు మనస్సు వృద్ధిచెందినప్పటికి కూడ మర్యాదను విడువరాదు. మనుష్యుడు, తాను విద్యాధికుడనని, జ్ఞానినని తలంచినప్పుడు, ఆ గర్వంలో భగవంతుడు లభించడు. జ్ఞాని ధర్మం యొక్క మర్యాదను పాటించుట చాల ముఖ్యం. ఆవశ్యకం కూడ.

కొంతమంది ఆత్మకు 'పాప-పుణ్యములు' అంటవని, ఆత్మ శుద్ధ చైతన్య బ్రహ్మ స్వరూపమని భావింతురు, సిద్ధాంతము అయితే నిజమే కాని దేహ భావముండునంత వరకు ధర్మమును పాటించుట అవసరం. భగవంతుని ధ్యానములో దేహభావము మరచువారికి, ధర్మమర్యాదను పాటించకున్నను తప్పులేదు. ప్రాణం, ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, భేదభావము, కోర్కెలు, తన అధీనములో నుంచుకొన్న పురుషునికి, దేహబంధముల నుండి విముక్తి కలిగి బ్రహ్మ సంబంధము సిద్ధించును. స్త్రీ-పురుషులకు దేహభావమున్నంతవరకు స్వధర్మమును పాటించుట

చాల అవసరం. ధర్మాచరణము చాల ముఖ్యం. దేహభావమున్నంత వరకు ధర్మమును విడువరాదు. చాల తప్పు.

ఆత్మధర్మము పరమాత్మతో ఐక్యమగుటయే. భగవంతుని సాక్షాత్కారము కలిగిన మహాత్ములు ధర్మము పాటించవలసిన పనిలేదు. కాని వారు లోకమునకు ఆదర్శముగ నుండుటకు ధర్మమును పాటింతురు.

ధర్మము యొక్క మర్యాదను కొంచెం కూడ అటంక పరచని వారే గొప్పవారు. చదువుకున్న వారిలో కొందరు, సూర్యోదయము తరువాత కూడ పడకపై నిద్రింతురు. సూర్యనారాయణుడు ఇంటిలోనికి వచ్చిన తరువాత స్నానం చేయుకున్నవారికి పాపం కలుగవచ్చును. రామాయణంలో రాముడు ప్రతిదినము, సూర్యోదయమునకు పూర్వమే స్నానంచేసి, సూర్యునకు నమస్కారము చేసినట్లు వ్రాయబడినది.

మీరు వెలిగించు దీపమునకు బిల్లు కంపెనీ పంపించును. ఇప్పటివరకు సూర్యభగవానుడు ఎప్పుడైన బిల్లు పంపినట్లు వినలేదు. ఆయన ప్రకాశంను మీరు వినియోగించుకొనుచున్నారు. దానికి బదులు మీరు సూర్యనారాయణునకు ఏమి యిచ్చుచున్నారు. దీపావళినాడు మీరు సెలవు తీసికొందురు. కాని దీపావళి రోజున సూర్యభగవానుడు రెండు మూడు రోజులు సెలవు తీసికొన్నచో మన దీపావళి ఎట్లా జరుగును? సూర్యభగవానుడు, తాను ఉదయించకపూర్వమే, మనం స్నానం చేయవలెనని కోరుచున్నాడు.

కొంతమంది పెద్ద-పెద్ద 'ఆఫీసరు' లగుదురు. వారికి నేను పెద్ద అధికారినని గర్వము కలుగును. కాని అప్పుడు వారు ధర్మము యొక్క మర్యాదను ఎక్కువగ పాటించవలయును. భక్తిని విడచి స్వేచ్ఛాజీవితం గడుపువారు, భగవంతునికి ప్రీతిపాత్రులు కారు.

సనాతన ధర్మము చాలమంచిది. ధర్మం యొక్క మర్యాదను విడువరాదు. రాత్రి 11 గం. ముందు నిద్రించవలెను. ఉదయం 4-30 గం.కు లేవవలయును. రామాయణంలో రాత్రి ఎక్కువసేపు మేల్కొని,

ఉదయం మంచముపై నిద్రించుట రాక్షసుల లక్షణమని పేర్కొనబడి నది. ఈ లక్షణం కలవారందరు రాక్షస సమానులు.

మీరు ప్రతిరోజ సూర్యోదయమునకు పూర్వమే స్నానం చేయండి. సూర్యనారాయణుడు బుద్ధికి పవిత్రత చేకూర్చి, ఆరోగ్యమును ప్రసా దించును. పూర్వకాలంలో భారతదేశంలో ఇన్ని జబ్బులుండెడివి కావు. ఈ రోజులలో సుఖసాధనములు పెరుగుటవలన జీవితం విలాసమయ మగుట చేత రోగములు వృద్ధిచెంది, రోగుల సంఖ్య కూడ పెరిగినది. రాముడు సూర్యవంశములో జన్మించెను. సూర్యభగవానుడు శరీరమును మనస్సును, బుద్ధిని కూడ పవిత్రమొనర్చును. సూర్యుడు ప్రత్యక్ష పర మాత్మ. ఇతర దైవములు భావముచే కన్పింతురు కాని సూర్యభగవానుడు ప్రత్యక్షముగ కన్పించును. ఆయనను దర్శించుటకు భావనతో పనిలేదు. ధర్మమర్యాదను పాటించకుండుట భగవంతుని ఆజ్ఞను ధిక్కరించుటే అగును.

సముద్రము కూడ మర్యాదను పాటించును. సూర్యుడు, చంద్రుడు అందరు భగవంతుని ఆజ్ఞలో నుండురు. ఒక్క మనిషి మాత్రం జ్ఞానం గోరము, ధనం వృద్ధిచెందిన గర్విష్ఠియై పరమాత్మ యొక్క మర్యాదను భంగపరచుచున్నాడు.

స్వధర్మమును పాటించుటే భక్తి అయి ఉన్నది. తన ఆజ్ఞను పాటిం చకుండ, పూలమాల సమర్పించు వారి సేవను భగవంతుడు స్వీకరించడు. ఎందుచేతననగ భగవంతునికి ధర్మము ముఖ్యము. ఇష్టమైనది కూడ. ధర్మమును రక్షించుట కొరకై భగవంతుడు లోకములో జన్మించెను.

శ్రీరాముడు మర్యాద పురుషోత్తముడు. రాముడు ఒక్క పర్యాయము కూడ ధర్మాచరణ తప్పలేదు. సనాతన ధర్మము ఈశ్వరుని స్వరూపము. ధర్మాచరణ, ప్రయత్నించిన సాధ్యపడును. భక్తి మరియు భగవంతుడు, భగవత్ రూపమునకు భిన్నముకాదు. ధర్మానుకూలముగ పవిత్ర జీవితం ఎలా జీవించవలయుననునది శ్రీరాముడు ఈ లోకమునకు నేర్పెను.

పురుషుని ప్రవర్తన రామునివలెను, స్త్రీ యొక్క నడవడి సీతాదేవి వలెను, ఉండవలయును. పురుషుని నడవడి శ్రీరాముని వలెనున్నప్పుడే భక్తి సఫలమగును. ఆచరణ రావణునివలె ఉంచి పెదవితో 'రామ' 'రామ' జపము చేసినచో ఏమీ ఫలితము కల్పించదు. మనుష్యులు శ్రీరాముని సేవ తప్పని సరిగా చేయవలయును. శ్రీకృష్ణుని పూజించండి. శైవుడయిన లేక శక్తి పూజ చేసిన వారి ఆచరణ శ్రీరాముని వలె నుండవలెను. శ్రీరాముని సేవలేకుండ రావణరూపము వంటి కామము నశించదు. అంతవరకు మనిషికి శాంతి లభించదు.

శ్రీరాముని సేవించుచు ఆయన చూపిన ధర్మాచరణమును పాటించవలయును. పుష్పములను మనుష్యులెవరు సృష్టించలేరు. మనుష్యుడు కాగితపు పూలు తయారు చేయును. కాని పరమాత్మ మాత్రమే దానిలో సుగంధమును, పరిమళమును సృష్టించును. జగత్తులో కల సకల అమునకు యజమాని శ్రీరామచంద్రుడే! దేవాలయములో ఉద్యోగము చేయుచున్న కొంతమంది వ్యక్తులు తామే ఆలయమును నడుపుచున్నట్లు భావించుదురు. భగవంతుడు, "మీరు అజ్ఞానులు, నా యిల్లు నేనే నడుపుకొనుచున్నానని" ఎప్పుడో ఒకప్పుడు వారికి తెలుపును. జగత్తు యొక్క యజమాని పరమాత్మ, తన ఇంద్రియములపైనే ఆధిపత్యం పొందలేని మానవుడు, ఇతర వస్తువులపై ఎట్లు అధికారం పొందగలడు?

ఈ రోజులలో కల చట్టము ననుసరించి, అద్దెయింటిలో నివసించు వ్యక్తి, ఆ యిల్లు ఖాళీ చేయవలసిన పనిలేదు. కాని భూకంపము వచ్చినప్పుడు యిల్లు వదలవలసియే వచ్చును. అందరికి ప్రభువు శ్రీరామచంద్రుడే. మనుష్యుడు ఈ సత్యమును తెలిసికొనలేకున్నాడు. దీని మూలమున అనేక వివాదములు కలుగుచున్నవి. బయట ఎవరైన బిచ్చగాడు వచ్చి కూర్చొన్నచో అక్కడినుండి వానిని లేచి పొమ్మని కోపగించెదరు. భగవంతుడు కరుణతో ఇవి అన్ని మనకు ప్రసాదించెను. ఆయనను సంతుష్టిపరచవలయునను కోర్కె ఉన్నచో ఆయన యాజ్ఞను పాటించుము. ధర్మమును ఆచరించుట కూడ ఇదే. శ్రీరామునికి ప్రీతికరమైన

ప్రాణం, కూడ ఇదియే!

వేదములు భగవంతుని 'విశ్వవ్యాపి' అని తెలుపుచున్నవి. పరమాత్మయే ఈ జగత్తు మొత్తంను పోషించుచున్నాడు. యథేచ్ఛగా నుండుటవలన మనుష్యుడు దుర్గతి పొందుచున్నాడు. ఈ రోజులలో పిల్లలకు తల్లి-దండ్రుల అధీనములో నుండుట యిష్టము లేదు. అందువలన స్వేచ్ఛను గురించి గొప్పగ మాట్లాడుదురు. కాని ఇంద్రియములను జయించిన వారే నిజమైన స్వతంత్రులు. స్వేచ్ఛాజీవితం మనిషిని పతనమొనరించును. సదాచారం లేకుండ మానవజీవితం సఫలం కాదు.

సదాచారమనగా శాస్త్రములో చెప్పబడిన రీతిని నడచుకొనుట. ఏమి చేయవలె? ఏమి చేయరాదు? అనునది మీ మనస్సునడుగుట కంటె, ఎవరైన సద్గురువును కాని లేక సత్సంగములో కాని అడుగుట వలన ప్రయోజనముండును.

## 5. తల్లి-దండ్రుల సేవ చేయుట మరియు భక్తి:-

మానవజీవితం శాస్త్రములో చెప్పబడిన మర్యాద ననుసరించి యుండవలెను. ఈ కాలపు ప్రజలు తాము బాగా చదువుకొన్నామని భావించుచు లేచిన దగ్గఱనుండి మోసపు పనులే చేయుచున్నారు. బ్రాహ్మణులు, క్షత్రియులు మరియు వైశ్యులు, అందఱు ఋషుల యొక్క సంతానమే. అందఱు ఋషులవలెనే పవిత్రమయిన జీవితం గడపవలయును. ఆ విధంగా ఎల్లప్పుడు జ్ఞప్తియుంచుకొని, దృఢసంకల్పముతో నుండవలెను. నిగ్రహము కలిగి సదాచారపరాయణులై, సేవాభావముతో, ధర్మాచరణ గావించినప్పుడే మనుష్యుల జీవితం బాగుపడును. మనస్సు పవిత్రంగా నుండును. పుస్తకములు చదివినంత మాత్రమున శబ్దజ్ఞానం పెరుగును కాని మనిషి పవిత్రుడు కాజాలడు. దానం చేసినప్పటికి మనస్సు శుభ్రపడదు.

శ్రీరాముడు ప్రతిపనిలోను ధర్మము యొక్క మర్యాదను పాటించెను. పాపమునకు, భగవంతునకు, ఈ రెండింటిని గురించి మాత్రమే మనిషి భయపడవలెను. మనిషిని అతని యొక్క పాపమే బాధించును.

ఈశ్వరుడు బోధించెను.

విశ్వామిత్రుడు అహల్యను ముట్టుకొనమని చెప్పినప్పుడు రాముడు, నేను పరస్త్రీని స్పృశించినట్లయిన నాకు పాపము కల్గునని గురువుగారితో చెప్పెను. రామునిలో అన్ని సద్గుణములు నిండియున్నవి. తల్లిదండ్రులపై భక్తి, బంధుప్రేమ, నిగ్రహము, సదాచారము, సరళత, ఏకపత్నీవ్రతము, వచనపాలన ఉదారత, శరణాగత దీన వత్సలత, వినయము, ప్రియభాషణము మొదలగు అన్ని సద్గుణములు ఒక్కచోట శ్రీరామునిలో నిండియున్నవి. రామునికి తల్లి-దండ్రులపై అనన్యమైన భక్తి కలదు. ప్రతిరోజు వారికి నమస్కరించి వారి ఆజ్ఞను పాటించుచుండెడివాడు. కొంతమంది చదువుకొన్నవారు, ఆలయమునకు వెళ్లి, దేవునికి నమస్కరించుచున్నారు కాని ఇంటివద్ద వృద్ధులయిన తల్లి-దండ్రులకు నమస్కరించుట లేదు. నేను ఒక పోరనిని, "నీవు నాకు నమస్కరించుచున్నావు కాని యింటి వద్ద వృద్ధురాలయిన తల్లికి నమస్కరించుచున్నావా? అని అడిగితిని, అతను, "ఇంతకు ముందు చేయుచుండెడివాడను బి.ఏ. పాసయిన తరువాత చేయుటలేదని" జవాబుచెప్పెను.

తల్లిదండ్రులకు నమస్కరించుటలో కాని, సేవచేయుటలో కాని సంకోచము కల్గించు చదువు ఎందులకు పనికివచ్చును? తల్లి దండ్రుల సేవ చేయలేనివారు, దేశమునకు, సమాజమునకు, భగవంతునికి ఏమి సేవ చేయగలరు? తల్లి దండ్రులకు నమస్కరించుటకు సిగ్గు కల్గించు విద్య విద్యకాదు. వాస్తవ్యముగ తల్లి-దండ్రుల సంపద పొందుటలో లేని సంకోచము, వారికి వందనము చేయుటలో ఎందుకు?

కొంతమంది తల్లి దండ్రులకు నమస్కరింతురు కాని వారు చెప్పి పనులు చేయరు.

అట్టి వందనమునకు ఎట్టి విలువలేదు. 'తల' బుద్ధికి, 'చేతులు' పనికి ప్రతిరూపములు. తల్లి-దండ్రుల ఆజ్ఞను పాటించుచు వారికి సేవ

చేయుదును. మీరు వారికి సేవ చేసినట్లయిన వృద్ధాప్యములో మీ సంతానము మీకు సేవ చేయుదురు. తల్లి దండ్రులు, గురువు మరియు అతిథి, ఈ నలుగురు ప్రత్యక్ష దైవములు. వీరి సేవ తప్పక చేయవలెను. తల్లికి ప్రథమస్థానమివ్వబడినది. తల్లి దండ్రులు ప్రత్యక్ష పరమాత్మ స్వరూపులు, తల్లి దండ్రులలో భగవంతుని దర్శించలేనివారు, విగ్రహములో భగవంతుని ఎప్పటికి చూడలేరు. భగవంతునికి పూజచేయకున్నప్పటికి నడచును. కాని తల్లిదండ్రులను మొదట తప్పక పూజించవలయును. తల్లి దండ్రుల సేవ చేయకున్న భగవంతుని పట్ల అపచారము చేయుటయే. కొంతమంది చదువుకొన్నవారు, "నేను ఈశ్వరుని నమ్మనని" చెప్పదురు. ఈ విధముగ తనపట్ల విముఖత కలిగిన వారిని కూడ, భగవంతుడు, ఆహారము, సంపద యిచ్చి పోషించుచున్నాడు. నాస్తికులు కూడ భగవంతుని సృష్టిలోనే యున్నారు.

కొంతమంది ఆలయమునకు వెళ్ళుదురు కాని తల్లి దండ్రుల సేవ చేయరు. తల్లి దండ్రుల సేవ చేయుట గొప్ప పుణ్యము. ఎన్నో యజ్ఞములు చేసినందువల్ల కల్గు పుణ్యము సంతానమునకు, తమ యొక్క వృద్ధులైన తల్లి-దండ్రులకు సేవ చేయుట వలన కలుగును. వారి యింటికి భగవంతుడు ప్రత్యక్షముగ వచ్చును. పుండరీకుని కథ మీరు వినియుండవచ్చును. పుండరీకుడు తల్లి-దండ్రులకు సేవచేయుచుండెను. భగవంతుని దర్శించుటకు ఎప్పుడు వెళ్ళలేదు. అయినప్పటికి భగవంతుడు అతని యింటికి వచ్చెను. ఆ సమయంలో పుండరీకుడు భగవంతునితో నేను ఇప్పుడు తల్లి దండ్రుల సేవ చేయుటలో నిమగ్నుడనై యున్నాను కాబట్టి దయయుంచి కొంచెము సేపు బయట నిలబడవలసినదని చెప్పెను.

తల్లి దండ్రుల సేవ చేయువారు 'ఈశ్వరుని' కూడ బయట నిలబడవలసినదిగ చెప్పగలరని స్పష్టమగుచున్నది. పుండరీకుడు భగవంతునితో "మీరు అనంతకోటి బ్రహ్మాండమునకు నాయకులయి ఉండి మా యింటికి వచ్చినందుకు సంతోషము కాని మీ సేవ చేయుటకు నాకిప్పుడు తీరిక లేదని" చెప్పెను.

పుండరీకునకు తల్లి-దండ్రుల సేవ చేసిన భగవంతుడు దర్శనమిచ్చినది నమ్మకం గలదు. అతను ప్రభువు భక్తుల యొక్క అధీనములో నుండు నని చెప్పెను. ఈ రోజు కూడ పండరిపురంలో భగవంతుడు చేయి నడుముపై నుంచుకొని ఇటుకమీద నిలబడియుండెను. ఇది తల్లి-దండ్రు లను సేవించుట వలన కలిగిన మహిమ. శాస్త్రములలో మనుష్యదేహము లభించుట చాల దుర్లభమని చెప్పబడినది. ధర్మార్థ కామ మోక్షములను చతుర్విధ పురుషార్థములను సిద్ధింపచేయునది ఈ మానవ శరీరమే. అట్టి యీ మానవ శరీరమును ప్రసాదించిన తల్లి-దండ్రులకు మనం ఋణపడియున్నాము.

శ్రీరాముడు తల్లి దండ్రులకు ఎప్పుడు ఎదురుచెప్పి ఎరుగడు. తల్లి-దండ్రులకు రోజు నమస్కరించును. వృద్ధుల హృదయం కోమలమగును. కాబట్టి తల్లి-దండ్రుల ఎదుట ఎన్నడు ఎదురుచెప్పరాదు. ఎల్లప్పుడు తల్లిదండ్రుల ఆజ్ఞను పాటించిన మీకు శుభము జరుగును. రామాయణము యొక్క మార్గదర్శము ఇదే. మీ కిష్టం లేనటువంటి పని తల్లి దండ్రులు చెప్పిన భగవంతుని పైన లేక రామాయణములో విశ్వాసముంచి వారి ఆజ్ఞను పాటించుము. రామాయణంలో దశరథమహారాజు తన నోటితో రాముని వనవాసమునకు వెళ్ళమని చెప్పినట్లు వ్రాయబడినది, కాని కైకేయి నీ తండ్రిగారి ఆజ్ఞానుసారం నీవు అడవికి వెళ్ళవలసినదని చెప్పెను. తండ్రిగారి కోర్కె అది అయినప్పుడు దానిని నెరవేర్చుట నా ధర్మము. అంతేకాదు ఇది కేవలము మీ ఆజ్ఞ అయినప్పటికి దానిని ఆచరించుట నా ధర్మమని రాముడు తల్లి దండ్రులకు నమస్కరించి ప్రసన్నవదనంతో అడవికి వెళ్ళెను.

కొద్దిగా ఆలోచించిన కైకేయి భరతుని కొఱకు రాజ్యము కోరెను కాని రాముని అడవికి ఎందుకు పంపెనని అనిపించును. రామాయణంలో అనేక సందర్భములలో రాముడు నిరపరాధని చెప్పబడినది. అయిన ఏ తప్పు చేయలేదు. అయినప్పటికి రాముడు కైకేయితో ఒక్కసారి కూడ మీరు నాకు వనవాసం ఎందుకు విధించినారని అడగలేదు. కైకేయి

ఆజ్ఞ అనుచితమైనది. అయినప్పటికి రాముడు నేను తల్లి- దండ్రుల మాటకు బద్ధుడనని భావించెను. తల్లి-దండ్రుల యెడ రామునికి గల భక్తి సాటిలేనిది.

## 6. శ్రీరాముని యొక్క బంధుప్రేమ :-

శ్రీరాముని యొక్క బంధుప్రేమ అసామాన్యము. అట్టి బంధుప్రేమ లోకములో ఎక్కడను చూడలేదు. దశరథుడు రామునికి రాజ్యాభిషేకము చేయ నిర్ణయించినప్పుడు, శ్రీరాముడు లక్ష్మణునితో "లక్ష్మణా! ఈ రాజ్యం నీది. నేను పేరునకు మాత్రమే రాజుని. నీవు నా యొక్క బాహ్య ప్రాణం. ఈ జీవితం మరియు రాజ్యం నీ గురించి మాత్రమే అని చెప్పెను."

రాముడు అడవికి వెళ్ళునప్పుడు, అతని వెనుక లక్ష్మణుడు కూడ వెళ్ళెను. దీనిలో ఆశ్చర్యపడవలసినదేమనగా కైకేయి వనవాసం శ్రీరామచంద్రునకు విధించెను. లక్ష్మణునకు కాదు. అయినప్పటికి రామునితో పాటు లక్ష్మణుడు, తల్లి దండ్రులను, భార్యను కూడ విడిచిపెట్టి అరణ్యమునకు వెళ్ళెను. రాముని ప్రేమ ఎటువంటిదనగా లక్ష్మణుడు రాముని విడచి అయోధ్యలో ఉండలేకపోయెను. రాముని వియోగం లక్ష్మణుడు భరించలేక పోయెను. రాముడున్న చోటనే లక్ష్మణుడు ఉండెను. అంతటి మహత్తరమైన సోదర ప్రేమ పృథివిపై పరమాత్మయైన శ్రీరామచంద్రునిచే ప్రకటితమైనది.

రాముడు ఆటలలో కూడ తమ్ముల మనస్సు నొప్పించలేదు. తాను ఓడిపోవునట్లును, తమ్ములయిన లక్ష్మణుడు భరతుడు గెలుచునట్లు ఆటలాడెడివాడు. రాముడు నాతమ్ముల గెలుపు నా గెలుపేనని చెప్పెడివాడు. శ్రీరాముడు కౌసల్యతో భరతుడు నాకంటె చిన్నవాడయినప్పటికి నన్ను ఓడించి తాను గెలిచెనని చెప్పెడివాడు. భరతుడు కౌసల్యతో "అమ్మా, పెద్దన్నయ్యకు నాపై ఎనలేని ప్రేమ అని ఆయన తెలిసి ఓడిపోవు"నని చెప్పెడివాడు. రాముడు జగత్తులో బంధుప్రేమకు మార్గదర్శకుడయ్యెను. కైకేయి నేను భరతునకు రాజ్యము యిచ్చినానని చెప్పినప్పుడు రాముడు

"అమ్మా! చిన్న తమ్ముడు రాజయినట్లయిన నేను ఎప్పటికి వనంలోనే ఉండుటకు సిద్ధంగా ఉన్నానని" చెప్పెను.

ప్రజలు భరతుని ప్రేమ రాముని ప్రేమ కన్న శ్రేష్ఠమైనదని చెప్పె దురు. భరతుడు రాజ్యమును తీసికొనలేదు, సింహాసనముపై రాముని పాదుకలుంచి రాజ్యపాలన చేసెను. రాముడు వనంలో తపస్సు చేసెను. దీనిలో ఆశ్చర్యం ఏమీ లేదు. కాని భరతుడు మహలులో తపో జీవితం గడిపెనని చెప్పెదురు. వారి సోదర ప్రేమ ప్రశంసనీయము. ఆచరణ యోగ్యము భరతునకు ఎవరైన సాధువు, బ్రాహ్మణుడు, బీదవారు వచ్చి నచో వారికి ప్రేమతో ఆతిధ్యమిచ్చు నియమము కలదు. భరతుడు 14 సం.ల వరకు అన్నము తినలేదు. "నా పెద్ద సోదరుడు కందమూ లములు తినుచున్నప్పుడు నేను భోజనం ఎలా చేయుగలనని" భరతుడు చెప్పెను. భరతుని ప్రేమ అతి దివ్యమైనది. రాముడు వనంలో నిద్రిం చిన, భరతుడు నేలమీద పడుకొనెను. భరతుడు రాముని పాదుకలపై దృష్టి నిలిపి ఎల్లప్పుడు "రామ నామ" జపము చేసెడివాడు. భరతునికి తన అన్నపైగల పవిత్రప్రేమ అమూల్యమైనది.

మీరు తమ్ముని ప్రేమించిన అతను మిమ్ములను ప్రేమించును. జగ త్తులో రామరాజ్యం ఎప్పుడు వచ్చునది ఆ పరమాత్మకే తెలియాలి. మనుష్యుల హృదయములు, విషయ వాంఛ మరియు స్వార్థములో నిండి యున్నంతవరకు రామరాజ్యం ప్రాప్తించుట అసంభవము. కాని మీ యింటిలో మీరు యిటువంటి రామరాజ్యం నిర్మించుకొనవచ్చును. నిర్మలమైన ప్రేమ భావంతో మీ సోదరులను ప్రేమించిన వారు కూడ అట్లే మిమ్ములను నిష్కల్మషముగ ప్రేమింతురు. కొంతమంది తమ్ము లతో కపటముగ ఉందురు. ఇతరులతో మంచిగ ఉందురు.

ఇది కలియుగము. ఇది చెప్పుట కొఱకే అన్నదమ్ముల మధ్య తీరని దెబ్బలాటలు వచ్చుచున్నవి. ఒక ఊరులో నాకు జరిగిన ఒక అనుభవం చెప్పుచున్నాను. ఒక సేఠ్ నా వద్దకు వచ్చి, మహారాజా! నాకు, నేను గెలుచు మంత్రమును చెప్పవలసినదని కోరెను. నేను నీ కోర్కె ఏమిటని

అడుగగా, సేట్ "నేను దావా వేసినాను దానిలో గెలవవలయునని" చెప్పెను. నేను "ఎవరిపై దావా వేసినారని అడిగితిని". సేట్ మా తమ్మునిపై వేసితినని చెప్పెను. నేను "మీకు బుద్ధి పూర్తిగా చెడినదని, నా వద్ద అలాంటి మంత్రం ఏదీ లేదని", చెప్పితిని. సోదరుని పట్ల కపటంగా వ్యవహరిస్తూ, అతనిలో భగవంతుని చూడలేనివారు, భగవానుని ఏమి పూజించగలరు? భగవంతుడు ప్రత్యక్షంగా కన్పించడు. మూర్తిలో భగవంతుని భావన కలిగి యుండవలెను, కాని సోదరుడు ప్రత్యక్షంగా కన్పించును. తన సోదరునితో కపటముగ నున్న, ఎంత భక్తుడైనను, అతని కుటిలపు భక్తిని భగవంతుడు స్వీకరించడు. తన గృహములోనే ఉండి భక్తి నలుపువారు, ఇంటిలో నున్న ప్రతి వ్యక్తి పట్ల ఈశ్వరభావముంచవలయునని సేట్‌తో చెప్పితిని.

సనాతన ధర్మము ననుసరించి మీ వాకిటికి బిచ్చగాడు వచ్చినచో, అతనిలో కూడ భగవంతుని దర్శింపవలయును. కొంతమంది యింటిలో చెడిపోయిన పదార్థమును యాచకుని పిలిచి ఇచ్చెదరు. భిక్షగాడు కూడ భగవంతుని అంశమని గుర్తించవలయును. దానమును తీసికొనువారు అల్పులని తెలిసికొని దానం ఇచ్చునంతవరకు దానం సఫలత నొందదు.

బిచ్చగాడు నేను పూర్వజన్మలో ఎవరికి కొంచెము కూడ దానము చేయలేదు అందుచేత దరిద్రునిగ పుట్టినానని ఉపదేశము చేయుటకు వచ్చును. మీరు కూడ దానం చేసి పుణ్యం పొందకున్న నా వలెనే అగుదురు. ఈ రోజు కూడ భగవంతుడు ఒకప్పుడు దరిద్ర నారాయణుని రూపంలోను, మఱొకప్పుడు సాధువు రూపంలోను, వేఱొక పర్యాయం బ్రాహ్మణరూపంలోను రావచ్చును. అప్పుడు జీవుడు ఎదురుగ కన్పించు భగవంతుని చూడలేకున్న అయన మనుష్యులను మన్నించడు.

జ్ఞానులు ఈశ్వరునికి ఎటువంటి రూపము లేదని చెప్పెదురు. వైష్ణవులు, లోకములో ఎంతమంది ఉన్నారో, వారందఱు భగవంతుని స్వరూపులని తలంచెదరు. ఈశ్వరుడు వారి రూపములోనున్నాడని, ఎవరిపట్ల, ద్వేషము, తిరస్కారము, చెడ్డ తలంపులేకున్నట్లయిన ఇంటిలో నుండి

భక్తి చేయగల్గుదురు. అపేక్షతో అందరిపై ప్రేమ కలిగి యుందుము. స్వార్థంతో కూడిన ప్రేమ ఉంచరాదు. అందరిలోను, వా యొక్క పర మేశ్వరుడున్నాడను భావముతో ప్రేమించుము. మానవ జన్మ ఇతరులను సంతోషపెట్టుట కొఱకే. చాలసార్లు మనిషి పరోపకారమునకు పూనుకొ నును. అప్పుడతనికి ప్రజలు తనను శిక్షచేయుటలేదను చింత కలుగును. కాని రాముని కూడ ప్రజలు నిందించిరి. కనుక మంచి పనికి గుర్తింపు భగవంతుని న్యాయస్థానములోనే అని తెలియనగును. పవిత్రజీవితం వలన కలుగు గౌరవము అన్నిటికంటె శ్రేష్ఠమైనది. మీరు అందరితోను ప్రేమ పూర్వకముగ ప్రవర్తించిన అందరు మిమ్ము ప్రేమింతురు.

కుటిల మనస్కులెప్పుడు అశాంతితో నుందురు. పవిత్ర జీవనము గడుపువారు, నిర్ధనులైనప్పటికి శాంతిని పొందుదురు. పాపం కలకాలం దాగదు. ఏదో ఒక రోజున అది బయటపడును కనుక శాంతికా ముకులయినచో మీరు ధర్మము యొక్క మర్యాదను పాటించవలయును. శ్రీరాముడు లోకమునకు ధర్మాచరణ నేర్పెను. ఆయన ధర్మమునకు వన్నె తెచ్చిన సూర్యుడు.

## 7. శ్రీరాముని యొక్క దయ:-

శ్రీరాముడు సద్గుణములలో సముద్ర సమానుడు. ఆయన సద్గుణ ములు అపారం మరియు అనంతము. శ్రీరాముని యొక్క ఒక్కొక్క గుణము, ఆదర్శవంతము, అనన్యము. ఆయన అతి దయామయుడు. మానవులు దేవతలు కూడ, ఎవరికైన ఏదైన యిచ్చునప్పుడు, తమ కొఱకు కొంత ఉంచుకొని మిగిలినది యిత్తురు. రాముడు మాత్రము, ఇతరులకు యిచ్చునప్పుడు, నాకేమి మిగులునని యోచించకుండ అనుగ్ర హించును. రామాయణంలో రాముడు రావణునకు, అయోధ్య రాజ్యం ఇచ్చుటకు సిద్ధపడెనని ప్రశంసించబడినది. లంకలో విభీషణుడు, రావ ణునిచే పరాభవించబడినప్పుడు, లంకను విడచుచు, రావణుడు మరణించిన పిమ్మట, శ్రీరాముడు బహుశః తనను లంకకు రాజును చేయవచ్చునని, మనస్సులో భావించెను. శ్రీరాముడు అంతర్యామి. ఆయన సర్వము

గ్రహించకల్గను. లక్ష్మణునితో సముద్రపు జలము తెప్పించెను. సాగర తీరమునందే విభీషణునకు రాజ్యాభిషేకం చేసెను. సుగ్రీవునకు ఇది ఉచిత మనిపించలేదు. సుగ్రీవుడు రామునితో "మహారాజా! మీరు త్వరపడినారు. ఒకవేళ రేపు రావణుడు శరణు వేడికొనుచు, సీతాదేవిని తమకు అప్పగిం చినచో అతనికి మీరు ఏమి యిచ్చెదరు? ఈ రోజు విభీషణుని లంకకు రాజుగా అభిషేకించుట ఉచితముగా లేదని" పలికెను. అప్పుడు రాముడు చిరునవ్వుతో ఒకవేళ రావణుడు శరణుగోరి సీతాదేవిని సమర్పించుకొ నినచో, అయోధ్య రాజ్యమును రావణునకు యిచ్చి మేము నలుగురు సోదరులము వనవాసము చేయుదుము. పూర్తి జీవితం వనవాసములోనే గడిపెదమని చెప్పెను. ప్రభువు యిచ్చునప్పుడు జీవి యొక్క అర్హతను చూడక సంపూర్ణముగ ప్రసాదించును. శ్రీరాముని వంటి దయార్ద్ర హృదయుడు లోకములో మరెచ్చటను కానరాడు.

## 8. శ్రీరాముని యొక్క ఇంద్రియ నిగ్రహము :-

శ్రీరాముడు వచన బద్ధుడు మరియు ఏకపత్నీవ్రతుడు. శాస్త్రము లలో ఏకపత్నీ వ్రతమునకు చాల మహత్యము చెప్పబడినది. ధర్మము యొక్క మర్యాదను పాటించుచూ గృహస్థ జీవితమును గడుపువారు గృహ స్థులైనప్పటికి సాధువులుగ పరిగణింపబడుదురు. వారు అన్య స్త్రీ-పురు షులను భగవత్ స్వరూపులుగ గుర్తించెదరు. కోరికను నశింపజేయుటలో శ్రద్ధ కలిగియుండవలెను. అందముగ కన్పించినప్పుడు కోరిక కల్గును, దీనిని ఒక ప్రదేశముపై లగ్నము చేసి, దానిని నశింపచేయుట నిజమైన ధ్యానము యొక్క ఉపయోగము. శాస్త్రము పత్నిని ధర్మపత్ని అని చెప్పినది కాని 'భోగపత్ని' అని కాదు.

తులసీదాసు చరిత్ర మీకు తెలిసియుండవచ్చును. అతనికి తన భార్యపై తీరని వ్యామోహము. కాని అతని మనస్సు పవిత్రముగ నుండెను. ఒకసారి అతని భార్య పుట్టింటికి వెళ్ళెను. అతడు భార్యా వ్యామోహముతో అర్ధరాత్రి బయలుదేరెను. నదికి వరద వచ్చెను. శవ మును నావగ భావించి దాని సహాయముతో ఆ వరదతో కూడిన నదిని

దాటెను. అంతేకాదు, పామును త్రాడుగ భావించి, దాని సహాయముతో ప్రహరీగోడ ప్రాకి లోనికి దుమికెను. అతని భార్య కోపగించుకొనెను. ఆమె "నా శరీరము ఎముకలు మాంసముతో చేయబడినది. ఈ తుచ్ఛ శరీరం పట్ల చూపే ఆసక్తిలో సగభాగం అయినా శ్రీరాముని తెలిసికొనుటకు ఉపయోగించిన మీకు శుభము కల్గునని గద్దించెను. స్త్రీ పురుషులు పరస్పరము చెడు తలంపుతో చూడకూడదని సనాతన ధర్మము చెప్పుచున్నది." పురుషుడు పరస్త్రీని వాంఛించినను, లేక స్త్రీ పరపురుషుని వాంఛించినను పాపము కలుగును. మనస్సు చేసినటు వంటి పాపమునకు శిక్ష అనుభవించవలసియుండును. ఈశ్వరుడు, శరీరము మరియు మన స్సులను పూర్తిగ గ్రహించును. శ్రీరాముడు సత్ప్రవర్తనకు, ఇంద్రియ నిగ్రహమునకు మారుపేరు. నిగ్రహము ఎలా ఉండవలయునన్నది శ్రీరాముడు లోకమునకు నేర్పెను. కళ్ళు, జిహ్వ, చెవి అన్ని ఇంద్రియముల యొక్క నిగ్రహము శ్రీరాముడు పాటించెను.

ఇంద్రియములు మన సేవకులని, వాటిని మన చెప్పుచేతలలో నుంచు కొనవలయునని గుర్తుంచుకొనవలయును. మీరు ఇంద్రియములకు బానిసల యిన అవి శత్రువువలె పనిచేయును. అవి మన అధీనంలో నున్న మిత్రుని వలె సహకరించును. రాముడు పరస్త్రీలను కళ్ళు పైకెత్తి ఎప్పుడు చూడలేదు. రామునికి కళ్ళపై అద్వితీయమైన నిగ్రహము కలదు. శక్తిని దుర్వినియోగపరచుట పాపం. శక్తిని సద్వినియోగం చేయుట పుణ్యము. కళ్ళు మూసికొనినంత మాత్రమున కుదరదు. దృష్టి రెండు రకములు. అపేక్షతో కూడినది మరొకటి ఉపేక్షతో కూడినది. మీరు మార్గమున నడచుచున్నప్పుడు, చెత్త, కుళ్ళు, పాచి కుప్పలపై దృష్టి వెళ్ళి ఉండవచ్చును. కాని దానిని మీరు ఉపేక్ష భావముతో చూచెదరు. ఋషులు ఈశ్వరునే కాక, ఆ కుళ్ళు చెత్తను కూడ అపేక్ష భావంతో చూచెదరు. ఆలోచించిన భగవంతునిచే సృష్టించబడిన ఈ లోకమే ఇంత సుందరముగ నున్నప్పుడు, దీని కర్త అయిన ఆ సృష్టికర్త ఇంక ఎంత సుందరముగ నుండునో గ్రహింపవగును. అతను సుందరాతి సుందరుడు.

రామునితో మీకు రేపు రాజ్యాభిషేకం జరుగునని చెప్పబడినప్పుడు ఆయన సంతోషించలేదు. అడవికి వెళ్ళవలసి వచ్చినప్పుడు దుఃఖించనూ లేదు. ఎవరైన మిమ్ము భోజనమునకు పిలిచినప్పుడు మీరు మధ్యాహ్నం వారి యింటికి మంచి ఆకలితో వెళ్ళగా, వారు మొత్తం అయిపోయిన దని చెప్పిన మీ ముఖము పూర్తిగ నిరుత్సాహము చెందును. రాముడు రేపు పృథ్వీపతి అవ్వవలసిన వాడు. ఆ వార్త విని ఆయన సంతోషించనూ లేదు. దానికి బదులుగ వనవాసం లభించినప్పుడు నిరుత్సాహ పడనూలేదు. రాముడు స్త్రీలందరిపైన మాతృభావముంచెడివాడు. మీ కళ్ళల్లో కామమున్నదో లేక రాముడున్నాడో గ్రహింపుము. భగవంతుడు కళ్ళు అందరికి సమానముగా యిచ్చెను. సిరి సంపదలు యిచ్చుటలో భగవంతుడు భేదము చూపినప్పటికి, కళ్ళు యిచ్చుటలో అట్లు చేయ లేదు. గ్రుడ్డివారి విషయుంవేరు. పాపము కళ్ళ ద్వారానే ప్రారంభమగును కనుక దృష్టి స్వాధీనమున నున్న సర్వమునను మంచినే దర్శింపనగును.

భగవంతుడు సుందరుడని నమ్మకం కలవారు మాత్రమే భక్తి సల పగలరు. రాముని చరిత్ర ఎంత గొప్పదనగా దానిని స్మరించినవారు, పవిత్రులగుదురని, ఏకనాధ మహారాజు భావార్థ రామాయణంలో వ్రాసెను. వాల్మీకి రామాయణంలో 24,000 శ్లోకములు కలవు. ఏకనాధ రామా యణంలో 45,000 శ్లోకములు గలవు. కిష్కింధ కాండలో ఏకనాధ మహారాజు హనుమంతునితో రాముని యొక్క ప్రేరణవల్లనే నేను ఈ కథ చెప్పుచున్నానని చెప్పెను.

లంకలో యుద్ధం జరుగుచుండెను. కుంభకర్ణుని నిద్రనుండి లేపిరి. అప్పుడాయన, రావణునితో నన్ను త్వరగా నిద్రనుండి ఎందుకు లేపిరని అడిగెను. రావణుడు సీత గురించి యుద్ధం జరుగుచున్నదని చెప్పెను. కుంభకర్ణుడు రావణునితో "నీవు సీతాదేవిని ఎందుకు అపహరించి తెచ్చి తివి? తెచ్చిన తరువాత నీ కోర్కె నెరవేరినదా లేదా" అని అడిగెను. అప్పుడు రావణుడు సీతాదేవి మహాపతివ్రత, ఆమె నా వైపు చూడను కూడ చూడదని చెప్పెను. ఆ మాటలు విని కుంభకర్ణుడు, "నీవు నకిలీ

రాముని రూపము ధరించి సీత వద్దకు వెళ్ళమని" రావణునకు సలహా యిచ్చెను. రావణుడు "నేను అది కూడ చేసినాను. కాని నేను రాముని నకిలీరూపము ధరించిన వెంటనే, నా మనస్సులో కోరిక ఉండుటలే దని" చెప్పెను. రాక్షసులు వారు కోరుకొన్న రూపమును పొందగల శక్తి కలిగియుందురు. కాని వారు ఆ రూపమును చింతించవలసియుం డును. రావణుడు నకిలీరాముని రూపం ధరించినప్పుడు, అయనకు ప్రతి స్త్రీ లోను మాతృభావము జనించుచుండెను. అప్పుడు కుంభకర్ణుడు "నకిలీరామునిలోనే" ఇంత శక్తియున్న అసలు రాముడెట్లుండునని చెప్పెను.

దశరధమహారాజు అనేకమంది స్త్రీలతో వివాహము చేసికొనెను. కాని రాముడొక్క స్త్రీనే వివాహము చేసికొనెను. ఆయనకు 'బహుభార్యత్వపు' పద్ధతి మంచిదనిపించలేదు. అయినప్పటికి తండ్రిగారు ఈ తప్పు చేసినా రని రాముడెప్పుడు చెప్పలేదు. గొప్ప వివేకముతో, ఉపాయముతో ఆ తప్పును సరిదిద్దెను. మరియు ఏకపత్నీవ్రతమును పాటించెను. పెద్దల తప్పులను అనుసరించరాదు. తండ్రి నీరుల్లిని తిన్నట్లయిన పుత్రుడు తినకూడదు. గురువు లేక తండ్రి తంబాకు (ఆకు, వక్క, సున్నంతో కూడిన పుగాకు) తినినప్పటికి మేము తినకూడదని తలచవలయును.

12 సం.లు గురుకులంలో విద్యనభ్యసించి అచ్చటినుండి విద్యార్థి ఇంటికి వెళ్ళునప్పుడు గురుదేవులు "కుమారా! నీవు తల్లి దండ్రులను, పరమాత్మ స్వరూపులని గ్రహించి గౌరవించుము. ఈ 12 సం.ల ఆశ్రమ జీవితంలో నీవు నా యొక్క తప్పులను కొన్ని చూసియుందువు. కాని వాటిని అనుసరించవద్దు. నిర్దోషి ఒక్క పరమాత్మయే!" అని ఉపదేశించి, ఇంటికి వెళ్ళి వివాహము చేసికొమ్మని ఆజ్ఞాపించును.

## 9. రాముని యొక్క సరళత్వము :-

శ్రీరాముని యొక్క సరళత అతి దివ్యమైనది. రామాయణంలో రామ రావణులకు అతి భయంకర యుద్ధము జరుగుచుండెను. రావణుని రథం యొక్క గుర్రం చనిపోగా పూర్తిగ అలసిపోయి, నిస్సహాయుడయ్యెను.

ఆ సమయంలో రాముడు రావణునితో "ఈ రోజు నీవు ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసికో, రేపు మరల యుద్ధం చేయవచ్చునని" కోరినట్లు వర్ణించబడినది. శత్రువుపై ఇంత జాలి, దయ, మరి ఎవ్వరు చూపి ఉండలేదు. రాముని బాణము వలన రావణుడు మూర్ఛ చెందినప్పుడు, రాముడు చంపక విశ్రాంతి తీసికొనమని చెప్పెను. రావణుడు శత్రువు అయినప్పటికి రాముడు ఆయనపై దయకలిగి ప్రవర్తించెను. రామునికి కుటిలత్వము తెలియదు.

మీరు సాధువు కాకపోయినప్పటికి, ఇబ్బంది లేదు కాని, దయ కలిగి, మృదుస్వభావులై యుండవలయును. మనుష్యుని వంటి అల్పుడు కాని, భగవంతుని వంటి భోళాకాని ఎవరు ఉండరు. శ్రీరాముడు సరళ స్వభావుడు. కొంతమంది, కుమారుడు, లేక కోడలు నమస్కరించుటకు వచ్చినప్పుడు, కోడలికి చిన్నది మరియు పుత్రునికి పెద్దది మిఠాయి యిత్తురు. ఇటువంటి వ్యత్యాసం మంచిది కాదు. ఇరువురను సమానముగ చూడవలయును.

శ్రీరాముని శత్రువులు కూడ ప్రశంసించిరి. ఏకనాథ మహారాజు భావార్థ రామాయణంలో, ఇంద్రజిత్‌కు, లక్ష్మణునికి భయంకరమైన యుద్ధం జరుగగా, అందు ఇంద్రజిత్ యొక్క శిరచ్ఛేదము జరిగినట్లు వ్రాసెను. ఇంద్రజిత్ భార్య సులోచనా దేవి గొప్ప పతివ్రత. ఆమె అగ్ని ప్రవేశం చేసికొనుటకు నిర్ణయించుకొని అందుకు, రావణుని అనుమతి పొందుటకు వెళ్ళెను. ఆ సమయంలో రావణుడు పుత్రవియోగంతో తీరని దుఃఖముతో నుండి కూడ, నీవు "శ్రీరామ దర్శనం" చేసికొన్నచో, నీ జీవితం మరియు మనస్సు కూడ పవిత్రమగునని చెప్పెను.

సులోచనాదేవి, రావణునితో, "మీరు నన్ను శత్రువు వద్దకు పంపుచున్నారు. ఏమి అన్యాయం జరుగదు కదా!" అని అడిగెను. రావణుడు, "రాముని న్యాయస్థానంలో ఎవరిపైన శిక్ష సాధింపు జరుగదనే విశ్వాసం నాకు కలదని" రాముడు నిన్ను మాతృసమానురాలుగ చూచుకొనునని, అగ్నిప్రవేశం చేసుకొనుటకు ముందు నీవు రాముని దర్శనం

చేసికొనుము అని చెప్పెను. వాస్తవంగ ఇంద్రజిత్ మరియు లక్ష్మణు నకు జరిగిన యుద్ధము, ఈ యిద్దరు పతివ్రతలకు మధ్య జరిగిన యుద్ధమే. సుగ్రీవుడు రామునితో సులోచన భర్త యొక్క మృత్యువు ఎందుకు జరిగినదని అడిగెను. రాముడు సులోచన భర్త పరస్త్రీని చెడు దృష్టితో చూచు రావణునికి సహకరించుచుండెను మరియు ఊర్మిళ పతి పరస్త్రీపై మాతృభావం ఉంచువారి పక్షమున ఉండెనని చెప్పెను. లక్ష్మ ణుని భార్య ఊర్మిళ కూడ గొప్ప పతివ్రత.

సులోచనాదేవికి 'రామదర్శనం' వలన ఆనందము కలిగెను. ఆమెకు భర్త యొక్క శిరస్సు లభించెను. సులోచనాదేవి నుండి పాఠము నేర్చు కొనుము. రాముని ఎంత ప్రశంసించినప్పటికి అది తక్కువే. రాముని యొక్క సరళత గురించి రామాయణములో ప్రతిచోట వచ్చును. కుటి లత్వము వలన హృదయం వక్రముగ మారును. అట్టి హృదయంలో పరమాత్మ ప్రవేశించడు. మీ హృదయంలో పరమాత్మ ప్రవేశించవలెనని కోరుకొన్న సరళ స్వభావంతో నుండుము.

రాముని లీల సరళ పూర్వకమైనది. ఆయన ఎవ్వరి దోషములు చూడడు. రాముడు చెట్టుక్రింద కూర్చొనెను. కోతి చెట్టు ఎక్కి కూర్చొనెను. యజమానిపైన నౌకరు క్రింద కూర్చొనుట మర్యాద, కాని ఇక్కడ యజమాని క్రింద సేవకుడు పైన కూర్చొనిరి. మృదు స్వభావం కలవారికి ఇతరుల దోషములు కన్పించవు మరియు ఇతరుల దోషములనెప్పుడు చెడుగ తలంచరు.

రాముడు వశిష్ఠునితో స్వామీ! "ఈ వానరములు నాకు చాల సేవ చేసినవి. అందుచేతనే, నేను రావణుని చంపగలిగితిని" అని చెప్పెను. రాముడు తన సమస్త కీర్తి ప్రతిష్ఠలు, వానరములతో పంచుకొని, వానిని ప్రేమించెను. అరణ్యవాసంలో ఒకసారి రఘునాధునకు గంగానది దాటుటకు నావకావలసి వచ్చెను. పల్లెవాడు, రాముని, లక్ష్మణుని, జాన కీదేవిని నావలో కూర్చుండబెట్టుకొని గంగానది దాటించెను. రామునికి యీ పల్లెవానికి ఏమి యివ్వవలయునని సంకోచము కలిగెను. అప్పుడు

సీతాదేవి 'ఉంగరం' తీసి యిచ్చెను. కాని పల్లెవాడు తీసికొనుటకు నిరాకరించి, "మహారాజా! నేను గంగానది దాటించుటకు ఎవరి వద్దనుండి డబ్బు తీసికొననని" చెప్పెను. మీకు సేవచేయు భాగ్యం నాకు కల్గినది. నేను కృతార్థుడనైతిని. మీరు ఋషిపుంగవులు అని కూడ చెప్పెను. అప్పుడు రాముడు "ప్రేమకు చిహ్నంగా భావించి దీనిని తీసికొనమని చెప్పెను". పల్లెవాడు చేతులు జోడించి "మహారాజా! ఈ రోజు ప్రసాదం తీసికొనను. కాని 14 సం.ల తరువాత అయోధ్యలో మీకు రాజ్యాభిషేకం జరుగుచున్నప్పుడు, ఈ బీదవానిని గుర్తుంచుకొనిన, అప్పుడు నేను ప్రసాదం తప్పక స్వీకరింతునని చెప్పెను."

రామాయణంలో, రాముడు తిరిగి వచ్చునప్పుడు రాముడు విమానంలో అయోధ్య వచ్చెనని, మరియు రామునికి వెంటనే రాజ్యాభిషేకం జరిగినదని వ్రాయుబడినది. అప్పుడు రాముడు పల్లెకారుని వెదకెను మరియు అతనిని జ్ఞాపకము చేసికొనెను. ఎవరు కొంచెము సేవ చేసిననూ రాముడు దానిని మరువడు. ఇతరులు చేసిన ఉపకారమును మరచుట ఆయనకు తెలియదు. ప్రభువు పల్లెకారున కిచ్చుట కొఱకు గుహుని ద్వారా ప్రసాదం పంపెను. రామరాజ్యంలో ప్రజలకు లభించినంత సుఖం, స్వర్గంలో దేవతలకు కూడ లభించుట దుర్లభము. తులసీదాసు "అయోధ్య ప్రజలు రామరాజ్యంలో చాల సుఖసంతోషములతో నుండిరి. అచ్చట మూర్ఖులు, వితంతువులు, రోగులు మొదలగువారు లేరు. అందఱు సదాచారాపరాయణులై, నిగ్రహముతో పవిత్రజీవనం గడిపిర"ని వ్రాసెను. ఆదర్శరాజ్యం ఎలా ఉండవలసినది రాముడు లోకమునకు చూపెను. రాముడు ప్రజల శ్రేయస్సు కొఱకు నేను సీతాదేవిని కూడ త్యజించగలనని చెప్పెను. నిజముగానే అలాంటి పరిస్థితి వచ్చెను. అప్పుడు రాముడు సీతాదేవి యొక్క సుఖం గురించి విచారించలేదు.

## 10. సీతాదేవిని విడచిపెట్టుట :-

ప్రభువు సైనికులతో, అయోధ్య ప్రజలు నన్ను గుఱించి ఏమి చెప్పుకొనుచున్నారో, విని వచ్చి చెప్పవలసినదని ఆజ్ఞాపించెను. సీత కూడ

వెంట ఉండెను. ప్రభూ! అమ్మగారి గురించి ప్రజలు చెడ్డగా చెప్పుకొను చున్నారని విన్నవలసివచ్చెను. రావణుని యింటిలో ఇన్ని సంవత్సరములు ఉండినప్పటికి మీరు ఈమెను ఇంటిలో ఉంచుకొన్నారు. ఈ విషయమున ప్రజలు మిమ్ములను నిందించుచున్నారని వేగులవారు శ్రీరామునకు విన్నవించిరి.

రామాయణంలో లంకాయుద్ధం ముగిసిన తరువాత సీతాదేవి అగ్ని ప్రవేశం చేసినట్లు వ్రాయబడినది. సీతాదేవి మహాపతివ్రత. సీతాదేవి యొక్క స్మరణవలన మన హృదయం పవిత్రమగును. కాని రాముడు సీతను నిందించిన వారికి శిక్ష వేయలేదు. ఆయనకు సీతాదేవి "నిర్దోషి" అని తెలియును. అయినప్పటికి ప్రజలకు పవిత్రమైన చరిత్రను తెలుపుటకు "సీతను త్యజించుట" కే ఆయన నిర్ణయించెను.

రాముడు మితభాషి. ఆయన 'మాటకు గాక' 'చేత'కు ఎక్కువ విలువనిచ్చెను. లక్ష్మణుని పిలిచి మీ వదినను రథంలో కూర్చొనబెట్టుకొని అరణ్యంలో విడచి రావలసినదని చెప్పెను. లక్ష్మణునికి కోపం వచ్చెను. లక్ష్మణుడు "సీతాదేవిపై నిందమోపు వారికి శిక్ష ఎందులకు విధించవని" అడిగెను. అప్పుడు రాముడు "లక్ష్మణా, నేను చాల ఆలోచించిన పిదప ఈ నిర్ణయం తీసికొనినాను. ఈ పని నీవు చేయక తప్పదు. నా ఆజ్ఞను నీవు పాటించకతప్పదని" చెప్పెను.

లక్ష్మణునికి చాల దుఃఖము వచ్చెను. యోగి మరియు జ్ఞాని యగుట తేలికగాని సేవకుడుగ నుండుట చాల కష్టము. సేవకుడు తన సుఖమును గురించి విచారించుట విడువవలయును. సేవకుడు స్వసుఖమును త్యజించవలసివచ్చును. లక్ష్మణుడు యజమాని యొక్క ఆజ్ఞను మెదలకుండ అమలుపరచెను.

లక్ష్మణునకు చాల ఏడ్పు వచ్చెను. సీత కారణమడుగగా, ప్రభువు మిమ్ములను త్యజించెనని, ఇచ్చటకు దగ్గరలోనే మహర్షి వాల్మీకి ఆశ్రమమున్నది. అచ్చట మీరు ఉండవలసినదని చెప్పెను.

లక్ష్మణుడు సీతాదేవిని విడచి అయోధ్యకు తిరిగి వచ్చెను. సీతాదేవి ఒంటరిగ అడవిలో ఏడ్చుచుండెను. మహర్షి శిష్యులు వాల్మీకికి సమాచారం తెలిపిరి. అప్పుడు వాల్మీకి వచ్చి "అమ్మా! నీవు నా కుమార్తెవు. నీ తండ్రి జనకుడు నాకు మిత్రుడు. నీవు నా దగ్గర ఉండుము. అన్ని చక్కబడునని చెప్పెను. వాల్మీకి సీతాదేవిని ఒప్పించి, ఆశ్రమమునకు తీసికొని వెళ్ళెను. ఆ యాశ్రమములో శ్రీరామునికి యిద్దఱు పుత్రులు జన్మించిరి, వారికి 'లవకుశులని' నామకరణము చేయుబడినది.

'శ్రీమద్భాగవతము' 'గంగ' ఒడ్డున రచించబడినది. 'రామాయణము' తమసానది ఒడ్డున వ్రాయబడినది. వాల్మీకి యొక్క ఆశ్రమము తమసానది ఒడ్డున కలదు. ఆయన లవకుశులకు రామాయణం నేర్పెను. మొదటి కథ రాముని యొక్క సభలో లవకుశులు గానం చేసిరి.

'రాముడు సీతను త్యాగము చేయుట మంచిదికాదు', సింహాసనం మీద రాముడొక్కడే కూర్చొనుట చూచిన నాకు దుఃఖము వచ్చుచున్నది. 'సీతారాములు' సింహాసనముపై కూర్చొని యుండగ దర్శనము చేసికొనవలెనని నాకు కోర్కెగా యున్నదని వశిష్ఠ మహర్షి చెప్పెను.

రాముడు వశిష్ఠుని పాదములు పట్టుకొని ఈ విషయంలో నాకు ఏమీ చెప్పవద్దు. నేను అన్ని ఆలోచించి అర్థం చేసికొని ఇటుల వ్యవహరించినానని చెప్పెను. రాముడు యజ్ఞం చేయవలసి వచ్చెను. ప్రజలకు మార్గదర్శకుడుగ నుండవలయును. స్త్రీ కాని పురుషుడు కాని ఒంటరిగ యజ్ఞము చేయుటకు అధికారము లేదని వశిష్ఠుడు రామునితో చెప్పెను. మీరు యిద్దఱు కలసి మాత్రమే యజ్ఞం చేయవలెను. రాముడు సీతాదేవిని మరల పిలిపించవని చెప్పెను. అప్పుడు వశిష్ఠుడు రామునితో మీరు రాజు కనుక ఏ రాజకన్యనయిన ద్వితీయ వివాహము చేసికొనుము, భార్య లేకుండా యజ్ఞం జరుగదని చెప్పెను. రాముడు వశిష్ఠునితో "ఆచార్యా! లోకములోని ప్రతి స్త్రీ నాకు మాతృసమానురాలు కనుక నాకు రెండవ వివాహము జరుగదు అని చెప్పెను." సీతాదేవిని పిలువకుండ, ద్వితీయ వివాహము చేసికొనకుండ, యజ్ఞము చేయు అర్హతమీకులేదని వశిష్ఠుడు

రామునితో చెప్పెను. అప్పుడు రాముడు ఆలోచించి సీతాదేవి యొక్క బంగారు విగ్రహం చేయించెను. శ్రీరాముడు యజ్ఞంలో కూర్చొనునప్పుడు సీత యొక్క బంగారు విగ్రహమును ప్రక్కన పెట్టుకొని కూర్చొనెను.

## 11. రామాయణ కథ :-

వాల్మీకి మహర్షిని యజ్ఞమునకు రావలసినదిగా ఆహ్వానము వచ్చెను. యజ్ఞము యొక్క విరామ సమయములో లవకుశులు రామాయణ కథను చెప్పుచుండిరి.

రామునికి, వాల్మీకి మహర్షికి యిద్దరు బాలక శిష్యులున్నారని, వారు రామాయణ కథను చాల బాగా చెప్పుచున్నారని తెలియవచ్చెను. రామాయణంలో 24 రోజులు ఈ కథ నడచినట్లు, మరియు రామునితో పాటు అయోధ్య ప్రజలు విన్నట్లు వ్రాయబడినది. శ్రోత యొక్క ఆసనం, వక్త యొక్క ఆసనం కన్న ఎత్తు ఉండరాదు. ఇది సనాతన ధర్మము యొక్క మర్యాద. రాముడు కూడ కథ వినునప్పుడు క్రింద కూర్చొనెను.

రాముడు లక్ష్మణునితో ఈ బాలకులను కలవవలయునని కోర్కెగా నున్నదని చెప్పెను. రాముడు లవకుశులను కలిసెను. వస్త్రములు, ఆభరణములు యిచ్చి వారిని గౌరవించెను. అప్పుడు లవకుశులు వస్త్రాభరణములు తీసికొనలేదు. మేము అడవిలో నారచీరలు ధరిస్తూ నివశిస్తున్నాము. మాకు వీనితో యేమి పని ఉన్నదని చెప్పిరి. అప్పుడు రాముడు ఈ బాలకుల తల్లి దండ్రులెవరైనది వివేకముతో తెలిసికొనమని చెప్పెను. అప్పుడు లవకుశులు మేము వాల్మీకి యొక్క శిష్యులమని చెప్పిరి.

లక్ష్మణుడు ఇది ఆయునకు తెలిసునని, మీ తల్లిదండ్రులెవరైనది చెప్పమని అడిగెను. అప్పుడు లవకుశులు రాముడు ఈ ప్రశ్న సనాతన ధర్మ మర్యాదకు విరుద్ధముగ వేసివాడనిరి. మా తల్లి దండ్రులెవరైనప్పటికి అది తెలిసికొనవలసిన అవసరం రామునికేమున్నదని జవాబు చెప్పిరి.

లవకుశులు రామాయణ కథ చెప్పినప్పుడు రామునియొక్క రాజ్యాభిషేకం వరకు మాత్రమే, రాముని చరిత్ర వర్ణించిరి. రాముడు లవకుశులతో మీరు రామచరిత్ర వినిపించెదరా అని అడుగగా, గురువుగారి ఆజ్ఞ లేదని చెప్పిరి. రాజ్యాభిషేకం తరువాత కథ, కథలో చెప్పినట్లు లేదు.

లవకుశులు వాల్మీకి వెంట ఆశ్రమమునకు తిరిగి వచ్చిరి. సీతతో, "అమ్మా! మేము గురువుగారితో అయోధ్యకు వెళ్ళినాము. అక్కడ 'రామ'నామంకల ఒక రాజున్నాడు. ఆయన యజ్ఞం చేయుచున్నాడు. ఆయన యజ్ఞంలో కూర్చొన్నప్పుడు బంగారపు స్త్రీ మూర్తిని వెంట తీసికొని కూర్చొనెను. ఆ మూర్తి నీవలె యున్నది. అని చెప్పిరి.

అప్పుడు సీతాదేవి రాముడు యజ్ఞం చేస్తున్నాడని వినెను. ఇది విని ఆమె ఆనందించెను. ప్రభువు సీతాదేవిని త్యజించలేదు. ఒక్క రాణిని మాత్రమే త్యజించెను. సీతారాములు రోజూ తోడుగనే నివశించెదరు. వారు నిత్యం సన్నిహితులే. వాల్మీకి రామకథ వ్రాయుట మొదలిడినప్పుడు రామునికి ఏమి ఉపమానం యివ్వవలయునని ఆలోచించెను. ఆయన ఆలోచనతో అలసిపోయెను. రాముని వంటివారు మరెవ్వరు లేనప్పుడు మరి ఎవ్వరితో పోల్చగలను. రాముని యొక్క గుణములు అనన్యమైనవి. మనుష్యుని బుద్ధి అల్పం. శంకరుడు పార్వతితో దేవీ! నేను రామకథ చెప్పుచున్నాను. ఆయన నామం జపిస్తున్నాను. కాని రాముడు ఏమి చెప్పుచున్నాడో నాకు సరిగా తెలియదు. రాముని గుణములకు అంతంలేదు. లోకంలో ఎన్ని మహత్తర గుణములు కలవో అవి అన్ని రామునిలో నిండియున్నవి. పురుషుని జీవితం రామునివలె నుండవలెను. ధర్మము యొక్క ఆదర్శమును లోకమునకు చూపుటకు మాత్రమే సీతా రాములు ఈ లోకమునందు ఉద్భవించిరి అని చెప్పెను.

## 12. జగజ్జనని, లోకమాత సీతాదేవి :-

స్త్రీ యొక్క ధర్మము :- సీతాదేవి చరిత్ర, అతి దివ్యము. వాల్మీకి తన రామాయణములో సీతపక్షమే ఎక్కువ వర్ణించెను. సీతా

దేవిని వర్ణిస్తూ, వర్ణిస్తూ వాల్మీకి హృదయం ద్రవించినది. వాల్మీకి రామాయణంలో, రామచరిత్ర కంటె సీతాదేవి చరిత్రయే ముఖ్యముగ చెప్పబడినది. రామాయణంనుండి సీతాదేవి చరిత్ర తీసివేసిన మరి ఏమి ఉండదు. రామాయణంలో సీతాదేవి ఆదర్శ స్త్రీ ధర్మం నేర్పెను.

శాస్త్రంలో పుత్రుడు యోగ్యుడయిన తల్లిదండ్రుల వంశము ఉద్ధరింప బడునని చెప్పబడెను. కాని పుత్రిక యోగ్యురాలయిన రెండు వంశములు ఉద్ధరించబడును.

కొంతమంది పుత్రుడు పుట్టిన తీపి పంచుదురు. పుత్రిక కల్గిన చింతిం చుదురు. ఆడపిల్ల పుట్టుట తప్పా? కుమారుడు కల్గిన వంశమునడచునని అపేక్షించెదరు. మగపిల్లవాడే కావలెనని ఆగ్రహించరాదు.

స్త్రీ యోగ్యురాలయిన భర్తను మంచిమార్గములో నుంచగలదు. పురుషుడు కామాంధుడయిన స్త్రీ చెప్పు చేతలలో నుండును. ఈ కారణమున స్త్రీ యోగ్యురాలయిన పురుషుని మంచిమార్గములో నుంచవచ్చును. యోగ్యురాలైన స్త్రీ పతిని పాపము నుండి తప్పించి సత్సంగము వైపు మరల్చును. ఈ విధముగ యోగ్యురాలైన స్త్రీ ధర్మమార్గమును, మోక్ష మార్గమును చూపునని చెప్పబడెను.

స్త్రీ, ధర్మము ఉత్తమం. స్త్రీ స్వధర్మమును ఆచరించిన ఆమెకు గృహమందే మోక్షము కల్గును. స్త్రీ యిల్లు వదలి బయట తిరగవ లసిన పనిలేదు. అలా చేసిన, ఆమె పతనం చెందును. ప్రతి స్త్రీ యింటిలోనుండి, గృహిణీ ధర్మము ఆచరించిన, పవిత్రంగా నుండుటకు అనుకూలంగా నుండును. శాస్త్రములందు స్త్రీకి భగవంతుని దర్శనం తొందరగా అగునని చెప్పబడినది. ఎందుచేతనన, వారిలో సమర్పణ భావం సేవాభావం కూడ, ఎక్కువగ ఉండును. స్త్రీ యింటిలోని ప్రతి ఒక్కరిపైన ఈశ్వరభావముంచి, అందరికి సేవ చేస్తూ, పరమాత్ముని ఆరాధించినచో, గొప్పగొప్ప యోగులు, సన్యాసులు తపశ్శక్తితో పొందే మోక్షము, ఆమెకు యింటిలోనే సులభముగ లభించును.

పురుషుడు పని చేస్తూ చేస్తూ అనేక తప్పులు చేయును. పురుషుడు ధన సంపాదనకై చేసిన తప్పులలో భాగం స్త్రీకి పొందవలసిన పని ఉండదని శాస్త్రములలో చెప్పబడినది. ఎందుచేతననగ భర్త ఏ పుణ్యకార్యము చేసినను, దానిలో భాగం స్త్రీకి లభించును. పతిలో ఈశ్వరభావం ఉంచకున్న, ఇహ, పరలోకములు రెండు స్త్రీ వదులుకొనవలసివచ్చును.

పతిసేవ చేయుట స్త్రీ పరమధర్మము. రామాయణంలో సీతాదేవి 'పతి సేవ' ఉత్కృష్టమైన తపస్సు అని చెప్పినది. పతివ్రతయైన స్త్రీ పరమాత్మకు తల్లికాగలదు. స్త్రీలో భగవంతుని పుత్రునిగా పొందగల శక్తి గలదు. పతి సేవ వలన చిత్తశుద్ధి కలుగును. చిత్తశుద్ధి వలన పరమాత్మ ప్రాప్తి కలుగును. ఇట్టి పతివ్రత స్త్రీ గుడికి వెళ్ళవలసిన ఆవశ్యకత లేదు.

యోగ్యురాలయిన స్త్రీ తన పిల్లలకు ధర్మశిక్షణ యిచ్చును. కొంత మంది స్త్రీలు నేను యింటిలో చాల కష్టం చేస్తున్నాను. ఇదే పెద్ద సేవ. ఇంటిలోని వారందఱు నన్ను పొగడవలెనని ఆశింతురు. భగవంతుడు ప్రసన్నుడయినప్పుడు నిరాశపడవలసిన పనిలేదు. స్త్రీలు స్వధర్మమును తప్పక ఆచరించెదరు గాక!

## 13. సీత యొక్క అమృతవాక్కు :-

సీతాదేవి లోకమునకు స్త్రీ ధర్మము నేర్పినది. సీతలో సద్గుణములన్నియు మూర్తీభవించినవి. రాక్షసులతో యుద్ధము చేయునప్పుడు రాముని నేత్రములు ఒక్కచోట క్రోధముతో ఎర్రనయ్యేను. కాని సీతకు మాత్రం జీవితంలో ఎప్పుడు కోపము రాలేదు. ఆమె జీవితంలో ఎప్పుడు కఠినముగ మాట్లాడలేదు.

ఇంటిలో కలతలు వచ్చినచో ఎప్పుడును బిగ్గరగా మాట్లాడవద్దు. గట్టిగా మాట్లాడుటవలన వాదోపవాదములు కల్గును. దెబ్బలాటవచ్చును. అన్ని పాపములకు మూలం నోటి మాట. శరీరంలో నాలుకలో తప్ప అన్ని భాగములలో ఎముకలు కలవు అందువలన నాలుక ఇష్టము వచ్చినట్లు మాట్లాడును.

రాజసూయయాగంలో ద్రౌపది దుర్యోధనుని అవమానించుట వలన మహాభారత యుద్ధం జరిగినది. సీత జీవితంలో ఒక్కసారి మాత్రం కఠి నముగ మాట్లాడవలసిన సందర్భము వచ్చెను. మాయావి మారీచుని 'మోసపు కేక' వలన సీత భయపడినది. ఆమె రాముడు ఆపదలో నున్నాడని భావించుట వలన లక్ష్మణునితో కఠోరముగ పలుకవలసివచ్చి నది. ఇందువలన ఆమె రావణుని వలన దుఃఖము, బాధ పొందినది. కఠినముగ మాట్లాడుట అన్ని అనర్థములకు మూలము.

కర్కశమైన మాట విషము వంటిది. శివుడు విషమును కంఠములో నుంచెను. ఎవరైన మిమ్ములను నిందించిన మీరు దానిని త్వరితముగ మరువవలయును. నేను 'మృదుమధురముగ' మాట్లాడుదునుగాక! అని దృఢముగ నిర్ణయించుకొనవలెను. పనివారి వల్ల తప్పు జరిగిన మృదువుగ మందలించవలెను. మధురముగ మాట్లాడువారికెప్పుడు రోగమురాదు. శత్రువులుండరు. శ్రీకృష్ణుని చేతిలో మురళి ఎందుకున్నది? మురళి మంచివారితోను, చెడ్డవారితోను కూడ మధురముగ పాడును. వేణునా దము విని జింక పరుగెత్తివచ్చును. పాము కూడ వచ్చును. కఠినముగ మాట్లాడక సదా మృదువుగ మాట్లాడవలయును.

స్వలాభం కొఱకు అందఱు మృదుమధురంగా మాట్లాడుదురు. భగ వంతుడు నాలుకనిచ్చినది మధురంగా మాట్లాడుట కొఱకే! కఠినంగా మాట్లాడుటవలననే కలియుగం ప్రవేశించినది.

## 14. సీతాదేవి యొక్క పతివ్రత ధర్మము:-

సీత ఎల్లప్పుడు మధురంగ మాట్లాడును. రాముడు, శివధనుస్సు విరచినప్పుడు, జనక మహారాజు, దశరథ చక్రవర్తికి, "కుంకుమ పత్రము" పంపెను. దానిలో మహారాజును సపరివారముగ సీతారాముల వివా హమహోత్సవమునకు బయలుదేరి రావలసినదని తెల్పెను. రాజదూత దశరథ మహారాజునకు 'శుభలేఖ' యిచ్చెను. విశ్వామిత్ర మహర్షి రామ లక్ష్మణులను తీసికొని వెళ్ళినప్పటినుండి, ఏ సమాచారం తెలియలేదు.

దశరథ మహారాజు నారాముడెలా ఉన్నాడోనని విచారించు చుండెను. మిథిల నుండి వచ్చిన పత్రిక చదివి దశరథుడు చాల సంతోషించెను. రావణుడు విరవలేనటువంటి 'శివధనస్సు' నా రాముడు విరిచేసెనని సంతసించెను. దశరథుడు రాజదూతకు ఒక హారము యిచ్చెను. రాజ దూత దశరథునితో "రాజా! మేము కన్య తరపు వారము. నేను మీరి చ్చిన బహుమానమును ఎట్లు తీసికొనగలను అనెను. అప్పుడు దశరథుడు నేను సంతోషముతో యిచ్చినది నీవు తీసికొనవలయునని చెప్పెను." ఇది విని రాజదూత మహారాజుతో, "రాజా! సీతాదేవి ఎప్పుడు నన్ను సేవ కునిగ భావించ లేదు, నేను ఆమె కంటె వయస్సులో పెద్ద గనుక తండ్రిగ చూచుచున్నది, నాకు కూడ ఆమె నాపుత్రిక అనిపించుచు న్నది అనెను. రామాయణంలో సీత జనకపురి విడిచివెళ్ళునప్పుడు, ఇంటి దాసదాసీలు, పశుపక్ష్యాదులు, ఏడ్చుచుండెనని" వ్రాయుబడినది.

సీత ప్రేమమూర్తి, ఆమె పతివ్రత ధర్మము చాల గొప్పది. ఆమె యొక్క నిగ్రహం, సౌమ్యత, పాతివ్రత్యం, విశ్వంలో చూడటానికి ఎచ్చట లభించదు.

ఏకనాథ్ మహారాజ్ రామాయణంలో హనుమంతుడు, సీతను వెదకు టకు లంకకు వెళ్ళునప్పుడు శ్రీరాముని "రాజా! నేను సీతను ఎప్పుడు చూడలేదు. ఆమెను గుర్తించగల్గుటకు ఏదయిన ఒకలక్షణం నాకు సెలవి వ్వండి అని కోరెను," అప్పుడు రాముడు "ఆమె చాల తెల్లగ ఉండును. ఆమె శిరోజములు చాలబాగుండును. కళ్ళు దివ్యతేజస్సుతో ఉండునని" చెప్పెను. హనుమంతుడు, స్వామి! నేను బ్రహ్మచారిని నేను ఏ స్త్రీని ముఖం వైపు చూడను అని చెప్పెను.

కామానికి మూలం సంకల్పం అయిఉన్నది. స్త్రీ పురుషులెవరైన దేహస్మరణ చేయుకున్నంతవరకు, కామము మనిషిలో ప్రవేశించదు. హనుమంతుడు సీత యొక్క అలాంటి లక్షణం నాకు చెప్పమని, అది నాకు గుర్తుండేట్లుగ ఉండవలెనని రాముని కోరెను. అప్పుడు రాముడు సీత ఎక్కడ ఉన్నా నా నామ జపం చేస్తూ ఉంటుంది. అచ్చట

ద్వారం దగ్గర నుండే నీకు 'రామనామ' ధ్వని వినిపిస్తుంది. అప్పుడామె సీత అని గుర్తించుమని చెప్పెను. లోకాపవాదము వలన రాముడు సీతను త్యాగం చేయుటకు ఆలోచించెను. అప్పుడు రాముడు లక్ష్మణునితో, నీవు సీతాదేవిని 'అడవి' లో విడిచి రమ్మని ఆజ్ఞాపించెను. సీత అడివిలో రథము నుండి దిగిన తరువాత లక్ష్మణునికి ధైర్యము నిలువ లేదు. బాలుడివలె ఏడ్చెను. అప్పుడు సీత నీవు ఎందుకు ఏడ్చుచున్నావని అడిగెను. ప్రభువు నాకు అలాంటి ఆజ్ఞ యిచ్చారు, అని లక్ష్మణుడు చెప్పెను. ప్రభువు ఏమి చేసినా అది మేలే చేసెనని సీత చెప్పెను. "పతి ఆజ్ఞపాలించుట నా ధర్మము. ఈ ఋషులు నన్ను, నీపతి నిన్ను ఎందుకు త్యజించెనని అడిగెదరేమో అని భయంగా ఉన్నది. నేను ఆత్మ హత్యచేసికొనుటకు వీలులేదు. ఎందుకనగా నా గర్భములో సూర్యవంశపు అంకురం వృద్ధిచెందుచున్నది. దాగురించి నీవు భయపడవద్దు. ఆయనకు నాపై ఎంతప్రేమ ఉన్నదో అది నాకు తెలుసు! ఇప్పుడు ఆయన సేవ ఎవరు చేస్తారు? వారు ఏ పరాయి స్త్రీని అంటుకొనరు. నేను ఇప్పటి వరకు చెప్పలేదు. కాని ఇప్పుడు చెప్పుచున్నాను. నేను ఆయన పాదసేవ చేసినప్పుడు మాత్రమే ఆయనకు నిద్రవచ్చును. ఇప్పుడు నీవు పెద్దన్న పాదసేవ చేస్తూ ఉండుము." అని కూడ సీత చెప్పెను. సీత యొక్క మనసులో రామునిపై అనన్య ప్రేమ, ఆదరం నిండియున్నవి.

## 15. లోకమాత సీతాదేవి:-

సీతప్రేమమూర్తి, దయకు సముద్రము వంటిది. రామాయణంలో ఒక ప్రసంగము కలదు. జయంతుడు సీత ఎదుట తప్పు చేసెను. అప్పుడు రాముడు జయంతుని చంపుటకు సిద్ధమయ్యెను. కాని సీతమ్మ జయంతుని క్షమించెను. రాముడు రావణుని చంపెను. హనుమంతునకు, రాముడు అశోక వనమునకు వెళ్ళి సీతను తీసికొని రావలసినదిగ ఆజ్ఞ యిచ్చెను. సీత అశోక వృక్షము క్రింద రాముని ధ్యానించుచు కూర్చొనెను. హనుమంతుడు నమస్కరించి, "అమ్మా! మీ దాసుడు మీకు రాముని దర్శనం చేయించును. మీరు త్వరగా బయలుదేరండి"

అని చెప్పెను. సీత ప్రసన్నురాలయి, హనుమంతునకు అనేక దీవెనలు యిచ్చెను. హనుమంతుడు సాధువులకు సద్గురువు. ఏ చిన్న ఊరిలో నయిన రామమందిరము లేక పోవచ్చు, కాని తప్పక హనుమంతుని మందిరము ఎంత చిన్నదైన ఉండును. సీత రాముని సేవలో నున్నప్పుడు, హనుమంతుడు బాలకుని వలె మారును. ఆయన అమ్మతో, "నాకు ఒకటి అడుగవలయునని కోర్కెగానున్నది. మీకు అది యివ్వక తప్పదని పలికెను. సీత హనుమంతునితో, "నేను నీకు లోకములో జయ జయ ధ్వానములు పల్కుదురని ఆశీర్వదించాను" అని చెప్పెను. హనుమంతుడు, అమ్మా! నేను లంకకు వచ్చినప్పుడు రాక్షసులు మిమ్ములను ఇబ్బంది పెట్టుచు, బెదరించుట నాకళ్ళతో చూచాను. రాములవారు రాక్షసులను చంపెనుకాని కొద్దిమంది రాక్షస స్త్రీలు మిగిలియున్నారు. మీరు ఆజ్ఞ యిచ్చిన నేను అందరిని చంపుదునని పలికెను. అప్పుడు సీత, ద్వేషమునకు బదులు, ప్రేమనే ఇవ్వవలెనని, నిదర్శనము చూపెను.

అడవిలో ఒక బోయవాని వెనుక పులి పడెను. అతడు చెట్టు ఎక్కెను. పులికి చాల ఆకలిగనుండెను. చెట్టు కొమ్మ మీద ఒక ఎలుగుబంటి కూర్చొనెను. పులి ఈ రెంటిలో ఏదో ఒకటి క్రిందకు దిగిన, దానిని నేను తిందునని తలచి, అది ఎలుగుబంటితో, "బోయవానిని" నీవు క్రిందకు పడవేయుము, నేను వానిని తిందునని చెప్పెను. అప్పుడు ఎలుగుబంటి, మేము ఇద్దఱము ఒక చెట్టు మీద ఆధారపడి కూర్చొని యున్నాము. కనుక వానిని క్రిందికి నెట్టనని చెప్పెను. కాని బోయవాడు కృతఘ్నుడు. అతడు ఎలుగుబంటిని మోసగించి నిర్దయగ క్రిందకు పడత్రోసెను, అప్పుడు పులి "నిన్ను ఎవరైతే రక్షించారో దానిని నీవు చంపుటకు సిద్దపడినావు." అని మనిషితోచెప్పెను. సజ్జనుల ఉపకారం దుర్జనులు మరచిపోయెదరు. వారి కర్తవ్యం వారు నిర్వహించరు. సజ్జనులైనపురుషులు, వారి గుణమును, సదాచారమును ఎల్లప్పుడు రక్షించుదురు.

సీత హనుమంతునితో, కుమారా! విరోధమునకు బదులు ప్రేమను

యున్నవలెను. రాక్షస స్త్రీలు రావణుని ఆజ్ఞననుసరించి, నన్ను విసిగించిరి. కాని ఈ దుఃఖము కర్మ యొక్క ఫలము ఇప్పుడు నేను అయోధ్య వెళ్ళుచున్నాను. వీరిపై నాకు దయగల్గుచున్నది. ఈ రాక్షసులకు ఏదైన వరము యిచ్చి వెళ్ళవలెనని నాకు కోర్కెగా యున్నదని పలికెను.

రాముడు రాక్షసులతో యుద్ధము చేయునప్పుడు అప్పుడప్పుడు చాల కఠినుడయ్యెను. సీతకు రాక్షస స్త్రీలపై దయగలిగినది. రామునకు అప్పుడప్పుడు కోపము వచ్చెను. కాని సీతమనస్సులో ఎవ్వరిపైన చెడ్డ భావము లేదు. సీతమాత రాక్షసులను చంపుటకు నిరాకరించినప్పుడు, హనుమంతుడు సీతతో, "అమ్మా! ఇంత దయగల స్త్రీని, జగత్తులో నేను ఎక్కడ చూడలేదు". రామునకు తల్లి కౌసల్య. కాని సీతకు తల్లి ఎవ్వరు లేరు. సీతామాత అందరికి తల్లి. అందరిలోకి ఆమె గొప్పది. లోకమాతకు తల్లి ఎవరు కావలెను? సీత యొక్క జననము, అసాధారణము, దివ్యము నయిఉన్నది. సీతాదేవి భూమి నుండి వచ్చినది. భూమిలోనే కలిసి పోయినది. సీత యొక్క కష్టము చాలా శుభకరమైనది.

## 16. సీతా రాముల నిత్య సంయోగము:-

వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు, ఆఖరియజ్ఞం నైమిశారణ్యంలో చేసినట్లు, అచ్చట జలపాతము ఉన్నట్లు వ్రాసెను. అచ్చట సీతమ్మ భూమిలో కలసిపోయెను. రాముని యజ్ఞము యొక్క ఆహ్వానము వాల్మీకికి వెళ్ళెను. వాల్మీకి ఏ విధముగనయిన సీతరాములు బంగారపు సింహాసనం మీద కలసి శోభిల్లునప్పుడు, కనులార వారిని దర్శించవలయునని కోరుకొనెను.

ఒకసారి రాముని కొలువులో వాల్మీకి యీ విధముగ చెప్పెను, అరువది వేల సం.లు నేను తపస్సు చేసినాను. మనసా, వాచా, కర్మణ్యా నేను ఎప్పుడు తెలిసి తప్పు చేయలేదు. ఎప్పుడు అబద్ధం చెప్పలేదు. నేను ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను. సీతాదేవి చాల పవిత్రురాలు. పూర్తిగ నిర్దోషి. ఆమె నా ఆశ్రమంలో ఉంటున్నది. రాముడు మీకు సేవచేయు

చున్నాడు కాని మీరు రాముని గుర్తించుటకు ప్రయత్నం చేయుటలేదు. సీత మహనీయురాలు, అట్లు కాకున్న నాకు దుర్గతి పడుతుంది. అని వాల్మీకి మహర్షి అయోధ్య ప్రజలతో ప్రతిజ్ఞ చేసి చెప్పెను.

సీత యొక్క స్మరణ సలుపుచూ, సలుపుచూ ఋషుల హృదయాలు కరిగి, వారు గద్గద కంఠముతో, అయోధ్య ప్రజలకు చెప్పుట మొదలు పెట్టిరి. మీకు సీతమ్మ తల్లిపై దయకల్గుట లేదా? మీరు రాము నితో, తల్లిని త్వరగా యింటికి తీసికొని రావలసినదని, లేకున్న మేము అన్నము, నీళ్ళు విడచి ప్రాణత్యాగం చేస్తామని చెప్పండి "సీతా దేవి పూర్తిగ నిర్దోషి".

తరువాత ఋషి రామునితో, మీది అన్ని బాగున్నది కాని సీతను విడిచిపెట్టుట భావ్యముగ లేదు. సీత నా పుత్రిక 'గొప్ప పతివ్రత' అనెను.

రాముడు సింహాసనము నుండి దిగి వాల్మీకి కాళ్ళు పట్టుకొనిరి. ఋషి పాదములపై తల ఉంచి, నాకు సీతాదేవి నిర్దోషి అని తెలుసును. కాని అయోధ్య ప్రజలు మనసులోనిమాట చెప్పినారు. ప్రజలకు పవిత్ర మార్గమున ఆదర్శంగా నుండుటకు, నాకు ఇష్టం లేక పోయినప్పటికి, నేను ఆమెను పరిత్యజించితిని. సీత అయోధ్య వచ్చి వీదయిన మహా త్యము చూపించిన, దాని వలన అయోధ్య ప్రజలు ఆమె నిర్దోషి అని విశ్వసించిన, నేను ఆమెను తిరిగి పొందుటకు సిద్ధము అని పలికెను. వాల్మీకి ఆశ్రమమునకు తిరిగి వచ్చి, సీతతో, నీవు ఒకసారి అయోధ్యకు తప్పక వెళ్ళవలయును. నేను కూడ నీవెంట వస్తాను అని చెప్పెను. అప్పుడు వాల్మీకి రాముని వద్దకు వచ్చి సీతను తిరిగి పంపుటకు దినము నిర్ణయించవలసినదని చెప్పెను. రాముడు ఒక మంచి రోజు నిర్ణయించెను.

వాల్మీకితో పాటు సీత రాముని కొలువుకు వచ్చెను. ఆ రోజు కొలువు పూర్తిగ నిండిపోయెను. అయోధ్యలోని మొత్తం ప్రజలక్కడకు, సీత యొక్క మహత్మ్యము చూచుటకు వచ్చిరి. సీత వద్ద వాస్తవిక సౌందర్యము తప్ప ఏ అలంకరణ లేదు. రాముని విరహం వలన అన్నము

తినలేదు. తల్లి యొక్క శరీరము బలహీనముగ నున్నది. లవకుశులు ఆమె వెనుక వచ్చిరి. అయోధ్య ప్రజలు సీతను దర్శించుచున్నారు. సింహాసనం మీద రాముడు కూర్చొనెను. సీతాదేవి అయునకు, నమస్కరించి ఇట్లు చెప్పెను. నేను రాముని తప్ప ఏ పురుషుని స్మరించ లేదు. పతివ్రత ధర్మమును పాటించినాను. మనోవాక్కాయకర్మలా, రామునే స్మరించినాను. ఇప్పుడు నేను చెప్పిన వన్నియు నిజమైన ఓ భూమాతా! నీవు నాకు మార్గము ఇవ్వు, నేను ఈ విశ్వంలో ఉండవలసిన పని లేదు. సీత నోటి వెంట ఈ విధముగ మాటలు వచ్చుట తోటనే భూమి నుండి బంగారపు సింహాసనము బయుటకు వచ్చినది. భూదేవి వెంటనే సీతను లేపుకొని సింహాసనము మీద కూర్చొనబెట్టుకొనెను. సీత ఆసీనురాలవగానే, లవకుశులు కంగారు పడిరి. ఏడెనిమిది సం.ల పిల్లలు వారు. రాముడు మీ తండ్రి, అయునకు సేవ చేయుండి అని తల్లి ఆశీర్వదించి చెప్పెను. అందరు చూచుచుండగనే సీత సింహాసనముతో పాటు భూమిలోనికి దిగిపోయెను. సీతాదేవి చరిత్ర అంత దివ్యము. ఆమె మాట, జన్మ, జీవనము, ప్రవర్తన మరియు ఆమె ఆఖరి లీల అన్నియు దివ్యములే. స్వధర్మమును ఆచరించిన వారి పేరు భగవంతునకు ప్రీతికరముగా నుండును. మీరు ధర్మమార్గముననుసరించి యుండవలెను. ఇంటిలో భర్తకు జబ్బు చేసిన అయున సేవ చేయుట మాని భార్య దేవాలయములకు వెళ్ళుట మంచిది కాదు. భగవంతుడు అట్టి సేవను స్వీకరించడు. సీతారాములు బంగారు సింహాసనంలో సదా విరాజిల్లుచుందురు, వారికి ఎడబాటు లేదు. నిజమైన వైష్ణవులు ఎల్లప్పుడు 'సీతారాములను' మాత్రమే దర్శింతురు.

## 17. శ్రీ రామాయణ దర్శనము:-

శ్రీరామ నామము:- శంకర భగవానుడు, రామాయణమునకు ప్రధానగురువు. రామచరిత్ర వర్ణన శివుడు 100 కోట్ల శ్లోకములలో చేసెను. రామకథ సముద్రము వంటిది. రాముని కథ నేను తయారు చేస్తున్నాను, కాని రాముడు ఎటువంటివాడన్నది నాకు పూర్తిగ తెలియలేదని

శివుడు చెప్పెను. ఇది శివుని యొక్క జ్ఞానము. రామనామము అన్ని వేదములసారము. అది తారక మంత్రము కూడ.

ఒకసారి శంకరుని కొలువునకు, దేవతలు, ఋషులు, రాక్షసులు అందఱు వచ్చిరి. శంకర భగవానుని కొలువున అందఱికి ప్రవేశము కలదు. ఎప్పుడు వెళ్ళిననూ ఆయన దర్శనమగును. రాత్రి 12 గం.ల తరువాత రాముని దర్శనం కొఱకు వెళ్ళిన, దర్శనం జరుగదు. ఎందు చేతనన రాముడు రాజాధిరాజు. శంకరుని కొలువు అన్ని వేళల తెరచి యుండును. సీతాదేవి దగ్గఱ అందఱికి ప్రవేశము దొఱకదు. రాముని కొలువులో, రాముని మర్యాదను పాటించు వారే ప్రవేశము పొందుదురు. రాముని ద్వారంలో హనుమంతుడు నిలబడి యుండును. ఆయన అను మతి లేనిదే రాముని దర్శనము జరుగదు. అందువలన భక్తులు ముందు హనుమంతుని సేవింపవలయును.

శంకరుని కొలువులో అందరికి ప్రవేశము కలదు. భూత, పిశాచ ములు కూడ వచ్చును. ఆయన కొలువు అందఱి కొఱకు కాకున్న, పాపం భూత గణములు ఎచ్చటికి వెళ్ళును? శివుని కొలువునకు, దేవ తలు, ఋషులు, రామాయణము అడుగుటకు వచ్చిరి. ఈ రోజులలో పిల్లలు చౌకబారు శృంగారపు కథలు చదువుచున్నారు. దీనివలన వారి మనస్సు పాడగును. వారి జీవితము చెడిపోవుచున్నది. వీటి బదులు రామాయణం చదివిన అందఱి పాపమునశించును. జ్ఞానము, వివేకము జనించును.

కృష్ణదేవాలయం విషయం వేరు, ఆయన నాదర్శనం కోరువారు. గోపిక వేషం వేసికొని, చీర కట్టుకొని, ముక్కు పుడక పెట్టుకొని రావ లయునని చెప్పెను.

రాక్షసులకు కూడ రాముడు ప్రియమైన వ్యక్తి. వారు కూడ రామా యణము చదువుదురు. వీరు శివుని దగ్గఱకు వచ్చి మాకు రామాయణం యివ్వవలసినదని కోరుదురు. రామాయణము శ్లోకములు 100 కోట్లు. దేవతలకు, ఋషులకు మరియు రాక్షసులకు శివుడు వాటిని సమానంగ

పంచెను. చివరికి ఒక శ్లోకం మిగిలెను. దానిని గురించి ముగ్గురు పోట్లా డుకొనసాగిరి. మహాదేవుడు అందరికి 10 అక్షరముల చొప్పున యిచ్చెను. ఇంకను రెండక్షరములు మిగిలెను. ఇది రాముని పేరు. నేను ఎవ్వరికి ఇవ్వననెను. శివుని కోవెలలో గణపతి మహారాజు కొలిల్లుమందును. ఆయన వాహనం ఎలుక, శివుని మెడలో పాము ఉండును. పాముకు, ఎలుకకు పుట్టుకలోనే విరోధముకలదు. కాని అవి శివుని సమక్షంలో శతృత్వమును మరచి పోయెను.

శివుని వాహనము నంది. పార్వతి వాహనము సింహము. ఈ రెండిం టికి కూడ పుట్టుకతోనే విరోధము కలదు. కాశీలో విశాలాక్షి మందిరము కలదు. కంచిలో కామాక్షి, మరియు మధురలో మీనాక్షి యొక్క మంచి దేవాలయములు కలవు. కాని పీఠములో సింహము ప్రతిష్ఠించబడినది. గరుడునకు పామునకు విరోధమైనప్పటికి శ్రీ నారాయణుని సమక్షంలో అవి శతృత్వమును మరచిపోవును.

రామనామము అన్ని వేదముల యొక్క సారము, చాల సులభము. చాల మధురముకూడ. రామనామమును పారాయణ చేయు భాగ్య శాలురగుభక్తులు, అస్మరణలోనే భగవదానుభూతిని పొందగలరు. శివుని కంఠములో రామనామము సదా ఉండును. అందువలన శివుడు విషము త్రాగినను అది అమృతమయ్యెను. మీ కుమారుడు మీ మాట వినక పోయినను, చివరికి ఎవరయిన మిమ్ములను నిందించినను అది మీకు విషం వలె అనిపించును. ఆ సమయమున రామనామం జపించిన ఆ విషము కూడ అమృత మగును.

## 18. శ్రీ రాముడు మరియు శ్రీ శ్యాముడు :-

శంకర భగవానుడు కంఠంలో శ్రీరామనామము ధరించెను. మీరు జపము చేయునప్పుడు రామ నామము ఒక్కటే చేయవద్దు. శ్రీరా మనామము చేయవలయును. విడిగా ఒక్కరామ నామముచేసిన ఎక్కువ లాభముండదు. సరియయిన గృహస్తునకు శ్రీదేవి కృపకూడ అవసరము. శ్రీ అనగా లక్ష్మి అని అర్థము.

పరమాత్మను ప్రేమించుట వలన నెమ్మదిగ స్వభావము బాగుప డును. మనస్సుకు శాంతికల్గును. సంసారములో నుంటూ, మనస్సు యొక్క పవిత్రతను కాపాడుకొనవలయునన్న భగవన్నామముపై అభిలాష కల్గియుండుము. సదా నామజపము చేయుము.

శ్రీరామునికి సేవచేసిన మీ మనస్సులో నుండు రావణ రూపము గల కామము నశించును. కామము నశించినప్పుడే కృష్ణ పరమాత్మ వచ్చి చేరును. రాముని తరువాత మాత్రమే కృష్ణ దర్శనమగును. కామ వాసనలను జయించినవారు మాత్రమే కృష్ణలీలను దర్శించగలరు. వాసన రెండురకములు. అవి స్థూలము మరియు సూక్ష్మము. ఇంద్రియములను బంధించునవి స్థూలవాసనలు. మనసుతోను, బుద్ధితోను తెలిసికొనునవి సూక్ష్మవాసనలు అగును. సూక్ష్మ వాసనలు, శ్రీరామ మరియు శ్రీకృష్ణ జపము చేయుట వలన మాత్రమే నశించును.

రాముడు సూర్య వంశములో జన్మించెను. కృష్ణుడు చంద్రవంశములో జన్మించెను. చంద్రుడు మనస్సునకు, సూర్యుడు బుద్ధికి అధిపతులు. మోహము నశించకుండ వాసన నశించదు. మోహము నశించకుండ ముక్తి లభించదు. ఆత్మ సదా బంధనరహితము. మనస్సు మోహబం ధమును కోరును. తులసీదాసు దీనికి చక్కని ఉదాహరణ యిచ్చెను. జీవుడు ఈశ్వరుని రూపమైనప్పటికి, అజ్ఞానము వలన సుఖదుఃఖముల ఆరోపణము జీవుడు తన మీద వేసికొను చున్నాడు. వేటగాడు చిలకను మరియు కోతిని పట్టుకొనుటకు ఉపాయము పన్నెను. చిలుక దానిలో చిక్కుకొని, అజ్ఞానము వలన ఎవరో నన్ను పట్టుకొని ఉంచినారని భావిం చును. చివరకు నిజంగానే వేటగాడు దీనిని పట్టుకొనును.

కోతికూడ అట్లే చేయును. కోతి కుండలో నుండి శనగలు తీసి కొనుటకు రెండు చేతులు దానిలో పెట్టును. కాని గుప్పిట నిండా శనగలుండుట వలన కుండ నుండిచేతులు బయటకురావు. అప్పుడు కోతి ఏదో భూతము నన్ను పట్టుకొనినదని భావించును. చేతులలోని శనగలు వదలిన కోతి యొక్క చేతులు బయటకు వచ్చును. ఈ విధముగనేసంసా

రము ఒక కుండ వంటిది. విషయవాసనలు శనగలు మరియు మనస్సు కోతి అయి ఉన్నవి. మనస్సు విషయ వాసనలను పెట్టుకొని యుండుట వలన బంధములను పొందుచున్నది. జీవుడు మాత్రము పరమాత్మతో కలసియుండును. వివేకము కలిగి సూక్ష్మ వాసనలను నశింపజేయుము. ఇందుకు సూర్యచంద్రులను తప్పక పూజించుము.

మనుష్యుడు కూడ రాముని వలె మర్యాదను పాటించిన అప్పుడు కృష్ణలీల యొక్క రహస్యం తెలిసికొనుటకు సాధ్యమగును. వేదముల మర్యాదను ఆచరించిన మనస్సు శుద్ధి అగును. మరియు భక్తి యొక్క అనుభవము కల్గును. శ్రీరాముడు మర్యాద కల ఉత్తమ పురుషుడు. శ్రీకృష్ణుని ప్రేమను జీవితంలో ఆచరించిన సుఖము కల్గును. శ్రీరాముడు మరియు శ్రీ కృష్ణుడు, పరిపూర్ణమయిన పరమాత్మ యొక్క అవతారములు. ఒక పరిమితి గల జీవుల నుద్ధరించుటకు ఎవరైతే జీవుడుగా పుట్టెదరో, అట్టివారిని అంశావతారులనియు, సమస్త జీవుల నుద్ధరించుటకు ఉద్భవించిన అవతారము సంపూర్ణావతారమని మహాపురుషులు చెప్పిరి.

భక్తి పై విరోధముంచరాదు. శ్రీ రామునిలో రెండు లక్షణములు లేవు అనుకొనవద్దు. రెండు అవతారములు పరిపూర్ణమయినవి. రాముడు చక్రవర్తి. ఆయన గో సేవ చేయుటకు ఎవరు అవకాశమివ్వలేదు. అందుచేత కృష్ణుడుగ గోసేవ చేయుటకు అవతార మెత్తెను. రామావతారములో లక్ష్మణుడు రామునికి చాల సేవ చేసెను. అందుచేత దాని ఫలితముగ కృష్ణావతారంలో లక్ష్మణుడు కృష్ణుని పెద్దన్న బలరామునిగ జన్మించెను. అన్ని కళలకు నిలయమయిన ఈశ్వరునకు మనమీద దయగలిగినప్పుడు, శ్రీరాముడు అవతారము ధరించియున్నాడు. ఈ అవతారములో తండ్రి ఆజ్ఞను పాలించుటకు, ధర్మపత్ని సీతతోను మరియు తమ్ముడు లక్ష్మణునితోను కలసి వనవాసమునకు వెళ్ళెను. రామకృష్ణుల లీలలలో ఏమియు తేడా లేదు. శాస్త్రములలో ముక్తి రెండు విధములని చెప్పబడినది. క్రమ ముక్తి, సద్యోముక్తి. రాముడు జీవునకుపమయూను

కూలంగా ముక్తి నిచ్చును. కృష్ణుడు జీవునకు యోగి కానప్పటికి ముక్తి నిచ్చును. ఇద్దరి లీల వేరువేరుగా మున్నది. ఒకరు దశరథుని మహలులో పుట్టెను. మరి ఒకరు కంసుని కారాగారములో జన్మించెను. ఒకరు పగలు 12 గం.లకు ఉద్భవించెను. రెండవవారు రాత్రి 12 గం.లకు పుట్టెను. మనిషి రోజుకు రెండుసార్లు త్రోవ తప్పును. పగలు 12 గం.కు ఆకలి కారణము వలన రాత్రి 12 గం.లకు విషయ వాంఛ వలన మీరు ఈ రెండు ఆకలులను విగ్రహించ గలిగిన ప్రయోజనము కల్గును. ప్రతి దినము పగలు శ్రీరాముని, రాత్రి శ్రీ కృష్ణుని స్మరించుము. ఇద్దఱు ఈశ్వరులు మిమ్ముల అనుగ్రహింతురు. మీపై దయచూపెదరు.

కృష్ణుని జీవిత రహస్యము తెలిసికొనుట కష్టము. రాముని మర్యాదను పాటించుట చాలా కష్టం. మీరు ఏదేవుని నమ్మి సేవించుచున్నను, ఏ సంప్రదాయమునకు చెందినవారైనప్పటికి రాముని సేవ చేయవలసియే యుండును. ఆయన లేక జీవితం ఉద్ధరింపబడదు. జగత్తులో ఎంత మంది దేవుళ్ళున్నారో వారి అందరి లీలలు ఆచరించుటకు సాధ్యం కాదు. కాని రాముని లీల ఆచరణ సాధ్యము. శివుడు శరీరము పై భస్మమును పూసుకొనును. మనం భస్మం పూసుకొన్న స్నానం చేయ వలసి యుండును. శివుడు విషం త్రాగెను. మనం కొంచెమైన విషం త్రాగ గలమా?

## 19. రామలీల మరియు కృష్ణలీల:-

ఒకసారి మన్మథుడు శంకరుని వద్దకు వెళ్ళెను. శివుడు కళ్ళు తెరచి చూచుట తోడనే కాముడు వశమైపోయెను. బాలకృష్ణుడు వెన్నదొంగ అని చెప్పటగలదు. గోపికలయిండ్లలో వెన్న తినవలయునన్న కోర్కె కృష్ణు నకు కల్గెను. కృష్ణుడు దొంగిలించును. సాధువులు ఇట్లు ఎప్పుడు చెప్పలేదు. ఎందుచేతననగా గోపికలు ప్రేమతో మా కన్నయ్య వెన్నదొంగ అని చెప్పిరి. గోపికలు అట్లు చెప్పగలిగిరి కాని మనం చెప్పరాదు.

తాళం పగలకొట్టి దొంగతనం చేసిన వారిని దొంగ అందురు. గోపి కలు తమ సర్వస్వము కృష్ణునకు సమర్పించిరి. కృష్ణుడు కాళీయ సర్పము

మీద, నాట్యము చేసెను. కాని మనకు పాము చూపిన వెంటనే భయము కల్గును. విషమును మింగిన తరువాత కృష్ణలీలలో, శివుని అను కరణ కూడ చేసెదరు. కృష్ణలీలలు వినుట కొఱకే! కాని ఆచరించుటకు కాదు. రాసలీల విషయ వాంఛలపై విజయము సాధించుటకు మాత్రమే, రాసలీల జీవుని మరియు ఈశ్వరుని యొక్క పవిత్ర సంగమము.

మన్మధునకు ఒకసారి గర్వము కలిగెను. ఆయన గర్విష్ఠియై కృష్ణుని వద్దకు వెళ్ళెను. మీకు నాకు పందెమని చెప్పెను. అప్పుడు కృష్ణుడు "శివుడు నిన్ను భస్మము చేసినాడు అది మరచితివా" అనెను. అప్పుడు మన్మధుడు "నేను సమయాసమయములు తెలిసికొనకుండ వెళ్ళినాను అందువలన ఓడిపోయినాను. దీనిలో ఆశ్చర్యపడవలసిన పని లేదు. తరు వాత రామావతారములో మీరు మర్యాదను ఆచరించినారు. అందరి స్త్రీలను మాతృ సమానులుగ చూసినారు. ఏకపత్నీ వ్రతమును పాటించి నారు. అందుచేతనే మీరు రావణుని ఓడించగలిగినారు. దీనిలో కూడ ఆశ్చర్యములేదు. ఎందుకనగ మీరు కృష్ణావతారంలో శరత్ పూర్ణిమ రాత్రిలో అనేక మంది స్త్రీలతో బృందావనంలో విహరించుచున్నప్పుడు కూడ నేను ప్రయత్నించెదను. అప్పుడు నేను మీ పై బాణములు వేసెదను. మీరు నిర్వికారముగ నున్నచో గెలుపు మీది కామాధీనులయిన గెలుపు నాది" అని చెప్పెను. కృష్ణుడు నీకు అట్లు కోర్కెయున్నచో అటులనే చేసెదము అనెను. స్త్రీలకు దూరంగా అడవిలో చెట్ల క్రింద కూర్చొని కామమును జయించిన దీనిలో ఆశ్చర్యము లేదు. శ్రీ కృష్ణుడు శరత్ పూర్ణిమ రోజున స్త్రీల మధ్య నుండి 'కామము'పై విజయము పొందెను. మన్మథుని ప్రభావము అధికమైనప్పుడు రాసలీల కాక కామలీల కథ జరుగును.

కృష్ణలీలలు అనుసరించుటకు కాదు. ఆయన లీలలు విని తన్మయుల గుటకొఱకే, రాముని ఆదర్శలీల అనుసరించుటకు. కృష్ణుడు ఏది చెప్పెనో అది చేయుము. రాముడు ఏది చేసెనో అది చేయుము. రాముడు పూర్ణ పురుషోత్తముడైనప్పటికి, మనుష్యునకు ఆదర్శమార్గము వేర్పెను.

రాముడు సద్గుణ సంపన్నుడు కనుకనే ఆయన మర్యాద పురుషోత్తముడని కీర్తింపబడెను.

రాముడు ఏ స్త్రీని తృష్ణ తో చూడలేదు. ఆయన మాతృప్రేమ, పితృప్రేమ, ఏకపత్నీవ్రతం, నిగ్రహత, సదాచారము, దయాగుణము, మనుష్య జీవితంలో ఆచరించుటకు యోగ్యమైనవి. రాముడు మనుష్యుని వలె ప్రవర్తించెను, అలాగే జీవించెను. సాధకుని లక్షణములు రాముని వలె యుండవలెను.

రామలీలలు సరళము. రాముడు తల్లి అయిన కౌసల్యను ఎప్పుడు విసిగించలేదు. కన్నయ్య అమ్మ అయిన యశోదను చాలా విసిగించెను. అమ్మా! రాత్రి, పగలు కూడ నన్ను ఒడిలో ఉంచుకొని కూర్చొనమని కృష్ణుడు కోరెను. తల్లి శిక్షించవలెననుకొన్న ఆమె చేతికి చిక్కెడివాడు కాదు. రాముని బాల్యలీలలో అన్ని సగౌరవముగనుండెను. తమ్ములతో ఆడునప్పుడు, తనంతటతాను ఓడిపోయి, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు గెలుచునట్లు చూచెను. రాముడు తల్లి-దండ్రుల ఆజ్ఞ లేకుండ ఎవరియింటికి వెళ్ళలేదు. కృష్ణుడు ఎవరి ఆజ్ఞ తీసికొనలేదు. మనస్సుకు తోచినట్లు తిరుగుచుండెను.

అయోధ్యవాసులు మీరు మాయింటికి రావలసినదని ఆహ్వానించిన రాముడు, అమ్మగారు అనుమతి ఇచ్చినప్పుడు నేను వస్తానని చెప్పెను. అప్పుడు ప్రజలు కౌసల్యతో రాముని మాయింటికి పంపమని ప్రార్థించెడివారు. కౌసల్య అనుమతించిన తరువాత రాముడు వెళ్ళెడివాడు. కన్నయ్య ఏ ఒక్కరి నిర్ణయం లేకుండ గోపికల యిళ్ళకు వెళ్ళుచుండెడివాడు. ప్రేమ ఉన్నచోటుకు తప్పక వెళ్ళెడివాడు.

కన్నయ్య ఒక గోపిక యింటిలో చాల వెన్న తినెను. అప్పుడు గోపిక, కన్నయ్యను పట్టుకొనెను. "నీ భర్తపై ఒట్టు పెట్టుకొని చెప్పుతున్నాను, మరల ఎప్పుడురాను" అని గోపికతో కన్నయ్య చెప్పెను. గోపిక నీవు నాభర్తపై ఎందుకు ఒట్టు పెట్టుకొను చున్నావని అడిగెను. కన్నయ్య "నీ తండ్రిపై ఒట్టు" సరిపోవునా? అని చెప్పెను. నీవు ప్రతి రోజు

కథకు చెప్పుచున్నావు, అందుచేత నీకు నాకు సన్నిహిత్యము విడివడదు. నేను ఈ యింటి యజమానిని అని కన్నయ్య పలికెను. గోపిక నీవు వెన్న ఎందుకు తిన్నావు? అని అడిగెను. లాలా, ఈ వెన్నలో 'చీమలు' ఉన్నాయి, వాటిని తీస్తున్నాను, అంతలో నీవు వచ్చావు అని జవాబు చెప్పెను. కన్నయ్యకు వలె తెలివి తేటలతో, యుక్తిగా మాట్లాడుట ఎవ రికి రాదు. అప్పుడు గోపిక లాలాను యింటిలో త్రాడుతో స్తంభమునకు కట్టెను. లాలా కంటి వెంట నీరు వచ్చెను. అప్పుడు గోపిక, నీకు బాధగా నున్నదా, అని అడిగెను. లాలా, నాకు చాలా నొప్పి పెట్టు చున్నది. త్రాడు కొంచెము వదులు చేయుము అని చెప్పెను. గోపిక త్రాడు కొంచెము వదులు చేయుట తోడనే లాలా పారిపోయెను.

మీరు ఎక్కువ భక్తి కలిగి యుండండి కాని దానికి ఎక్కువ విలువ యివ్వవద్దు. దానికి ప్రసిద్ధి యిచ్చిన చేతికొచ్చిన భగవంతుడు వెళ్ళిపో వును. గోపికలకు యదార్థ కృష్ణుని స్పర్శ కలుగుచుండెను. వారికి బ్రహ్మసంబంధము కలిగెను. గోపిక నన్ను విడువుమని కోరెను. లాలా నా తల్లి నాకు బంధించుటయే నేర్పెను. విడుచుటరాదు అని చెప్పెను. కృష్ణలీలలు చాల నిగూఢమైనవి. కొంచెము కూడ ఆచరించదగినవి కాదు, యోచించవలసినవి మాత్రమే.

శ్రీ కృష్ణుని తెలిసికొనుట కష్టం. శ్రీ రాముని తెలిసికొనుట చాల తేలిక కాని రాముని మర్యాద యీ జీవితంలో ఆచరించుట చాలా కష్టం. కన్నయ్య యశోదమ్మ వెనుక పరుగెత్తుచుండెడివాడు. తల్లి అత నికి వెన్న, పటిక బెల్లము యిచ్చుచుండెను. రాముడు తల్లిని ఎప్పుడు అడిగెడువాడు కాదు. మర్యాదగా ఉండెడివాడు. ఇంద్రియ నిగ్రహం ఉన్నచో జీవితం ధన్యమగును. ఎవరి జీవితంలో కఠినత్వముండునో వారి భక్తి భగవంతునికి వచ్చదు. ఎవ్వరిని తృణీకరించరాదు. కొందరు పూజ చేయుదురు కాని వారి హృదయము మాత్రము రాయివలె కఠిన ముగ నుండును.

హృదయము సున్నితంగా ఉంచుకొనుటకు మర్యాదను పాటించవల

యును. కర్కశముగ మాట్లాడుట, మోసము చేయుట, ఎవరినైన అవమానించుట, పాటివారిని తక్కువగా చూచుట, చేయరాని పనులు. జీవుడు ఈశ్వరుని అంశము. అందరిలోను భగవద్భావముంచి, వ్యవహ రించు వారి జీవితము ధన్యమగును. అట్టివారి చేతి ప్రసాదము భగవం తుడు స్వీకరించును. కన్నయ్య పిలువకయే గోపికల యింటికి వెళ్ళు చుండెను. దానికి గోపికల యొక్క భక్తి భావమే కారణము.

భగవంతుడు దుర్యోధనుని యింటిలో పంచభక్ష్యపరమాన్నములు తిన లేదు. కాని విదురుని ఇంటి కూరలు తినెను. గొప్ప ఋషులు, మునుల ఆశ్రమములకు వెళ్ళలేదు కాని శబరి గుడిసెకు వెళ్ళెను. గృహము పెద్దదిగ ఉన్నంత మాత్రమున భగవంతుడు వెళ్ళడు. గొప్ప హృదయము కలవారి దగ్గరకు మాత్రమే భగవంతుడు వెళ్ళును. రాముని పేరు అతి తేలికగ ఉండును. కృష్ణుని పేరులో నున్న రెండక్షరములు సంయుక్తాక్షరములే. రాముడు నిలుచున్నప్పటికి తిన్నగా నుండును. కన్నయ్య వంకరగా నిలబ డును. ఇందువలన ఆయనకు "బాంకే బిహారిలాల్" అని పేరు వచ్చెను. రాముడు అందరితోను నిష్కపటముగ నుండెను. కృష్ణుడు సజ్జనునితో సజ్జనుడుగాను దుర్జనునితో కఠినముగ నుండెను. సుధాముడు కలిసి కొను టకు వచ్చినప్పుడు, కృష్ణుడు సింహాసనము నుండి దుమికి, ఆ పేదవానిని కౌగలించుకొనెను. కాని ఆ కృష్ణుడే మహాభారత యుద్ధంలో, ద్రోణాచా ర్యులు, సంపన్న వేద బ్రాహ్మణుడయినప్పటికి కఠినముగనే యుండును.

ద్రోణాచార్యునకు యుద్ధం చేయుట బ్రాహ్మణ ధర్మము కాదని తెలి సినప్పటికి యుద్ధం చేసి దుర్యోధనునికి సహాయము చేసెను. మహాభారత యుద్ధంలో, అశ్వద్థామ పేరు గల ఏనుగుచనిపోయిన తరువాత, ధర్మ రాజు ద్రోణాచార్యునితో, ఆయన కుమారుడు అశ్వద్థామ చనిపోయెనని అబద్ధం చెప్పెను. ద్రోణాచార్యుడు, ధర్మరాజు ఎప్పుడు అబద్ధం చెప్పడని విశ్వసించెను. కాని కృష్ణుడు ధర్మరాజుతో 'అశ్వద్థామ' చనిపోయెనని చెప్పమని చెప్పెను.

కృష్ణుడు కపటముతో ద్రోణాచార్యుని చంపెను. రామాయణంలో

రాముడు, రావణుడు క్షతగాత్రుడై పడిపోయినప్పుడు, అతనితో యింటికి వెళ్ళి విశ్రాంతి తీసికో రేపు యుద్ధం చేయవచ్చని చెప్పెను.

రాముడు మరియు కృష్ణునితో సమానముగ హితము చేయువారు, మరియెవ్వరులేరు. వాలిని చంపిన తరువాత కిష్కింధరాజ్యం రామునికి వచ్చెను. కాని ప్రభువు సుగ్రీవున కిచ్చెను. రావణుని చంపిన తరువాత లంకారాజ్యమును విభీషణునికిచ్చెను.

కంసుని చంపిన తరువాత మధుర రాజ్యం శ్రీ కృష్ణుడు తీసికొనలేదు. ఉగ్రసేనున కిచ్చెను. పరమాత్మ అత్యంత దయగలవాడు. జీవునకు అర్హత లేకున్నను, భగవంతుడు జీవునిపై దయచూపును. శ్రీరాముని దయ, ప్రజలపై ఆయనకు గల ప్రేమ, ప్రపంచములో సాటిలేనివి. రాముడు అతనిపై వైరము గల రాక్షసులకు కూడ మోక్షము నిచ్చెను. శ్రీ కృష్ణుడు కూడ శిశుపాలుడు దేవవక్రుడు మొదలగు పాపాత్ములకు కూడ ముక్తి నిచ్చెను. రాముడు మరియు కృష్ణుడు ఒక్కరే, ఒకే పరమాత్మ యొక్క రెండు అవతారములు.

## 20. రామాయణ సత్సంగము :-

రాముని తరువాత కృష్ణావతారము వచ్చెను. రామాయణము యొక్క సత్సంగమును ఉద్ధరించెను. రామాయణము నేర్చుకొనిన, మనుష్యునకు అతని తప్పులు తెలియును. రాముని చరిత్ర ఆదర్శమై యున్నది. రామాయణంలో ప్రతి మనిషికి ఉపదేశం లభించును. రామాయణము మననము చేసి కొన్న మీ మనస్సు రామ తత్వమును తెలిసికొనును.

మనుష్యుడు ఇతరుల తప్పులను త్వరగా గ్రహించును కాని తన తప్పును తెలిసికొనలేడు. తనను తాను నిరపరాధిగ భావించు వారు మహాపాపాత్ములు. ప్రపంచములో నిర్దోషులు శ్రీరాముడు మరియు శ్రీ కృష్ణుడు మాత్రమే. తప్పు చేయని వారెవ్వరు ఈ లోకములో నుండరు. పాపము చేయనివాడు మనిషికాదు దేవుడు. పాపమునకు పశ్చాత్తాపము చెందకున్నను లేక పాపము ఒప్పుకొనకున్నను, అది పెద్ద అపరాధము.

సాధువులు చేసిన పుణ్యములను రహస్యంగా నుంచమని, పాపమును అందరి సమక్షంలో చెప్పమని చెప్పుచున్నారు. పాపము చెప్ప కొన్న పాపము చేయు అలవాటు పోవును. పాపమువలన జీవితము చెడిపోవును. పాపము మనస్సులోను, నోటిద్వారా, చేతల ద్వారా చేయబడును. తెలియక పాపము జరిగినచో పశ్చాత్తాపము పొందవలెను. దాచిన పాపమునకు శిక్ష భయంకరముగా నుండును. పాపము చేసిన పిమ్మట, అది పాపమని తెలియని వారు, మనుష్యులుకారు. రామాయణ కథ వినుట వలన జీవితము ధన్యమగును. ప్రభువు యొక్క దర్శనమగును. ఏ మహాత్ముని దర్శించుట కయినా తగిన అర్హత కలిగి యుండవలెను. ప్రభువును దర్శించు అర్హత పొందుటకు, ప్రయత్నము చేయవలయును. మీ హృదయం పరిశుద్ధముగానున్నప్పుడు పరమాత్మ ప్రవేశించును.

మనిషి, శరీరమునకు బదులు నాలుకతోను, నాలుకకు బదులు కళ్ళతోను, కళ్ళకు బదులు మనస్సుతోను, ఎక్కువ పాపము చేయును. ఇంద్రియములకు పాపముచేయు అలవాటు ఉన్నంత వరకు భక్తిరసము లభించదు. ఎప్పుడయిన తెలియకుండ తప్పయిన, భగవంతుని ముందు, దుఃఖించి 'క్షమ' ను వేడుకొనుము.

రామాయణ సత్సంగము, జీవితమును చక్కచేయును. మనుష్యుడు క్రొత్త పాపములు చేయకుండ రక్షింపబడును. కథ విన్నంతనే, ఎక్కడయిన నేను తప్పు చేశానా అని ఆత్మావలోకనము చేసికొనును. మనిషి తనను నిరపరాధిగ భావించును. ఇది చెడ్డ అలవాటు.

రామకథ విన్నవారికి తమ తప్పు తెలిసికొను జ్ఞానం కలుగును.

ఒక మనిషి, అతని కుమారునితో దేవుని దర్శించుకొనుటకు మందిరమునకు వెళ్ళ దలచినచో తప్పక వెళ్ళుము. కాని కథ వినుటకు వెళ్ళవద్దని చెప్పి ఉంచెను. కథ వినుట వలన మన వ్యాపారం చెడిపోతుంది. అతని వ్యాపారం దొంగతనం. ఒక రోజు కుర్రవాడు అడవిలోని త్రోవలో వెళ్ళుచుండెను. కాలిలో ముల్లు గుచ్చుకొనెను. ఆ ముల్లు తీయుటకు కూర్చొనెను. అక్కడ కథ జరుగుచుండెను. ఈ లోపున

అతని చెవిలోనికి కథలోని కొంచెము భాగము వినవచ్చెను. దానివలన అతడు భగవంతుడు సర్వము చూచునని తెలిసికొనెను.

తండ్రి కొడుకులు ఒక పొలములో దొంగిలించుటకు వెళ్ళిరి. తండ్రి కొడుకుతో "నేను చెట్టు ఎక్కి మామిడి కాయలు కోయుదును". అంతవరకు ఎవరైనా వస్తారేమో చూస్తూండుము అని చెప్పెను. తండ్రి చెట్టు ఎక్కిన వెంటనే కొడుకు భగవంతుడు చూచుచున్నాడని చెప్ప సాగెను. రామకథ మిమ్ములను తప్పు చేయకుండ ఆపును. మనస్సును నిర్మలముగ నుంచుకొనుటకు, రామాయణముతో సహవాసము అవసరము. ఎన్నో జన్మాంతరముల నుండి వచ్చు పాపము చేయు అలవాటు భగవన్నామముపై శ్రద్ధ కలిగిన వదలిపోవును. భగవన్నామము, భగవంతుని కన్న ఎక్కువ శుభములు కలుగజేయుశక్తి కలిగియున్నది.

రామాయణంలో కోతులు రాళ్ళపై రామనామము వ్రాసి, వానిని సముద్రంలో వేసినప్పుడు అవి మునగక తేలెనని ఒక కథలో వచ్చెను. రాముడు నాపేరుతో రాళ్ళు తేలుచున్నవి. నా చేతితో వేసిన ఎందుకు తేలవని ఆలోచించెను. ఒకసారి వేసి చూసెదనని రాముడు సముద్రంలో రాయివిసరగా, అది మునిగి పోయెను. హనుమంతుడు ఇది చూచుచుండెను.

రాముడు హనుమంతునితో "నేను నాచేతితో వేసిన రాయి మునిగినది." ఎందుచేత? అని అడిగెను. అప్పుడు హనుమంతుడు మీరు వదలినవి ఎట్లు తేలును? నేను కథలో రాముడు దేనిని తనదని భావించునో అది తేలును అని విన్నాను. సముద్రంలో తేలుచున్న రాళ్ళపై మీ పేరు వ్రాసియున్నది. అని చెప్పెను. ఇందువలన హనుమంతుడు, బుద్ధిశాలి మరియు బలశాలి అని చెప్పబడినాడు. రాముని సత్సంగము కన్న శ్రీ రామాయణ సత్సంగము ఎక్కువ ప్రభావితులను చేయును.

కొంతమంది రాముని దర్శించిన తరువాత కూడ మంచి మార్గమునకు రాలేరు. వారు రావణుని వంటివారు. దుర్యోధనుడు ద్వారకానాథుని దర్శనం చేసి కూడ మంచిమార్గమునకు రాలేదు. భగవంతుడు వారికి తెలియజెప్పటానికి వెళ్ళెను. అయినను వారు వినలేదు.

కొంతమంది భగవంతుడు శిక్షించి నప్పుడు మాత్రమే మంచిమార్గము నకు వత్తురు. అట్టివారికి రామాయణ కథ, శ్రీరామనామ జపము అత్యవసరం మరియు క్షేమదాయకం కూడ.

కలియుగంలో దుర్యోధనుని వంశము వారు పెరిగినారు. ఎవరి కన్ను లలో కామ ముందునో, మరియు పరస్త్రీలను గురించి యోచించుదురో వారు రావణుని వంటివారు.

రావణుడు బ్రాహ్మణుడు మరియు ఋషుల వంశమున బుట్టెను. అయినప్పటికి ఆయన రాక్షసునిగ గుర్తింపబడెను. కళ్ళు ప్రకాశించును. ఆ కళ్ళ ప్రకాశంలో మీరు శ్రీరాముని దర్శించండి. జగత్తును ఉదాసీన భావముతోను, పరమాత్మను అపేక్షభావముతోను చూడుము. శరీర సౌందర్యమును అవలోకించువారు, భగవంతుని భక్తి ఏమిచేయుదురు?

కళ్ళు చెడనంత వరకు మనస్సు చెడదు. రావణుని మనస్సు చెడి నంత మాత్రమున పూర్తి జీవితం చెడలేదు. మన పిల్లల పేర్లు 'రామ' అని పెట్టుచున్నాము. కాని రావణుడని పెట్టుకొనుటలేదు. రావ ణుని వలె ప్రవర్తించిన, రామాయణకథ విన్న ఏమి ప్రయోజనం లేదు. పరమాత్ముని కథామృతము సామాన్యమైనది కాదు. చాల గొప్పది. దివ్యము, శుభకరము కూడ అయిఉన్నది. పరమాత్ముడు దయతో మనకు రెండు అమృతములను ప్రసాదించెను. నామామృతము మరియు కథామృతము. కథామృతము, మనుష్య జీవితమునకు మంచి మార్గము చూపును. మరియు సద్గతి కలిగించును.

అందరిని భక్షించునది మృత్యువు. మృత్యువును వశింపజేయువాడు శ్రీరామచంద్రుడు. రావణుని చంపుటకు ఆయనకు ఇంత ప్రయాసపడవ లసిన పనియేమున్నది. ఆయన సంకల్పించిన రావణుడు చనిపోయెడివాడు. రాముడు ఈ లీల అంత ఎందుకు చేసెననగా, ప్రజలు రామాయణం చదివి, వింటారని చేసెను. రాముడు జగత్తులో ఉద్భవించినప్పుడు, కొద్దిమంది జీవులను మాత్రమే ఉద్ధరించెను. కాని రామాయణము కోట్ల కొలది భక్తులకు శుభము కల్గించినది మరియు కల్గించుచున్నది.

ఇందువలన రామాయణం రాముని కన్న గొప్పది. కొంతమంది గుడికి వెళ్ళి భగవంతుని దర్శించుకొని వత్తురు. బయటికి వచ్చి పాపము చేయు దురు. వారి స్వభావం మారదు. మనిషి యొక్క కార్యాచరణ శుద్ధముగ నున్నప్పుడే భక్తిలో ఆనందము పొందగలరు. కొంత మంది వ్యవహార ములో పాపము జరిగిన తప్పులేదని భావింతురు. కాని భగవంతుడు నేను సమస్తము చూస్తానని చెప్పినాడు కనుక పాపము దానంతటదే నశిం చుననెడి ఆలోచన తప్పు.

మీరు ఎక్కువ భక్తి చేయలేక పోయిన ఇబ్బంది లేదు. వ్యవహారము శుభ్రముగ చేయుము. పాపము, అగ్ని, శత్రువు, రోగము, మరియు ఋణము ఇవి సామాన్యమైనవి కావు. మీరు చేతితో తప్పు చేయకుండ ఉండవలెనని కోరుకొన్న, అందరిని పరమాత్మ రూపులుగ చూచు అల వాటు చేసికొనుము. దొంగతనము, హింస, వ్యభిచారము చాల తప్పు. ఇవియే కాక ఇంకా చిన్నా-పెద్ద పాపములనేకం ఉన్నాయి. జ్ఞాని ప్రపంచమును ఈశ్వర రూపముననే చూచును. ఈశ్వరుడు ఒక్కడే! ఆకాశంలో సూర్యుడు ఒక్కడే! కుండలో మీరు ఎంత నీరు పోసిన అంత మీకు సూర్యుని ప్రతిబింబము కన్పించును. విరుద్ధమైన ఆలోచన కల చోట వికారము మేల్కొనును. మరియు మోహమును కలిగించును. స్వార్థం మొలకెత్తును.

భక్తి మార్గంలో శ్రీ రాముని మరచిపోవుట మహాపాపము. మనం భగవంతుని సన్నిధికి చేరవలయును కాని పాపము, చావుపుట్టుకల భ్రమ ణంలోనికి తీసికొని వెళ్ళును. భగవంతుడు ఎవరెవరికి ఏయే ధర్మములు నిర్ణయించెనో వాటిని తప్పక ఆచరించవలెను. జ్ఞానమార్గంలో శ్రేష్ఠుల మనే అహంభావం కలిగి యుండుట చాల పాపం. భక్తి మార్గంలో భగవంతుని మరచుట కూడ పాపమే. పాపము నుండి బయట పడ వలయుననిన అందరిలోను భగవద్భావముంచి పనిచేయుము. సమదృష్టి అలవరచుకొనుము.

అన్నిటిలోను ఒక్క పరమాత్మయే నిండియున్నాడు ఇట్లు భావించుచు

పనిచేయు చున్న మీ యొక్క, ప్రతిపని భక్తిమయముగును. రామదాస స్వామి దాసబోధ లో పనిసరిగా చేయుటరాని వారు భక్తి మాత్రం ఏమి చేయుదురని వ్రాసెను.

వృత్తి ద్వారా పాపము చేయరాదు. ఎవరితోను కపటంగా వ్యవహరించరాదు. కొంతమంది ఇతరులతో ప్రేమగాను, తన సోదరులతో కపటముగాను వ్యవహరింతురు. వృత్తిలో కపటముగ వ్యవహరించు వారికి, భక్తిలో ఆనందము ఎప్పుడు కల్గదు. పాపము చేసిన డబ్బు చాల లభించునను ఆలోచన తప్పు. డబ్బు పుణ్యము చేసిన దానిని బట్టి మాత్రమే లభించును. శాస్త్రములలో, సంపద, సంతానము, మరియు సంసారసుఖము, పూర్వజన్మ పుణ్యమును, బట్టి లభించునని చెప్పబడెను. మనస్సు పవిత్రంగా ఉంచుకొన్నప్పుడు మాత్రమే భక్తిలో ఆనందము పొందగలరు. భక్తికి తనువు, ధనము అవసరం లేదు. మనస్సు మరియు ఆచరణ, ముఖ్యమై యున్నవి. వృత్తి శుభ్రముగ చేయుటకు రామాయణం చదువుము. స్త్రీ ధర్మము, భర్త, సోదర, పుత్ర ధర్మములను, తల్లి దండ్రుల బాధ్యత, గురుశిష్యుల యొక్క బాధ్యత, సమాజము యొక్క ధర్మము, మరియు రాజు యొక్క ధర్మము, ఇవి అన్నియు మీకు రామాయణములో వినుటకు, మరియు తెలిసికొన్నుటకు లభించును. రామాయణంలోని ప్రతి యొక్క పాత్ర దివ్యమైనది. తల్లిదండ్రులతో కలసి, పుత్రుడు సుఖమును, అనుకూలతను పొందగోరును. ఎందుకనగ తల్లి-దండ్రుల సేవ చేయుటకు ఇష్టపడకుండిన ఇది ఎట్లు కుదురును? ఇది చాల గొప్ప పాపమునకు దారి తీయును.

రామకథ విన్న యెడల ఉత్తమ జీవితమును గడపుటకు, మంచి మార్గము లభించును. పవిత్ర జీవితం గడపవలెనన్న రామాయణముతో సత్సంగము చేయుము. రాముని సేవించుము. ప్రపంచములో శ్రీరాముని వంటి పుత్రుడు జన్మించలేదు. దశరథుని వంటి తండ్రి కలుగలేదు. రాముడు అడవికి వెళ్ళినప్పుడు దశరథుడు, కౌశల్యతో రాముడు లేకుండ నేను జీవించ లేనని చెప్పెను. రామాయణము లోని ఒక్కొక్క పాత్ర

అద్వితీయమైనది.

## 21. ఆదికవి వాల్మీకి :-

రామాయణ కథలో దయకు ప్రాధాన్యతయివ్వబడినది. బాలకాండ విడిచి, మిగిలిన అన్ని కాండములలోను దయయే ఎక్కువగా నిండియున్నది. రామాయణము వ్రాసిన తరువాత, వాల్మీకి ఆనంద రామాయణమును వ్రాసెను. దానిలో దుఃఖకర సన్నివేశమొకటి కూడలేదు. భాగవత రచన గంగ ఒడ్డున చేసిరి. రామాయణ రచన తమసానది ఒడ్డున చేయబడినది. రామాయణము ఆదికావ్యము. వాల్మీకి ఆదికవి. వాల్మీకి రామునితో నేను "నీనామజపము తిరగవేసి చేసినాను. అయినప్పటికి, నాకు ప్రసిద్ధి లభించినది". అని చెప్పెను. కథ చెప్పుట మరియు వినుట చాల సులభము. కాని భగవన్నామము జపించుట చాల కఠినము. మనిషికి పాపమును విడిచిపెట్టవలెనని కోర్కె యుండును. కాని పాపము విడువదు. మహాభారతంలో దుర్యోధనుడు నాకు ధర్మాధర్మములు తెలియును కాని పాపమును విడువలేకున్నాను, ధర్మము నాయొక్క నడవడి కాకున్నది ఏమి చేయను? అని చెప్పెను. భగవంతుడు ఎల్లప్పుడు మంచిపనులే చేయును. ఎప్పుడు పాపము చేయడు. మనస్సులోనున్న ఎన్నో జన్మాంతరముల కర్మ ఫలము వలన, జమ అయిన సంస్కారములు మనిషిని పాపము చేయుటకు ప్రోత్సహించును.

జపము చేయక జీవితము ఉద్ధరించబడదు. స్వభావము, తీర్థస్నానం చేయుటవలన లేక విష్ణు యజ్ఞం చేసిన బాగుపడదు కాని భగవంతుని నామజపముచే బాగుపడును. స్నానంచే శరీరం శుభ్రపడును. జపంచే, మనస్సు శుభ్రపడును. మనస్సులోని మలినములను దూరం చేయుటకు రామ జపం అత్యవసరం సంసారము గురించి ఆలోచించిన మనస్సు చెడిపోవును. ఆ మనస్సు రాముని గురించి యోచించినప్పుడు బాగుపడును. మనస్సు నీరులాంటిది. నీటి స్వభావము పల్లమునకు ప్రవహించుటయే. అదే విధముగ మనస్సు సంసార విషయముల వైపు పోవును. మరియు పాపము చేయును. నీటికి యంత్ర సహాయమున్న పైకి ఎక్కును. ఈ

రీతిగ మనస్సును పైకి తీసికొని పోవుటకు నామజపము చేయవలయును.

మన పాపములను మనమే అనుభవించ వలసియుండును. సుఖసంతోషములలో అందఱు తోడ్పడుదురు. కష్టములలో ఎవ్వరు తోడ్పడరు.

మనుష్యుడు ప్రతిదినము 21,600 సార్లు శ్వాస తీసికొనును. అందు వలన శ్వాసలో భగవన్నామము జతపరచెదముగాక! రామనామ జపము వలన వాల్మీకికి రాముని దర్శనము అయ్యెను. ప్రారంభములో వాల్మీకి దొంగతనము మరియు క్రూర కృత్యములు చేస్తూ కుటుంబమును పోషించుచుండెను. ఆయనకు జ్ఞానోదయమయిన తరువాత, చెడ్డపనిని విడచి, భగవన్నామము జపించుట మొదలు పెట్టెను. వాల్మీకి 'రామనామ' జపము చేయ కూర్చుండెను. మహాపాపి అయిన ఆయన నోటినుండి రామనామము పూర్తిగ వెలువడలేదు. ఆయన రామ-రామ అనుటకు బదులుగ మరా-మరా అని జపము చేయ మొదలిడెను. అయినప్పటికి ఆయన పాపము నశించెను. నమ్మకము మరియు శ్రద్ధ చాల గొప్ప విషయములు. ఈ రెండు భక్తికి మూలస్థంభములు.

భగవంతుని దర్శించిన తరువాత కూడ జ్ఞానులకు ప్రారబ్ధము అనుభవించ వలసి యుండును. జ్ఞానము పొందుట వలన సంచిత మరియు ఆగామి కర్మలు నశించును. కాని ప్రారబ్ధము నశించదు. సాధువుల జీవితములో కూడ దుఃఖమయ ఘటనలు జరిగెను. అయినప్పటికి దుఃఖము యొక్క ప్రభావము వారిపై పడలేదు. నామ జపము వలన విధివ్రాత కూడ మారునని విధాత ప్రారబ్ధములో వ్రాసెను. అది కూడ సాధారణమైన స్వల్ప జపము కాక, తీవ్రమైన జపము, తన్మయులై సతతము చేసిన వారు శీఘ్రముగ ఫలితమును పొందుదురు. రెండు నియమములను తప్పక పాటించవలెను. తెలియని వారి దగ్గర మరియు అపవిత్రమైన యింటిలో భోజనము చేయరాదు. రెండవది బ్రహ్మచర్యము పాటించవలెను. అప్పుడే నామ జపము యొక్క పుణ్యము కల్గును. రామదాసస్వామి దాసబోధలో 13 కోట్ల రామనామ జపము చేసిన భగవంతుడు సాక్షాత్కరించునని తెల్పెను. భగవన్నామస్మరణ

వలన, ఆయన దయ పొందనగును.

సాధువుల చరిత్ర చదివినచో, వారు ఏ గురువు వద్ద చదువు కొనుటకు వెళ్ళనట్లు తెలియుచున్నది. పండితుడు పుస్తకములు చదివి చెప్పును. సాధువులు భగవంతుని దర్శించి చెప్పెదుదు. జపము వల్ల ఇప్పుడు అనుభవించు కర్మలు, ప్రారబ్ధ కర్మలు నశించును. జప ఫలము వెంటనే కన్పించక పోయిన, పూర్వజన్మలో చేసిన పాపముల ప్రభావము, బాధ కలిగించు చున్నదని తెలిసికొనవలయును.

విద్యారణ్యస్వామి చరిత్రలో ఆయన ధనము పొందుటకు గాయత్రి మంత్రము 24 సార్లు చేసెను. కాని ఏమీ ఫలితము కన్పించలేదు. తరువాత స్వామి విరక్తి చెంది సన్యాసము తీసికొనెను. అప్పుడు గాయత్రి మాత దర్శన మిచ్చెనని వరము కోరుకొనమని కోరినట్లు వ్రాయబడినది. అప్పుడు విద్యారణ్యుడు అమ్మా! నాకు ఇప్పుడు నీ అవసరమేమున్నది? నేను సన్యసించితిని అని చెప్పెను. అమ్మా నీవు వెనుకకు చూడు అని చెప్పెను. స్వామి అప్పుడు వెనుకకు తిరిగి చూచెను. 24 కొండలు మందు చుండెను. అమ్మ "నీ పాపము ఇంత ఉన్నది. అది నశించిన తరువాత నాదర్శనము కలిగినది" అని చెప్పెను. స్వామి, అమ్మా నీ దయవలన నా పాపపుకొండలు భస్మమైనవి. ఇప్పుడు నాకు ఏమీ వద్దు. నేను ధన్యుడనైతిని అని చెప్పెను. ఆ తరువాత ఎల్లప్పుడు భగవత్ చింతన కలిగియుండెను. 'భగవంతుని దయవలన 'పంచదశి' అను పేరు గల ఉత్తమ గ్రంధమును రచించెను. భగవన్నామములో చెప్పలేనంత దివ్యశక్తిగలదు. వాల్మీకి రామనామ జపము ద్వారా గొప్ప జ్ఞాని అయ్యి రామాయణము రచించెను, మరియు భగవంతుని ప్రత్యక్షముగ దర్శించి, పరమ పూజ్యుడయ్యెను.'

శ్రీ రాముడు ధనుర్బాణములు లేకుండ అడవిలో కాని రాజ సింహాసనం మీద కాని, లేక సీత ప్రక్కన కూర్చొని కాని దర్శన మీయలేదు. ఎక్కడున్నా చేతిలో ధనుస్సు బాణములు కలవు. రామనామ స్వరూపమే రామాయణము. సతతము హరినామ స్మరణ చేయు అలవాటు

చేసికొన్న వారి మనస్సులో పాపము ప్రవేశించజాలదు.

ప్రాపంచిక విషయ వాసనలను పరమాత్మపై ప్రీతిచే తొలగించవలెను. స్త్రీ పురుషులు పరస్పరము కలిసికొనవలెనను భౌతికమైన కోర్కె ప్రాపంచిక వాసన, పరమాత్మను కలవ వలెననెడి పవిత్రమైన కోర్కె అలౌకిక వాసన. అలౌకికమైన వాంఛల వలన మనస్సు శుద్ధమగును ఆలోచనలు పవిత్రముగ నుండును.

నామము పవిత్రముగ చేసిన భక్తిలో ఆనందము కల్గును. శరీరంలో ఏదయిన భాగమునకు జబ్బు చేసిన దానిని మార్చవచ్చును. కాని మనస్సు మార్చుటకు కుదరదు. చనిపోయిన తరువాత కూడ మనస్సు మన వెంట వచ్చును. నామజపము భక్తితో చేసిన మనస్సు పవిత్రముగా నుండును. ప్రభువు తన రూపమును మనదగ్గఱ దాచి ఉంచెను. కాని పేరులో మాత్రము దాపరికములేదు. అందువలన పేరు పై భక్తి కలిగి యుండుము. ఈ ప్రపంచం మొత్తం పరమాత్మ యొక్క ఆధీనంలోను, పరమాత్మ నామం యొక్క ఆధీనంలోను ఉండెను. ఆయన నామజపం వలన అంతఃకరణ శుద్ధి అగును.

రామాయణము రాముని యొక్క గుణము మరియు నామలీలయై యున్నది. రామాయణము యొక్క ఒక్కొక్క కాండము రాముని యొక్క ఒక్కొక్క అవయవమైయున్నది. బాలకాండ రాముని పాదములు అయోధ్యకాండ రాముని తొడయై యున్నది. అరణ్యకాండము రాముని ఉదరము. కిష్కింధ కాండ రాముని హృదయము సుందరకాండరాముని కంఠము లంకా కాండ రాముని ముఖము ఉత్తర కాండ రాముని తల అయి ఉన్నది.

## 22. మోక్షమునకు 7 మార్గములు:-

రామాయణములోని 7 కాండములు మనిషి ఉన్నతికి 7 మార్గ ములు. రామాయణం యొక్క ప్రథమ కాండము పేరు బాల కాండము. భక్తి మార్గములో ముందుకు పోయిన కొలది మీ మనస్సు బాలుని వలె

యుండును. మీ జ్ఞానము, గౌరవము, ధనము, పెరిగినప్పటికి మనస్సు మాత్రము బాలకుని వలె మండును. బాలుని మనస్సు స్వచ్ఛముగాను, నిష్కపటముగాను ఉండును. బాలకుని మనస్సులో చెడువాసన లుండవు బాలకుని అభిమానము, గర్వము స్పృశించవు. వానికి అబద్ధం చెప్పటు రాదు.

ఒక చోట ఇంటియజమాని ఎవరో డబ్బు అడుగుటకు ఇంటికి వచ్చుట, కిటికీలో గుండ చూచెను. ఇంటిలో పిల్లవాడు కలడు. యజమాని పిల్లవానితో, వచ్చే వ్యాపారితో మా తండ్రి ఇంటి వద్ద లేడని చెప్పవలసినదని చెప్పెను. పిల్లవాడు నాన్నా మీరు యింటిలోనే యున్నారు. నేను ఎలా చెప్పగలవని తండ్రిని అడిగెను.

అప్పుడు తండ్రి, పిల్లవానిని తిట్టి తనమాట చెప్పుమని చెప్పెను. పిల్లవాడు బయటకు వచ్చి వ్యాపారితో "నాన్నగారు ఇంటిలో లేరు" ఎందుకనగా ఆయన అట్లు చెప్పుమని చెప్పెననెను. బాలకుడు సాధుశీలి, అమాయకుడు. అతని కళ్ళు నిర్మలముగ, బుద్ధి నిష్కపటముగ నుండును.

హృదయమును నిర్మలముగ నుంచుకొనువారే శ్రీరాముని ప్రేమను పొందగలరు. బాల కాండ మనకు మనస్సు వాక్కు, కర్మ ఒకటిగ నుంచవలయునని, అప్పుడే భక్తిలో ఆనందము కల్గునని చెప్పుచున్నది. మనస్సులో ఎలా ఉన్న అలాగే మాట్లాడ వలయును. అలాగే ఆచరించుము. పిల్లలలో చెడు తలంపు లుండవు. జీవుని దగ్గర అహంభావము చెందుటకు ఏమీలేదు. అందుచేత ఎవ్వరిని అల్పంగా తలంచి, అహంకారము పడవద్దు. జీవితంలో కొద్ది కొద్దిగా నిగ్రహం పెంచుకొనుచు పోయిన, బాలకుల వలె వ్యామోహము లేకుండ మండగలరు.

తరువాత అయోధ్య కాండ వచ్చును. ఎవరి మనస్సు బాల కాండ వలె శుభ్రముగ నుండునో, ఎవరి శరీరము అయోధ్య అయినదో, ఎక్కడ యుద్ధము, పోట్లాట, విరోధము, పరస్పర వాదోపవాదములు, దుర్బుద్ధి లేదో అదే అయోధ్య కాండ. అచ్చటనే రాముడు అవతారమెత్తి తిరుగుచుండును. కైకేయి మనస్సులో దుర్బుద్ధి కలిగినప్పుడు, రాముడు

అయోధ్య విడచి వెళ్ళెను.

లోకములో ఏప్రాణిపైన అయిన విరోధముంచిన మీమనస్సు పాడగును. చేసిన కర్మల ఫలము అందఱు అనుభవించవలసియుండును. కొంచెము కూడ పాపము చేయునివారు మరల జన్మ పొందవలసిన పనిలేదు. అయోధ్యకాండ నాకెవ్వరు శత్రువులు లేరని తెలుపుచున్నది. "నా నిజమైన స్నేహితుడు పరమాత్మ" మీరు సద్గురువు అనే భక్తి ఒడ్డున ఉన్నచో మీ యిల్లు మరియు మనస్సు అయోధ్య అగును.

కథ సంపూర్ణము అగును కాని భక్తికి ముగింపు లేదు దానివి విడువరాదు. కొంతమంది సాధువుల కళ్ళు ఎప్పుడు శుభ్రముగ నుండును, కొంతమంది ఒకటి రెండు గంటలు భగవంతుని పూజించి, తరువాత నిద్రింపజేయుదురు. భక్తి జీవితంలో ఆఖరి శ్వాస ఉన్నంత వరకు చేయవలెను.

ఒక సోదరుడు నన్ను మహారాజా! నేను ఒక కోటి రామ నామ జపము చేసినాను. ఇప్పుడు పూర్ణాహుతి చేయవలెనని ఉన్నది. ఏమి చేయవలెనని అడిగెను. ఎవ్వరు కూడ నేను చిన్నప్పటి నుండి పప్పు అన్నం తిను చున్నాను. దానిని పూర్ణాహుతి చేస్తానని రాలేదు. మంచి పనికి పూర్ణాహుతి ఎప్పుడు ఉండదు. ఆఖరి శ్వాస వరకు, సతతము భజన మరియు నామజపము చేస్తూ ఉండ వలెను.

భక్తిని విడవక యుండు వారి శరీరం అయోధ్య అగును. భక్తి అనగా ప్రేమ, అన్నదమ్ముల మధ్య, తండ్రి కొడుకుల మధ్య భార్యా భర్తల మధ్య ప్రభువు-ప్రజల మధ్య పరస్పర ప్రేమ ఉండవలయును. అయోధ్య కాండ చదివిన వారి యింటిలో తగవులు రావు. అట్టి వారిని ఎవరైన దెబ్బలాటకు పిలిచినా, ఓడించలేరు.

ఈ కలియుగంలో ఇద్దరు సోదరులు ఒక యింటిలో కలిసి ఉండరు. పెళ్ళయిన వెంటనే విడిగా ఉండుటకు ప్రయత్నింతురు. ఉమ్మడి కుటుంబ పద్ధతి మన ఇతి హాసముల ఆదర్శం.

శ్రీ కృష్ణ బలరాములు ఇద్దఱు కాని ఇల్లు ఒక్కటే, శ్రీ రాముని సోదరులు, ఆయనతో కలిపి నలుగురు పాండవులు ఐదుగురు. అయిన ప్పటికి ఒక యింటిలోనే ఉండిరి. మీరు మీ యింటిని పుణ్యస్థలము వలె పవిత్రముగ నుంచిన అయోధ్య అగును.

అయోధ్య కాండ యొక్క ఫలశ్రుతి:- అయోధ్య కాండ చదివిన వారి యింటిలో ఎప్పుడు జగడమురాదు. రాముడు స్వర్గమునకు వెళ్ళెను కాని హనుమంతుడు అచ్చటనే ఉండెను. మీరు అయోధ్య సందర్శిం చుటకు వెళ్ళిన, అచ్చట సరయూనది ఒడ్డున అనేక పర్వత పంక్తులు కలవు. వానిలో ఒక దాని పేరు గుప్త ఘాట్. ప్రజలు రాముడు అచ్చట నుండే స్వర్గమునకు వెళ్ళెనని చెప్పెదురు. రాముడు హనుమం తునితో నీవు కూడ రావలసినదని కోరెను. అప్పుడు హనుమంతుడు, లోకములో రామకథ ఉన్నంత వరకు నే నిచ్చటనే ఉందునని, నాకు కథ వినుటలోనే ఆనందము కల్గునని చెప్పెను.

రామకథ జరుగుచున్న ప్రతిచోటుకు హనుమంతుడు అదృశ్య రూపియై వెళ్ళును. చేతులు జోడించి తన్మయుడై వినును. కథలో కుంభకర్ణుని భార్య కథ కూడ వచ్చును. కుంభకర్ణుని భార్య విధవ అయినప్పుడు పర మాత్మను ఇప్పుడు నేను ఎవరి ఆశ్రయములో ఉండను అని అడిగెను. భగవంతుడామెకు సరియైన మార్గమును చూపెను.

జపమాల తీసికొని జపము చేయునప్పుడే నిద్రెక్కువ ఇబ్బంది పెట్టును. నాటకము, సినిమా చూచుటలో నిద్రరాదు. కథ నవ్వుటకు కాదు మన హీన పరిస్థితులను గుర్తించి దుఃఖపడవలయును.

ఏకనాథ మహారాజు సుందర కాండ చెప్పుచుండెను. హనుమంతుడు రోజూ వచ్చి వినుచుండెను. మహారాజు కథలో హనుమంతుడు అశోక వనమునకు వచ్చినప్పుడు అచ్చటి చెట్లకు తెల్లని పూలుపూసి ఉన్న వని చెప్పెను. హనుమంతుడు ఓర్చుకొనలేక వెంటనే ప్రత్యక్షమయి, మహారాజుతో మీరు తప్పు చెప్పుచున్నారనెను. నేను అశోక వనములో చూసిన పూలు ఎర్రగా నున్నవి. తెలుపుకాదు ఏకనాథ మహారాజు

హనుమంతునితో నేను సీతారాములను సంతుష్టులను చేయుటకు, వారి కృపవలన ఈ కథ చెప్పుచున్నాను. ఏమి తప్పు చెప్పుటలేదు. తప్పు కథ వానోటి నుండి రాదు అని చెప్పెను. చివరికి తగవు రాముని వద్దకు వెళ్ళెను. భగవంతుడు విని మీ రిద్దరు చెప్పుచున్నది నిజమే! యదార్థ ముగ పూలు తెల్లగ నుండెను. ఆ సమయంలో హనుమంతుని కళ్ళు కోపము వలన ఎర్రనయినవి. అందుచేత ఆయనకు పువ్వులు ఎర్రగా కన్పించినవి అని చెప్పెను. నిజమైన భక్తికి నిదర్శనం ఇదే జీవితంలో ఎప్పుడయిన కష్ట పరిస్థితులు వచ్చిన హనుమంతునికి, రామాయణం విని పించండి. దీని వలన మీ పాపము తొలగును. ప్రపంచములోని అన్ని భాషలలోను 'రామాయణం' కలదు. కొంతమంది సమయం దొరికి నప్పుడు ప్రక్కవారితో ఊసులాడుదురు. ఎవరి యొక్క ఇంటికి కూడ పని లేకుండ వెళ్ళరాదు. వ్యర్థసంభాషణ పనికిరాదు. విశ్రాంతి సమ యంలో హనుమంతునికి రామాయణం వినిపించండి! రామాయణ కద దివ్యమైన కథ.

శ్రీరాముడు సద్గుణ సంపన్నుడు, లక్ష్మణుడు వివేకవంతుడు, భర తుడు విరాగి, శతృఘ్నుడు జ్ఞాని, భరత శత్రుఘ్నులు అయోధ్యలో నున్నంత వరకు దశరధుడు కైకేయికి లొంగలేదు. రామునికి రాజు కావలెననెడి వాంఛ లేదు. రాముడు తన తమ్ముల సుఖము కొఱకు సంతోషముతో అడవికి వెళ్ళెను. భరతుడు, ఈ రాజ్యము మాపెద్దన్నది. నేను ఆయన సేవకుడను అని చెప్పెను.

రామాయణంలోని 7 కాండములలో ఆరింటిలో యుద్ధముల కథ వచ్చును. బాల కాండలో రామునికి, రాక్షసులకు యుద్ధం జరుగును. అరణ్య కాండలో ఖర-దూషణుల యుద్ధము, కిష్కింధ కాండలో వాలి-సుగ్రీవుల మధ్య యుద్ధము. సుందర కాండలో హనుమంతునికి రాక్షసు లకు, లంకా కాండలో రామ రావణులకు యుద్ధము, ఉత్తర కాండలో దిగ్విజయ యుద్ధము. ఒక్క అయోధ్య కాండలో మాత్రము యుద్ధ కథ లేదు. మీరు ఎవరిపైన విరోధము ఉంచుకున్న భగవంతుడు మీ

శత్రువులకు తగిన శిక్ష విధించును.

అయోధ్య కాండ తరువాత అరణ్య కాండ వచ్చును. అరణ్య కాండ నెమ్మది నెమ్మదిగా ఇంద్రియ నిగ్రహమును పెంచుకొని వానవాక్షయము గావించి నిర్వికారి కావలయునని నేర్పు చున్నది. రాముడు వశిష్ఠునితో, గురుదేవా! నేను నిజమైన వీరుడు ఇలాంటి వాడని నమ్ముచున్నాను. ఈ శరీరమనే సాగరములో పుట్టే, వాసనలవే, అలలలో మునిగిపోకుండ, ఈద గలిగిన వాడు, నిగ్రహముతో తీరము చేరిన వాడు. అగ్నిలో నెయ్యి అర్పించిన ఎలా శాంతించదో, అలాగే సుఖములు అనుభవించిన, కోర్కెలు శాంతించవు. విషయ వాసనలు తమంతట అవి కావలయునని కోరవు, మన ప్రీతి వలననే దాని చక్రములో తగుల్కొని యుండుము. వివేకము మరియు నిగ్రహము వలననే వాసనలు శాంతించును. జీవితంలో నిరాడంబరత, సంతోషము, మరియు నిగ్రహము ఉన్నప్పుడే శాంతి లభించును. సుఖము అనుభవించవలెననెడి కోర్కెయే దుఃఖ కారణము. ఎక్కువ సుఖములు అనుభవించిన కూడ మనస్సు చెడిపోవును. కోర్కెలను నెమ్మది నెమ్మదిగ, కొంచెము కొంచెము నశింప చేసికొనవలయును. ఇంద్రియ నిగ్రహము కలిగి గౌరవముతో జీవించుమని శాస్త్రములలో చెప్ప బడినది.

గృహస్తుని గృహము కామానికి పుట్టినిల్లు. భోగలాలస భక్తిని కలు గనివ్వదు. భక్తికి మనస్సులో శాంతి మరియు సత్ ప్రవర్తన చాల అవసరము. ఇంటిలో ఒక్కొక్క వస్తువుపై మనుష్యునికి అభిలాష కల్గును. గృహస్థుడు ఇంటిలో సమభావముతో నుండజాలడు. గృహస్థ వ్యవ హారములలో కొంత చెడు చేయవలసి వచ్చును. నాలుకపై నిగ్రహత కలిగి పరిమితముగ మాట్లాడుట, చేయుచున్న నెమ్మది నెమ్మదిగ కోర్కెలు తగ్గును. మనస్సు శుభ్రపడి నప్పుడు భక్తిలో ఆనందము కల్గును.

శరీరారోగ్యము చెడినప్పుడు గాలి మార్పు కొఱకు మనుష్యులు అన్య ప్రదేశములకు వెళ్ళుదురు. అ మాదిరిగనే మనస్సును స్వస్థపరచుటకు ఏదైన పుణ్య ప్రదేశములో నుండుట అవసరము ఏకాంతములో ఈశ్వర

భజన చేయుండి. అజ్ఞానముతో సంవత్సరమంతా సంసార ఝంఝూట ముతో ప్రాపంచిక వాసనలతో గడుపు వారికి జ్ఞానము, భక్తి పెరగవు. అందువలన ఏకాంతముగ భగవంతుని స్మరించుట, భజన చేయుట అవ సరము.

ఈ రోజులలో వృద్ధులకు యింటిలో అవమానము కల్గుచున్నది. పిల్లలు వారిని అగౌరవముగ చూచెదరు అయినను వారు యిల్లు వదలరు. 5 సం. వయస్సు కల భక్తధృవుడు. అడవికి తపస్సుకై వెళ్ళెను. భగవం తుని దర్శించెను. వృద్ధాప్యము చాల కష్టమయినది. జనులకు ఎక్కువ యిబ్బంది కల్గించును. ఇంటిలో ఎవరు గౌరవించరు. అయినప్పటికి ఇంటిపై మమకారము పోదు. మృత్యువు వచ్చినప్పుడు ఇల్లు వదలవలసియే వచ్చును.

ఒకటి రెండు నెలలు ఏదయిన పుష్యస్థలములో నుండయిన, భగ వంతుని భజన చేయుము. రాముడు అడవిలో అన్నము తినలేదు. ఫలములు మాత్రమే తీసికొనెను. అన్నములో రజో గుణము కలదు. రజోగుణము వలన కామము జనించును. సాత్విక ఆహారముతో తప్ప ఇంద్రియములను వశములో నుంచలేము. రాముడు అడవిలో ఏ లోహ ముతో చేసిన పాత్రను కూడ ముట్టలేదు. యువకుడుగ అడవిలోనికి వెళ్ళెను. సీత వెంటనుండెను. అయినప్పటికి పూర్తి నిగ్రహము కలగి యుండెను. రాముడు అడవికి వెళ్ళినప్పుడు 26 సం. వయస్సు కల్గి యుండెను. సీతకు 18 సం. వయస్సు ఉండెను.

గృహస్థాశ్రమములో ఇంద్రియ నిగ్రహమునకు ఆదర్శము శ్రీరాముడు. మొదట తపస్సు చేసి తరువాత రాముడు రాజయ్యెను. ప్రపంచ ములో నున్న మహా పురుషుల చరిత్రలు చదివిన, వారు పవిత్రమైన నిగ్రహముతో జీవించి, కోర్కెల పై విజయము పొందిరని తెలియుచున్నది.

అరణ్య కాండ, కోర్కెలు నశింపజేయుటకు, భజనలు, సాధువులతో సత్సంగము, చేయవలెనని బోధించుచున్నది. సాధు జీవితము గడుపుచు సాత్విక భోజనము చేయుము. భగవన్నామము జపించుము. దీద భక్తు

లకు, విష్ణు యజ్ఞము చేయుటకు తగిన స్తోమత లేకున్న వారు గంగ ఒడ్డున విష్ణు సహస్రనామము చదువవచ్చును. లేక 1,200 సార్లు రామ నామము జపించిన ఒక విష్ణు యజ్ఞము చేసిన పుణ్యము కల్గును. దీనికి ఒక పైసా కూడ ఖర్చు కాదు.

కొంత మంది పుణ్యక్షేత్రములకు వెళ్ళినప్పటికి ప్రతి రోజు వార్తాపత్రిక పఠించెదరు. వారు బొంబాయిలో అహమ్మదాబాదులో ఏమీ జరిగినది తెలిసికొన గోరుదురు. కాని దీని వలన ఏమీ ప్రయోజనముండదు. పుణ్యక్షేత్రములో ఒక నెల పేపరు చదవకండి. ఉత్తర ప్రత్యుత్తరములు లేకుండ ఉండండి. భగవంతుడు మీ యింటిని, మనస్సును సురక్షితముగ నుంచును. భగవంతునిపై విశ్వాసముంచండి వాంఛల బాధల నుండి ఎవరు విడివడుదురో వారు ముక్తి పొందుదురు. వాసనలపై జయము పొందవలయునన్న జీవితమును సాధు వర్తనముగనుంచవలయును. అరణ్య కాండములో శూర్పణఖ అనే మోహమాయ కలసెను మరియు శబరి అను శుద్ధ భక్తురాలు కలసెను. భగవంతుడు మోహమును గాక భక్తిని చూచును.

కిష్కింధ కాండలో రామునికి సుగ్రీవునితో స్నేహము కుదిరెను. మనుష్యునకు విషయానందముపై మక్కువ యున్నంత వరకు బ్రహ్మానందము కల్గదు. గీతలో భగవంతుడు, కామము క్షణిక సుఖము మాత్రమే నని చెప్పెను సుగ్రీవునితో స్నేహము హనుమంతుని ద్వారా కుదురును. బ్రహ్మచర్యము ఆచరించక మనస్సుకు ఏకాగ్రత కలుగదు. కామము మరియు రాముడు ఒక చోట నుండలేరు. వెలుతురు, చీకటి ఒకే చోట నుండనట్లే మనస్సులో కూడ, కామము లేక భగవంతుడు, ఒక్కరికే స్థానముండును. కన్నుల ద్వారా కామము, మనస్సులో చేరును. రావణరూపి అయిన కామము 10 (దశ) ఇంద్రియములలో ఉండును (5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియములు) రాముని వలె నిర్వికారి కాగలిగిన రావణ రూపికామము నశించును. రాముడు రక్షించిన వారెవ్వరు, ఎప్పుడూ కామాంధులు కాలేరు. ఈశ్వరుడే ప్రేమించ దగిన వాడు,

ఆయునతో సహవాసము చేసిన జీవితము ఆనందమయుమగును.

ఇప్పుడు సుందర కాండ వచ్చినది. ప్రతిరోజు రాత్రి నిద్రించునప్పుడు, ఈ రోజు నా చేతుల ద్వారా ఏమీ పాపము జరుగలేదు కదా, భగవంతుడు కోపించునటువంటిపని ఏమీ నేను చేయులేదు కదా అని ఆలోచించండి. కుటుంబమునకై కాకి కూడ జీవించును. పరోపకారమునకై జీవించుట మనిషి ధర్మము. పరమాత్మతో స్నేహము చేయుదుము గాక ఆయునతోనే జీవితము ఆనందమయుమగును.

సుందర కాండలో హనుమంతుని శౌర్య కథ కలదు. ఈ కాండములోనే హనుమంతుడు సముద్రము దాటి లంక చేరును. సీతను దర్శించును. జీవితంలో బ్రహ్మ చర్యమును పాటించుచు రామనామ బలమును కలిగి యున్న వారు మాత్రమే యీ భవసాగరమును దాటగలరు. అలాంటి మహాబలవంతుడు ఒక హనుమంతుడు మాత్రమే!

సముద్రము దాటునప్పుడు హనుమంతుని సురస అనే రాక్షస స్త్రీ విసిగించును. విభిన్న రుచులకు నిలయుమైన నాలుకయే సురస. సంసార సముద్రమును దాటదలచిన వారు నాలుకను అదుపులో నుంచుకొనవలెను. సుందరకాండ తరువాత యుద్ధ కాండవచ్చును. కామము క్రోధము, మోహము, లోభములనునవియే రాక్షసులు. ఈ దుర్గుణములు పోనంతవరకు భక్తిని సరిగాపొందలేరు. ఈ మానవ జన్మయే చివరి జన్మ అయిున వారికి ఈ వికారములుండవు. అందుచేత సాధారణ మనుష్యులు భక్తికలిగి యుండుటయే, ఈ దుర్గుణములను దూరము చేసికొనుటకు ఉపాయుము. "భక్తి మహారాణి" దర్శనమయిున తరువాత, రావణ లక్షణమైన అజ్ఞానము నశించును. భగవంతుని స్వరూపముపై ప్రేమ కల్గకున్నంత వరకు వాంఛలు చావవు.

వాసనలలో 6 దోషము లుండును. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు. రామునిలో 6 సద్గుణములు కలవు. అవి ఐశ్వర్యము, వీరత్వము, కీర్తి, సంపద, జ్ఞానము మరియు వైరాగ్యము. రాముని యొక్క ఒక్కొక్క సద్గుణము మనస్సులో నిండినచో ఒక్కొక్క దుర్గు

ణము నాశనమగును. అందుచేత శ్రీ రాముని పై అనన్య భక్తిని కలిగి యుండవలెను.

యుద్ధ కాండ తరువాత ఉత్తర కాండ వచ్చును. అందులో జీవితము ధన్యమగును. యువ్వనంలో కామమును జయించిన వారి వృద్ధాప్యము ఆనందమయమగును. వృద్ధాప్యంలో భక్తి కలుగును. భగవంతుని మార్గ ములో ప్రవేశము కల్గును మరియు ముక్తి కల్గును.

రామచరిత మానస యొక్క ఉత్తరకాండలో, కాగ్ భుషుండి కి మరియు గరుడునకు సంభాషణ వచ్చును. కాగ్ భుషుండి, గరుడునితో, లోమస్, మునితో జరిగిన ప్రసంగము గురించి వర్ణించి చెప్పెను. లోమస్ ముని నిర్గుణబ్రహ్మోపాసకుడు. కాగ్ భుషుండి రాముని యొక్క అనన్యభక్తుడు. కాగ్ భుషుండి ప్రతివాదము వలన లోమస్ మునికి కోపము వచ్చెను. ఆయున బ్రహ్మను పూజించు వారికి ఎప్పుడు కోపము రాకూడదని భావిం చెను. జ్ఞానముతోపాటు భక్తికూడ తప్పక కలిగియుండవలెను. జ్ఞానము, మరియు భక్తి వీనిలో ఎప్పుడు తేడాలేదు. యీరెండును జననమరణ ముల చక్రము నుండి తప్పించును. భక్తిలేకుండ జ్ఞానము లభించదు. భక్తి యొక్క చివరి మెట్టుజ్ఞానము. జ్ఞానమునకు ముందు మెట్టు భక్తి అయి ఉన్నవి. ఈశ్వరునిపూజించగా, పూజించగా, సాధకునకు ఇప్పుడు భగవంతుడు నావద్ద ఉన్నాడను భావము కల్గును. దేహభావన మరచిన ప్పుడు, తానే భగవంతునిగ అనిపించును. అప్పుడు జ్ఞానము మరియు భక్తి ఒక్కటే అగును. ఇప్పుడు జీవితము ధన్యమగును. మరియు అలౌకిక దశ కల్గును.

కాగ్ భుషుండి జ్ఞాన మార్గము చాల కష్టమని దీని ద్వారా కైవల్య ముక్తి లభించునని చెప్పెను. కాని భక్తుడు ముక్తి కోరడు. అతడు భగవంతుని పాదముల చెంత నుండి నిత్యము స్వామి సేవ చేయువలెనని కోరుకొనును. అప్పుడు భక్తుడు మరియు భగవంతుడు వేరుగా ఉండ లేరు. భక్తిలో ఆనందము లభించనివారు ముక్తి కోరుకొందురు. సేవ, స్మరణ వలన తన్మయులగువారు ఎక్కడ కూర్చొన్న అక్కడనే ముక్తి

పొందుదురు.

శ్రీ రామాయణము అమృతకథ, రాముని చరిత్ర, మనుష్యునకు, ప్రాణము పోయినను స్వధర్మము ఆచరించవలెనని బోధించుచున్నది. ధనము గొప్పదికాదు. ధర్మము గొప్పది. మనుష్యునకు ధనము సంపాదించుటకు దానిని వృద్ధి చేయుటకు మరియు రక్షించుటకు చాల కష్టపడవలసి యుండును. ధర్మము ఈ లోకములోను పరలోకములోను కూడ మనలను కాపాడును మరియు శాంతినిచ్చును. పరమాత్ముని సన్నిధికి చేర్చును. మరణానంతరము ధనము వెంటరాదు. కాని ధర్మము వచ్చును. శ్రేయోభిలాషి వలె సహాయము చేయును.

మీరు మీ సంతానమునకు మంచి సంస్కార మార్గము నేర్పండి. దానివల్ల లభించు సుఖము వారికి ఎంత సంపద ఉన్నప్పటికీ లభించదు. సంస్కారము గల సంతానము ద్వారా కుటుంబమునకే గాక సమాజమునకు కూడ మంచి జరుగును. అందరికీ శ్రేయస్సు కల్గును. శాస్త్రములలో ధర్మ, అర్థ, కామ, మోక్షములనెడి నాలుగు పురుషార్థములు చెప్పబడినవి. వీనిలో మొదట ధర్మము, చివర మోక్షము ఉన్నవి. అర్థ, కామములు రెండు ధర్మము యొక్క మర్యాదను పాటించి పొందవలెను. మనుష్య సృష్టి చక్రనేమి క్రమముగ కొనసాగుటకు భగవంతుడు చేసిన నియమము యొక్క సాధారణ నామమే, ధర్మము. ధర్మమును రక్షించుటకు, ప్రాణమును కూడ త్యజించవలసి యుండును. రామాయణంలో జటాయు కథ వచ్చును. వేల సంవత్సరములయినప్పటికీ, రామాయణం విన్నలేక చదివిన మనస్సు పవిత్రమగును. చిత్తశుద్ధి కల్గును మరియు మంచి ఆలోచనలు కల్గును. రామచరిత్ర అద్వితీయమైనది. సీతారాముని యొక్క ఒక్కొక్క గుణము మీ జీవితంలో ఆచరించిన మీ జీవితము ధన్యమగును.

## 23. పరమాత్మ ఆనంద స్వరూపమై యున్నాడు:-

శ్రీ రాముడు పరమానంద స్వరూపుడు. నిరాకారమయిన ఆనందము రాముని రూపంలో ప్రకటితమైనది. ఆకారము లేని వస్తువు

కంటితో చూడనలవికాదు కాని దానికి కూడ మహాత్మ్యము కలదు. కళ్ళతో చూడగల శక్తి భగవంతుడిచ్చెనని జ్ఞాని విశ్వసించును. కళ్ళతో మనస్సు కలియకున్న వస్తువు ఎదురుగ నున్నప్పటికి మనకు కన్పించదు.

జ్ఞాని ఈశ్వరుడు సర్వాంతర్యామియనియు అన్నిటికి సాక్షి అనియు నమ్మును, కళ్ళతో భగవంతుని దర్శనంకాదు కాని బాహ్యదృష్టిని నిరోధించిన (కళ్ళు మూసి కొన్న) లోపలి జ్ఞాన నేత్రములు తెరచుకొనును. మరియు ఈశ్వరుని చూడగల్గుదుము. రాముడు సాక్షాత్తు పరమాత్మ అయి ఉన్నాడు. నిరాకారవస్తువుపై మనుష్యుడు ప్రేమ చూపలేడు. అందుచేత ప్రభువు ఆకారము ధరించెను. రాముని యొక్క మొత్తం శరీరం ఆనందముచే నిండియున్నది.

మీరు మందిరములో రాముని దర్శించునప్పుడు మీకు నావలెనే భగవంతునికి కూడ కాళ్ళు, చేతులు కలవనిపించును. కాని మనము ఆలోచించినప్పుడు మాత్రం, మనశరీరంలో ఉండే ఎముకలు మాంసము రాముని స్వరూపంలో లేవని తెలియును. జీవునకు, పూర్వజన్మ కర్మల ననుసరించి శరీరము లభించు చున్నది. భగవంతుడు స్వతంత్రముగ శరీరధారణ చేయును. జీవుడు మాయకులోబడి ప్రపంచమున జన్మించును. భగవంతుడు ఏ కర్మకులోబడి యుండడు.

బంగారముతో మూర్తి మరియు ఆభరణములు తయారుచేయుబడును. అదే విధముగ ఈశ్వరుని రూపములో ఆనందమే ఆనందము. పంచదారతో చేసిన తినుపదార్థము పంచదారయే అగును. భగవంతుని సిద్ధాంతమును అర్థం చేసికొనుటకు, ప్రాపంచిక నిరూపణ తీసికొనవలసివచ్చెను. ఇందుచేత లౌకిక జీవితములో అలౌకిక భావము కలిగి యుండవలెను.

రాత్రి 12 గం.ల వరకు ఒక తమ్ముడు పడక మీద పడుకొనును అయినప్పటికి నిద్రరాదు. అతడు నిద్ర ఎందుకు వచ్చుటలేదని ఆలోచించెను. బహుశ రోజు టీ త్రాగే అలవాటు కలదు. ఈ రోజు టీ లభించ లేదు. భార్య పుట్టింటికి వెళ్ళినది, డబ్బాలో పంచదార లేదు. అప్పుడు పంచదారతో చేసిన ఒక బొమ్మను టీలో వేసెను. టీ

తయారయినది. టీపై గల మక్కువ ఆరోగ్యమును పాడుచేయును.

'టీని విడవండి' అలా చెప్పుటకు నాకు భయముగా మన్నది. ఎందు కనగా చెప్పినప్పటికి మీరు టీ విడిచి పెట్టరు. రాత్రి 12 గం.లకు టీ కొఱకు పంచదార వెదకుటకు బయలుదేరుదురు కాని నిద్రరాకున్న మాల తీసికొని జపము చేయుటకు కూర్చొనరు. అప్పుడు జపము చేయుట, శారీరకముగను, మానసికముగను కూడ చాల లాభదాయకము.

శాంతముగ ఆలోచించిన మీ యొక్క నిజమైన స్వరూపము కూడ ఆనందమని తెలిసికొనగలరు. జీవుడు ఈశ్వరుని అంశము. సుఖదుఃఖ ములు మనిషి యొక్క వాస్తవిక ధర్మములు కావు. నీటి యొక్క స్వరూపము చల్లదనము. సుఖదుఃఖములు మనస్సు యొక్క ధర్మములు. ఆత్మ పరమాత్మ యొక్క అంశము. దానికి సుఖదుఃఖములు కలుగవు.

ఏ సోదరుడయిన నిరుత్సాహముగ కన్పించిన, అతనిని ఎందుకు విచార ముగ నున్నావని మీరు ప్రశ్నించుదురు. కాని అతడే ఆనందముగ కూర్చొని యున్న మీకు అడుగుటకు మనస్సు ఒప్పదు. ఆనందము ఆత్మ యొక్క సహజ స్వరూపము. జీవుడు ఆనంద స్వరూపుడయికూడ, అజ్ఞానము వలన సంసారములో ఆనందము కొఱకు వెదకును. ఎందు కనగ ఆనందము మీ లోపలనే కలదు, దానివలననే శాంతి లభించును. మీరు అంతర్ముఖులు కావలయును.

ఈ మహారాజు ఏమి చెప్పిన, మీకు స్వాదిష్ట భోజనము లభించినచో ఆనందము కల్గునని అనిపించును. కాని ఈ విషయం వాస్తవముగ నిజం కాదు. మీరు కోరుకొన్న షడ్రసోపేతమైన భోజనము లభించి తినుచున్నా రని భావింపుడు. ఇంతలో యింటిలో, తాత లేక తాతమ్మ చనిపోయి వారనుకొండి. మీరు కోరుకొన్న ఆ స్వాదిష్ట భోజనములో ఆనందము పొందలేరు. కొంతమంది భోజనము చేయునప్పుడు దర్వాజా మూసి యుంచుదురు. మీరు చెడ్డపని చేసి ఎవ్వరికి చెడు తగలకుండ ఉండా లంటే ఎలా సాధ్యము, ఈ విషయములపై ఆలోచించిన ఆనందము

స్వాదిష్ట భోజనములో లేదని తెలియుచున్నది. ఎందుకనగ జడవస్తువుపై ఏ ఆనందము కన్పించుననిపించునో అది చైతన్య స్వరూపములో కూడ కన్పించును. భగవంతుడు జడ చైతన్యములతో నిండిన ఆనందమయుడు. ఎటువంటి రసానందమయిన ఆయన యొక్క అమృతరూపమే.

ఏకాగ్రత వలన హృదయంలో ఆత్మ యొక్క ప్రతిబింబము, పడిన ఆనందము యొక్క వాసన కలుగును. ఆనందము బయటి వస్తువులలో ఎప్పుడు లభించదు. మనము అన్ని విషయములను మరచిన విద్రవచ్చును. నిద్రలో ఆనందము పొందనగునని మనం ప్రతి రోజు తెలిసికొను విష యము. కొందరు నిద్ర కొఱకు మాత్రలు వేసికొందురు. మనిషికి నిద్రరాకున్న అతను పిచ్చి వాని వలె అగును, దానికి కారణము నిద్రలో శాంతి ఆనందము కల్గుటే. నిద్రలో అన్ని ఇంద్రియములు విశ్రాంతి తీసికొనును. మనిషికి అన్ని విడచి నిద్రపోవలయునని కోర్కె కలుగును. ఇందు వలన ఆనందము, బయటి వస్తువులలో లేదని స్పష్టమగుచున్నది. నిద్రలో మనస్సు ఎంత శాంతితోను నిర్మలముగను ఉండునో, జాగ్రదా వస్థలో కూడ అటులనే ఉన్నచో ఆనందమే ఆనందము.

సంసారము పట్ల మోహము విడచి యుండుటకు మరియు సంసార మును మనస్సు నుండి తొలగించుటకు ప్రయత్నం చేయండి. భగవంతుని స్మరించుట వలన మనస్సులో నుండి సంసారము విడిపోవును. ప్రభువు స్మరణ అలవాటు చేసికొనండి. నామ జపము చేయు లక్షణము ఏర్ప రచుకొనండి.

జీవి జన్మించినప్పుడు ఎవ్వరు అతనికి పతిగాని, పత్నిగాని అవ్వరు.

తత్వదృష్టితో చూచిన కూడ అందరు ఈశ్వరుని సంతానము. ఇందుమూలమున కూడ అన్ని ప్రాణులు ఆనంద స్వరూపులు. ఇది సత్యము. జీవుడు అతని యీ రూపము నుండి జగత్తుతో సంబం ధము జతపరచుకొనెను. జీవుడు ఈశ్వరుని యొక్క సాక్ష్యరూపమై యున్నాడు. జీవుడు ఈశ్వరుమండి వేరెట్లగును? ఎందుకగును? ఈ

విషయమును గురించి ఆలోచించిన ఏమీ ప్రయోజనముండదు. రోగము వచ్చిన దాని నివారణ కొఱకు చికిత్స చేయుండి.

'ప్రేమ్' పేరు గల సోదరుడు బట్టలను చాల అందముగ ధరించు ఆడంబర స్వభావము కలవాడు. ఒకరోజు ధోవతికి మరక అగుట అతను గుర్తించెను. ఈ మరక ఏ విధముగ పడినదని ఆలోచించ మొదలిడెను. దీని వలన ప్రయోజనము లేదు. సబ్బు తీసికొని ఉతికి నీటిలో జాడించినచో అది శుభ్రపడును.

జీవునికి ఈశ్వరుని వియోగము కల్గును. జీవుడు సోమరియై ఆనందమును వెదకుచున్నాడు. అందుచేత అతను ఆనందమును పొందలేకున్నాడు. మనసా, వాచా, కర్మణ్యా ఇతరులకు సేవ చేసినచో స్వచ్ఛమైన ఆనందము కల్గును. శ్రీరాముడు సుఖదుఃఖములు ఇచ్చినను, ఇవ్వకున్నను ఆనందమును మాత్రము తప్పక యిచ్చును. ఆనందమునకు వ్యతిరేక పదము లేదు. పరమాత్మ ఆనంద స్వరూపుడు. కాలము, మరియు కామము జీవుని వెంటపడినవి. ఈ జీవుడు శ్రీరాముని సేవచేసిన లేక అతనితో స్నేహము చేసినపుడే ఆనందము లభించును. నిజమైన ఆనందము రాముడు ఇచ్చును. కాలమును మొసలితో పోల్చిరి. ఈ సంసారమనే సరోవరములో జీవుడు స్త్రీ చేతకాని, పిల్లలచేత కాని ప్రేమింప బడుచు, ప్రేమించుచు ఉన్న అతను మరణించవలసిన కాలము మాత్రము నిర్ణయించబడి ఉన్నది. మనుష్యుడు కామమును అనుభవించుచున్నానని భావించును. ఈతలంపు తప్పు. రాముడు నివసించు వారి హృదయములో కామము చేరలేదు. భగవంతుని సేవలో తనను తాను సమర్పణ చేసికొన్నవారు, కామ మోహములను జయించగల్గుదురు.

ఎవరైతే పరమాత్మ అధీనములో ఉందురో అతనిని కామము ఏమీ చేయలేదు. రామునితో స్నేహము మరియు ప్రేమ కలిగి యుండుము, అప్పుడు కామము నశించును. ఈ సంసారము కామ మయమై యున్నది. మనుష్యుడు బాహ్యముగ జీవించు చున్నప్పుడు కామము కన్పించును. ఎప్పుడు భగవంతునితో ఉండుట, మరియు భక్తి చేయుట

అలవాటు చేసికొనిన కామము నశించును. రామాయణంలో రాముడు ఉద్భవించెనని అతడు పుట్టలేదని చెప్పబడెను. కృష్ణుడు దేవకి గర్భము నుండి జన్మించలేదు.

భగవంతుడు అవతారము ధరించవలసి వచ్చినప్పుడు అతని శరీరము, తల్లి-దండ్రుల శరీరము ద్వారా నిర్మాణము కాదు. భగవంతుడు జన్మించ వలసి యున్నప్పుడు మాయ యొక్క ప్రభావము దూరమగును. ఎక్కడ రామాయణ కథ జరుగునో లేక రామనామ జపం జరుగునో అచ్చట ప్రభువు అదృశ్య రూపములో ప్రకాశించును. మనుష్యుని కళ్ళు చెడిపో వుట వలన కళ్ళ నుండే అన్ని పాపములు మనస్సులో ప్రవేశించును. ప్రభువు తన పేరు ప్రకటించి ఉంచెను. కాని రూపము దాచి ఉంచెను. భగవంతుని అపారముగ ప్రేమించు వారికి, ఆయన తన దర్శన మిచ్చును.

## 24. జయ విజయుల యొక్క శాపము :-

మీకు స్నేహితులు కాని వారికి యింటిలో నున్న బంగారము, వెండి మొదలగు వానిని గురించి మీరు చెప్పరు. నమ్మకము గల స్నేహితునికి మాత్రమే బీరువాలో నున్న సొమ్ములు చూపెట్టి దాని తాళపు చెవి కూడ యిచ్చెదరు. భగవంతుని లీలలు అగమ్యము. ఆయన దయవలననే ఆ రహస్యము తెలిసికొనబడును.

భగవాన్ శంకరుడు పార్వతీ దేవికి రామకథ వినిపించెను. పార్వతీ దేవి రాముడు ఎందుకు ఉద్భవించెనని అడిగెను. అప్పుడు శంకరుడు, "ఈశ్వరుడు ప్రపంచములోనికి వచ్చునప్పుడు స్వేచ్ఛగా ఉద్భవించును. భగవంతుని అవతారమునకు ఉపయోగముండును. ధర్మమును రక్షించు టకు, అధర్మమును నాశింపజేయుటకు, భక్తులకు, మిక్కిలి ఆనందము ప్రసాదించుటకు జన్మించును" అని చెప్పెను.

మను మహారాజు, సత్ రూపరాణి అనేక సంవత్సరములు తపస్సు చేయుట వలన, మనువు దశరథునిగాను, కౌశల్యగా సత్ రూప కాగలిగిరి. తరువాత రాముడు వారి ఒడిలోనికి వచ్చెను.

భగవంతుని అవతారమునకు అనేక కారణములుండును. భగవంతుని ప్రతిలీల జీవులకు శుభము కల్గించుటకు మాత్రమే జరుగును. బ్రహ్మదేవుని దగ్గఱకు సనత్ కుమారుడు వెళ్ళి నేను శ్రీమన్నారాయణుని దర్శించుటకు వైకుంఠమునకు వెళ్ళితినని చెప్పెను.

వేదాంతములో అంతఃకరణకు 4 భేదములు కలవు. అంతఃకరణమున సంకల్పములో వికల్పము కలిగిన దానికి మనస్సనియు, మరియు నిర్ణయము కల్గిన బుద్ధియనియు చెప్పబడును. అంతఃకరణములో రాముని స్మరణ చేసిన చిత్తమనియు, అభిమానము కల్గిన అహంకార మనియు చెప్పబడును. భగవంతుని దర్శించుటకు, ఈ నాల్గింటిని శుభ్రపరచు కొనవలెను. భగవంతుడు అందఱి హృదయములను చూచును. కాని వేష భూషణములను చూడడు.

వైష్ణవ సిద్ధాంతమునను సరించి, వైకుంఠము అన్నిటికంటె ముఖ్యమైనదని చెప్పబడినది. అది భగవంతుని యొక్క దివ్య సన్నిధి. ఎచ్చట కామ, క్రోధ, లోభ, మోహములు లేవో, అదే వైకుంఠము. వైకుంఠమునకు 7 ద్వారములు కలవు. ప్రతి ద్వారము వద్ద యిద్దఱు ద్వారపాలకులు కూర్చుని యుందురు. వారందరు భగవంతుని వలె కన్పించుదురు. వారు శంఖ-చక్రములు, గదా పద్మములు ధరించిన చతుర్భుజులు. జీవుడు దానము చేయునప్పుడు తన కొఱకు కొంత ఉంచుకొని చేయును. కాని పరమాత్మ చాలదయగలవాడు. ఆయనకు ఇచ్చుటలో సంకోచము ఏమాత్రము ఉండదు.

చాలమంది ధనవంతుల యిండ్లలో 3 రకముల బియ్యం వండబడును. పనివారికొఱకు వేరు, సాధువుల కొఱకు వేరు మరియు వారికై మంచి బాసుమతి బియ్యం విడిగా వండబడును. భోజనంలో తేడా చూపకూడదు. అట్లు చూపిన ముందు జన్మలో కుష్ఠురోగము వచ్చును.

సనత్ కుమారుడు భగవంతుని సన్నిధియైన వైకుంఠము యొక్క 7వ ద్వారము వద్దకు వచ్చెను. అక్కడ జయవిజయులు కాపలా ఉండిరి. సనత్ కుమారుడు మేము మాతల్లి-దండ్రులను కలిసికొనుటకు వెళ్ళుచు

న్నాము. మీరు మమ్ములను ఎందుకు అపుచున్నారని అడిగెను. జయ విజయులు అజ్ఞానము వలన క్రోధముతో మహారాజా! లోపలి నుండి అనుమతి వచ్చినప్పుడు మాత్రమే పెళ్ళ నివ్వెద మని చెప్పిరి.

జ్ఞానులను కామము బంధించదు కాని క్రోధము బాధించును. గృహస్థునకు కామము విడచుట, క్రోధము విడచుటంత కష్టము కాదు. సాధువులకు, సిద్ధులకు శక్తులపై మోహము విడచుట, క్రోధము విడచుటంత కష్టము కాదు. క్రోధము చాల నష్టము కలిగించును. జ్ఞానులకు భ్రమను దూరము చేయుటకు అపరోక్ష అనుభూతి మంచిది. ఇందు వలన జ్ఞాని సంసారమాయలో పడదు. ప్రపంచములో కొంత మంది కామములో విజయము పొంది కూడ అప్పుడప్పుడు మాయాకృతిలో బంధింపబడుట కన్పించు చున్నది. కామము యొక్క మోహము విడచును కాని మాయ యొక్క మోహము విడువదు.

సనత్ కుమారుడు జయవిజయులకు మీరు 3సార్లు రాక్షస కులంలో పుట్టుదురు గాక యని శపించెను. శ్రీధరస్వామి వైకుంఠములో ప్రవేశము లభించిన తరువాత మరల జన్మ పొందుట ఉచితము కాదని వ్రాసెను. కాని క్రోధము వలన అట్లు జరుగుచున్నది. భగవంతుడు ఇష్టపూర్వకముగ జయ విజయులలో ఆ సమయంలో ఆ అజ్ఞానము కలిగించెను.

భగవంతుని సన్నిధి అయిన వైకుంఠమునకు చేరిన వ్యక్తి కూడ తప్పిదము చేయును. ఎందుచేతననగ అతనిలో కామము, క్రోధము మరియు లోభము ఉండును. ఈ వికారముల వలన జీవుడు పద భ్రష్టుడగును. అప్పుడు చెడ్డ గుణములు బయటికి వచ్చును. అందుచేత మనస్సులో భక్తి యొక్క అంకుశము, సత్సంగము ఎల్లప్పుడు ఉంచవలయును. అప్పుడు ఈ వికారములు శాంతించును. భగవంతుడు బయటకు వచ్చి సనత్ కుమారునకు దర్శనము యిచ్చెను. సనత్ కుమారుడు విప్వికారుడై, భగవంతుని క్షమించమని వేడుకొనెను. భగవంతుడు, జయవిజయులను మీకు 3 అవతారములు కలుగునని ఓదార్చెను. మిమ్ముల నుద్ధరించుటకు

నేను 4 అవతారము లెత్తెదనని చెప్పెను.

మొదటి జన్మలో జయవిజయులు, హిరణ్యాక్ష, హిరణ్యకశ్యపులయిరి. రెండవ జన్మలో రావణ కుంభ కర్ణులైరి. 3వ జన్మలో శిశుపాల దంత వక్త్రులుగ జన్మించిరి. హిరణ్యాక్ష, హిరణ్యగర్భులు లోభమునకు చిహ్నము. రావణ-కుంభ కర్ణులు కామమునకు గుర్తు. శిశుపాల-దంత వక్త్రులు - క్రోధమునకు చిహ్నము. కామ, క్రోధ, లోభములనెడి యీ మూడు గుణములు నరక ద్వారములు. జ్ఞానమార్గమును క్రోధము ఆటంక పరచును. కర్మమార్గమును కామము ఆటంకపరచును. భక్తి మార్గమును లోభము ఆటంక పరచును. క్రోధము వలన జ్ఞానము నాశనమగును. కామము వలన కర్మనాశనమగును. లోభము వలన భక్తి నాశనమగును. లోభి భక్తి చేయలేడు. మనుష్యుడు భగవంతుని కొఱకు స్వల్పమయిన వానిని వినియోగించును. తన కొఱకు మంచి వాటిని వాడును.

ఈ కథకు బయలుదేరు నప్పుడు 200 రూ. పట్టుచీర ధరింతురు. భగవంతునికి బట్టలు ధరింపజేయవలసినప్పుడు, త్రాడు ఎక్కడున్నదని అడుగును. భగవంతుడు కుమారా! నేను కూడ నీకొరకు త్రాడు తయారుచేసి ఉంచినానని చెప్పుచున్నాడు.

జయవిజయులకు చెప్పిన ప్రకారము భగవంతుడు 4 అవతారములు పొందెను. వరాహ నరసింహ అవతారములు ధరించి హిరణ్యాక్ష, హిరణ్య కశ్యపులను వధించెను. రామావతారము ధరించి రావణ కుంభ కర్ణులను సంహరించెను. కృష్ణావతారములో శిశుపాల దంతవక్త్రులను చంపెను. 3 జన్మల తరువాత జయవిజయులు మరల భగవంతునిసన్నిధికి చేరిరి. రామావతారము, మనువు మరియు సత్‌రూపకు యిచ్చిన వరములకని ఋజువయ్యెను.

## 25. నీవంటి పుత్రుడే కావలెను :-

జీవితం చివరి భాగంలో మను మహారాజు సత్‌రూపరాణి తమ కుమారునికి రాజ్యం అప్పగించి, తపస్సు చేసికొనుటకు వానప్రస్థులుగ

నైమిశారణ్యమునకు వెళ్ళిరి. అచ్చట గోమతీనది ఒడ్డున నివసించిరి. సాధుపుంగవుల వల్ల పురాణములు వింటూ, ద్వాదశ అక్షర మంత్రము జపించుచు బ్రహ్మచింతన చేయు చుండిరి. నెమ్మది నెమ్మదిగ భక్తి పెరిగిన కొలది, ఫలములను కూడ త్యజించి, పరిశుద్ధమైన నీటిని మాత్రమే త్రాగి భగవన్నామస్మరణ చేయుచుండిరి. భగవంతుని కొరకు సర్వ సుఖములను త్యజించువారు, ఆయునకు అత్యంత ప్రీతి పాత్రులు. ఇంటిలో ఏదయిన బాధ వచ్చిన జనులు పాలు త్రాగను, నెయ్యి త్రాగనని వ్రతము చేయుదురు.

మనువు యొక్క తపస్సు పెరుగుతూ వచ్చెను. ఒకరోజు బ్రహ్మ ఇతర దేవతలతో వారి వద్దకు వచ్చెను. వారికి చాల వరము లిచ్చుటకు సిద్ధమయ్యెను. ఇంద్రుడు కూడ మనిషి యొక్క భక్తికి విఘ్నము కలిగించును. ఇందువలన మను మహారాజు సత్ రూపిరాణి వారి యొక్క సత్సంగమునకు ఎటువంటి ఆటంకము కల్గించవలదని దేవతలను వేడుకొనవలసి వచ్చెను. ఇంద్రుడు మీరు ఎక్కువ తపస్సు చేసిన యెడల మా శిరస్సులపై పాదములుంచి భగవత్ సన్నిధికి వెళ్ళుదురని చెప్పెను.

భగవంతుడు మనువు మరియు సత్ రూపిరాణి తపస్సునకు సంతుష్టుడై వరము కోరుకొనమని చెప్పెను. వారు మీవంటి కుమారుడు కలుగ వలెనని కోరిరి. భగవంతుడు నేనే మీ పుత్రునిగా జన్మించెదనని చెప్పెను. ఆ వరము ననుసరించి తరువాత జన్మలో మనువు దశరథ మహారాజుగను, సత్ రూపిరాణి కౌశల్యగాను జన్మించిరి. భగవంతుడు తాను యిచ్చిన మాట నిలబెట్టుకొనుటకు, శ్రీ రాముడుగ జన్మించెను. ప్రతి సృష్టిలోను భక్తుల ప్రార్థనపై, ధర్మమును రక్షించుటకు భగవంతుడు అవతారమును ధరించుచున్నాడు.

## 26. భగవంతునికి నారద శాపము :-

పార్వతికి కథ వినుట తోడనే చాల ఆశ్చర్యము కల్గి ఆమె, శంకరునితో నారదుడు గొప్ప వైష్ణవుడు గదా! ఆయన భగవంతునికి శాపము ఎందుకిచ్చెను. ఆ కథ చెప్పుమని కోరెను. అప్పుడు శివుడు మనుష్య

శరీరం లో ఇంద్రియములను 9 రంధ్రములు గలవు. ఈ రంధ్రముల ద్వారా జ్ఞానము బయటికి పోవును. జ్ఞానము స్థిరపరచుకొనుటకు వాని నలను వశింపజేయుట అత్యవసరము. ఈ నవరంధ్రములలో ఒకటి లేక అర ద్వారము తెరచి యున్నట్లయిన జ్ఞాన దీపము ఆరిపోవును. సాధారణ నియమానుసారము పుస్తకములు చదువుట వలన పొందు జ్ఞానము నిల్వదు. పుస్తక పఠనము వలన మంచి విద్వాంసుడు కాగలడు, మంచి భక్తుడు, మరియు మహా పురుషుడు కూడ కాగలడు. విద్వాంసుడు శాస్త్రముల వెంట పరుగెత్తును. అప్పుడు శాస్త్రములు మహా పురుషుల వెంటపడును. సాధువులకు మంచి జ్ఞానము ప్రభువు యొక్క కృప వలన స్వయముగ లభించును. శాస్త్రములపై పాండిత్యముతో నిండిన విమర్శ చేయు వారికి లౌకిక సిద్ధి, ప్రతిష్ఠ మరియు సంపద కల్గును. కాని ముక్తి ఎప్పటికీ దొరకదు. నిగ్రహమును పాటించువారికి మనస్సు మరియు బుద్ధి పరిశుభ్రముగ నుండును. భగవంతుని కృప వలన లభించిన జ్ఞానము నిల్చును. మీరు అందరు శాంతముగ కూర్చుందురు కాని ఇంటికి వెళ్ళిన తరువాత ఫలహారము సిద్ధముగ చేయకున్న కోపగించెదరు. కోపములో అపసవ్యముగ ఏదో ఒకటి మాట్లాడుదురు.

ఒకసారి నారదుడు సంచారము చేయుచు హిమాలయములలో గంగా నది ఒడ్డుకు వచ్చుట సంభవించెను. ఆయన ఈ భూమి మీద పరమాత్మని ధ్యానించు కోర్కె కలుగుచున్నది. అట్లే మరచిపోవుట కూడ జరుగుచున్నదని భావించెను. గృహస్థుని యిల్లు భోగానికి నిలయం. భోగ భూమిలో భక్తి పెరగదు. నారదుడు ధ్యాన సమాధిలో దేహభావము మరచి పోయెను.

ఇంద్రునికి నారదుడు ఇంత పెద్ద తపస్సు ఎందుకు చేస్తున్నాడని సందేహము కల్గెను. ఆయనకు స్వర్గ రాజ్యము కావలెనా ఏమి! అనియోచించి వెంటనే ఇంద్రుడు మన్మథునితో సహా నారదుడు తపస్సు చేయు స్థలమునకు చేరెను. దృష్టి రెండు విధములు. ఒకటి అపేక్ష రెండు ఉపేక్ష జగత్తును విసర్జనా భావముతో చూచు అలవాటు చేసికొనుము.

ఈ జగత్తును నిర్మించిన భగవంతుడు చాల సుందరుడు. అందము మనస్సు యొక్క మృదువైన కల్పన. శ్రీ రాముని వలననే ఈ సమస్త ప్రపంచము అందముగ కన్పించుచున్నది.

ఎందుకనగా శ్రీ రాముడు లోకాలకంతటికి పరమాత్మ అయిఉన్నాడు.

ఎవరికైతే ప్రపంచములో సౌందర్యము కన్పించుచు మరియు సంసార విషయములో మోహము కలుగునో వారు భక్తి సాధన చేయలేరు. మోహ సంసారమును కోరువారు మాయను, ప్రభువును కోరువారు భక్తిని పొందుదురు. నారదుడు సదా భగవంతుని స్మరించును. మన్మథుడు నారదుని విచలితునిచేయ లేకపోయెను. నారదునకు నమస్కరించి మీరు మహానుభావులని చెప్పెను.

మరల నారదుడు కైలాసమునకు వెళ్ళెను. శంకర భగవానుడు లేచి నారదునకు స్వాగతము పల్కెను. సత్కారము అయిన తరువాత శంకరుడు ఇన్ని రోజులు నీవు ఎక్కడున్నావని నారదుని అడిగెను. నారదుడు నేను సమాధిలో నుండి భగవంతుని ధ్యానించుచున్నానని చెప్పెను. కాని నాధ్యానము భగ్నము చేయుటకు చాల మంది వచ్చిరి అనెను. శివుడు నీధ్యానమునకు అటంకము కల్గించుటకు ఎవరెవరు వచ్చారని అడిగెను. నారదుడు ముందు మన్మథుడు వచ్చెననెను. శంకరుడు మరల ఏమి జరిగెనని అడిగెను. అయన ఆటలు నా దగ్గఱ ఏమిసాగును? నేను నిర్వికారముగ ఉన్నాను. అతను ఎలా వచ్చెనో అలాగే వెళ్ళెనని నారదుడు శంకరునితో చెప్పెను. నారదుడు ఆత్మస్తుతి మొదలు పెట్టగా, శంకర భగవానుడు నీవు అలాంటి మాటలు పరమాత్మముందు చెప్ప వద్దని చెప్పెను.

నారదునకు శంకరుడు అట్లు అడ్డు చెప్పుట మంచిదనిపించలేదు. అతను శివునికి తనమీద అసూయ కల్గినదని భావించెను. నేను కామముపై విజయము పొందినాను ఇది చెప్పుటలో దోషమేమున్నదని తలపోసెను.

తరువాత నారదుడు వైకుంఠమునకు వెళ్ళెను. భగవంతుడు లక్ష్మీ దేవితో ఆసీనుడైయుండెను. శివుడు తెలియ జెప్పి పంపినప్పటికి నారదుడు, తనంతట తాను తన కథ మొదలు పెట్టెను. నేను గంగ ఒడ్డున మీ యొక్క ధ్యానం చేయుచున్నాను. అప్పుడు ఇంద్రుడు మన్మ ధుని నాదగ్గఱికి పంపినప్పటికి నామనస్సులో ఏమి వికారము రాలేదు. నేను కదలకుండ వున్నాను. ఈ విషయం ఒకరు వేరొకని వద్దకు వెళ్ళి గొప్పగా చెప్పకొనరాదు. అయినప్పటికి జ్ఞానియైన నారదుడు గర్వముగా చెప్పకొనెను. ఈ విషయం ఈశ్వరునికి మంచిదనిపించలేదు. దురభిమా నము మనుష్యునకు శత్రువు గర్వము వలన చెడ్డ గుణములు వచ్చును. మనుష్యులలో దీనత్వము, నమ్రత వినయము ఉండవలయును.

నారదుడు భగవంతునితో నేను కామముపై విజయము పొందగల్గు టకు మీ అనుగ్రహమే కారణమని చెప్పెను. భగవానుడు నారదునకు ఇప్పుడే గర్వము వచ్చినట్లైతే అతడు చెడిపోవును. అని తలచెను. భగవంతుడు తన లీల చూపెను.

నారదుడు వైకుంఠమునకు వెళ్ళెను. అక్కడ ఒక విచిత్ర దృశ్యము కన్పించెను. అక్కడ భూలోకము యొక్క అందమైన రాజధాని ఉండెను. అక్కడ శీలనిధి నామము గల రాజు పాలించు చుండెను. అచ్చటి స్త్రీ-పురుషులు మన్మధుని వలె అందమైన వారు. రాజకుమారి విశ్వమో హినికి స్వయంవరం జరుగుచున్నది. నారదుడు రాజమహలుకు వెళ్ళగా, రాజు ఆయనను ఆహ్వానించెను. రాజకుమారి విశ్వమోహిని కూడ నమ స్కరించెను. నారదుని మనస్సులో కన్య చాల అందముగ నున్నదని అనిపించెను.

భగవంతుని మాయనుండి తప్పించుకొనుట చాల కష్టము. మనుష్యుడు లోభమును, కోపమును విడువవచ్చును కాని కామమును జయించుట చాల కష్టము. బ్రహ్మ చర్యమును పాటించవలసినవారు, ఇంద్రియములపై ఏ మాత్రము విశ్వాసముంచరాదు. కామము వలన గొప్ప జ్ఞానులు కూడ పతనమయ్యిరి. తమ అస్థిత్వాన్నే మరిచిపోయిరి.

పరాశర మహర్షి 60 వేల సంవత్సరములు తపస్సుచేసి చాలా నిగ్రహముగల జ్ఞాని అయ్యేను. ఒకసారి నావలో కూర్చొని యమున దాటుచుండెను. నావ నడుపువాని కుమార్తె మత్స్యగంధి నావ నడుపుచుండెను. ఆమెను చూసి ఋషి మనస్సు చలించెను. ఆయున మోహవశుడై కామమునకు లోనయ్యేను. మత్స్యకన్య నేను శూద్ర జాతి కన్యను మీరు పవిత్రమయిన బ్రాహ్మణులు మరియు ఇప్పుడు పగటి సమయము శాస్త్రములు ప్రకారము పగటి పూట అట్టి పనిచేయుట విరుద్ధము అనెను. పరాశరుడు తన తపశ్శక్తిచే, ఒక మేఘముతో సూర్యుని మరుగు పరచెను. ఆయున కామవాసనను నిలుపలేకపోయెను. కామమును జయించుట చాల కష్టము.

నారదుడు రాజుతో "నీ కుమార్తె చేయి నేను చూడవలెను" అని చెప్పెను. రాజు ఒప్పుకొనెను. నారదుడు రాజకన్య హస్తవాసి చూసి ఆమెకు ఏ పురుషునితో వివాహము జరుగునో అతను ఎప్పుడూ చిరంజీవిగా నుండునని గ్రహించెను. చివరకు నారదుడు విష్ణుభగవానుని, నేను ఆయున అందమైన సుందర రూపము కావలెనని కోరుకొననా అని తలపోసెను. ఎందుకనగా నారదునకు స్వయంగా తానే ఆ కన్యను వివాహము చేసికొనవలయునని కోర్కె కలిగెను. ఈ ముసలి ముని రూపము చూచి ఎప్పటికి జయమాల తన మెడలో వేయుదని గ్రహించెను. మరల నేను వైకుంఠమునకు వెళ్ళి వచ్చునప్పటికి ఈ స్వయం వరము పూర్తి అగును. కనుక, భగవంతుని ఇచ్చుటకు పిలుచుటే మంచిదని నారదుడు భావించెను. నారదుడు లగ్నం చేసికొన్న తరువాత కూడ భగవంతునికి తెలియకుండ రహస్యంగా ఉంచవలయునని కూడ ఆలోచించెను.

వెంటనే నారదుడు భగవంతుని స్మరింప మొదలు పెట్టెను. భగవంతుడతనికి ప్రత్యక్షమయ్యేను. నాకు మీలాంటి సుందర రూపం దానం చెయ్యండని భగవానుని కోరెను. భగవానుడు ఈ త్రిలోకసంచారి మనస్సులో కామము ప్రవేశించినదని గ్రహించెను. ఈ రోగమునకు మందు వేయువలెనని అర్థము చేసికొనెను. భగవంతుడు నారదునకు ఈ కన్యతో వివాహము జరుగకుండుటయే శుభమని భావించెను. భగవానుడు నార

మునితో మీరు సుందర రూపము పొందారు అని చెప్పెను. నారదునకు అప్పుడు అద్దము చూచుకొనగా తాను నారాయణుడంతటి సుందరుడనని పించెను. కాని ప్రజలకు నారదుని రూపము కోతి వలె అనిపించెను. ఇది భగవంతుని మహిమ. నారదుడు స్వయంవరములోనికి వెళ్ళి కూర్చొనెను, విశ్వమోహిని వరమాలతో మండపము పైకి వచ్చినది. రుద్రగణము శివరైతే నారదుని కోతి రూపములో చూచిరో వారు నీరూపము భగవానుని వలె నున్నదని పరిహాసమాడిరి. రాజకన్య నారదుని వద్దకు వచ్చినప్పుడు ఆమెకు నారదుని రూపము కోతివలె కన్పించెను. నారదుడు కామాంధుడయ్యెను. భగవంతుడు కూడ స్వయంవరమునకు వెళ్ళెను. ఆయనకు రాజకన్య వరమాల వేసెను.

నారదునికి చాల విచారముకల్గి భగవంతుని అడిగెను. అద్దంలో చూడగా తన స్వరూపము కోతివలె కన్పించెను. నారదునికి కోపము వచ్చెను. భగవంతుడు నీవు నిరుత్సాహంగా ఉన్నావేమని నారదుని అడిగెను. అప్పుడు నారదుడు మీరు ఎవరి సంతోషము చూడలేరని భగవంతునితో అనెను. సముద్రమధన సమయంలో మీరు విషం, శంకరుని చేత త్రాగించినారు. రాక్షసులచే సురాపానం చేయించినారు. మీరేమో లక్ష్మీదేవిని తీసికొన్నారు. ఈ రోజు నేను మీకు శిక్ష విధిస్తాను. మీరు స్త్రీ వియోగంతో, నన్ను ఎలా ఏడిపించారో, అలాగే మీరు కూడ ఏడ్చెదరని నారదుడు భగవానుని శపించెను. మీరు నాకు ఏ కోతి రూపం యిచ్చారో, దీని ఫలితం మీరు కూడ అనుభవించ వలె ఈ కోతులతోనే మీరు స్నేహము చేయువలసి యున్నది. మీ మాన మర్యాదల రక్షణకు మీరు కోతుల సహాయమే తీసికొనవలసి వచ్చును.

కుపితుడై నారదుడు ఇట్లు పలికెను కాని తరువాత పశ్చాత్తాపము చెంది కలవరపడసాగెను. భగవంతుని పాదములపైపడి ప్రణామము చేసి, నా పాపములు నాశనమగుటకు తగు సత్కార్యం చెప్పవలసినదని వేడుకొనెను. భగవంతుడు, నీవు శివునిపై విరోధముతో అపరాధము చేసినావు. చివరికి నీవు ఆయన పేరు జపము చేసిన నీ పాపము నశిం

మునని చెప్పెను. నారదుడు నేను కోపముతో మీకు యిచ్చిన శాపము అబద్ధమగునట్లు వరమిమ్మని వేడుకొనెను. భగవంతుడు నవ్వి, నీశాపము నిజమగునని చెప్పెను. నేను కోతుల సహాయం పొందవలసిన సృష్టి చేసె దనని పలికెను.

## 27. రామావతారము యొక్క ముఖ్య కారణము :-

రామావతారము ఎందుకు జరిగినది దీనికి అనేక కారణములు కలవు. ఒక కారణము ఇది కూడ అయి ఉన్నది. పూర్వజన్మలో దశరథు నకు భగవంతుడు వరమిచ్చెను. దశరథుడు పూర్వజన్మలో బ్రాహ్మణుడై ఉండెను. ఒక వెయ్యి తులసీదళములను ప్రతిదినము భగవంతునికి అర్పించు చుండెను. ఆయునకు ఒకరోజు జ్వరము వచ్చెను. ఆయన జ్వరముతో నేను భగవంతుని సేవ చేసి వత్తును, అంతవరకు నీవు దూరముగ నుండుము, తరువాత నా దగ్గరకు రమ్మని చెప్పెను. బ్రాహ్మణుడు తలంచిన వెంటనే జ్వరము తగ్గిపోయెను. బ్రాహ్మణుడు తులసీదళములు సమర్పించునప్పుడు, ఒక పిశాచము యొక్క ఏడుపు వినిపించెను. బ్రాహ్మణునికి దయగలిగెను. భగవంతునితో నామొత్తం పుణ్యం ఈ జీవి ఉద్ధరింపబడుటకు సమర్పిం చుచున్నానని చెప్పెను. ఈ అమాయకుని ఉద్ధరించండని కూడ కోరెను. అప్పుడు భగవంతుడు వచ్చే జన్మలో నీవు అయోధ్యకు రాజయ్యెదవు. ఈ పిశాచము నీ భార్య అగును. నేను నీ పుత్రునిగ జన్మించెదనని చెప్పెను.

శంకరుడు పార్వతీదేవికి రామకథ వినిపించు చుండెను. ఈ విధ ముగ రావణ కుంభకర్ణుల పాపము పెరుగుచుండెను. రావణుడు చాల తపస్సు చేసెను. బ్రహ్మ ప్రత్యక్షమయ్యెను. ఆయన రావణునకు నరవా నరులు మినహాయించి మిగిలిన వారెవ్వరు నిన్ను చంపలేరని వరమిచ్చెను.

ఈ వరం పొంది రావణుడు నిర్భయుడయ్యెను. ఆయన అత్యాచా రములు చాల పెరిగెను. రావణుడు బ్రాహ్మణ వంశములో పుట్టెను. ఆయన చాల తపస్సు చేసెను. అయినప్పటికీ అతడు రాక్షసుడుగ పరిగణింపబడెను. తను శక్తిని ఇతరులను హింసించుటకు, భోగ విలాస

ములకు వినియోగించువారు రాక్షసులు. రావణునకు 10 తలలు కలవు. రావణాసురుడు కామమునకు మరియు మోహమునకు ప్రతిరూపము. ఈ జీవుడు అనేక జన్మల నుండి ఇంద్రియ సుఖము ననుభవించుచు వచ్చెను. అందుచేత భోగము వలన ఏమీ శాంతిలభించదు. కుబేరుడు ఒకసారి శివుని, "నేను మీకు ఏమిసేవ చేయగలను" అని అడిగెను. పార్వతి ఒక మహలు నిర్మించమని చెప్పెను. అప్పుడు శంకరుడు పరుల సేవ పొందువారు వైష్ణవులు కారని చెప్పెను.

కుబేరుడు బంగారు మందిరమును నిర్మించెను. నూతన గృహములో నివసించుటకు ముందు, గృహప్రవేశ ఉత్సవము జరుపవలయును. రావణుడు బ్రాహ్మణుడు. అందుచేత శివుడు పూజకై అతనిని పిలిచెను. పూజపూర్తి అయ్యెను. శివుడు రావణుని దక్షిణగా ఏమి కావలయునో కోరుకొనమనెను. రావణుడు దక్షిణగా బంగారు గృహమును కోరెను. శివుడు దానిని యిచ్చెను. తరువాత రావణుడు మహలు యిచ్చారు బాగానే వుందికాని యిప్పుడు పార్వతిని కూడ యివ్వండి అని అడిగెను. అప్పుడు శివుడు నీకు కావలసియున్న తీసికొని వెళ్ళుమని చెప్పెను. పార్వతీమాతకు రావణుని వెంట వెళ్ళుటకు యిష్టము లేదు. ఆమె పరమాత్మ శ్రీ మన్నారాయణుని స్మరించెను.

పరమాత్మ బ్రాహ్మణుని రూపంలో త్రోవలో వచ్చి ఎవరిని తీసికొని వెళ్ళుచున్నావని అడిగెను. శివుడు నాకు పార్వతి నిచ్చెనని రావణుడు చెప్పెను. పరమాత్మ, పార్వతి శరీరము నుండి మంచి వాసన వచ్చును. ఈమె శరీరము నుండి చెడ్డ వాసన వచ్చుచున్నది కాబట్టి నీవు మోసపోయావు. ఈమె పార్వతి కాదు అని చెప్పెను. అమ్మకు కూడ రావణుని వెంట వెళ్ళుట యిష్టము లేదు కనుక ఆమె తన శరీరము నుండి దుర్గంధము వచ్చునట్లు చేసెను. అప్పుడు రావణునికి తలనొప్పి వచ్చెను. అతను అమ్మను అక్కడే వదలి వెళ్ళిపోయెను. పరమాత్మ అక్కడ 'మాత' ను ప్రతిష్ఠించెను. ఆమెయే ద్వైపాయనీ దేవి అయినది.

రావణుడు 'సమస్త' ఋషులకు, దేవతలకు ఇబ్బంది కల్గించుచుండెను.

దేవతలు భగవంతుని, మీరు వెంటనే అవతారము ధరించవలయునని వేడు కొనిరి. భగవంతుడు నేను సూర్య వంశములో జన్మింతునని ఓదార్చెను. అప్పుడు దేవతలు సంతసించిరి. దేవతలందఱు కోతుల రూపము ధరించిరి. భగవంతుడు రామావతారము ధరించిన తరువాత సేవ మరియు సహాయం చేయుటకు భూమి మీద అక్కడక్కడ ఉండసాగిరి. మరియు భగవంతుని జననము కొరకు చాల ఆతురతతో ఎదురు చూడసాగిరి.

## 28. బాలకాండ - సూర్య వంశము:-

శ్రీరాముడు సూర్యవంశములో పుట్టెను. సూర్యవంశమునకు మూల పురుషుడు మనువు. భగవంతుని బొడ్డు నుండి కమలము పుట్టినది. కమలము నుండి బ్రహ్మ జన్మించెను. బ్రహ్మ దేవుని కుమారుడు మరీచి, మరీచి కుమారుడు సూర్యుడు. ఆయన కుమారుడు ఆద్యదేవ. ఈ ఆద్యదేవయే వైవస్వత మనువు. ఈయన పేరు దగ్గఱ నుండి సూర్య వంశము మొదలైనది. మనువు యొక్క జేష్ఠపుత్రుడు ఇక్ష్వాకుడు. ఆయన సరయూనది ఒడ్డున అయోధ్యా రాజ్యమును నిర్మించెను. ఒకసారి రాక్షసులకు, దేవతలకు పోట్లాట వచ్చెను. దానిలో దేవతలు ఓడిపోయిరి. అప్పుడు ఇంద్రుడు ఇక్ష్వాకుని కుమారుడైన మాంధాత నుండి సహాయము కోరెను. చివరకు రాక్షసులు ఓడింపబడిరి. మాంధాత సప్త ద్వీపములను గెలిచెను. ఆయన మొత్తము భూమిపై ఏకఛత్రాధిపత్యం బొందెను. మాంధాత తరువాత, సత్యవ్రతుడు వచ్చెను. ఆయన గొప్ప సత్యనిష్ఠుడు, ఉదారుడు, ధర్మ నిష్ఠుడు మరియు జితేంద్రియుడు. ఆయనకు ఒక పర్యాయము, సశరీరంగా స్వర్గమునకు వెళ్ళుటకు, యజ్ఞం చేయవలెనని కోర్కె గలిగెను. ఆయన వశిష్ఠుని ఈ యజ్ఞము చేయుటకు ప్రార్థించెను. వశిష్ఠుడు నిరాకరించిన పిమ్మట సత్యవ్రతుడు వశిష్ఠుని కుమారుని వద్దకు వెళ్ళెను. వశిష్ఠుడు సత్యవ్రతునకు ఛండాల రూపము వచ్చుగాక యని శపించెను. దాని ప్రకారము సత్యవ్రతునకు ఛండాల రూపము వచ్చెను. అప్పుడాయన పేరు త్రిశంకుడయ్యెను. ప్రారబ్ధము ముందు పురుషార్థమునకు ఏమి ఆధిక్యత ఉండదు. అయినప్పటికీ

సత్యవ్రతుడు ఆయన నిర్ణయముపై స్థిరుడై యుండెను.

విశ్వామిత్రుడు గొప్ప పౌరుషము గలవాడు. జన్మతః క్షత్రియుడైనప్పటికి ఆయన బ్రహ్మఋషి కాగలిగెను. విశ్వామిత్రుడు సత్యవ్రతుని కోర్కె తీర్చుటకు వాగ్దానము చేసెను. గొప్పయజ్ఞం చేయుటకు సన్నాహములు మొదలు పెట్టెను. అందరి ఋషులకు ఆహ్వానములు పంపబడెను. విశ్వామిత్రుడు వశిష్టుని పుత్రులకు కూడ ఆహ్వానము పంపెను. కాని వారు రాలేదు. విశ్వామిత్రుడు కోపంతో వారిని శపించి, వశిష్ఠ కుమారులను భస్మంచేసెను.

విశ్వామిత్రుడు యజ్ఞం చేయించెను. దేవతలను ఆ యజ్ఞఫలము తీసికొనుటకు ఆహ్వానించెను. కాని అప్పుడు దేవతలు రాకపోవుట వలన అతనికి కోపము వచ్చెను. త్రిశంకుని సశరీరునిగ ఆకాశమునకు పంపెను. క్రొత్త స్వర్గము సృష్టించెను. తపః సంపన్నులయినవారు తమ తపః శక్తి వలన అన్నీ చేయగలరు.

సూర్యవంశములో త్రిశంకుని తరువాత అతని కుమారుడు హరిశ్చంద్రుడు రాజయ్యెను. హరిశ్చంద్రుని తరువాత 'సగర' పేరుగల చక్రవర్తి రాజయ్యెను. సగరుడు అశ్వమేధ యాగము చేసెను. యజ్ఞాశ్వమును తీసికొని సగర కుమారులు భూప్రపంచమంతయు తిరుగుచుండిరి. వెళ్ళి వెళ్ళి ఆ యజ్ఞాశ్వం మహర్షి కపిలుని ఆశ్రమంలో దాగుకొనెను. సగరకుమారులు తపస్సు చేసికొనుచున్న కపిల మహర్షిని గుఱ్ఱము దొంగిలించినాడని తలంచి ఇబ్బంది పెట్టిరి. కపిల మహర్షి తపస్సు భంగమయ్యెను. ఆయన క్రోధముతో కళ్ళు తెరచెను. అప్పుడు వెంటనే సగర పుత్రులందరు మండి బూడిదయి పోయిరి. అప్పుడాయన కుమారులు తిరిగి రాకపోవుట వలన కపిల ముని-ఆశ్రమమునకు వెళ్ళి శాపం పొందిన సంగతి తెలిసికొనెను. ఆయన మునిని క్షమార్పణ కోరి, శాపవిముక్తికి ఉపాయము అడిగెను. కపిలముని గంగామాత, స్వర్గం నుండి భూమి మీదకు రాగలిగిన వీరికి ముక్తి లభించునని చెప్పెను.

అందరు మనుష్యులలో జ్ఞానము ప్రకాశింప చేయునది పతితపావని

అయిన, స్వర్గగంగ, ఇప్పటికి వెడలి వచ్చిన సగరపుత్రులకు ముక్తి కలుగునవి అందఱు తెలిసికొనిరి. అంశు మాను గంగను స్వర్గం నుండి తెచ్చుటకు ఘోరతపస్సు చేసెను. తరువాత ఆయన కుమారుడు దిలీపుడు. అతరువాత దిలీపుని కుమారుడు భాగీరథుడు ఘోరతపస్సు చేసెను. అప్పుడు గంగామాత ప్రత్యక్షమయ్యి భూమిపైకి వచ్చుటకు అంగీకరించెను.

భాగీరథుడు తపస్సు చేసి శివుని మెప్పించెను. భగీరథుని ప్రార్థన ననుసరించి, శివుడు గంగా మాతను, తన జటాఝూటముల పై ధరించుటకు ఒప్పుకొనెను. ఈ విధముగ గంగ భూలోకమునకు తరలివచ్చెను. మరియు భగీరథుని ప్రార్థనానుసారము పాతాళమునకు చేరెను. సగర కుమారులకు ముక్తి లభించెను. శివుడు జ్ఞానగంగను తలపై నుంచుకొని తీర్థ గంగను జీవుల ఉద్ధరణకు భూమి మీద ప్రవహింపజేసెను.

భగీరథుని వంశములో ఖటువాంగుడను పేరుగల రాజు ఉద్భవించెను. ఆయన ఒక్క ఝాములో మృత్యువును ఉద్ధరించుకొనెను. శరీరము నుత్యజించి ముక్తి పొందెను. ఖట్వాంగుని కుమారుడు దిలీపుడు. దిలీపుని కుమారుడు రఘు చక్రవర్తి రాజయ్యెను. ఆయన తన సర్వస్వము మహర్షి వరతంత్ యొక్క శిష్యుడు కౌత్సునకు దానము చేసెను. ఈ మహానుభావుని మహాత్యాగము వలన సూర్య వంశమునకు రఘు వంశమని మరొక పేరు వచ్చెను. రఘు కుమారుడు 'అజ' ఆయన కుమారుడు దశరథుడు అయిఉండెను.

## 29. ప్రభువు జన్మించుట :-

శివుడు రామాయణ కథను పార్వతీదేవికి వినుపించు చుండెను. దశరథ మహారాజునకు ముగ్గురు రాణు లుండిరి. అయినప్పటికి సంతానము కలుగలేదు. రాజు వశిష్ఠునితో సంప్రదించెను. వశిష్ఠుడు మీరు గనుక 'పుత్రేష్టి' యజ్ఞము చేసినట్లయితే, మీ యింటిలో పుత్రులు జన్మించెదరని చెప్పెను. ఆ సమయంలో అంగ దేశమును రాజా "రోమ పాదు" పరిపాలించు చుండెను. అక్కడ అనావృష్టి వలన కరవు, కాటకము సంభవించి, ప్రజలు బాధ పడుచుండిరి. త్యాగము తెలిసికొని అష్టవంతముగ

చేయవలెను. అజ్ఞానముతో చేసిన త్యాగము సత్ఫలితమివ్వదు. అందు చేత వశిష్ఠుడు, ఋష్యశృంగ ఋషిని అయోధ్యకు తీసికొని వచ్చి ఆయన చేతుల మీదుగ యజ్ఞము చేయించెను. ఆయజ్ఞములో దేవతలు స్వయముగ ప్రత్యక్షమయి, యజ్ఞఫలమును పొందిరి. పూర్ణాహుతి తరువాత యజ్ఞగుండమునుండి అగ్నిదేవుడు ప్రత్యక్షమయ్యి దశరథ మహారాజుకు ప్రసాదముగ పాయసమును ఇచ్చెను. మరియు మహారాజుతో ఇది మీ రాణులకు తినిపించినచో, మీ యింటిలో నలుగురు ఉత్తమ పుత్రులు జన్మింతురని, వారు మీ కీర్తిని వృద్ధి పరచుదురని అగ్నిదేవుడు పలికెను.

దశరథుడు సగం ప్రసాదము కౌసల్యకు యిచ్చెను. మిగతా సగమును రెండు భాగములు చేసి సుమిత్రకు కైకేయికి ఇచ్చెను. కైకేయికి కోపము వచ్చి, చివరకు నాకు కొంచెం ప్రసాదం ఎందుకు యిచ్చారని, దానిని దూరంగా ఉంచెను. అప్పుడు దానిని ఒక గ్రద్ద అంజనీ దేవి దగ్గఱకు తీసికొని వెళ్ళెను. అంజనీ దేవి దానిని తినెను. దాని ప్రభావము వలన ఆమె గర్భము నుండి హనుమంతుడు జన్మించెను.

ఈ విధముగ కైకేయి ప్రసాదం గ్రద్ద తీసికొని వెళ్ళెను. దాని మూలమున ముగ్గురు దుఃఖించిరి. కౌసల్య తన భాగంలోని కొంతప్రసాదం కైకేయికి ఇచ్చెను. రాణులు గర్భవతులయిరి. సుమిత్ర నేను కౌశల్య సేవ చేసెదనని చెప్పెను. అప్పుడు వశిష్ఠుడు ఈమె కడుపున బుట్టు కుమారుడు మహాజ్ఞాని అగునని చెప్పెను.

ఎప్పుడైతే పరమాత్మ కౌసల్య గర్భంలో ప్రవేశించెనో అప్పటి నుండి ఆమె పూర్తి నిష్ఠతో రోజంత ధ్యానము, జపము చేయుచుండెను. అక్కడకు దశరథుడు వచ్చెను. ఇదికూడ ఆమెకు తెలియలేదు. దశరథుడు మీ కోర్కె ఏమని అడిగెను. అప్పుడు కౌసల్య కోర్కె దుఃఖమునకు కారణమని చెప్పెను. ఫలాన సుఖము అనుభవించవలె, అని తలచినప్పుడు మనస్సు చెడిపోవును. వేదాంత శాస్త్రము, స్వార్థ ఆలోచనలు చేసిన మనస్సు చెడిపోవును, అందుచేత మనస్సును కోర్కెలు లేకుండ ఉంచుకొనవలయును. ఆలోచన చేయవలసి వచ్చిన భగవంతుని స్మరించిన

మనస్సు శుభ్రపడునని చెప్పుచున్నది. వైష్ణవ ఆచార్యులు కూడ ఇదే చెప్పుచున్నారు. వశిష్ఠుడు కౌసల్య మాటల వలన మనకు భవిష్యత్తు చాలా బాగా ఉన్నట్లు కన్పించు చున్నదని చెప్పెను. కౌసల్య దేవి లోపల ప్రకాశించుచున్నది, భగవంతుడని దేవతలు గంధర్వులు మొదలగు వారు కీర్తించుచున్నారు. అమ్మకు ఇప్పుడు పరమాత్మ పుట్టబోవు చున్నాడని ఆశీర్వచనము యిచ్చిరి.

9 నెలలు పూర్తి అయినవి. పరమ పవిత్రమైన చైత్రమాసంలో శుక్ల పక్షం, ప్రాతఃకాలం బ్రహ్మ ముహూర్త సమయమున దశరథునకు ఒక స్వప్నము వచ్చెను. ఆయన ఆస్వప్న ఫలము తెలిసికొనుటకు వశిష్ఠుని వద్దకు వెళ్ళెను. ఆయనతో, నేను సరయూనదిలో స్నానం చేసి లక్ష్మీ నారాయణునకు హారతి ఇచ్చుచున్నట్లు చక్కని మంచి కల కాంచితినని చెప్పెను. వశిష్ఠుడు రాజా, స్వప్నఫలము చాల మంచిది. మీ యింటిలో పరమాత్మ కలగనున్నాడని చెప్పెను. దశరథుడు వృద్ధుడయ్యెను. పర మాత్మ కలుగ నున్నాడను ఆశీర్వచనము విని చాల సంతుష్టుడయ్యెను.

అయోధ్యలో సరయూనది ఒడ్డున సాధువులు గుమిగూడి విష్ణు దర్శన మునకు ఆత్రుతతో ఎదురుచూచు చుండిరి. కౌసల్య భగవంతుని ధ్యానంలో తన్మయత్వంలో ఉండెను. శివుడు కైలాసము నుండి అయోధ్య చేరి, వృద్ధ బ్రాహ్మణ రూపము ధరించెను. ఒక సాధువు శివునితో మీ యొక్క శుభనామమేమని అడిగెను. శివుడు నాపేరు సదాశివ జోషి అని చెప్పెను.

దిక్కులు ప్రశాంతముగ నుండెను. చల్లని గాలి వీచుచుండెను. ఆకాశంలో దేవతలు, గంధర్వులు దుందుభులు మ్రోగించుచు పుష్ప వృష్టి కురిపించిరి. పునర్వసు నక్షత్రంలో మధ్యాహ్నవేళ కౌసల్యాదేవి యొక్క గర్భము నుండి మూర్తీభవించిన రాముడు జన్మించెను. రాముని స్వరూపము చాల సుందరమై యున్నది. ఆయన చేతిలో శంఖము, చక్రము, గద, పద్మము కల్గియుండెను. భగవంతుడు చతుర్భుజ రూపంతో జన్మించి భక్తులను నాల్గు ప్రక్కల నుండి నేను రక్షించుచున్నానని చెప్పెను.

అప్పుడు కౌసల్య భగవానుని స్తుతించి, మీరు రెండు చేతులు కల బాలునిగ మారి, నా ఒడిలో కూర్చొని నన్ను అమ్మ అనిపిలువవలెనని కోరెను. శ్రీ రాముడు రెండు చేతుల మానవ రూపము కల శిశువయ్యెను. రఘునాథుడు సర్వాంగ సుందరుడు.

ఒక దాసీకి లోపల గందర గోళము జరుగుచున్నట్లు తెలిసెను. బాలుడు కల్గెనా? అని తలంచి లోపలకు వచ్చి చూసెను. కౌసల్య ఒడిలో రాముడు శోభిల్లు చుండెను. ఆమె దాసికి ఒక హారం బహుమతిగ యిచ్చెను. దాసి తీసికొనుటకు సంకోచించగా, కౌసల్య నీవు ఏది కోరిన అది యిచ్చెదనని చెప్పెను. దాసి రెండు నిమిషములు రాముని నా ఒడిలో ఉంచుకొనుటకు యివ్వండని కోరెను. కౌసల్య ఆమె కోర్కె తీర్చుట తోడనే దాసికి బ్రహ్మ సంబంధము కలిగి దేహభావము మర చెను. రెండవ దాసి దశరథుని వద్దకు వెళ్ళి మహారాజుతో పుత్రుడు కలిగెనని చెప్పెను. మహర్షులు మునీశ్వరులు కూడ రాముని వర్ణించ లేక పోయినారు. నేను కేవలము దాసిని, మీరు వచ్చి స్వయముగ చూడండి అని చెప్పెను. దశరథ మహారాజునకు చాల సంవత్సర ములు సంతానము కలుగకుండుట వలన అలంకరించుకొనలేదు. సేవకులు మహారాజుతో మీరు ఇప్పుడు తప్పక అలంకరించుకొనవలయునని కోరిరి. వశిష్ఠుడు వేదమంత్రములు చెప్పుచు తేనెతో బాలకుని ఆయుష్షు, బలము, తేజస్సు పెరుగుగాకయుని అభిమంత్రించిరి. ఇప్పటి వారు ధార్మిక విధికి చాల తక్కువ ప్రాధాన్యత యిచ్చుచున్నారు. లౌకిక విధికి ఎక్కువ విలువ యిచ్చుచున్నారు. దీనివలన చెడు జరుగును. ఆడంబర ప్రదర్శన తప్పక విడువవలయును.

కౌసల్య మందిరము జనసమూహముతో నిండెను. దేవతలు, ఋషులు, మహాత్ములు, సాధువులు, అందరు రామలీలను దర్శించుటకు వెళ్ళిరి. రామజన్మ మహోత్సవము వలన అందరికి ఆనందము కల్గెను. ఒక్క చంద్రునికి దుఃఖము కల్గెను. చంద్రుడు రాముని వద్దకు వెళ్ళి దుఃఖించు చున్నప్పుడు, ప్రభువు ఎందుకు ఏడ్చుచున్నావని అడిగెను. సూర్యుడు

మీదర్శనం చేసికొని సంతుష్టుడయ్యెను. నాకు దర్శన భాగ్యమునకు అవకాశ మిచ్చుట లేదని చెప్పెను. అప్పుడు శ్రీరాముడు నేను మరల జన్మ ఎత్తునప్పుడు, రాత్రి 12 గం.లకు చంద్ర వంశములో జన్మింతునని చెప్పెను. నీకు తప్పక దర్శనమగును. మేల్కొని ఉండువారికి భగవంతుని దర్శనమగును. నిద్రించువారికి కలుగదు. మేలు కొన్నవారు మాత్రమే పరమాత్మ యొక్క ఆనందము అనుభవించ గలరు. మోహము విడచిన వారిలో వివేకము వైరాగ్యము స్థిరముగ నిలచును. వారికి పరమాత్మ పై ప్రీతి కల్గును. వారు మాత్రమే పరమాత్మ యొక్క భక్తిని సల్పగలరు.

దశరథ మహారాజు అంతఃపురమునకు వెళ్ళినప్పుడు దాసీలకు దేహ భావములేదు. పాపము వారు ఎవరికి చాటగుదురు? వారిలో వారు, ఈ బాలుడు సాక్షాత్తు పరమాత్మ అనిపించుచున్నాడనుకొనిరి. దశర థునికి రాముని దర్శించవలెనని కోర్కెగా నున్నప్పుడు, వశిష్టుడు మీరు నా వెను వెంటనే రండని చెప్పెను. అప్పుడు దశరథునకు రాముని దర్శనమయ్యెను. ఎవరి దుస్తులైతే మురికిగనుండునో వారికి భగవం తుని దర్శనం కాదు. కళ్ళు, హృదయము, పవిత్రముగ నున్న వారికి, భగవంతుని దర్శనం కల్గును. దశరథుడు, వశిష్టుని మంత్రము చెప్ప మని అడుగగా వశిష్టుడు భగవంతుని దర్శనం చేసికొనిన తరువాత నేను నా పేరే మర్చిపోయాను. ఇంక మంత్రం ఏమి చెప్పననెను. ఈ భగవానుడు స్వయముగ మంత్రరూపుడనెను.

స్త్రీలకు అంతఃపురములో ప్రవేశము కల్గెను. ఎందుకనగా స్త్రీలు సహనమునకు, మర్యాదకు ప్రతిరూపములు. పురుషులు అభిమానమునకు ప్రతిరూపమగుటవలన వారికి ఈశ్వరుని కొలువులో ప్రవేశము దొరకకు న్నది. కౌసల్య బయటకు రాముని తీసికొని రాగా అయోధ్య ప్రజలందరు రాముని దర్శించిరి. ప్రజలందరు ఆనందోత్సాహములో నిండినవారై రామునికి జయజయ ధ్వానములు చేసిరి.

ఉత్సవ సమయాలలో భగవంతుని దర్శించుటలో ఆకలి దప్పులు మరువ వలయును. అప్పుడు ఉత్సవము ఫలించును. భగవంతుని

హృదయంలో నింపిన ఆకలి, దాహము తీరును. కొంతమంది ఉత్సవము రోజులలో భగవంతుని బదులు, ప్రసాదముపై నిమగ్నులగుదురు. ఉత్సవము జిహ్వా తృప్తి కొఱకు కాదు. ఉత్సవ దినములలో ఈశ్వరుని సేవలో పూర్తిగ లీనమై మీ కంటి నుండి భక్తి ప్రేమతో నిండిన రెండు కన్నీటి చుక్కలు కారిన అప్పుడు ఉత్సవము సత్ఫల మగును. ఇందుకు మమత, భక్తి ఆవశ్యకమై యున్నవి.

## 30. రాముని యొక్క బాల్యలీలలు :-

పరమాత్మ మధురలో లేక అయోధ్యలో ఎక్కడ జన్మించినా దీని వలన మనకు కల్గు గొప్ప లాభమేమిలేదు. ఎందుకనగ భగవంతుడు మనయింటిలోనికి రాగలిగినప్పుడు మాత్రమే మనకు శుభము కల్గును. మీరు మీ ఇంటిని అయోధ్యవలె పవిత్రముగ తయారు చేసికొనండి. అప్పుడు రాముడు తప్పక ఆవిర్భవించును. అయోధ్య మహాఋషులు నివసించు స్థలము. గంగ జ్ఞానులుండు తావు. యమున భక్తికి నిలయము మరియు అయోధ్య వైరాగ్య భూమి అయి ఉన్నవి. సంసార సుఖమును విడువకల్గువారు మాత్రమే జ్ఞాన, భక్తి మార్గములలో ముందుకు సాగి, వైరాగ్యమును పొందగలరు. ఈ జీవుడు అనేక జన్మల నుండి భోగము పొందుచు వచ్చుచుండెను కనుక దీనికి శాంతి ఎక్కడ లభించును? భోగము వలన శాంతి లభించదు. శాంతి వలన త్యాగము అలవడును మరియు సంసార సుఖముపై విముఖత కల్గును. పరమాత్మ లేకున్న అన్నీ వ్యర్థం, అట్టి వైరాగ్యం కలుగనంత వరకు, జ్ఞానము మరియు భక్తి సఫలత చెందవు. వైరాగ్యము వల్లనే జ్ఞానము మరియు భక్తి దృఢముగా నుండును. అయోధ్యలో నుండు మహా పురుషులకు సమస్తము, సీతారాముడు యిచ్చునని, నమ్మకము కలదు. రోజంతా వారు ఆయన పేరునే జపము సల్పుదురు.

భగవంతుని తోడ్పాటు పొందగోరు వారు అయోధ్యకు వెళ్ళి ఉండండి. దీనికంటే మీరు మీ యింటిని అయోధ్య చేయుట చాలామంచిది. దురభిమానము, విరోధము, కుటిలత, గర్వము, లేని చోట పరిశుద్ధ

ప్రేమ కల్గును. అక్కడనే భగవంతుడు ఉండును. మీరు మీ శరీరమును అయోధ్యగా మార్చవలయునన్న మనస్సులో, లోకములో నాకు ఎవ్వరు శత్రువులు లేరని నిర్ణయించు కొనవలెను. నాకు ఏ సుఖదుఃఖములు కల్గుచున్నవో, అవి నా యొక్క కర్మ ఫలమని, ఇతరులెవ్వరు నాకు సుఖదుఃఖములను కల్గించ లేరని భావించుము. అందరిలోను భగవంతుని దర్శించుము. ప్రపంచములో ఈశ్వరుడు మినహా శాశ్వతముగ నిలవగలి గిన వస్తువు ఏదీ లేదు. సంసారము మిధ్య, వైష్ణవులు ప్రపంచములో ఏది కలదో అది పరమాత్మ స్వరూపమని నమ్ముదురు. ఈ రెంటిలో ఏ ఒక్క సిద్ధాంతమునైన మనస్సులో స్థిరపరచుకొనిన, సంసారముపై గల వ్యామోహము తొలగును. భక్తిలో ఎటువంటి సంతోషమును అంగీక రించకున్న చాలు.

జనులు ఉదయముననే స్నానం చేసి గంట లేక రెండు గంటలు పూజ సలిపి, నేను భగవంతుని సేవించితినని తలంచెదరు. ఇది సరియై నదికాదు. భక్తి ఎల్లప్పుడు చేయవలెను. శ్వాస తీసికొనుట, భోజనము చేయుట, నీరు త్రాగుట, వీని వలెనే పూజ కూడ ప్రతిదినము నియ మానుసారము చేయవలయును.

రాముడు పగలు 12 గం.లకు కృష్ణుడు రాత్రి 12 గం.లకు జన్మిం చిరి. అందుచేత రెండు సమయములలోను ఉత్సవములు జరుపవ లయును. భక్తికి ధనము ముఖ్యము కాదు. సమయము మరియు ప్రేమ అవసరము. మధ్యాహ్న భోజనమునకు ముందు మరియు రాత్రి నిద్రించుటకు ముందు రోజూ రెండు సార్లు ఉత్సవము చేయుండి. మనుష్యులకు ఆకలి వేసినప్పుడు వారు అన్నము పొందుటకు ప్రయత్నం చేయుదురు. వారికి భగవంతుడెక్కడ గుర్తు వచ్చును? తినుచున్నప్పుడు భగవన్నామము స్మరింపుము. భగవంతుని, మీకృప వలననే, నాకు యీ అన్నము లభించినదని ప్రార్థింపుము.

ఎవరైతే భగవంతుని ప్రార్థించి భోజనం చేయుదురో వారికి యజ్ఞం చేసినంత పుణ్యం కలుగును. ప్రభుస్మరణ చేస్తూ చేస్తూ భోజనము

చేసిన మీ భోజనము భక్తిమయమగును. ఆ భోజనమునకు దివ్యమయిన రుచి వచ్చును. మధ్యరాత్రి సమయములో మనుష్యులు విరామముగా నున్న మోహపరవశులగుదురు. ఇందుచేత రాత్రులపుడు కృష్ణుని స్మరించిన కామాధీనులు కారు. కృష్ణుడు విగ్రహమునకు ప్రతిరూపము.

శరీరము రథమైన, ఆత్మ రథము యొక్క యజమాని. బుద్ధి రథసారథి, ఇంద్రియములు గుఱ్ఱములు, మనస్సు కళ్ళెము అయి ఉన్నవి. ఈ ఇంద్రియములను వశములో నుంచుకొనినప్పుడు, వారి రథము సరిగా నడచును. ఇంద్రియములను వశములో నుంచుకొననివారు భగవంతుని యొక్క భక్తి ఏమి చేయగలరు? ఇంద్రియలోలురు భక్తి చేయలేరు. నాహృదయములో మీరు ప్రకాశించుచూ, ఈ శరీర రథమును మీరు నడుపవలసినదని ప్రతిదినము భగవంతుని ప్రార్థించవలయును. ప్రభువు తనను శరణు జొచ్చిన భక్తుల చావు బ్రతుకుల రెండింటిని ఉద్ధరించును. అందుచేత భగవత్ భావముతో ఎల్లప్పుడు పూజ సలుప వలయును.

గృహస్థాశ్రమము భక్తికి తోడ్పడును. కాని గృహముపై ఆసక్తి భక్తికి బంధమగును. పత్ని భోగమునకు కాక, ధర్మమును ఆచరించుటకు మాత్రమేనని తెలిసికొనవలయును. ఒక్కరే సంసార సాగరమును దాటలేరు. సంసార సాగరమును దాటుటకు ఒకరికి ఇంకొకరి సహాయము అత్యవసరము. పత్నిసహవాసము సత్సంగమైన, వారితో కల్గు అలౌకిక ఆనందము, తపస్సులోగాని, సమాధి ద్వారాగాని, అతికష్టంమీద కాని లభించదు. ఇల్లు విడచువారికి భగవంతుడు కన్పించును కాని ఈ విధంగా కాదు. ఇంటిలో ఉండి పవిత్ర జీవనం గడపినచో అప్పుడు ఇంటిలో ఉన్న భగవంతుడు కన్పించును. ఇంటిలోనున్న, కామము, క్రోధము మొదలగు వికారములను జయించుట సులభము.

శాస్త్రములో సన్యాసము గురించి చాలా విశేషముగ చెప్పబడినది. సంసారము యొక్క సుఖములన్నీ త్యజించినవారే సన్యాసులు. భగవంతుడు ఎన్ని అవతారములు ధరించెనో, అన్ని గృహస్థుని దగ్గరే జరిగెను. సన్యాసి భగవంతుని స్మరించగలడు కాని గృహస్థుడు భగవంతుని పుత్రు

నిగా పొంది, ప్రేమించ వచ్చును.

కైకేయికి ఇద్దరు కుమారులు జన్మించిరి. సుమిత్రకు ఒక కుమారుడు, దశరథునకు మొత్తం నలుగురు కుమారులు కలిగిరి. కౌసల్య కుమారుని పేరు శ్రీరాముడు పెట్టిరి. సమస్త దివ్యలక్షణములు కలిగి యుండుట వలన లక్ష్మణునకు ఆ పేరు పెట్టిరి. భరతుడు రామప్రేమను జగత్తంతా నింపెను. మరియు శత్రుఘ్నుడు శత్రువులను నాశనమొనర్చెను. నలుగురు బాలుర పేర్లు తగినట్లుగ పెట్టబడెను. అందరికి చెప్పలేనంత దివ్యానందము కల్గెను. ఈ విధముగ శంకరుడు పార్వతితో రామనామములోని దివ్యత్వము, నామజపము అన్ని పాపములను నశింపజేయునని చెప్పెను. తులసీదాసు, మీరాబాయి, రామనామము యొక్క మహాత్మ్యము పొందిరి. రామనామములోని రెండక్షరములు చాల సులభమై యున్నవి.

రాముని బాల్యలీల దివ్యమైనది. రాముడు తల్లిని ఏమాత్రం విసిగించలేదు. రాముడు తన ప్రతిబింబమును అద్దములో చూచి అది చేతికి రాకపోవుట వలన ఏడ్చుచుండెను. అప్పుడు కౌసల్య ఇది నీ యొక్క ప్రతిరూపమే అయి ఉన్నది అని చెప్పెను. భగవంతుని రూపము ప్రత్యక్షముగ చూడగల్గిన వైష్ణవులు అదృష్టవంతులు. భగవంతుడు ఆయన ప్రతిబింబము చూడలేదు. రాముని శరీరము శ్యామల వర్ణము కలిగి అందముగా నుండెను.

రామాయణంలో భగవంతుడు మీకు సిరిసంపదలు యిచ్చినప్పటికీ, భగవంతుని సేవకు నౌకర్లను నియమించరాదు. స్వయంగా ఆయన సేవ చేయుండి. ప్రజలు డబ్బు కొరకు చెమట ఓడ్చి కష్టపడుదురు కాని భగవంతుని విషయంలో గంధము తీయు పని ఇతరులకు ఇత్తురు కాని రామాయణములో కౌసల్య స్వయముగ రామునికై వంటచేసెడిదని వ్రాయబడినది. ఇంటిలో ఎంతో మంది దాసదాసీలు ఉన్నప్పటికీ, భగవంతుని కొరకు వంట చేయుట కూడ భక్తే అగును. వంటచేయునప్పుడు పవిత్రమైన ఆలోచన కల్గియుండిన భోజనము చేయువారికి శుభము కల్గును. మరియు మనస్సు పవిత్రమగును.

ఈ రోజులలో స్త్రీలు వంట చేసికొనుట అశ్రద్ధ చేసి, బజారు నుండి తెప్పించి తినుచున్నారు. అన్నము యొక్క ప్రభావము మనస్సు మీద పడును. వంట చేయునప్పుడు ఎక్కువ పవిత్రంగా నున్న భోజనము చేయు వారికి శుభము కల్గును. ఎక్కడ ఎక్కువ ప్రేమ ఉండునో అక్కడికి భగవంతుడు భోజనము చేయుటకు వచ్చును.

నెమ్మది నెమ్మదిగ నలుగురు అన్నదమ్ములు పెద్దవారు కాజొచ్చిరి. దశరథ మహారాజునకు గొప్పపేరుకలదు. ఆయన రామునితో భోజనము చేయుటకు కూర్చొనును. ఒక రోజు రాముడు ఆటపాటలలో పూర్తిగా నిమగ్నమై భోజనమునకు రాలేకపోయెను. తల్లి వెళ్ళి రాముని పట్టి తెచ్చెను. ఆడుట వలన రాముని బట్టలు దుమ్ముతో నిండి యుండెను. దశరథుడాయునను ప్రేమతో ఒడిలో కూర్చొనబెట్టుకొనెను. భగవంతుడు ఆటపాటలలో చిన్న తమ్ములను ఎప్పుడు నిరాశపరచలేదు. భరతుని మరియు లక్ష్మణుని కళ్ళవెంట ఎప్పుడయిన నీరుకారిన రాముడు ఓర్చు కొనలేకుండెను. అందుచేత ఆటపాటలలో తానే స్వయముగ ఓటమి స్వీకరించుచుండెను. రాముడందరిని గౌరవించుచుండెను. తమ్ములపై అతనికి, అనన్యప్రేమ, గౌరవము ఉన్నవి. రాముడు పాటించిన మర్యాదల వర్ణన రామయణంలో ప్రతిచోట వచ్చును. రఘునాథుడు బాల్యము నుండి ధర్మము యొక్క మర్యాదను పాటించెను. ధర్మము యొక్క మర్యాదను ఆచరించు వారి మనస్సు చెడదు. రామునకు ప్రతిదినము, ఉదయం స్నానము చేసి తల్లిదండులకు నమస్కారము చేయు నియమము కలదు. ఈ రోజులలో మంచిగా మాట్లాడువారు కూడ ముందుగ టీ త్రాగి తరువాత అన్ని పనులు చేయుచున్నారు. మీరు ధర్మమును ఎంత ఆచరించిన, అంతవరకే మీ పిల్లలుకూడ ఆచరింతురు. పిల్లలకు మంచి సంస్కారము కలిగించుట మీ కర్తవ్యము. ఎంతవరకు మీరు ధర్మమును, మీ నిజ జీవితంలో ఆచరించరో, అంతవరకు మీ ఉపదేశములు పిల్లలపై పని చేయవు. ఉపదేశములు ఆచరణసాధ్యముగను, స్వయంగా ఆచరించినవి, అయి ఉండవలెను.

సాధారణముగ పిల్లలు పెద్దలను అనుకరింతురు. పిల్లల హృదయములు చాల కోమలముగ నుండును. అందుచేత మీరు మీ పిల్లలకు ధర్మము మరియు భక్తిలో శిక్షణ యివ్వండి. ఇక్కడ శిక్షణ స్వయముగ ఆచరించి చూపినప్పుడే, సఫలమగును. కాబట్టి తల్లిదండ్రులు ముందుగా ధర్మమర్యాదను స్వయముగ ఆచరించవలయును.

కాకి మనుష్యుని కంటె ముందు లేచును. మరియు మనుష్యునితో మీరు బుద్ధి కుశలత కలవారు. కాని మేము సూర్యోదయము కంటె ముందు లేచుచున్నాము. ఈ గుణము మనుష్యుల కంటె మాలో ఎక్కువ ఉన్నదని చెప్పెను. ప్రాతఃకాలమున సూర్యుని యొక్క తేజః స్వరూపమును ధ్యానించు, సూర్యుడు బుద్ధి కుశలతను పెంచును. మరియు ఆరోగ్యము నిచ్చును. సూర్యుని పూజించువారు ఎప్పుడు దరిద్రులు కారు. రాముడు ప్రతిరోజు ఉదయం స్నానం, సంధ్య చేసి తల్లిదండ్రులకు నమస్కరించి, వారి సేవలో నిమగ్నుడై ఉండెను.

## 31. విద్యాధ్యయనము :-

వశిష్ఠుడు దశరథుని నలుగురు పుత్రులకు ఉపనయనము చేసెను. రఘునాథుడు వశిష్ఠుని ఇంటికి చదువు కొనుటకు వెళ్ళెను. పూర్వకాలమున రాజు గారి కుమారులు కూడ గురువు గారి యింటికి చదువు కొనుటకు వెళ్ళుట పరిపాటి. ఈ రోజులలో గురువు విద్యార్థుల యింటికి చదువు చెప్పుటకు వెళ్ళుచున్నారు. పిల్లలు కూడ మానాన్న ఒక నౌకరుని నియమించెనని చెప్పుచున్నారు. గురువు ఋణము చాల గొప్పది. రాముడు జగత్తులోనికి వచ్చిన తరువాత ఆయనకు కూడ గురువు కావలసి వచ్చెను. అగ్ని లేకుండ వంట చేయుబడదు. అయిన ప్పటికి అగ్నిని చేతితో ఎవ్వరూ పట్టుకొనరు. ఈ విధంగా మాయ యొక్క అధీనంలోనుండరాదు. మాయ జీవిని పోషించును. మాయ నుండి తప్పించుకొనవలెననెడి కోర్కె గల వారు ముందు ఇంద్రియ నిగ్రహము కలిగి, బ్రహ్మచర్యమును పాటించవలయును. మనస్సునకు యిష్టం వచ్చిన పద్ధతిలో నుండరాదు. ఎవరైన ఒక మహాత్ముని మార్గద

ర్శకంగ ఉంచుకొని జీవించ వలయును. ఏకాంతముగ నిర్మల చిత్తముతో ఈశ్వరుని ధ్యానించవలెను.

రామునిలో పరమాత్మ కలదు. అయినప్పటికి ప్రపంచమునకు, వాకు బోధించుటకు గురువు అవసరమని చెప్పెను. ఈ కాలపు వారు పుస్తకములు చదివి జ్ఞానులగుచున్నారు. పుస్తకముల వలన వచ్చు జ్ఞానము మీకు గౌరవమును తెచ్చును కాని మనస్సుకు శాంతి యివ్వదు. భక్తికి ముక్తికి త్రోవ చూపించ లేవు. గురువు యొక్క ఆశీర్వాదం ద్వారా, లభించు జ్ఞానం నిలచును. మరియు ఆయనే జ్ఞానులకు, సంసార సుఖములపై విరక్తి కలిగించును. సద్గురువు యొక్క కృపవలననే జ్ఞానము, వినయము వివేకము సద్గుణము మరియు సదాచారము లభించును.

ఈ రోజులలో గురువును హేళన చేయుచున్నారు. గురువులనిన ఉపేక్షా భావము ప్రబలినది. పుస్తకముల ద్వారా నకిలీ జ్ఞానము ప్రచారము చేయుబడుచున్నది. శివుడు పార్వతితో ఏ భగవంతుని ఊపిరినుండి వేదములు వచ్చెనో ఆయన స్వయముగ వశిష్ఠుని వద్దకు చదువుకొనుటకు వెళ్ళుచుండెనని చెప్పెను. ఇదిలోక మర్యాద అయిఉన్నది.

ఈ రోజులలో స్కూళ్ళలోను, కాలేజీలలోను డబ్బు సంపాదించుటకు విద్య నేర్పబడుచున్నది. కాని అధ్యాత్మిక విద్య ఎవ్వరు చెప్పుటలేదు. జ్ఞానమును ఏవిధంగా ఉపయోగించవలయును? నిజమైన విద్య ఏదనగా జీవునికి, జన్మ-మరణముల నుండి ముక్తి నిచ్చునదే. ఈరోజులలో పెద్ద పెద్ద విద్యావంతులు, పగలంతా డబ్బు సంపాదనలో నిమగ్నమై, రాత్రులు కామాంధులగుచున్నారు. విద్యను జన్మ మరణములను త్రాసునుండి విడివడుటకు ఉపయోగించుకొనవలెను. విద్యార్థి అవస్థలో నిగ్రహము చాల అవసరము. పూర్వకాలమందు రాజకుమారులు కూడ గురుకులములందు ఉంటూ సాధారణ జీవనము గడిపెడివారు. గురువు యొక్క శీలము, సంస్కారము, విద్యార్థులకు కల్గును. విలాస జీవితము గడుపు ప్రొఫెసరు, శంకర భాష్యము చదివించినప్పుడు అర్థముండదు. ఉపయోగముండదు.

భారతదేశంలో బ్రహ్మచర్య ఆశ్రమము ఉండెను. అప్పుడు భారత దేశము దివ్యముగ మండెను. ఈ పట్టణములలో పేర్చుకొనుట అను దుర్గుణము వచ్చినప్పటి నుండి, భారత దేశ పరిస్థితి చెడినది. ప్రజల జీవితము కలుషిత మయ్యెను.

రాముడు పూర్తి నిగ్రహమును పాటించెను. రాముడు జీవితంలో వైరాగ్యమును ఆచరించెను. ఈ జగతిలో కన్పించు చున్నదంతా అనిత్యము. రామునికి వైరాగ్యము కల్గినప్పుడు తినుట, త్రాగుట, ఆడుట మంచిదనిపించెడిది కాదు. దశరథునకు దుఃఖముకల్గి మీరు రామునికి కొంచెము నచ్చచెప్పండి అని వశిష్ఠుని కోరెను. ఆ సమయంలో విశ్వామిత్ర ఋషి అచ్చటికి వచ్చెను.

## 32. రాముని ఇవ్వమని కోరుట :-

శంకరుడు పార్వతికి ఈ రామాయణ కథవినిపించెను. విశ్వామిత్ర ఋషి గొప్ప తపః సంపన్నుడు. పరమాత్మ రాముని రూపంలో, అయోధ్య యందు వెలసి యున్నాడని విని ఆయన దర్శనార్థం వచ్చెను. విశ్వామిత్రుడు బ్రహ్మఋషులలో గణింపబడినవాడు. సాధారణంగా చనిపోయిన తరువాతనే జాతి మారునని నియమము. కాని విశ్వామిత్రుడు క్షత్రియుడయినప్పటికి బ్రహ్మఋషి కాగలిగెను.

వశిష్ఠ మరియు విశ్వామిత్రుల కథను, వాల్మీకి రామాయణంలో బాగా వర్ణించెను. కుశ వంశములో గాధి రాజు కలడు. ఆయన కుమారుడు విశ్వామిత్రుడు. ఒకసారి ఆయన వశిష్ఠుని ఆశ్రమమునకు వెళ్ళెను. అచ్చట కామధేనువును చూచి, విశ్వామిత్రుడు, ఆ కామధేనువును పొందుటకు తపస్సు చేయుట ప్రారంభించెను. అప్పుడు మహాదేవుడు ప్రత్యక్షమై వరములనిచ్చెను.

ఈ వరములతో వశిష్ఠుని ఆశ్రమమునకు వచ్చెను. అయినప్పటికి ఆయనకు కామధేనువు లభించలేదు. అప్పుడాయన, మరల 'ఉగ్రతపస్సు' చేసి వశిష్ఠుని వలె బ్రహ్మ తేజస్సు పొందవలెనని నిర్ణయించుకొనెను. ఆ

విధముగ కఠినమైన తపస్సు చేసి శక్తులు సంపాదించెను. బ్రహ్మదేవుడు ఆయనతో మేము నీవు బ్రహ్మఋషివని ఒప్పుకొనుచున్నామని చెప్పెను. కాని విశ్వామిత్రునకు ఇంతటితో సంతోషము కలుగలేదు. ఆయనప్పుడు, వశిష్ఠుడు నన్ను 'బ్రహ్మర్షి' గా ఒప్పుకొన్నప్పుడు మాత్రమే నేను అంగీకరింతునని చెప్పెను. ఆయన వశిష్ఠుని ఆశ్రమమునకు వచ్చినప్పుడు వశిష్ఠుడు ఆయనపత్నితో సత్సంగము చేయుచుండెను. ఆ సమయంలో వశిష్ఠుడు విశ్వామిత్రుని యొక్క 'బ్రహ్మతేజస్సు' అతి నిర్మలమని చెప్పెను. ఇది విని విశ్వామిత్రుడు ప్రసన్నుడయ్యెను.

విశ్వామిత్రుడు ఆయనను చాల ఇబ్బంది పెట్టెను. అయినప్పటికీ, వశిష్ఠుని మనస్సులో, విశ్వామిత్రునకు వ్యతిరేకముగ ఏమీ చెప్పవలసినది లేకుండెను. ఆయనకు విరోధములేదు. విశ్వామిత్రుడు, వశిష్ఠుని పాదములపై బడెను. వశిష్ఠుడు ప్రేమతో ఆయనను కౌగిలించుకొని "బ్రహ్మర్షి" అని పిలిచెను. ఇద్దరికి స్నేహము యేర్పడిన తరువాత, విశ్వామిత్రుడు జనకపురికి దగ్గరిలో, 'సిద్ధాశ్ర' ఆశ్రమంలో ఉండసాగెను. అనేక యజ్ఞములు చేయుచుండెను. కాని 'మారీచి, సుబాహు' లను రాక్షసులు, ఆయన చేయు యజ్ఞములకు, విఘ్నములు కలిగించు చుండిరి. అప్పుడాయన అయోధ్య వెళ్ళి, రామదర్శనం చేసికొని, యజ్ఞ రక్షణకు రాముని తీసికొని వచ్చుటకు, నిర్ణయించు కొనెను. సత్కార్మ భగవంతుని దర్శనం లేకుండ సఫలము కాదు. ప్రభువును స్మరించకుండ హృదయము పరిశుద్ధము కాదు.

విశ్వామిత్రుడు సమర్థుడు కాని రాముని సహాయముతో రాక్షసులను ఓడించవలయునని కోరుకొనెను. ఈ నెపముతో రాముని యొక్క శౌర్యము లోకమునకు చూపవలెనని కోరుకొనెను. ఇందుకొరకే అయోధ్యకు వచ్చి సరయూనదిలో స్నానము చేసెను. ఆ నది చాల దివ్యమైనది. అది మహాపురుషులకు ఇష్టమైన పవిత్రనది. తీర్థములలో స్నానము చేయునప్పుడు సబ్బురాసుకొని స్నానము చేయరాదు. పుక్కిలించి ఊయరాదు. బట్టలు ఉతకరాదు. తీర్థస్నానములో శరీరమునకు గాక మనస్సుకున్న మురికిని శుభ్రపరచవలయును. కొంతమంది గంగ, నర్మదా స్నానమునకు

వెళ్లుదురు. చాలా చల్లగా నున్నదని లేక జబ్బు పడతామని స్నానం విడచి ప్రోక్షణ చేయ తలంతురు. పుణ్యక్షేత్రములలో ఉపవాసమున్న సాత్త్విక భావములు కల్గును. తీర్థస్నానముల నెపముతో సరదాగా తిరిగి వద్దామని వెళ్ళకూడదు. అక్కడ పాపము చేయరాదు. అచ్చట కోపము మరియు పరదూషణ చేయరాదు. తీర్థ స్నానము పాపములను పోగొట్టుకొనుటకు ఏర్పాటు చేయుబడినది. తీర్థములకు వెళ్ళి, కామము, క్రోధము మొదలగు వికారములను విడువుము. తీర్థములలో బ్రహ్మచర్యమును పాటించుచు సత్సంగము చేయుము. సాధువు వలె నిగ్రహముతో నుండుము. అయోధ్య వైరాగ్యమునకు, యమున భక్తికి, వ్రజ ప్రేమకు, గంగ జ్ఞానమునకు మరియు నర్మద తపస్సునకు పేరెన్నిక గల భూములు, భక్తి భావముతో వీటిని పూజించుము. భయము కల్గిన చోట తాబేలు, తన అవయువములను దాచుకొనును. ఈ విధముగ ఇంద్రియములపై నిగ్రహము కల్గియుండుము. ఇంద్రియముల విషయము భయంకరముగా నుండును. ఇంద్రియములను వశములో నుంచుకొనుము. అప్పుడే బుద్ధి స్థిరముగా నుండును.

సరయూ నదిలో స్నానము చేసి విశ్వామిత్రుడు రాజు కొలువుకు వెళ్ళెను. ఆయన రావటము చూసి దశరథుడు లేచి నిలబడెను. మీ ప్రాంగణములోనికి సాధువుకాని, మహాపురుషుడుకాని లేక బ్రాహ్మణుడు కాని వచ్చిన లేచి ఆయనకు స్వాగతమివ్వండి. కొంతమంది దానము ఇచ్చుదురు. కాని అహంకారముతో యిచ్చిన దానము భగవంతునికి మంచిదనిపించదు. ఉత్తములైన బ్రాహ్మణులకు, భక్తి ప్రపత్తులతో మనః పూర్వకముగ దానము చేయువలయును. దశరథుడు విశ్వామిత్రునితో మీ రాకతో "మేము ధన్యులమైతిమి, మా యిల్లు పవిత్రమైనది" అని చెప్పెను. సాధువులు కాని, మహాపురుషులు కాని వచ్చిన యిల్లు వైకుంఠముగా మారును. దశరథుడు నేను మీకు ఏమి సేవ చేయుగలనని అడిగెను. అప్పుడు విశ్వామిత్రుడు, "నా యజ్ఞమునకు రాక్షసులు విఘ్నము కల్గించుచున్నారు. మీరు రాముని నా వెంట పంపండి. ఆయన యజ్ఞమును రక్షించును. నా యజ్ఞం గొప్పది కాగలదు. ఈ యజ్ఞము

వెరవేరుట వలన లోకమునకు శుభము కలుగును. రాముని కీర్తి దశ దిశల వ్యాపించును" అని చెప్పెను.

విశ్వామిత్రుడు రాముని అడగగానే దశరథుడు పూర్తిగ శక్తి హీను డయ్యెను. గురుదేవా! "నా రాముని నా చూపు నుండి దూరము చేయకండి. వృద్ధాప్యంలో మీ దీవెనల వల్ల నలుగురు కుమారులు కలిగిరి. నలుగురిలోను నాకు, రాముడన్న ప్రాణము కన్న ఎక్కువ ప్రీతి. ప్రపంచ చరిత్రలో రాముని వంటి కుమారుడు జన్మించ లేదు, అతడు రెండు సార్లు నాకు నమస్కరించును. పూర్తిగా నిష్కపటి. ముగ్గురు తల్లులకు సేవచేయును. తమ్ములను బాగుగా ప్రేమించును. కళ్ళు పైకెత్తి ఏ స్త్రీని చూడడు. నిగ్రహము కల సజీవ ప్రతిమ. గురువర్యా! నీరు లేకుండ చేపయిన బ్రతక వచ్చునేమో కాని నేను మా రాముని చూడకుండ బ్రతుకలేను. మీరు కోరిన రాజ్యం, ప్రాణం ఇవ్వగలను కాని రాముని ఇవ్వలేను. నా బ్రతుకు రామునిపై ఆధారపడి యున్నది. యజ్ఞమును రక్షించుటకు మీరు ఆజ్ఞ యిచ్చిన స్వయముగా నేను సేనతో వెడలి వచ్చెదనని" దశరథుడు పలు విధముల విశ్వామిత్రునితో పలికెను.

అప్పుడు విశ్వామిత్రుడు, వశిష్ఠునితో మీరు రాజునకు అర్థమగునట్లుగ చెప్పండనెను. దశరథుడు ప్రతి విషయములోను వశిష్ఠుని సలహా తీసికొని ఆయన యాజ్ఞ ప్రకారమే చేయును. వశిష్ఠుడు దశరథుని ఏకాంత ముగ తీసికొని వెళ్ళి "విశ్వామిత్రునకు లేదని చెప్పటం మంచిది కాదని చెప్పెను. రాముని జన్మ నక్షత్రం చూచినట్లయిన నాకు ఈ సంవత్సరం, వివాహయోగమున్నదనిపించుచున్నది. విశ్వామిత్రుడు రాముని వివాహము జరిపించుటకు వచ్చెను. మీరు ఆయన వెంట రాముని పంపండి" అన్ని సంతోషముగాను, శుభముగాను జరుగునని వచ్చచెప్పెను.

దశరథ మహారాజు రాముని వివాహము జరుగునట్లైతే రేపెందుకు? ఈ రోజే పంపుటకు నేను ఒప్పుకొనుచున్నాననెను. దశరథుడు విశ్వా మిత్రునితో, మీరు మా రాముని, మీ అభీష్ట ప్రకారము తీసికొని వెళ్ళండని చెప్పెను.

## 33. రాముని యొక్క వైరాగ్యము :-

విశ్వామిత్రుడు కోరిన మీదట రామునికి వశిష్ఠుడు దివ్య ఉపదేశము చేసెను. దీనిని మహాత్ములు 'యోగవాసిష్ఠ' అని చెప్పిరి. యోగ వాసిష్ఠ చదువవలయును. దాని మొదటి ప్రకరణము వైరాగ్యం గురించి చెప్పు చున్నది. అది ముఖ్యంగా చదువ తగినది. ఐహిక సుఖములు తుచ్ఛమని భావించినప్పుడే భక్తి ప్రాప్తించును.

విశ్వామిత్రుని ఆజ్ఞపై దశరథుడు రాముని కొలువుకు పిలిపించెను. రాముడు తండ్రితో వైరాగ్యమును గురించి చెప్పెను. మనస్సును వశములో నుంచుకొనుట చాల కష్టము. ఇంద్రియములకు దాసులు కారాదు. ఇంద్రియములను వశములో నుంచుకొనవలయును. ఇంద్రియ ములతో సంఘర్షణ పడమని జ్ఞానమార్గము చెప్పుచున్నది. భక్తి మార్గము, ఇంద్రియములను ప్రభు మార్గమునకు మరల్చుమని చెప్పుచున్నది. భక్తి మార్గము ఆనందము నిచ్చును. అది ఆచరించుటకు సులభము కూడ అయి ఉన్నది. మనస్సు అనే శత్రువును జయించుటకు శమ, దమ మొదలగు వానిని సాధన చేయుట చాల అవసరము. మనస్సుకు ఏ ఆకారములేదు. మనస్సు భక్తిలో లీనమైనప్పుడే ముక్తి లభించును.

కోర్కె చాల భయంకరమైనది. అది మనుష్యుని భయభ్రాంతుని చేయును. కోరిక ఎప్పుడు తృప్తి చెందదు. మనుష్యుడు వృద్ధుడైనప్పటికి తృష్ణ మాత్రము నిత్య యవ్వనముగ నుండును. భోగములనుభవించుట వలన శాంతి లభించదు. భోగాసక్తి కలిగిన వారి శరీరము ఆరోగ్యముగ నుండదు. ధనాసక్తి కలిగిన వారి మనస్సు అశాంతి మరియు ప్రలోభము లతో నిండి యుండును. మానవ శరీరము క్షణభంగురము, అనిత్యము. పశుపక్ష్యాదులు కూడ జీవించుచున్నవి. కాని మనస్సును స్వాధీనములో నుంచుకొన్న వారి జీవితము ప్రశాంతిమయమగును. మానవ జీవిత మును పొందిన పిమ్మట భక్తి సాధన చేయువారు జన్మమరణ చక్రము నుండి, విముక్తులగుదురు. వారి జీవితము సఫలమగును.

కాలము సమీపించినప్పుడు, దాని పట్టు నుండి ఎవరు విడిపించలేరు.

భగవంతుని దర్శనము పొందినవారు మాత్రమే కాలపు పట్టు నుండి విడి పించుకొనగలరు. ఒకసారి శంకరుని, ఎవరో భక్తులు, మహారాజా! మీరు శరీరం పై బూడిద ఎందుకు రాసుకొనుచున్నారని అడిగిరి. అప్పుడు శివుడు ఏదో ఒక రోజున ఈ శరీరం భస్మం అవ్వవలసినదే కదా అని జవాబు చెప్పెను.

ఈ శరీరము వాసనలకు కేంద్రము, వాసనలయొక్క తోడ్పాటుతో ఇది చెడును. వాసనల క్షయం బ్రహ్మ జ్ఞానం వలన కలుగును. యవ్వన దశలో మనుష్యుని యొక్క శరీరము మీద ఛాతి మీద కామము ఆక్రమించి కూర్చొని యుండును. యవ్వనంలో మోహము పెరుగును. పవిత్రమైన బుద్ధిశాలురు కూడ యవ్వనంలో అపవిత్రులగుదురు. యవ్వ నంలో మనుష్యులు మర్యాదను పాటించరు. ఇందు వలన అశాంతి పెరుగును. పురుషునకు స్త్రీ శరీరంపైన, స్త్రీకి పురుషుని శరీరంపైన ఆసక్తి కలుగును. ఈ కామముపై గల తీరని కోర్కె మోహమును పెంచును. చివరకు మనుజుని నరకములోనికి నెట్టును. కామము వెనుక మృత్యువు ఉన్నది. ఈ శరీరమునకు దహనసంస్కారములు జరుగును. లేక నక్కలు తినును. భోగము సుఖ నాశనము చేయును. నిజమైన శాంతి సంసార సుఖమును త్యాగం చేయుట వలన లభించును.

బాల్యము ఆటపాటలలో గడచిపోవును. యవ్వనం ఐహిక సుఖము లలో గడచిపోవును. వృద్ధాప్యంలో అవయవముల శక్తి తగ్గును. కోరిక పెరిగి, మనస్సు మరియు జిహ్వ ఉత్సాహము పొందును. తిన్నది అరగదు. అయినప్పటికి పదే పదే తినవలయునని కోరిక కలుగును. ఈ విధంగా ఈ శరీరం శిథిలమైనప్పటికి, భోగేచ్ఛ చావదు. దీని ఆకలి నుండి తప్పించు కొనుటకు, భగవత్ భావముతో భక్తి మరియు సేవ చేయవలెను.

కాలము ఎవ్వరిని విడువదు. చదువు కొన్న లేక చదువు కొనక పోయినా అందరు చావవలసినదే! కాలమునకు ఎవరిపైన దయ ఉండదు. జీవితము క్షణభంగురము. ఇంద్రియముల భోగము వలన రోగము

వచ్చును. మరియు రోగము వలన మరణము సంభవించును. మనస్సు అహంకారములో ఇరుకుకొన్నది. అహంకారము రోగము. అది ఆత్మ స్వరూపమును మరచును.

మనుష్యుని ఆయుష్షు 100 సం. కూడ ఉండదు. దానిలో సగ భాగం నిద్రలో గడచిపోవును. నాల్గవ భాగము బాల్యము మరియు వృద్ధాప్యంలో గడచిపోవును. మిగిలినది యువ్వనములో భోగము అనుభ వించుటలో గడచిపోవును. జీవితమంత మన దృష్టిని కేంద్రీకరించినా శరీరము మన వెంటరాదు కనుక ఈ ప్రాపంచిక సంబంధము అన్నియు అసత్యములు. ఈమె నా భార్య, ఈయన నా భర్త, ఇది నా సంపద, ఇది నాయిల్లు, ఈ విధముగ ఇది నాదినాది అని బంధము పెంచు కొనుటలోనే, జీవితము వృధాగా గడచిపోవుచున్నది. చివరికి మృత్యువు తీసికొని పోవుచున్నది. జీవితంలో పాపము చేయునప్పుడు మనుష్యుడు దేనికి భయపడడు. పాపఫలితమును అనుభవించవలసి వచ్చినప్పుడు మాత్రము మనుష్యుడు కంగారు పడును. జీవుడు ఈశ్వరుని అంశము కాని సంసారములో చిక్కుకొనెను. దీనికి కారణం అతడు భగవంతుని మరచుటయే.

ఒక్క క్షణంలో మనుష్యునకు సంపద లభించును. వేరొక క్షణంలో ఆపద సంభవించును. సంసారములోని ప్రతి వస్తువు మార్పు వినా శము చెందుట వలన పరిపూర్ణత నొందవు. జీవుడు పరమాత్మలో ఐక్యమయినప్పుడు జీవితము ధన్యమగును. మన బుద్ధి తత్వమును నిర్ణయించలేదు. ఈ ప్రపంచములోనికి వచ్చిన తరువాత వ్యవహారములు చేయవలసియే యుండును. ఆ వ్యవహారములలో ఎన్నో ఆటంకములు, చిక్కులు ఎదురగును. వేదాంతములో సాధన చతుష్టయమునకు చాల ప్రాధాన్యత కలదు. వివేకము, వైరాగ్యము, అష్ట సంపత్తి, మోక్షము ఈనాల్గింటిని సాధన చతుష్టయమని చెప్పుదురు.

విశ్వామిత్రుడు రామునితో, నీబుద్ధి నిర్మలము మరియు విశాలమైనది. దానిని స్థిరముగ నుంచుటవసరము అని చెప్పెను. తరువాత విశ్వామి

త్రుడు రామునికి శుకదేవుని కథ వినిపించెను. శుకదేవునకు సంసారము పై వైరాగ్యము కల్గెను. అప్పటికి అతని బుద్ధి స్థిరముగా నుండలేదు. అప్పుడు వ్యాసుడు శుకునకు ఉపదేశము చేసెను. శుకదేవుడు బ్రహ్మజ్ఞాని అయ్యెను.

ఇంటిలోని పిల్లవాడు దాక్తరయిన ఇంటిలోని వారందరూ, అతనిపై ఆసక్తి అంతగా చూపరు. ఈ కారణముగా శుకదేవుని వ్యాసుడు, మిథిలలో నున్న జనకుని వద్దకు పంపెను. జనకుడు అతనును పరీక్షించెను. ఏడు రోజుల వరకు శుకదేవుడు ద్వారము బయట నిలబడి యుండవలసివచ్చెను. అప్పుడు శుకదేవుడు జనకుని పరీక్షలో కృతార్థుడయ్యెను. తరువాత జనకుడు శుకదేవుని ఏ కోరిక ఏమని అడిగెను.

శుకదేవుడు "ఈసంసారము నన్ను నుండి బవించుచున్నది. మనస్సు వశించిన ముక్తి కలుగును. మీ మాటలలో నాకు నమ్మకము కలదు. మీరు నాకు ఉపదేశము చేసిన నామనస్సు స్థిరముగా నుండును". అని చెప్పెను. "ఇంత కన్న ఎక్కువగ తెలిసికొనవలసినదిలేదు. తెలిసికొనవలసినది నీవు తెలిసికొన్నావు. నీవు స్వయంగానే ఆత్మ జ్ఞానివి", అని జనకుడు చెప్పెను.

"అంతటు నిండినటువంటి అఖండ చైతన్యవంతమైన, ఆత్మయోగమే దానిశక్తి, ఆత్మ తప్ప మరొకటి లేదు. సంకల్పము వలన ఆత్మ బందీ అగుచున్నది. సంకల్పరహితమైనప్పుడు ఆత్మ ముక్తిని పొందుచున్నది. నీకు లభించినటువంటి సంపూర్ణత మీతండ్రి గారికి కూడ లభించ లేదని" జనకుడు, శుకదేవునితో చెప్పెను.

శుకదేవుడు జనకుని వద్ద నుండి వెళ్ళుటకు అనుజ్ఞ కోరెను. శుకదేవుడు గురుదక్షిణ యిచ్చుటకు సిద్ధమయ్యెను. జనకుడు జీవన్ముక్తుడు. నాకు గురుదక్షిణ ఏమీ అవసరము లేదని చెప్పెను. అయినప్పటికి నీకు యివ్వవలెనన్న ఏదో ఒక నిరుపయోగమయిన వస్తువును, నీకు తోచినది యివ్వుమనెను.

శుకుడు చాలసేపు ఆలోచించెను. చివరకు మట్టిని నిరుపయోగముగ తలచి ఇవ్వదొడంగెను. అప్పుడు మట్టి నుండి నేను అన్నం ఉత్పత్తి చేస్తున్నాను. నేను నిరుపయోగము కాదు అను ధ్వని వచ్చెను. అతను మరల ఆలోచించపొగెను. కొంచెము సేపు అయిన తరువాత రాయి తీసెను, కాని దాని నుండి కూడ నేను నిరుపయోగముకాదని బోధ చేయుబడెను. అప్పుడు శుకదేవుడు ఆలోచించి ఈ దేహముపై అభిమానము నిజముగా నిరుపయోగమైనదని గ్రహించెను. అతడు నిజదేహమునే జనకునకు గురుదక్షిణగ సమర్పించెను. అప్పుడు జనకుడు, శుకునితో, నీవిప్పుడు కృతార్థుడవైతివని చెప్పెను. జీవుడు ఎప్పుడు ఆత్మ దేహమునకు భిన్నమని భావించునో లేక గ్రహించునో, అప్పుడు జీవుడు శివుడగును.

విశ్వామిత్రుడు రామునకు, శుకుని యొక్క ఈ కథ వినిపించెను. తరువాత వశిష్ఠుని వద్ద నేర్చుకొనవలసిన దంతయు రాముడు బాల్యావస్థ లోనే నేర్చుకొనెను. ఈతనికి సంపూర్ణ వైరాగ్యము సిద్ధించినది. అని విశ్వామిత్రుడు దశరథునకు చెప్పెను. ఇప్పుడు దశరథునకు ఆయన మనస్సు శాంతించునట్లుగ ఉపదేశం చేయుండని విశ్వామిత్రుడు వసిష్ఠునితో చెప్పెను.

## 34. వశిష్ఠుని యొక్క ఉపదేశము :-

వశిష్ఠుడు రామునితో ఈ విధముగ చెప్పెను. "వాస్తవముగ నీవు దేనిని విడువదలచుకొన్నావు? ఒకవేళ భవనము విడచి అడవికి వెళ్ళిన చిన్న గుడిసె అవసరమగును. చిన్న గుడ్డ కట్టుకొనవలసి వచ్చిన చివరకు లంగోట కావలసి వచ్చును. భోజనము విడచిన కందమూలములు తినవలసి వచ్చును. అందు చేత మనస్సే బంధములోనికి దించును. మరియు మనస్సే ముక్తిని కలిగించును. మనస్సు ఎప్పుడైతే విషయ వాసనలను విడచి, నిర్వికారము అగునో అప్పుడు మనుష్యుడు ముక్తి పొందవగును".

ప్రమిదలో తైలమున్నంత వరకు దీపము వెలుగును. తైలము అయిపోయినప్పుడు దీపము ఆరిపోవును. విషయవాసనల చింతనతోనే మనస్సు

నివసించుచున్నది కనుక, ఈ విషయ వాసనల చింతన విడిచి పెట్టిన మనస్సు శాంతించును. స్వప్నంలో కన్పించు సంసారము అజ్ఞానము వలన కలుగును. పడక నుండి లేచిన తరువాత స్వప్నము యొక్క స్వరూపము కన్పించదు. సుఖదుఃఖములు, అజ్ఞానము వలననే కల్గుచున్నవి. సుఖదుఃఖములు మనస్సు యొక్క ధర్మము. యుక్త వయస్సులో భార్య చనిపోయిన యెడల, వారు ఎక్కువ ఏడ్చుచు దుఃఖించెదరు. కాని అయిదారు నెలల తరువాత రెండవ పెళ్ళి విషయం మాట్లాడుదురు. మీరు స్త్రీ కాని పురుషుడు కాని కాదు. ఇది దేహధర్మము మాత్రమే! ఆత్మ ఒక్కటే పరిపూర్ణము, ద్రష్ట అయి ఉన్నది. తన స్వరూపమును మర్చిపోదల్చిన, జ్ఞాని యైనవాడు, నేను ఈ శరీరము కాని ఇంద్రియములు కాని కాదు. శుద్ధ చైతన్య ఆత్మనై ఉన్నాను, అని తలంచును. ఆయనలో అందరి మీద సమభావము కలుగును. అందుచేత క్రొత్త ప్రారబ్ధమును తెచ్చిపెట్టుకొనడు. ప్రపంచముతో విరోధము కాని ప్రేమ కాని పెట్టుకొనవద్దు. ఎందుకనగా రాగద్వేషము వలన క్రొత్త ప్రారబ్ధము కలుగును. జ్ఞాని ప్రారబ్ధమును యోగముతో నశింపజేయును. ఈ విధంగా పనిచేస్తూ, నా మనస్సు చెడకూడదని తగినంత జాగ్రత్తగా నుండవలయును. ఈ సంసారము సంకల్పము నుండి జనించును. శాంతి పొందుటకు సంసారము విడువ వలసిన పనిలేదు. కాని సంసారమును గురించి ఆలోచించుట విడచిన మనస్సు శాంతించును.

భగవంతుని స్వరూపంతో మనస్సులయమయినప్పుడే మనిషికి ముక్తి లభించును. బయట చేయు త్యాగము నిజమైనది కాదు. అది ఆడంబరము మాత్రమే! లోపల నుండి త్యాగము చేయక బయట మాత్రమే త్యాగం చేసి లోపల విషయ చింతన సలుపుచున్నచో అది తప్పు. మనుష్యుడు ధనము గురించి బాగా ఆలోచించును. కాని మనస్సు గురించి చేయడు. మీ మనస్సు చెడకుండ దాని గురించి జాగ్రత్త పడండి.

మీరు అడవికి వెళ్ళినా సంసారము వెంటవచ్చును. ఇల్లు బాధను కల్గించదు కాని ఇంటిపై ఆసక్తి బాధను కల్గించును. ఇందుచేత మహా

పురుషులు ఇంటిపై ఆసక్తిని త్యజింతురు. అందువలన ఎప్పటికీ పెళ్ళిన వారి మనస్సుకు శాంతి లభించును. చాలమంది సన్యాసులై తలగుండు చేయించు కొందురు. కాని సంసారము మనస్సు నుండి విడివడదు. ఇలా గుండు చేయించు కొన్నంత మాత్రమున ఏమీ లాభము లేదు. మాటలు బ్రహ్మ జ్ఞాని వలె చెప్పుచు, ఆసక్తి డబ్బుపైన ఉన్నచో వారు నిజమైన జ్ఞానికారు. వశిష్ఠుడు జ్ఞానంతో పాటు, 7 భూమికలు తెల్పెను.

1) ప్రథమ భూమిక పేరు 'శుభకామన' ఎవరైన బ్రహ్మ నిష్ఠకల గురువు లభించిన ఆయన శరణు పొంది, ఆత్మసాక్షాత్కారము పొందవలయుననెడి, ధృడమైన అభిలాష కలిగి యుండుటయే 'శుభకామన'.

2) రెండవ భూమిక పేరు 'సత్ చింతన' సద్గురువు యిచ్చినటువంటి ఉపదేశములను మరియు మోక్షమును చూపు, శాస్త్రములను తప్పక పఠించుటయే సత్ చింతన.

3) మూడవ భూమిక పేరు "త్రికరణ శుద్ధి" శ్రవణము, మననము, నిధి ధ్యాసల ద్వారా, విషయాసక్తి లేకుండ ఎవరికి ఉండునో, మరియు బుద్ధి అంతర్ముఖమగునో వారికి త్రికరణ శుద్ధి కల్గినదని చెప్పుదురు.

4) ముందు చెప్పిన 3 భూమికలు సాధారణ మనుష్యులకు, మిగిలిన 4 జ్ఞానులకు, ఈ మూడు భూమికలవరకు, సగుణ బ్రహ్మమును స్మరింపుము. మరియు ఈ మూడు భూమికలు సిద్ధించిన అజ్ఞానము నశించును. నాల్గవ భూమిక సత్వాపత్తి జ్ఞానులలో 4వ భూమిక గల మనుష్యుడు బ్రహ్మ జ్ఞాని యగును.

5) అయిదవ భూమికను అసంసక్తి అందురు. హృదయంలో పరమా నందము మరియు నిత్యము బ్రహ్మాత్మ భావమును సాక్షాత్కరిం చుకొనుచు, ఎవరు విస్మృతులగు చుందురో, వారిని అసంసక్తులం దురు. అట్టి వారిలో అజ్ఞానము కాని కామము కాని పొత్తిగా

మండవు.

6) ఆరవ భూమిక పదార్థ భావన :- పదార్థములపై దృఢమైన విరక్తి కల్గును. ఈ స్థితిని పదార్థ భావన అందురు. దీనిలో దేహాభిమానము పోవును. చివరికి పిచ్చి వానివలె అగును.

7) చివరి భూమిక తురీయావస్థ. ఆ మూడు అవస్థలు పొందినటు వంటి అవస్థను తురీయావస్థ అందురు. ఈ అవస్థలో పురుషుడు పరమేశ్వరుని ఆత్మరూపంలో అనుభవించును. వశిష్ఠుడు రామునితో "మీరు పరమాత్మ స్వరూపులు మీరు మహత్మ్యము చూపుటకు వచ్చినారు. జగత్తుకు క్షేమం చేకూర్చుటకు వచ్చినారు. మీకు సర్వము తెలియును. మీ పవిత్ర నామముతో, ప్రాణి కోటి యొక్క మనస్సు పవిత్రమగునని" చెప్పెను.

రాముడు అందరికి సద్గురువు. ఆచరణ ద్వారా ఉపదేశము చేయు వారు సద్గురువులు. రామాయణంలో రాముడు చాల తక్కువ మాట్లాడునని, ఒక్కమాట మీదనే నిలబడునని చెప్పబడినది. రాముని యొక్క ఉపదేశము చేయదగినది, ఆచరించుటకు అనువైనది. ఆయన యొక్క ప్రతి పని, జ్ఞానము మరియు భక్తి, అందరికి సమర్పించుట కొరకే చేయబడినది.

సాధారణ మనుష్యులు, వ్యవహారములు మరియు భక్తి వేరువేరని భావింతురు. కాని జ్ఞానులట్లు భావించరు. రాత్రి మీద పడుకొన్న తరువాత భగవంతుని పేరు జపము చేస్తూ నిద్రించకల్గిన మీ నిద్ర కూడ భక్తిమయమగును. భగవంతుని వెంట ఉంచుకొనుము. అనగా భగవంతుని బొమ్మ వెంటతీసికొని తిరుగుము. భగవంతుని గురించి తెలిసికొను చుండవలయును. మీరు అన్ని పనులు చేయండి. గృహస్థుడు కూడ పనులు చేయవలయును. సాధువులు కూడ పని చేయవలయును. కాని వారు పనిలో ఈశ్వరుని మరచిపోకుండ చూచుకొందురు.

తండ్రి కొడుకుల సంబంధము నిజము కాదు కాని, జీవునికి

ఈశ్వరునికి గల సంబంధము నిజమైనది. శరీరము ఉన్నంతవరకు పనులు చేయవలెను. నీళ్ళు తెచ్చుకొను స్త్రీలు, బిందె నింపుకొని ఇంటికి వచ్చు నప్పుడు పరస్పరము ప్రసంగించుకొందురు. కాని వారి ధ్యాస ఎప్పుడు నీటి కుండ పైననే యుండును. ఈ విధంగా పనులు చేస్తున్న సమయమున భగవంతుని మరచి పోవుట పాపము. పనులు పవిత్రముగ నున్నప్పుడే భక్తి కల్గును. కళ్ళల్లో రాముని ఉంచుకొనిన మీ పనులు భక్తిమయమగును. ఎవరితో మాట్లాడుచున్నను, మనస్సులో భగవంతుని స్మరిస్తూ ఉండవలెను. భక్తిని విడచి పెట్టువారు నిజమైన వైష్ణవులు కారు. ముగింపు భోగమునకు కాని భక్తికి కాదు. కథ వింటున్నప్పుడు, ఇప్పుడు భోగములను విడిచి పెట్టవలయునని నిర్ణయించుకొనండి. మీ యొక్క ప్రతిపని భక్తిమయమగునట్లు జీవితం గడపవలయును. ఈశ్వరునిచే ప్రేమించబడువారు చేయు ప్రతి పని పూజ అగును. వారికి అన్ని పనులు భక్తిమయమగును.

## 35. సద్గురువు యొక్క మహిమ :-

సద్గురువు కేవలము శబ్దములను మాత్రమే ఉపదేశించడు. ఆయనకు వ్యవహార జ్ఞానము భక్తి కంటే ఎక్కువ. అందుచేత ఆయన భగవంతుని కంటె ఉత్తమునిగ గుర్తించబడివాడు.

భగవంతుడు సంసార సృష్టిని తప్పని సరిగ చేసెను. జనుల మనస్సు సంసారములో బంధింపబడి ఉండును. తత్వదృష్టితో చూసిన, శరీరంలో కొంచెము కూడ అందము లేదు. శరీరము మలమూత్రములతో నిండి, అపవిత్రము మరియు అశుద్ధమునై యున్నది. మనుష్యుడు ఎక్కువగ భోగలాలసుడై ఉండునట్లుగ భగవంతుడు ఈ సంసారమును నిర్మించెను.

ప్రభువు సంసారమును ఇంత అందముగ సృష్టించ కున్నట్లయితే బహుశః అందరు భక్తులయ్యేడివారు. ప్రేమించుటకు ముందు శాంతముగ ఆలోచించిన, సంసారములో ఆనందము లేదు కాని పరమాత్మలో ఆనందము కలదు. సంసారము యొక్క ఆనందము మనస్సు యొక్క సృష్టి. భగవంతుడు జీవునకు సంసారమే ఆనందముగ నుండునట్లు,

మాయచూపు విధముగ ఏర్పాటు చేసెను. నిజముగా ఒక్క పర మేశ్వరుడే సుందరుడు. లోకములో ప్రముఖ దేవుళ్ళుగా చెప్పబడువారు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. బ్రహ్మ సృష్టి చేయును. విష్ణు భగవానుడు రక్షించును. మరియు శివుడు సంహరించును. గురుశిష్యుల అనుబంధము తండ్రి కొడుకుల అనుబంధముకన్న శ్రేష్ఠమైనది. ఎవరి శిరస్సుపై సద్గు రువు యొక్క దీవెనల నిచ్చు చేయి ఉండదో వారి జీవితం సఫలంకాదు. సంపద అందరికి ప్రారబ్ధము ననుసరించి లభించును. దీనికై ప్రయత్నం అనవసరం. కాని పరమాత్మను పొందుటకు ప్రయత్నం చేయవలయును. ఏదైతే ప్రారబ్ధం వలన లభించునో దానికై అందరు ప్రయత్నింతురు కాని పరమాత్మను పొందుటకు ఎవరూ ప్రయత్నించరు.

మనుష్యులు లోకమునకు చూపుటకు కొంచెము భక్తి ఉన్నట్లుగ నటిం చుచున్నారు. పూజలో కూర్చొని ఉండగా, పోస్టు బంట్రోతు 200 రూ. మనిఆర్డరు వచ్చెనని వార్తతెచ్చెనా, భగవంతుని సేవ విడచి, డబ్బుపై కల వ్యామోహముతో లేచి పోవును. ఇటువంటి భక్తిశ్రద్ధలు కృత్రిమమైనవి మాత్రమే!

కొందరు లోకుల ప్రశంస కొరకు కొంచెము దానము చేయుదురు. వారికి ప్రభు వియోగము వలన దుఃఖము కలుగదు. ఒంటరిగా నున్నప్పుడు, భగవంతునిపై విరహంతో దుఃఖించిన, అప్పుడు భగవంతుని దర్శనమగును. భగవంతుని కొరకు విలపించిన పాపము దహించును. శాంతము లభించును మరియు పరమాత్మ దర్శనమగును. మనిషిని సద్గురువు ఈ త్రోవన తీసికొని వెళ్ళినచో వారికి క్రొత్త జన్మ లభిం చును. తండ్రి కుమారునిపై ప్రేమ చూపును కాని వృద్ధాప్యంలో నన్ను చూచునని అపేక్ష ఉంచుకొనును. సద్గురువు యొక్క ప్రేమ పవిత్రముగ నుండును. ఆయనకు శిష్యునిపై గాని మరి ఇతరులపై గాని ఎటువంటి అపేక్ష ఉండదు. భగవంతుని దర్శనం కల్గిన వారికి నిజమైన శాంతి లభించును. దుఃఖించి నందు వలన శాంతి లభించదు. శాంతి ఒక్క దానిని గురించి చింతించిన ఏమీ లాభముండదు. శాంతి కొరకు సాధన చేయవలయును.

సద్గురువునకు, శిష్యుడు తనకు ఏదో ఇవ్వవలెనని కోర్కె ఎప్పుడూ ఉండదు. పుత్రుని గురించి, తండ్రి జీవితాంతం డబ్బు సమకూర్చును. కాని నిజమైన సద్గురువుకు ఆ కోర్కె ఉండదు, కనుక తండ్రి కుమారుల సంబంధము కన్న గురుశిష్యుల సంబంధము అతి దివ్యమైనది. సంసారులకు రాత్రి, సన్యాసులకు పగలగును. అందరు నిద్రించుచున్నప్పుడు మహాపురుషులు మేల్కొందురు. ఒక పర్యాయము గురుశిష్యులు అడవిలో నిద్రించు చుండిరి. గురువు తన అలవాటు ప్రకారం త్వరగా లేచెను. మరియు ధ్యానంలో కూర్చొనుటకు తయారగుచుండిరి. అప్పుడొక పాము శిష్యుని వద్దకు వెళ్ళుచుండెను. గురువు పామును, ఎక్కడికి వెళ్ళుచున్నావని అడిగెను. పాము మీ శిష్యుడు నాపూర్వ జన్మశత్రువని చెప్పెను. నేను అతనిని కరచెదను, అతను చనిపోవును. వెయ్యి మంది కూర్చున్నప్పటికి పాము, ఎవరైతే పూర్వజన్మలో తనతో శత్రుత్వము కల్గి ఉందురో, వారిని కరచును. ఇది విధి నిర్ణయము.

గురువు పాముతో, సోదరా! నా శిష్యుని బదులు నేను నిన్ను క్షమించమని కోరుచున్నాను. వాడిని కరవవద్దు కరవ వలసి వచ్చినట్లైతే నన్ను కరువవచ్చు. అదే కుమారుని పాము కరచుటకు వచ్చిన తండ్రి అట్లా కొంచమయిన చెప్పగలడా! అందుచేతనే గురువు తండ్రి కంటె గొప్పవాడు. సద్గురువు శిష్యుని జీవితమును బాగుచేయును. మరియు శిష్యుని జన్మ మరణముల త్రాసు నుండి తప్పించును. సద్గురువు గొప్ప శ్రేయోభిలాషి.

శ్రీ రాముడు సద్గురువు. ఈశ్వరుడు ఒకే చోట ఉండే వస్తువుకాదు. ఎవరికైతే అన్నిచోట్ల పరమాత్మ అనుభవము కల్గునో, వారు ఇతరులలో ప్రభువును దర్శించగలుగుదురు. గురువు లేకుండ ఉండకూడదు. ప్రపంచములోగల మహాపురుషులందరికీ, సద్గురువుల ద్వారానే పరమాత్మ దర్శనం అగుచు వచ్చెను.

గురు కృప వలననే మనస్సు పవిత్రమగును. మనస్సులో రెండు పక్షుల మురికి యుండును. అవి స్థూలము మరియు సూక్ష్మము. సాధన

చేయుట వలన స్థూలసంబంధమైన మురికి తొలగింపబడును. గురుకృప లేకుండ సూక్ష్మమైన మురికి పోదు.

గురువు కరుణించిన మనస్సు పవిత్రమగును. గురుకృపవలననే మనస్సు మరియు బుద్ధి యొక్క సూక్ష్మ వాసనలు నశించును. సంపద యిచ్చి సుఖ పెట్టేవారు నిజమైన గురువులు కారు. కొంతమంది గురుమహారాజును లాటరీలో బహుమతి రావలెనని ప్రార్థింతురు. ఒక సోదరుడు నన్ను కూడ ఒక సంఖ్య చెప్పవలసినదని, లాటరీలో లాభము చేకూరిన కొంత భాగము దానమిచ్చెదనని అడుగుటకు వచ్చెను. కాని నిజమైన మహాత్ములు సంపదకై కాని, లేక సంతానముకై గాని, ఆశీర్వదించరు. సంతతి నిచ్చి సుఖముగా నుంచుట మహాత్ముల పని కాదు. ఎవరి మంత్రము పొందిన తరువాత నీమనస్సులో ప్రభువుపై ప్రేమ కల్గునో, అప్పుడతడు నిజమైన గురువని భావించవలయును. గురువు శిష్యుని స్వభావమును, మనస్సును కూడ బాగుపరచును. పాపము నుండి విడిపించును. వికారము మరియు వాసనలను నశింపజేయును. మహాత్ములు మౌనముగ నుండి కూడ ఉపదేశములు చేయుదురు. ఆయన పనులు జనుల మనస్సులో జ్ఞానమును మరియు భక్తిని మేల్కొల్పుచుండును.

ఈ విధముగ రాముని ప్రతిపని ఉపదేశమయముగా నుండెను. రాముడు ఏది చెప్పుచుండెనో అదియేచేసి చూపెట్టుచుండెను. రాముని యొక్క ప్రతి పని ప్రజల శ్రేయస్సుకై యుండెను. ఆయన భగవత్ స్వరూపము. దేవుని అవతారము. శాస్త్రీయ తత్వమునకు అనుకూల రూపము అయి ఉన్నాడు. కాబట్టి మీరు రాముని హృదయంతో మీ హృదయం కలపండి. ఇది ఆయనకు చక్కని సేవ, సరిఅయిన భక్తి అయి ఉన్నది.

రాముడు తండ్రి గారిని మీరు అనుమతి ఇవ్వండని అడిగెను. దశరథునకు చాల సంతోషము కలిగెను. అప్పుడు దశరథుడు విశ్వామిత్రుని యజ్ఞం రక్షించుటకు వెళ్ళెదరా అని అడిగెను. రాముడు, మీ ఆజ్ఞ ప్రకారము చేసెదమని చెప్పెను. అమ్మగారి అనుమతి కూడ తీసికొని వచ్చెదననెను. రాముడు కౌసల్యకు నమస్కరించుటకు వెళ్ళెను. అప్పుడు

లక్ష్మణుడు నాన్నగారు మాకు విశ్వామిత్రుని యజ్ఞమును రక్షించుటకు, వారి వెంట వెళ్ళుటకు అనుమతి ఇచ్చెనని చెప్పెను. ఇప్పుడు మేము మీ యొక్క ఆశీర్వాదమును పొందుటకు వచ్చినాము. కౌసల్య, ఇద్దఱు బాలురు ఇప్పుడు యువ్వనదశలోకి వస్తున్నారు. కాబట్టి వీరికి తపస్సం పన్నులయిన మహాత్ములతో సత్సంగము కలిగిన వీరికి శుభము కల్గును మరియు సుఖముగా నుందురని తలంచెను.

వృద్దాప్యంలో చాల మందికి బుద్ధి వచ్చును కాని అప్పటికి శరీరము దుర్బలమగును. శక్తి లేకుండ పోవును. అప్పుడు వివేకము ఎందుకు పనికి రాకుండ పోవును. యువావస్థలోనే ఈ జ్ఞానము అవసరము. పెద్ద మనుష్యులు ఈ వయస్సులో పశువు వలె నుందురు. మహాత్ముల ప్రతిపనిలోను బోధ నిండియుండును. మహాత్ములు మనుష్యులను జనన మరణ చక్రము నుండి, బయట పడవేయుదురు. మరియు మనస్సును పవిత్రపరచుదురు.

పరమాత్మను దర్శించుటను, విఘ్నపరచుటకు 3 బాధ కలిగించు తత్వములు కలవు. అవి మలము, విక్షేపము మరియు ఆవరణ. ఈ తత్వముల మూలమున మనస్సు మలినమగును. ఈ తత్వములు దూరము యిన మనస్సు స్థిరమగును. మరియు పరమాత్మ యొక్క సాక్షాత్కారము కల్గును. ఇది గురువు యొక్క అనుగ్రహము లేకుండ జరుగదు. మహారా ష్ట్రలో నామదేవ్ అను పేరు గల ఒక మహాత్ముడు గలడు. అయనకు మనస్సులో, భగవంతుడు నాతో మాట్లాడునని కొంచెము దురభిమా నము కలదు. ఒకచోట మహాత్ముల మండలి చేరియున్నది. అప్పుడు ముక్తాబాయి, గోరా చిన్నాన్నతో ఈ సన్యాసులలో పరిపూర్ణులెవరో, అపరిపూర్ణులెవరో తెలిసికొనుటకు పరీక్ష పెట్టవలసినదని కోరెను.

గోరా బాబా అందరి సన్యాసుల శిరస్సుపై టోపీలు పెట్టి చివరకు నామదేవుని సాధన అపరిపూర్ణమని నిర్ణయించెను. అప్పుడు నామదే వుడు విఠోబాగారి దగ్గరకు రాగా భగవంతుడు నా భక్తుడయిన, విశోభా ఖేచర్ వద్దకు వెళ్ళుమని చెప్పెను. అయన నీకు జ్ఞానబోధ చేయుగలడని

తెలిపెను.

నామదేవుడు విశోభా ఖేచర్ వద్దకు వెళ్ళినప్పుడు ఖేచర్ శివమందిరములో నిద్రించెనని తెలిపెను. నామదేవుడు అచ్చటికి వెళ్ళి చూడగా ఖేచర్ శివలింగముపై పాదములు ఉంచి నిద్రించుచుండెను. అతడు మీపాదములను తీయుండనిచెప్పెను. అప్పుడు ఖేచర్, నీవే నా పాదములను, ఎక్కడైన శివలింగములేనిచోట పెట్టుమని చెప్పెను. నామదేవుడు ఆయున పాదములు పెట్టిన ప్రతిచోట, శివలింగము కన్పించుచు వచ్చెను. అప్పుడు నామదేవునకు ఆశ్చర్యము కలిగెను. విశోభా ఖేచర్ "భగవంతుడు అంతట నిండియున్నాడని" చెప్పెను.

భక్తి జ్ఞానముతో కలిసెను. అచ్చటినుండి తిరిగి వచ్చి, నామదేవుడు ఒక చెట్టు క్రింద అల్పాహారము తినుటకు కూర్చొనెను. అప్పుడొక కుక్క వచ్చి రొట్టె తీసికొని పోయెను. నామదేవునకు ఆ కుక్కలో కూడ భగవంతుడు కన్పించెను. నామదేవుడు నేతి గిన్నె తీసికొని, ఆకుక్క వెనుక పరుగెత్తుచు, విఠల్‌నాథ్ నిలువుము, రొట్టెమీద నెయ్యి వేసి యిచ్చెదను. అని కేకలు వేయసాగెను. నామ దేవునకు నిజమైన జ్ఞానము లభించెను. ఎందుచేతననగా ఆయునలో భగవత్ భావము మేల్కొనెను.

కౌసల్యాదేవి మీ నాన్నగారు ఎలాచెప్పిన అలాగే చేయుండని దీవించెను. తల్లి హృదయం ప్రేమతో ద్రవించి పోయినది. విశ్వామిత్రునితో, మా రామునకు చాల సిగ్గు, ఆకలిగ నున్నప్పటికి నన్ను ఏమీ అడుగడు. అతనికి రోజూ మీరు వెన్న, పటిక బెల్లము పెట్టండి. అలా పెట్టిన అతడు దుర్బలుడుకాడని కౌసల్య చెప్పెను. విశ్వామిత్రుడు నేను అలాగే చేస్తానని భరోసా యిచ్చెను.

## 36. రామలక్ష్మణుల కావలా :-

తల్లిదండ్రులకు నమస్కరించి వారి ఆశీర్వాదము పొంది, అన్నదమ్ములిద్దరు విశ్వామిత్రుని వెంట వెళ్ళిరి. వ్యాకరణానుసారము విశ్వామిత్రుడనగా, విశ్వమున కంతటికీ మిత్రుడని అర్థము. ఆయున వెనుక పరమాత్మ

వచ్చుచుండెను. శ్రీరాముడు పరబ్రహ్మ, లక్ష్మణుడు శబ్దబ్రహ్మ. రామ లక్ష్మణుల జంట పరమాత్మ మరియు జీవాత్మల జత వంటిదని దీని వలన తెలియుచున్నది.

అడవిలో వెళ్ళుచుండగా, తాటకి అను రాక్షసి గొప్ప భయంకరమైన శబ్దము చేయు చుండెను. రాముడు దానిపై వివేక మను బాణ మును వేసెను. రాక్షసి అనగా కామవాసన వెంబడించుట. ధనస్సు, బాణములను సంధించి ఉంచుకొనిన రాక్షసులందరు మరణింతురు. సావ ధానులుగ నున్న వారు రాక్షసులను చంపగలరు. రాముడు రాక్షసి, తాటకిని ఉద్ధరించెను. రాముడు గొప్పదయగలవాడు.

రాముడు విశ్వామిత్రునితో ఇప్పుడు మీరు యజ్ఞమును గురించి ఆలో చించండని చెప్పెను. రాముని ముఖము సుందరము, ఛాతి విశాలము, ఆజానుబాహుడు. ఒక భక్తుడు ప్రభూ! మీరు ఇంత పొడవైన చేతులు ఎందుకు కలిగి ఉన్నారని అడిగెను. రాముడు నా భక్తులలో ఎవరైనా లావుగా ఉనన్నట్లయితే వారికి కూడ నేను ఆలింగనము ఇవ్వగలుగుటకని జవాబు చెప్పెను. యజ్ఞమండప ద్వారములో రాముడు నిలచెను. పండరీపురంలో విఠలనాథుడు నిలబడి యుండెను. నాథ్ ద్వారాలో శ్రీనాథుడు నిలబడి యుండెను. ఆంధ్రప్రదేశ్‌లో బాలాజీ కూడ నిలబడి యుండెను. భగవంతుడు, జగత్తునకు నా భక్తుడు నన్ను కలియుటకు వచ్చినప్పుడు, నేను నిలబడి వారికి దర్శనమిచ్చి, అనుగ్రహించి, వారి జీవి తమును సంస్కరించుచున్నానని చెప్పుచున్నాడు.

భగవంతుడు జీవునితో కలియుటకు ఆత్రుత పడుచుండును. అభా గ్యజీవికి భగవంతునితో కలియు కోర్కె కల్గదు. సంయోగము కల్గిన చోట వియోగము తప్పక కల్గును. ఒక్క ఈశ్వరునితో సంయోగమే శాశ్వతము. అదియే మానవ జీవిత లక్ష్యము.

నది సముద్రంలో కలియును. తరువాత దానికి పేరుండదు. మరియు దాని నుండి వేరు కూడ కాలేదు. పరమాత్మను ప్రేమించని వారు దుష్టులు. జీవుడు భగవంతునితో ఐక్యమవ్వవలెనను కోర్కె కలిగి

యుండవలెను. దీనికై భక్తి సాధన చాల అవసరము. విశ్వామిత్రుడు అగ్నికి ఆహుతి యిచ్చుచుండెను కాని ఆయన దృష్టి రామలక్ష్మణులపై ఉండెను. లక్ష్మణుడు రామునితో ఈ ముని ప్రతిసారి మనలను ఎందుకు చూచుచున్నాడని అడిగెను. గృహస్థుని యింటిలో 5 మహాయజ్ఞములు చేయవలసియున్నవి. పూర్వకాలము గృహస్థులు కూడ అడవికి వెళ్ళు చుండెడివారు. మీ మీద పూర్వుల ఋణము చాల ఉన్నది. మీ వద్దకు బీదవారు కాని, ఎవరైన సాధువులు కాని, యాచకులు కాని వచ్చిన, వారికి అన్నం పెట్టి తప్పక గౌరవించవలయును.

కొంతమంది భగవంతునికి నైవేద్యం పెట్టుదురు. కాని అగ్నికి ఆహుతి యివ్వరు. మీరు ప్రేమతో భగవంతునికి తినిపించండి. వైష్ణవులకు, అగ్నికి ఆహుతి యిచ్చునంతవరకు భగవంతుడు నైవేద్యం స్వీకరించడని నమ్మకము. అగ్నికి ఆహుతి యిచ్చునప్పుడు భగవంతుని స్మరించుచుండవలెను. భగవంతుడు స్వయముగ ఆనందరూపుడు. ఆయన భక్తులను ప్రసన్నులను చేయుటకు తినును. లేకున్న ఆయనకు ఆకలి ఎక్కడ వేయును? అయితే, ఆయన మీ యొక్క భావము చూచును. ఇంటిలో అందఱికి బయట భోజనములు జరుగుచున్నప్పుడు, తప్పకుండ భగవంతుని కొఱకు ప్రత్యేకముగ వంటచేయవలెను. ఈ లోకములో జ్ఞాని మరియు అజ్ఞాని ఇద్దఱు నివసింతురు. మనస్సు నిష్కామి అయినప్పుడే జ్ఞానము జనించును. చెడిన మనస్సును, పవిత్రము చేయుటకు మంచిపనులు చేయవలెను. సత్కర్మల వలన మనస్సు పవిత్రమగును. దానివలన ఈశ్వర దర్శనమగును.

విశ్వామిత్రునకు యజ్ఞఫలము పరమాత్ముని దర్శించుటకే అని తెలియును. ఇక్కడ ప్రభువు స్వయముగ ప్రకాశించుచున్నాడు. భగవంతునిపై సదా దృష్టి ఉంచువారు, వారే నిజమైన వైష్ణవులు. సత్కర్మలో అభిమానం కలుగకూడదు. అభిమానము కలిగినట్లయిన ప్రభువు నిరసించును. కొంతమంది ధనము నిచ్చుదురు కాని వారి కీర్తి పెరగవలెననెడి కోర్కెయుండును. దానమునకు అభిమానము చెందవద్దు. భగవంతుడు దయుత

లచి ఈ విషయములో నిమిత్తమాత్రునిగ చేసినాడు. మరియు అదృష్టము వలన ఈ సత్కార్య వా చేతుల మీదుగ జరుగుచున్నదని, ఈ సద్భావము భగవంతుని దయవలననే కలిగినదని భావించవలెను.

కథ వినునప్పుడు భగవాముని నామము జపించుము. ఊరకనే కూర్చొనకూడదు. పనిలేనిచో మనస్సు చంచలమగును. మంచిపనులు మీరు విడువకుండ చేస్తున్నప్పుడు, మీకు పడకపై పడుకొనుట తోడనే నిద్ర వచ్చును. మనస్సుపైన నమ్మకముంచవద్దు. మనస్సు మీద భక్తి అను అంకుశముంచవలయును. మేము రోజు భగవంతుని దర్శించుచున్నాము. అయినప్పటికి చెడ్డభావములు పోవుట లేదు. రామాయణంలో, మారీచుడు, సుబాహు రాక్షసులయినప్పటికి రాముని దర్శనం కాగానే వారి స్వభావం బాగుపడెను, పవిత్రమయ్యెను.

## 37. సీత యొక్క స్వయం వరము :-

బ్రాహ్మణులు మంచి పని చేసిన తరువాత, భగవంతుని, నాదేశము, నాప్రజలు, ప్రపంచ ప్రజలందరు సుఖముగ నుందురు గాక అని ప్రార్థన చేయుదురు.

స్వదేశదర్శనము ఈశ్వర దర్శన ఫలము నిచ్చును. రాముని స్మరించుట వలన బుద్ధి, మనస్సు పవిత్రమగును. మారీచుడు బాలురను చూసి, ఈ రోజు నా మనస్సులో దయ ఎందుకు కల్గుచున్నదని ఆలోచించెను. కనుక వేరే ద్వారము గుండ లోపలికి వెళ్ళెదను. కాని అక్కడికి వెళ్ళిన ప్రతి ద్వారము వద్ద రామలక్ష్మణులు కావలా ఉండుట చూచెను.

కొన్ని యజ్ఞములపై అధికారము పూర్తిగా బ్రాహ్మణులే కలిగియుందురు. ఆత్మ మరియు పరమాత్మల కలయికను యజ్ఞమందురు. ఆత్మ యజమాని, శ్రద్ధ భార్య, శరీరము యజ్ఞ భూమి అయి ఉన్నవి. మిగిలిన అన్ని యజ్ఞములలోను, డబ్బు ఖర్చు పెట్టవలయును. కాని నామస్మరణ లాంటి యజ్ఞమునకు కొంచెము కూడ ఖర్చు కాదు. మరియు

దానిపై అధికారము అందఱికి కలదు. మీ మనస్సును భగవంతునిపై లగ్నం చేయండి. కళ్ళతో భగవంతుని చూస్తూ మనస్సులో స్మరణ చేస్తూ జపము చేసిన సమాధి కల్గును. మీ జీవిత యజ్ఞం నిర్విఘ్నంగా పూర్తి అగును.

జపము చేయుటకు కూర్చున్నప్పుడు ఎవరైన కలియుటకు వచ్చిన మీరు వారితో మాట్లాడవద్దు. మనస్సు చంచలమగును. కొంతమందికి డబ్బు లెక్క పెట్టునప్పుడు మాత్రము ఏమీ వినిపించదు. కాని మాల త్రిప్పు నప్పుడు అన్నీ వినిపించును. ఆ విధంగా జపము చేయవద్దు. మనుష్యుడు కళ్ళతోను, చెవులతోను మరియు నాలుకతోను భక్తి చేయడు. ఇందు మూలముగా మనస్సుకు పాపము కల్గును. ప్రతి యొక్క ఇంద్రియములతోను, భక్తి రసము త్రాగుట చాల అవసరము.

రామలక్ష్మణులు నిద్రను త్యజించి 6 రోజులు రాత్రింబవళ్ళు యజ్ఞ మును రక్షించిరి. విశ్వామిత్రుడు వారికి బల మరియు అతిబల పేరు కల మంత్ర విద్యను ఉపదేశించెను. దీని ప్రభావము వలన ఆకలి దప్పులుండవు.

విశ్వామిత్రుని యజ్ఞ రక్షణ చేసి రాముడు సిద్ధాశ్రమమునకు వచ్చెను. ఆ సమయంలో జనకపురి నుండి, జానకి యొక్క స్వయం వరం జరుగను న్నదని తెలుపుచు, ఆహ్వానము వచ్చెను. విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో మీరు జనకపురి వచ్చెదరా! అని అడిగెను. వారు మీరు ఎట్లు ఆజ్ఞ యిచ్చిన అట్లు చేసెదమని చెప్పిరి. దారిలో అహల్య ఆశ్రమము వచ్చెను. ఋషి శాపము వలన అహల్య రాయి అయి ఉండెను. విశ్వామిత్రుడు, "ఈ రాయిని నీ పాదముతో ముట్టుకొనుము. ఇది ఋషి పత్ని అహల్య. నీపాద స్పర్శచే ఆమెకు శాపవిమోచనము మరియు పరిశుద్ధ త్వము కల్గునని" చెప్పెను. రాముడు గురువుగారు "నేను ఏ స్త్రీని ముట్టుకొనను. మరియు అట్లు చేసినచో నాకు పాపము కల్గును", అని చెప్పెను. ఇది మర్యాద పురుషోత్తముని యొక్క శీలమును సూచించు సంస్కారము.

రామునికి పాపము కల్గునని భయము కల్గెను. ఈ కాలపు ప్రజలకు

పాపభీతి లేదు. సాధారణముగ పాపము చేయుటకు రెండు కారణము లుండును. ఒకటి డబ్బు సంపాదించుటకు, రెండు కామ సుఖము అనుభవించుటకు. పాపపు సొమ్ము విషము కన్న ప్రమాదమైనది.

అన్యాయముగ డబ్బు సంపాదించువారికి ఎప్పుడు శాంతి లభించదు. ఇంట్లో మనుష్యుల బుద్ధికూడ చెడిపోవును.

దుర్జనులకు దయ ఉండదు. వారు ఏ కారణము లేకుండగనే ఇత రులతో పోట్లాడుదురు. ఇతరులతో కలిసి ఉంటూనే, వారి సంపదను చూసి ఓర్వలేరు. ఎప్పుడు ఇతరులతో తగవుకు ప్రయత్నింతురు. ఇత రుల కష్ట సమయములో వారి స్వార్థము నెరవేర్చుకొందురు. ఇవి అన్నియు రాక్షసుల లక్షణములు. రాక్షస వ్యవహారముల నుండి మనలను రక్షించుకొనవలెను.

చివరి సమయంలో ఎవరి ఖాతాలో అవకతవక లెక్కలుండునో వారికి చాలా భయాందోళనలు కలుగును. ఇన్‌కంటాక్సు ఆఫీసరుకు ఒక సం. ఆదాయము చెప్పుటకు ఎవరు భయపడుదురో వారిని భగవంతుడు, యావజ్జీవితమునకు సంబంధించిన లెక్క అడిగినప్పుడు పరిస్థితి ఎట్లుం డును? దీనిని ఆలోచించవలయును. మనం చేయు వ్యవహారములలో అవకతవకలు లేకుండ జాగ్రత్తగా నుండవలయును.

మీరు ఇతరులను మోసము చేయవచ్చు కాని ఈశ్వరుని చేయజా లరు. ఎందుచేతననగా ఆయునకు మన శరీరమున, మనస్సున కల అన్ని విషయములు తెలియును. మనుష్యుడు గుమస్తా, యావజ్జీవితపు లెక్క భగవంతుడడిగినప్పుడు ఇవ్వవలసి వచ్చును. చేసిన పాపముల గురించి చివరకు జీవుడు వ్యాకులత పడును. మనుష్యుడు చిన్న ప్రయాణము నకు కూడ పెద్ద ఎత్తున ఏర్పాట్లు ఆర్బాటము చేయును. కాని రాబోవు పెద్ద ప్రయాణమునకు ఎవరు సిద్ధమగుటలేదు. దానిని గురించి ఆలోచించుటగాని విచారించుట గాని చేయుట లేదు.

వాల్మీకి రామాయణంలోని కథలో, సీత వద్దకు హనుమంతుడు, అశో

కవననాటికకు వెళ్ళి, సీతతో, మీరు నా భుజములపై కూర్చొనండి. మిమ్ములను ఇప్పుడే రాముని వద్దకు తీసికొని వెళ్ళెదనని చెప్పెను. సీత హనుమంతునితో నీవు నా కుమారుని వంటివాడవు. బాల బ్రహ్మచారివి, జితేంద్రియుడవు, పవిత్రుడవు, పండితుడవు, అయి ఉన్నావు. ఇప్పటి వరకు నేను రాముని విడచి ఎటువంటి పురుషుని ముట్టుకొనలేదు. నేను ఈ జగత్తులోనికి వచ్చినది, ఒక దివ్య ధర్మమునకు మార్గదర్శకత్వము నేర్పుటకేనని చెప్పెను.

రాముడు విశ్వామిత్రునితో "నేను ఈ రాయికి నమస్కరించగలను కాని స్పృశించలేను. బ్రహ్మచర్యమును పాటించువారు, ఏ స్త్రీని తాకరాదని శాస్త్రములలో వ్రాయబడినదని" చెప్పెను. రామాయణంలో రాముడు పాదములతో అహల్యను తాక లేదని చెప్పబడినది. కాని గాలి మూలమున రామునియొక్క పాదధూళి లేచి, రాయిపై పడెను. మరియు అహల్యకు విముక్తి కలిగెను. అహల్య రాముని స్తుతించెను. ఋషి శాప ఫలితముగ తమ దర్శన భాగ్యం లభించినది. నాజన్మ తరించినదని చెప్పెను.

ఐహిక సుఖములను గురించి ఆలోచించు బుద్ధి రాయివలె జడమగును. భగవంతుని పాదపద్మముల స్పర్శ వలన బుద్ధి నెమ్మది నెమ్మదిగ బాగుపడును. అహల్య నుద్ధరించి రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట జనకపురికి వెళ్ళిరి. జనకమహారాజు వారిని ఆహ్వానించుటకు వచ్చి, విశ్వామిత్రునితో వీరు ఋషి కుమారులా లేక రాజకుమారులా అని అడిగెను.

జనకుడు గొప్ప జ్ఞాని. భగవంతుడు గీతలో కేవలము జనకుని పేరు మాత్రమే చెప్పెను. ఆయన జీవన్ముక్తుడు. జ్ఞాని ఎల్లప్పుడు నేను పురుషుని గాని, స్త్రీ గాని కాదు. శుద్ధ చైతన్య ఆత్మనే అని సదా భగవంతునితో అనుసంధానము చేయుచుండు.

విశ్వామిత్రుడు జనకునితో వీరెవరో మీరే చెప్పండని చెప్పెను. అప్పుడు

జనకుడు రాముని చూడగా, ఆయనకు నాకళ్ళను ఒక్క ఈశ్వరుడే ఆక ర్షించగలడు. మరి రాముడు నాకళ్ళను ఆకర్షించుచున్నాడు. ఇందువలన ఈయన వాస్తవముగ పరమేశ్వరుడే అనిపించెను" అని పలికెను.

దుష్యంతుని కథలో, ఆయన ఒకసారి కణ్వమహర్షి ఆశ్రమమునకు వెళ్ళగా శకుంతల ఆయనకు స్వాగతము పలికెను. దుష్యంతుడు "నీవు ఎవరి కుమార్తెవని" అడిగెను. శకుంతల నేను కణ్వ ఋషి కుమార్తెనని చెప్పెను. దుష్యంతుడు, "బ్రాహ్మణుల కన్య నాకు తల్లి అగును. కాని నిన్ను చూసిన తరువాత నామనస్సు చంచలమగుచున్నది. అందువలన నీవు వాస్తవముగ క్షత్రియ కన్య వనిపించుచున్నది". అని చెప్పెను. దుష్యంతునకు ఎంత దృఢ విశ్వాసమో దీని వలన స్పష్టమగుచున్నది.

జనకుని మనస్సులో పరమాత్మ శోభిల్లు చుండును. రాముడు ఈశ్వ రుడు కానట్లయితే, నామనస్సును ఆకర్షించ లేడని తలచెను. అప్పుడు జనకుడు విశ్వామిత్రునితో వేదములు ఈశ్వరుని 'నేతినేతి' (వర్ణింపన లవికాని) అని చెప్పి గుణగానము చేయుచున్నవి అని చెప్పెను. శివుడు ఏఈశ్వరుని, నిత్యము ధ్యానించునో ఆయునే పరబ్రహ్మ శ్రీరాముడు శుకదేవుడు, భాగవతంలో, రామచరిత్రను శాంతముగ విన్నవారు కర్మ బంధము నుండి ముక్తి పొందుదురని వ్రాసెను. శుకదేవుడు భాగవతంలో రాముని సుందరంగా కీర్తించుచూ, మీ యొక్క పాదములను ఎవరైతే శరణు పొందగల్గుదురో, వారి యొక్క జీవితము సఫలమగునని చెప్పెను.

జనకుడు రాముని గుర్తించి ఈయున పరమాత్మ అని చెప్పెను. అప్పుడు విశ్వామిత్ర మహర్షి, రాజా! "వీరు దశరథ మహారాజు యొక్క పుత్రులు మరియు అయోధ్య రాజకుమారులు" అని చెప్పెను. అప్పుడు జనకుడు మహానుభావా! మీరు చక్కగా చెప్పినారు కాని ఈయున ఎవరి కుమారుడు కాడు. అందరికి తండ్రి అని చెప్పెను. జనకుడు తరువాత భవనములోనికి రావలసినదని చాల బలవంతపెట్టెను. కాని రాముడు ఆ తోటలోనే ఉండగోరెను.

రామలక్ష్మణులు ప్రతిదినము సంధ్యావందనము నియమానుసారము

చేయుచుండిరి. మంచి పని నియమానుసారము చేయవలయును. బ్రాహ్మ ణుడు ఏమీ చేయునప్పటికి, సూర్యోదయ, సూర్యాస్తమయ సమయములలో, సంధ్యావందనము చేసిన సూర్యనారాయణుడు వారిపై అనుగ్రహించును.

భాగవతంలో గోకర్ణుని కథ వచ్చును. ఆయన సూర్యనారాయణు నితో మహాప్రభూ! నిలబడి ఉండు అని చెప్పెను. ఇది త్రికాలములందు సంధ్యా వందనము చేయుట వలన పొందిన ఫలము. మీరు తల్లి దండ్రుల సేవ చేసినప్పుడు వారి అంతఃకరణము ఆశీర్వదించును. ఆశీ ర్వాదము అడిగినప్పుడు లభించదు. మరియు డబ్బు యిచ్చికొనబడదు. భక్తి పూర్వకమైన సేవవల్లనే ఆశీర్వాదము మరియు అనుగ్రహము లభిం చును.

పూర్వకాలము నుండి రాజకుమారులు కూడ గురువు గారి పాదసేవ చేయుచుండిరి. ఈ కాలపు విద్యార్థులకు ఎవరైన నాపాదములు నొప్పిగా నున్నవని చెప్పిన, వారు ఉపాధ్యాయునితో పోట్లాడుదురు కాని పాద సేవ మాత్రము చేయరు. లక్ష్మణుడు అందరి కంటె ముందు లేచును. అందరి కంటె వెనుక నిద్రించును. ఇది సేవకుల మరియు పతివ్రత స్త్రీల యొక్క ధర్మము. పతిమేల్కొనిన తరువాత, స్త్రీ నిద్రించు చున్న పాపము కల్గును.

స్త్రీ యొక్క ధర్మము పతి చేసిన తరువాత భోజనము చేయుట, కొంతమంది సోదరీమణులు, భర్త కంటే ముందు భోజనము చేయు దురు. అది సరికాదు. భార్యకు భర్తయే ప్రత్యక్ష దైవము.

ప్రాతఃకాలము కాగానే విశ్వామిత్రుడు శాలిగ్రామముకు సేవ చేయు చుండెను. రామలక్ష్మణులతో మీరు తోటలోనికి వెళ్ళి పువ్వులు, తులసీ తీసికొనిరండి అని ఆజ్ఞ యిచ్చెను. తులసీని ఎప్పుడు గోళ్ళతో తుంచ రాదు. సాయంకాలమయిన తరువాత తులసీని స్పృశించరాదు. తులసి, మొక్క కాదు, గంగా మరియు యమున నీరుకాదు, వ్రజ ధూళి మట్టి కాదు. వీటి అన్నిటిని పూజ్యమయిన దేవతలుగ భావించవలయును. ఈ సమయంలో సీత కూడ చెలికత్తెలతో తోటలోనికి వచ్చెను. ఆమె పార్వతీ

దేవి పూజ చేయును. అక్కడ సీతకు రాముని దర్శనం కాగా, ఆమె పార్వతీ దేవిని నాకు రాముని వంటి భర్త లభించవలయునని ప్రార్థించెను. అమ్మ ఆశీర్వదించి అనుగ్రహించెను. రామలక్ష్మణులు, పువ్వులు తులసీ తీసికొని విశ్వామిత్రుని వద్దకు రాగానే, స్వయంవరం కావలసిన స్త్రీ కూడ అక్కడకు వచ్చెనని చెప్పిరి. విశ్వామిత్రుడు నవ్వుతూ, ఆమె ప్రతిదినం అక్కడకు పూజ చేయుటకు వెళ్ళును. అందుచేత నేను మిమ్ములను అచ్చటకు పంపితినని చెప్పెను.

సీతాదేవిని పార్వతీదేవి ఆశీర్వదించెను. రామలక్ష్మణులను విశ్వామిత్రుడు ఆశీర్వదించెను. యజ్ఞ మండపంలో శివధనుస్సు ఉంచబడెను. రాముడు ఒక్కడే కాని ఎవరికి ఎటువంటి భావన కల్గెనో ఆదేవిధముగ అందరికి రాముని దర్శనమయ్యెను. సభలో నున్న ఋషులు, మునులు అందరికి రాముడు సాక్షాత్తు పరమాత్ముడనిపించెను. స్త్రీలకు మన్మథుని వలె కన్పించెను. లోకాభి రాముడయిన రాముడు అందరి మనస్సుల్లో ఆకర్షింపబడెను.

జనకుడు రాజకుమారులందరు నిండిన యజ్ఞమండపంలో అందరికి వినిపించునట్లుగా నాకుమార్తె తనకు 3 సం.ల వయస్సులో ఈ ధనుస్సును గుర్రంలాగా ఆడుకొన్నది. అప్పుడు, ఈ ధనుస్సును విరచిన రాజకుమారునకిచ్చి నాకుమార్తెను వివాహము చేయుదునని నిర్ణయించితిని, అని చెప్పెను.

రావణుడా సమయంలో ఆకాశమార్గంలో అటు వెళ్ళుచుండెను. ఆయన మిథిలా నగరంలో చాలమంది ఉండుట చూచెను. సేవకునితో మనకు యీ ఆహ్వానం వచ్చినదా లేదా అని అడిగెను. సేవకుడు రాలేదని చెప్పెను. తరువాత రావణుడు స్వయం వరమునకు వచ్చెను. మరియు జనకునితో, నీవు నాకు ఆహ్వానము ఎందుకు పంపలేదని, ఏ కారణము లేకుండ తగవుకు దిగెను. జనకుడు మంత్రి తప్పు అయి ఉండవచ్చని చెప్పెను. నేను మీ పేరు వ్రాయించినాను. మిమ్ములను ఎలా మరచిపోగలను అనెను. అప్పుడు, పత్రికలు తీసికొని వెళ్ళిన సిపాయిని పిలిపించిరి.

రావణుడు అతనిని నీవు మాదగ్గఱకు ఎప్పుడు వచ్చితివి? ఆహ్వానపత్రిక ఎవరికి యిచ్చి వెళ్ళితివి? అని అడిగెను. సిపాయి మహారాజా! నేను మీరు సముద్రమునకు ఆవలిపక్క నున్న లంకలో ఉంటారని విన్నాను. కనుక సముద్రము కూడ మీ సేవకుడని భావించి, ఆయాహ్వాన పత్రికను సముద్రములో పారవేసి వచ్చితినని చెప్పెను. రావణుడు గర్వముతో, శివపార్వతి సమేతంగా పూర్తి కైలాసమును లేపి తెచ్చినాను. ఈ ధనుస్సు ఎంతటిది? అని డంబములు పలుకసాగెను.

ఆత్మ ప్రశంసవలన పుణ్యము క్షీణించును. శివుని ఆయుధము రావణుని ఛాతీపై ఎక్కి కూర్చొనెను. జనకుడు సేవకులకు రావణుడు బ్రాహ్మణ కుమారుడు. ఇక్కడ చనిపోయిన అనర్థం కల్గునని ఆజ్ఞయిచ్చెను.

రావణుడు వెళ్ళిపోయిన తరువాత సభలో నున్న మిగిలిన రాజులకు ఈ ధనుస్సును ఎలా లేపగలమని భయంకలిగెను. అప్పుడు విశ్వామిత్రుడు రామునితో ఇప్పుడు లెమ్మని చెప్పెను. గురుదేవుని ఆజ్ఞానుసారం రాముడు లేచి ఆయనకు నమస్కరించెను. గురుదేవుడు దీవించెను. రాముని మహత్త్యము వలన ధనుస్సు తేలికగ లేచెను. త్రాడు సంధించుటకు వచ్చినప్పుడు ధనుస్సు విరిగి పోయి రెండు ముక్కలయ్యెను.

## 38. శ్రీరాముని వివాహము :-

విశ్వామిత్రుడు జనకునితో మీరు వచ్చి రామునికి జయమాల అలంకరింపజేయండి అనెను. సీత యొక్క సౌందర్యమును మరియు శృంగారమును ఎవరు వర్ణించగలరు?

రాముడు గురువు గారి ఆజ్ఞానుసారం ధనుర్భంగము చేసితిని కాని, పుత్రుడు తల్లి దండ్రుల ఆజ్ఞలేకుండ వివాహము చేసికొనడని యోచించసాగెను. ఇప్పటి పిల్లలు తాము చాల తెలివి గల వారమని భావించి, తల్లి-దండ్రులను అడుగుట లేదు. జానకి వరమాల తీసికొని మండపము మీదికి వచ్చెను. రాముడు తలక్రిందికి దించలేదు. అప్పుడు విశ్వామిత్రుడు రాముని, అర్థము చేసికొని తాను అయోధ్య వచ్చినప్పుడు దశరథుని

మరియు కౌసల్యాదేవి యొక్క సమ్మతి తీసికొంటినని తెలియపరచెను.

రాముడు మా లక్ష్మణుడు కూడ అవివాహితుడు అతని పెళ్ళి ముందు చేయుండని చెప్పెను. రాముడు తమ్ముని మరువలేదు. జనకుని దగ్గర ఊర్మిళ అనుపేరుగల వేరొక కన్య ఉండెను. ఆయున లక్ష్మణుని పెండ్లి ఊర్మిళతో జరుపుదమని చెప్పెను. సీతారాముల దర్శనం చేసికొన్నప్పటికి జనకపురి ప్రజల మనస్సు సంతృప్తి చెందలేదు. సీతారాములు దివ్యదంపతులు. వారిని స్మరించిన, సర్వపాపములు ఎగిరిపోవును.

తరువాత విశ్వామిత్రుని ఆజ్ఞానుసారము ఆహ్వానము అయోధ్యకు పంపబడెను. రాజదూత పరుగెత్తి అయోధ్య చేరెను. భరతుడు వెళ్ళుటకు సిద్ధమయ్యెను. దారిలో అందరికి వారి యింటిని మరపించు ఆతిథ్యము లభించెను. రామాయణంలో పెండ్లి ఊరేగింపు జనకపురిలో దీపావళికి ముందు వచ్చే వసంత పంచమి వరకు ఉండెనని వ్రాయుబడెను.

నారదుడు లగ్నముహూర్తము నిశ్చయించెను. మార్గశిర శుక్లపక్ష పంచమి తిథి శ్రీరాముడు వరునిగా ఎక్కు గుర్రము బయలుదేరెను. మన్మథుడు గుర్రముగా తయారయి, రామునికి సేవచేయుటకు వచ్చెను. మానవుడు పెళ్ళి చేసికొనుటకు వెళ్ళినప్పుడు కామము అతని హృదయంపై కూర్చొనును. రాముని సౌందర్యము కళ్ళకు అనందమునిచ్చును. రాముడు అలంకారము చేయునప్పటికి అందముగా కన్పించును. ఈ సౌందర్యమును ఎవరు వర్ణించగలరు? రాముడు మర్యాద పురుషోత్తముడు. జీవి ఈశ్వరునితో కళ్యాణము నొందిన ఆనందము కల్గును.

రాముడు బంగారపు సింహాసనములో కూర్చొనెను. నలుగురు అన్నదమ్ముల పెళ్ళి జరిగెను. లక్ష్మణునికి ఊర్మిళ, భరతునకు మాండవి, మరియు శతృఘ్నునికి శృతకీర్తితోను జరిగెను. వశిష్ఠుడు, మంగళాష్టకము పల్కెను. అందరికి పరమానందము కల్గెను. రామునితో నీవు ఇప్పుడు కన్యను గ్రహించవలసినదని చెప్పగా రాముడు స్వీకరించితిని (ప్రతి గృహ్ణామి) అని పల్కెను.

తరువాత లక్ష్మణునితో చెప్పవలసినదని చెప్పగా, లక్ష్మణుడు మేము క్షత్రియులము, దానము ఇచ్చుటే గాని తీసికొనము, అందుచేత నేను స్వీకరించితినని చెప్పనెను. అప్పుడు పురోహితుడు మీ పెద్దన్న చెప్పెను గదా అనెను లక్ష్మణుడు దానంగా కన్యను నేను తీసుకొనుటకు ఒప్పుకొననెను. తరువాత విశ్వామిత్రుడు నచ్చజెప్పగా లక్ష్మణుడు స్వీకరించితిననెను. స్త్రీలు భోజన సమయంలో పాటలు పాడిరి. ఒక సోదరి దశరథునికి వృద్ధాప్యము వరకు సంతానము ఎక్కడ కల్గిరి? ఈ రాణులు పాయసము తినిరి అప్పుడు కొడుకులను కనిరి అనెను. రాముడు సీతాదేవిలాంటి సర్వోత్తమమైన కన్యను పొందగల్గిన గొప్ప భాగ్యశీలి.

లక్ష్మణుడు ఈ హాస్యమును ఒప్పుకొనలేకపోయెను. అతను అయోధ్యలో క్షత్రియులు సంతానము కొరకు పాయసము తినవలసి వచ్చెను. కాని జనకపురి వచ్చిన తరువాత ఇచ్చటి స్త్రీలు ఏ మాత్రము శ్రమ పడవలసినది లేదని తెలిసినది. ఎందుకనగా ఆడపిల్లలు భూమి నుండి స్వయముగా వచ్చుదురు అని చెప్పెను.

ఏకనాథ మహారాజు రంగ పంచమి ఉత్సవమును చాల గొప్పగ వర్ణించెను. సీతాదేవి చేతిలో రెండురత్నములు తీసికొని రామునితో ఒకటా లేక రెండా అని అడిగెను. రాముడు ఒక్కటేనని చెప్పెను. స్త్రీలు నవ్వుచు ఇప్పుడు పెండ్లి అయినది. ఒకటల్ల రెండు అయినవి. అయినా ఒక్కటే చెప్పుచున్నారు అనిరి. లక్ష్మణుడు, సీతారాములు అభిన్నులు అందుచేత ఒకటేనని, ప్రభువు సరిగానే చెప్పెననెను.

పెండ్లి అయిన తరువాత పతి పత్ని యొక్క ఆరోగ్యము ఒక్కటే అయినప్పుడు లగ్నము సఫలమగును. అందుచేత పతి, పత్ని యొక్క తత్వము ఒక్కటిగానే ఉండాలి. జనకపురిలోని మహాత్ములు, సీతతో స్వయంవరం అయిన తరువాత, జనకుడు రామునికి రాజ్యాభిషేకం చేసెనని తెలిపిరి. అచ్చటి మహాత్ములు జనకపురిలో సీతారాములు అఖండముగా విరాజిల్లుదురని నమ్ముదురు. దర్శనం చేసినప్పటికి మనస్సు సంతృప్తి చెందదు. పెండ్లి అయిన తరువాత సీతారాములు అయోధ్య

వెళ్ళుటకు బయలుదేరిరి. అప్పుడు సీతాదేవి మంగళాక్షతలు వేసెను. దీని మూలముగ, మిథిలలో ధాన్యం ఎక్కువ పండును.

దారిలో పరశురాముడు కలసెను. ఆయన రామునిశక్తి పరీక్షించుటకు వచ్చెను. అతనికి ధనుస్సు యిచ్చి సంధించమని చెప్పెను. రాముడు ఆయన ధనుస్సు కూడ విరచెను. ఆయనకు కోపము వచ్చెను. లక్ష్మణుడు పరశురామునితో వివాదమాడెను. పరశురాముడు సచేతుడై రాముని భగవంతునిగ తలచి, చక్కగా పొగడెను. తరువాత ప్రభువు సపరివారముగ అయోధ్యకు వెళ్ళెను.

అయోధ్య ప్రజలు సీతారాముల దర్శనం చేసికొని ఆనందించిరి. దశరథుడు కౌసల్య మొదలగు రాణులతో వేరే యింటి పిల్ల మన యింటికి వచ్చినది. కంటికి రెప్పవలె ఈమెను కాపాడండి అని చెప్పెను. దశరథ మహారాజు చాల సుఖముగ ఉండెను. సంతోషమయిన రోజులు త్వరగా గడచును. ఇందువలన పగలు తరువాత రాత్రి మరియు సుఖము తరువాత దుఃఖము వచ్చును. ఇది సృష్టి క్రమము. రాముడు ఈ లీల చేసి చూపెట్టెను.

## 39. రాజ్యాభిషేకమునకు ఏర్పాట్లు :-

రాముడు పరమ సత్య స్వరూపుడు. త్రికాలములలో దేని స్వరూపము మారదో అది సత్యము. మిగిలినవన్ని మారును అందుచేత అసత్యము. ఈశ్వరుడు కాకుండ ఏదయితే కన్పించుచున్నదో అది మాయ, మనుష్యుడు సుఖమైన దుఃఖమైన సత్యమును మాత్రమే ప్రేమించవలయును. ఈ సంసారము కూడ ఒక ఆట వంటిది. దృశ్యపదార్థములను దృష్టి నుంచి తప్పించినప్పుడు, సత్యము గోచరించును.

రాముడు పరమ సత్యము. రామునికి దశరథుడు రేపు నీకు రాజ్యాభిషేకము చేసెదమని చెప్పెను. ఇది విని రాముడు ప్రసన్నుడు కాలేదు. మరియు కైకేయి నీవు అడవులకు వెళ్ళుమన్నప్పుడు విచారించమాలేదు. ఇది స్థిత ప్రజ్ఞుల లక్షణము.

హృదయమును నొప్పించుటంత పాపము మరి ఏదియును లేదు. హృదయంలో భగవంతుడు ఉండును. ఎవరైన మిమ్ము నిందించిన, అతని హృదయమును నొప్పించవద్దు. ఎవరైతే జగత్తును అసత్యముగ తెలిసి కొందురో, వారికి శాంతి నిలుచును. అయోధ్య కాండలో రాముడు వనమునకు వెళ్ళును. జగడము వచ్చినది. వైషమ్యము వలన ఎక్కడ జగడము కల్గునో అక్కడ సీతా రాముడు ఉండడు. తగవుకు మూలము స్వార్థము. ఇది పాపపు త్రోవలోనికి తీసికొని పోవును.

ఒకసారి నారదుడు రాముని కలియుటకు అయోధ్యకు వచ్చెను. రాముడు మీకు ఏమి సేవ చేయునని అడిగెను. ఆయన ప్రపంచమున గృహస్థధర్మమునకు మార్గదర్శియయ్యెను. వివాహము మనస్సును పవిత్ర ముగా నుంచుకొనుటకు మరియు కామము నశింపజేయుటకు అగును. స్త్రీ కామ పత్ని కాదు, ధర్మపత్ని. పురుషుని హృదయంలో వివేకము స్త్రీ హృదయంలో ప్రేమ ఉండును. కామమును నశింపజేసి కొనుటయే వివాహము యొక్క పరమార్థము. గృహస్థుని ధర్మము ఏకపత్నీ వ్రత మును పాటించుట, మరియు రోజు కొంచెము సత్సంగము చేయుట. చీపురు కట్టతో ఊడ్చిన యిల్లు శుభ్రమగును. అక్కడ సత్సంగము చేసిన మనస్సు శుభ్రపడును. మరియు గృహస్థాశ్రమము దివ్యమగును.

నారదుడు ప్రభువుతో నేను మీదాసానుదాసుడనని చెప్పెను. భక్తి చేసిన తరువాత దర్పము పెరగకూడదు. నారదుడు భక్తి సంప్రదాయ మునకు ఆచార్యునిగా గుర్తింపబడెను. బ్రహ్మ ప్రేరణ వలన నారదుడు అయోధ్యకు వచ్చి రామునితో రావణుడు దేవతలను బాధించుచు చాల కష్టములు పెట్టుచున్నాడని చెప్పెను. మీరు అయోధ్య సింహాసనం మీద కూర్చొని ఉన్నట్లయిన రావణుని ఎవరు వధింతురు అనెను. అప్పుడు ప్రభువు ఈ విషయం నాకు గుర్తు ఉన్నది. ఏది యోగ్యమో అది చేసెదనని పలికెను.

మహారాజు దశరథుని కొలువు సభాసదులతో నిండి ఉండెను. సింహా సనముపై కూర్చొన్న దశరథునకు వృద్ధాప్యం వచ్చెను. తలపై రాజ

కిరీటము కొంచెము వంకరగా నుండెను. దశరథుడు అద్దంలో తన ఆకారము చూసెను. చెవుల వెంట్రుకలు తెల్లబడెను. వివేకము, ఇప్పుడు నీవు చాల వృద్ధుడవైనావు కనుక రామునకు రాజ్యాభిషేకం ఎందుకు చేయవు? అని హెచ్చరించెను.

దశరథునకు ఈ వివేకము మనస్సున కలుగగానే అప్పుడే వశిష్ఠుడు సభకు వచ్చెను. అందరు సభికులు ఆదరంతో లేచి నిలబడిరి. దశరథుడు కూడ గౌరవ సూచకంగా లేచి నిలబడెను. వశిష్ఠుడు ఆయునను మీరెందుకు నిరుత్సాహంగా ఉన్నారని అడిగెను. దశరథుడు నా మనస్సులో వెంటనే రాముని రాజ్యాభిషేకము చేయవలెనని సంకల్పము కలుగుచున్నదని చెప్పెను. మీ ఆశీర్వాదము కొరకు, అనుమతి కొరకు నిరీక్షించు చున్నాను. మీరు అంగీకరించినప్పుడు, రాముని సింహాసనముపై కూర్చుండ బెట్టెదననెను. వశిష్ఠుడు, రాజా ఈ ఆలోచన చాల మంచిది. శుభస్య శీఘ్రం అని చెప్పెను. దశరథుడు ఏదయిన మంచి ముహూర్తము చూడమనెను.

వశిష్ఠుడు రాముడు ఇప్పుడు సింహాసనముపై కూర్చొను వాడు కాదు అని భావించెను. తరువాత ఆయన ఏ రోజు రాముడు సింహాసనముపై కూర్చొనునో అదే మంచి రోజు అని చెప్పెను. అప్పుడు దశరథుడు, మీరు అనుమతి యిచ్చిన రేపు రామునికి రాజ్యాభిషేకం చేయుదమనెను. ఆయన మంత్రులను ప్రజలను పిలిపించెను. అందరి అనుమతి అడిగెను. అందరికి పరమానందము కల్గెను. దశరథుడప్పుడు పట్టాభిషేకమునకు సిద్ధము కావలసినదని చెప్పగా, సుమంత్రుడు రాజా నేను మొత్తం సిద్ధం చేసి ఉంచానని చెప్పెను. అప్పుడు దశరథుడు తమ సూర్య వంశ సింహాసనమునకు నమస్కరించి, దాని ముందు నిలబడి, ఏ సింహాసనముపై దిలీపు మహారాజు కూర్చొనెనో, ఆ సింహాసనము మీద రేపు రాముడు కూర్చొనును. నీవు అతనిని రక్షించవలయును అని చెప్పెను.

దశరథుడు వశిష్ఠునితో, మీరు రాముని రాజ్యాభిషేక విషయము, ఈరోజే అతనితో చెప్పండి అనెను. వశిష్ఠుడు రాముని వద్దకు వెళ్ళెను.

రాముడు నమస్కరించి మరియు ఆహ్వానించి మీరు మాపై చాల దయ చూపినారు అని చెప్పెను. వశిష్ఠుడు నీవు నన్ను గురువుగా తలంచినావు. గురుదక్షిణగా నీవు సూర్యవంశపు సింహాసనముపై రేపు కూర్చొనవలసి నదిగ కోరుచున్నాను. దశరథుడు రేపు నీకు రాజ్యాభిషేకం చేయవలెనని కోరుచున్నాడు. రాజు ఒక రోజు ముందుగా నేలమీదపడుకొనవలయును. ఉపవాసము చేయవలయును. బ్రహ్మ చర్యము మొదలగు ధర్మములను పాటించవలెను అని చెప్పెను. అప్పుడు రాముడు నన్ను ఒక్కడినే సింహాసనముపై ఎందుకు కూర్చొండ బెట్టెదరు. మానల్గురు అన్నదమ్ములకు రాజ్యాభిషేకం చేయండి అనెను. అప్పుడు వశిష్ఠుడు ఇది రఘువంశము యొక్క ఆచారము. రాజకుమారులలో ఎవరు పెద్ద అగునో అతడు రాజగునని చెప్పెను.

ఈ సంభాషణ జరుగుచుండగానే లక్ష్మణుడు అచ్చటికి వచ్చెను. రాముడు లక్ష్మణునితో, లక్ష్మణా! నేను పేరుకు మాత్రమే రాజును. ఈ రాజ్యము నీకు లభించినది అని చెప్పెను. రాముడు అందరికి అంతర్యామి కాని లక్ష్మణుడు రామునికి అంతర్యామి. లక్ష్మణునికి ఆయన స్వయంగా సింహాసనముపై కూర్చొనుట యిష్టము లేదు. ఆయన కోర్కె సదా రామునికి సేవ చేయుటయే.

## 40. అయోధ్యలో విఘ్నేశ్వరి :-

ఒక దాసి యీ సంగతి విని కౌసల్య వద్దకు పరుగెత్తుకొని వెళ్లెను. ఆమెతో, అమ్మా! రేపు రామునికి రాజ్యాభిషేకం జరుగనున్నదని చెప్పెను.

రాముని యొక్క కోర్కె అడవికి వెళ్ళవలయునని యుండెను. ఆయన రావణుని చంపిన తరువాతనే రాజగుటమంచిదని ఆలోచించెను. రావణాకృతి గల దుష్టవాంఛ 14 భాగములలో నుండును. 5 జ్ఞానేంద్రియములు, 5 కర్మేంద్రియములు, మనస్సు, బుద్ధి, చిత్తము మరియు అహంకారము. ఈ 14 స్థలములలో రావణ రూపము గల కామము ఉండును. రాముడు 14 సం.లు తపశ్చర్య చేసినప్పుడు మాత్రమే రావణుని చంపగలడు. ఒక మహాపురుషుడు, "కౌసల్యాదేవి, ఇంటిదాసీలను

సత్కరించెను. కాని, కైకేయి యొక్క దాసీలకు సత్కారం చేయులేదని, అందుచేత ఈ విధమైన తప్పు జరిగిందని, ఈ తప్పిదము మూలముగ రాముడు అడవికి వెళ్ళవలసి వచ్చినదని కౌసల్యాదేవి, కైకేయి దాసీలను కూడ పిలిచి రెండు చీరలు యిచ్చిన, మంథర యీ తుఫాను సృష్టించి ఉండేది కాదని" చెప్పిరి. సౌకరులను అవమానించవద్దు. కాని ఎక్కువగా గౌరవించిన గర్విష్ఠులగుదురు. పౌరుషము కల్గి ఉందురు. గౌరవము లభించిన సంతోషించరాదు. మరియు అవమానము కల్గిన బాధపడరాదు. లోకము నా గురించి ఏమి అనుకొనుచున్నదని తెలిసికొనుటకు వాంఛించరాదు. పరమాత్మ నా గురించి ఏమి ఆలోచించును? అని చింతించవలెను. దాసి కౌసల్య యొక్క బహుమతి పొంది సంతోష పరవశురాలయ్యెను. త్రోవలో ఆమెకు కైకేయి యొక్క దాసి మంథర కలసెను. నీవు ఈరోజు ఎందులకు యింత ఆనందముగా నున్నావని కౌసల్య దాసిని అడిగెను. దాసి రేపు రామునికి రాజ్యాభిషేకము జరుగ నున్నది. అందుచేత కౌసల్యాదేవి ఈ ఆభరణమును బహుమానంగా నాకు యిచ్చెనని మంథరకు చెప్పెను.

రాముని యొక్క రాజ్యాభిషేకము జరుగునని విని అందరికి ఆనందము కల్గెను. కాని దేవతలకు దుఃఖము కల్గెను. దేవతలు శనిని పిలిచి మీరు అయోధ్యకు వెళ్ళి రాముని యొక్క రాజ్యాభిషేకమునకు విఘ్నం కలిగించవలసినదని చెప్పిరి. శని ఎవరి లోపల ప్రవేశించవలయునని ఆలోచించెను. చివరకు ఆయన మంథర గూనిలో ప్రవేశించగా ఆమె కైకేయి వద్దకు వెళ్ళి ఏడవసాగెను. కైకేయికి ఆశ్చర్యము కలిగి, ఎందుకు ఏడ్చుచున్నావని అడిగెను. మంథర ఏడ్చుచు రేపు రామునికి రాజ్యాభిషేకము జరుగనున్నదని చెప్పెను. కైకేయి వెంటనే ఆమెకు చంద్రహారము బహుమతిగ యిచ్చి ఇంత కంటే మించిన శుభవార్త నేను వినలేను అని చెప్పెను. రామునికి కౌసల్య కంటే నాపై అధిక గౌరవపూర్వకమైన ప్రేమ గలదు. మంథర యీ మాట విని, కోపావేశములో చంద్రహారము విసిరివేసి రాముడు రాజయిన, లేక భరతుడు రాజయినా నేనుమాత్రము దాసినే, నాకు ఏ మాత్రము స్వార్థం లేదు కాని మీరు చెడిపోవుదురు. అదినేను చూడలేను అనిచెప్పెను.

కైకేయి దీనిని నిరాకరించుట మంచిది కాదని భావించెను. ఈమె ప్రేమను గౌరవించవలయును అని తలచి కైకేయి ఆమె వద్దకూర్చొని, వీపు చుట్టూ చెయ్యి వేసెను. మంధరను తాకిన తరువాత ఆమె బుద్ధి మారిపోయెను. అందుచేతనే శాస్త్రంలో పాపిని ముట్టుకొనుట నిషేధింపబడినది. కైకేయి మంధరను తాకనంత వరకు ఆమె బుద్ధి బాగుండెను. పాపిని ముట్టుకొనుట వలన ఆమె బుద్ధి చెడిపోయెను.

మంధర కేకయ దేశములో పుట్టెను. ఆమె అక్కడ నుండి కైకేయి వెంట అయోధ్యకు వచ్చెను. ఆమె ఇప్పుడు కైకేయితో ఇట్లు చెప్ప దొడగెను. ఇప్పటి వరకు రామునికి స్వార్థం కలదు. అందుచేతనే నీసేవ చేయుచుండెను. ఇప్పుడు ఆయన రాజయిన నీ సేవ చేయడు. కౌసల్యాదేవి కుటిలతతో చేసినది. ఆమె చెప్పిన మీదటనే రాజు భరత శత్రుఘ్నులను మీ తండ్రిగారి వద్దకు పంపెను. మరియు అందఱి రాజులకు ఆహ్వానం పంపి, రాజ్యాభిషేకమునకు పిలిచెను. కాని భరత శత్రుఘ్నులను ఎవ్వరూ తలచుటలేదు. నీవు తిని త్రాగుచు మంచము మీద నిద్రించుచున్నావు. ఇవి అన్ని పురుషుల మనస్సును చెడగొట్టును. రాజు నిన్ను తృప్తి పరచుటకు, నీవు నాకు అందఱి కన్న యిష్టమైన దానివని చెప్పను. కాని కౌసల్యాదేవి ఏది చెప్పిన అది చేయును. 14 లేక 15 రోజుల నుండి రాజ్యాభిషేకమునకు ఏర్పాట్లు జరుగుచున్నవి. కాని నీకు తెలియనే తెలియదు. ఇది నీవు గమనించావా? నేను ఇది విన్నప్పటి నుండి నాకు పగలు ఆకలి వేయుట లేదు. రాత్రి నిద్రపట్ట కున్నది. రాముడు రాజయిన తరువాత లక్ష్మణుడు మంత్రి యగునని, భరతుని జైలులో వేయుదురని కూడ విన్నాను. అప్పుడు నీవు కౌసల్యాదేవికి దాసీవై అయోధ్యలో ఉందువు గాని, నాకేమీ స్వార్థము లేదు కాని నీకు చెడు జరుగుట నేను చూడలేను. అయినా నీవు కోరుకొన్నట్లయితే ఈ క్లిష్టపరిస్థితిని తొలగించుకొనవచ్చును. షరతులు నీచేతిలో నున్నవి. దశరథుడు నీకివ్వవలసిన రెండు వరములు, ఈ రోజు అడుగుము. ఆ రెండు వరములను నీవు ఉపయోగించుకొనుము. ఈ అవకాశమును జారవిడువద్దు అని చెప్పెను.

కైకేయి రెండు వరములు నేను ఏమి అడిగనవి అడిగెను. మంథర మొదటి వరంగా రాజ్యాభిషేకం, భరతునికి చేయుమని, రెండవ వరంగా రాముని 14 సం.లు అరణ్యవాసమునకు పంపవలసినదిగ అడుగవలసిన దని చెప్పెను.

మంథర మొదట వనవాసము అడుగవద్దని అది విన్న రాజుకు మూర్ఛ వచ్చును అప్పుడు రెండవ వరం అడుగకుండ ఉండిపోవునని, దశరథునితో పని చాలజాగ్రత్తగా జరిపించుకొనవలయునని, ఆయన రామునిపై ఒట్టుపె ట్టిన ఈ వరములు అడుగవలయునని, లేకున్న రాజు మార్చుకొనునని, ముసలి రాజుపై ఏమీ నమ్మకము లేదు ఒకవేళ ఆయన చెప్పలేదని కూర్చున్న మనపని చెడిపోవునని, విపులీకరించి చెప్పెను.

మంథర మాటలు నిజం. దశరథుడు రాముని తనకు కనపడకుండ దూరము పంపుటకు యిష్టపడడు. కైకేయి తృప్తి చెందెను. ప్రసన్నురా లయ్యెను. ఆమె ఈ రోజు రాజు ఎప్పుడయిన వచ్చిన నేను నటించి ఈ రెండు వరములు అయినను కోరెదనని ఆలోచించెను. వెంటనే తన ప్రయత్నం చేయుటకు పూనుకొనెను. కైకేయి వెళ్ళి వస్త్రాభూషణ ములు తీసి, నేలపై పడుకొని దుఃఖించు చుండెను. కైకేయికి మంథర యొక్క చెడ్డ స్నేహము లభించెను. చెడ్డ స్నేహము వల్ల మనిషి చెడి పోవును. భగవంతుడు ఎవరిపై దయుతల్చునో, వారి సంపదకు నష్టము జరుగదు. వారు సత్సంగము చేయుదురు. భోగము పశువులు మరియు పక్షులు కూడ పొందును. సంసారపు సుఖము భగవంతుని కృపవలన కలుగదు. కాని సత్సంగము మరియు శాంతి భగవంతుని కృపవలన లభించును.

పిల్లవాడు పుట్టినప్పుడు అతనికి ఎట్టి అలవాటు ఉండదు. పెద్దవా డైన కొలది కుటిలత నేర్చుకొనును. ప్రభువు కృప వలన సత్సంగము లభించును. కాని చెడ్డ సహవాసం నుండి తప్పించుకొనుట మీయిష్టంపై ఆధారపడి యుండును. చెడ్డ సహవాసమనగా ఎక్కువ కామము కల్గుట, అధిక లోభము, మరియు నాస్తికునితో కలియుట. సంసార సుఖములో విరక్తి కలిగి యుండుము, మరియు డబ్బును సద్వినియోగము చేయుము.

మోహబంధంలో ఇరుకు కొనవద్దు.

మీరు సరిగా వినియోగించని దానిని మీ సంతానము సద్వినియోగ పరచుకొనుట కొనుట తప్పు. కోర్కెల వలన మనుష్యుడు ఇంద్రియము లకు దాసుడగును. జితేంద్రియుడైన మహా పురుషుడు కలిసిన వానితో సత్సంగము చేయుము లేక రామనామము జపము చేయుము. రామా యణ పఠనము చేయుము.

## 41. రెండు వరముల నిచ్చుట :-

దశరథునకు రోజు రాచకార్యములు చూచిన తరువాత, సాయంత్రం రాణి కైకేయి యొక్క భవనమునకు వచ్చు అలవాటు కలదు. మహారాజు వచ్చినప్పుడు కైకేయి ఆరోజు హారతి యిచ్చుటకు రాలేదు. మహారాజుకు కైకేయి కోపగృహంలో నేలపై పడుకొన్నదని తెలిసెను. దశరథుడు వెంటనే అచ్చటకు వెళ్ళి కైకేయిని నీకు ఏమయినదని అడిగెను. నీవు చెప్పబట్టే కదా, నేను రామునికి రాజ్యాభిషేకం నిర్ణయించినది అనెను.

కైకేయి ఇది విని చాల కోపగించెను. శాస్త్రములలో స్త్రీకి ఎక్కువ లోబడి యుండుట, పాపము కొనుక్కొన్నట్లే అగునని వ్రాయబడినది. దశరథుడు కైకేయి ఆధీనంలో నుండును. భరతుడు, శత్రుఘ్నుడు వెంట ఉన్న మహారాజు కైకేయి ఆధీనంలో ఉండడు. ఈ ఇద్దరు కుమా రులు దశరథునికి దూరంగా వెళ్ళినప్పుడు ఆయన కైకేయికి లోబడును. దశరథుడు కైకేయిని గౌరవించును. నీకోర్కె ఏమి నేను, ఈ మొత్తం రాజ్యము, సంపత్తి, నీ ఆధీనములో నున్నవి. నీ కోర్కె ప్రకారము నేను ఏదయినా చేయుటకు సిద్ధముగా నున్నాను. ఈ రోజు వరకు నేను రాముని మీద ప్రమాణము చేయలేదు. ఎందుచేతననగా అతను నాకు ప్రాణము కన్న మిన్న. కాని ఈ రోజు రామునిపై ప్రమాణం చేసి చెప్పుచున్నాను, నీవు ఏది అడిగిన అది యిస్తాను, అని దశరథుడు చెప్పెను.

అప్పుడు కైకేయి నిజంగా మీరు నేను ఏది అడిగితే అది యిస్తారా? అని అడిగెను. "ఇది రఘుకులం యొక్క మర్యాద. నా మాట ఎప్పుడూ

అసత్యము కాదు" అని దశరథుడు చెప్పెను.

కైకేయి నాకు రెండు వరములు మీరు తీర్చ వలసి యున్నవి. వాటిని అడగవలయును. రాజు రెండు ఏమిటి? నాలుగు అడుగుమని చెప్పెను. కైకేయి మొదటి వరంగా రామునికి బదులు భరతునికి రాజ్యాభిషేకం చేయువలయును. రెండవ వరంగా రాముడు నార వస్త్రములు ధరించి 14 సం.లు వరకు అడవికి వెళ్ళవలయును అని చెప్పెను.

రెండవ కోర్కె విని దశరథుని హృదయం వణకెను. ఆయన కంగారు పడుతూ భరతునికి రాజ్యాభిషేకం చేయుటకు సిద్ధంగా ఉన్నాను. కాని రాముని నీవు అడవికి ఎందుకు పంపుచున్నావు? అతను నీకు ఏమి అన్యాయం చేసినాడు? ఇప్పుడు నేను ఎక్కువకాలం బ్రతుకు వాడను కాను. నీవు నన్ను రాముని వియోగంతో బాధపెట్టవద్దు. రోజు నీవు శ్రీరాముని పొగడుచున్నావు, ఈ రోజు నీకు ఏమయినది? అనెను.

కైకేయి నిష్ఠూరంగా దశరథుని తిరస్కరించుతూ రఘుకుల మర్యాద ననుసరించి వాగ్దానమును చెల్లించకున్న మీరు నరకమునకు వెళ్ళవలసి యుండునని చెప్పబడినదని చెప్పెను. దశరథుడు రాముడు నేను చెప్పిన వెంటనే అడవికి వెళ్ళుటకు ఒప్పుకొనును. కాని నా ప్రాణం అతని వెనుక వెళ్ళిపోవును, అనెను.

ఎంత నచ్చజెప్పినప్పటికి కైకేయి వినలేదు. అప్పుడు దశరథుడు నిరాశ చెంది, నాపై దయదల్చుము నేను రాముని తీసికొని అయోధ్య నుండి బయటికి వెళ్ళి పోవుదును. కాని నారాముని నానుండి దూరం చేయుటకు ఎందుచేతననగా 14 సం.ల తరువాత రామునికి రాజ్యాభిషేకం జరుగునప్పుడు దానిని చూచుటకు నేను బ్రతికి ఉండను. భరతుడు రాజగుటకు సిద్ధం కాడు. నీకు అవమానం కల్గును. అప్పుడు నీకు పశ్చాత్తాపం కల్గును. అందుచేత నీవు నా మాట ఒప్పుకొనుమని చెప్పెను.

కైకేయి చివరకు ఏమీ ఒప్పుకొనదు. అప్పుడు దశరథ మహారాజు, సూర్యదేవుని ఈరోజు మీరు ఉదయించవద్దని, లేకున్న నారాముడు అడవికి వెళ్ళి పోవునని ప్రార్థించెను. దశరథుడు తన నోటితో నీవు అడవికి

వెళ్ళమని చెప్పలేదు. కాని కైకేయి రామునికి చెప్పెను. దశరథుడు, శంకరునితో, ఓ భగవంతుడా! నారామునికి నన్ను విడచి అడవికి వెళ్ళకుండునటువంటి బుద్ధి ప్రసాదించు స్వామీ! అని ప్రార్థించెను. దశరథుడు చాలకంగారు పడెను. మరియు అతనికి రాత్రంతా నిద్ర రాలేదు. ఆయున లోలోపల చాల వికలత చెందెను. ఆయువ ఆవేదనకు, బాధకు మరి ఏదీ సమానము కాదు.

అయోధ్య ప్రజలు రాముని రాజ్యాభిషేకం చూచుటకు చాల ఉత్సాహముగ నుండిరి. తెల్లవారగానే రాజభవనం ద్వారం వద్దకు చాలమంది వచ్చిరి. దశరథ మహారాజు ప్రతిరోజు 4 గం.లకు లేచును. 4 గం.లకే లేచి ధ్యానం మరియు జపం చేయును. మీరు కూడ అట్లు చేసిన ఈశ్వరుని దయకు పాత్రులగుదురు. మరియు భగవంతుడు మిమ్ము పాపములు చేయకుండ కాపాడును.

మహారాజునకు ఇప్పుడు సూర్యోదయము కానున్నదని తెలిసెను. ఒక సేవకుడు వచ్చి దశరథ మహారాజు మూర్ఛిల్లి ఉండగా చూచెను. సేవకుడు కైకేయిని మహారాజు ఎందుకు మేల్కొనలేదని అడిగెను. కైకేయి రాత్రి ఆయునకు పూర్తిగా నిద్రలేదు. మరియు "రామరామ" అని పలుకు చుండెను. నీవు త్వరగా రాముని పిలుచుకొని రమ్ము అని చెప్పెను. ఈ లోపల ఈ వార్త రాజ భవనములో వ్యాపించెను. మంత్రిగారికి కబురు అందినది. ఆయున వెంటనే పరుగెత్తి వచ్చెను. రాముని దగ్గఱకు మంత్రి వెళ్ళినప్పుడు, రాముడు మీరు ఇంత త్వరగా ఎందుకు రావలసి వచ్చినదని అడిగెను. తండ్రిగారు మిమ్ము తలచు కొను చున్నారు. త్వరగా రమ్ము అని మంత్రి చెప్పెను. రాముడు పరుగెత్తి కైకేయి మందిరమునకు వెళ్ళెను. అందరు ఆశ్చర్యంగా చూచుచుండిరి. రాముడు కైకేయిని, నాన్నగారు ఎందుకు నిరుత్సాహంగా కనబడుచున్నారు అని అడిగెను. అప్పుడు కైకేయి రామునితో మీ తండ్రి గారి దుఃఖమునకు నీవు కారణం కాదు. నేను ఆయునను రెండు వరములు అడిగినాను. వాటిలో నీకు 14 సం.లు అరణ్యవాసం మరియు భరతునకు రాజ్యాభిషేకం ఉన్నవి. ఇంతే దీని మూలంగా ఆయునకు నిద్ర రాలేదు.

దుఃఖముతో స్పృహలేని వానివలె పడి ఉన్నారు అని చెప్పెను.

రాముడు కైకేయికి నమస్కరించి, అమ్మా భరతుని కంటే మీకు నా మీదనే ప్రేమ ఎక్కువ. నాకు ఋషి-మునులతో సత్సంగము కల్గుటకు శుభము కల్గుటకు, నీవిట్లు అడవికి నన్ను పంపుచున్నావు. నా తమ్ముడు భరతుడు రాజగునని విని నాకు చాలసంతోషముగా నున్నది. ఇవి అన్నియు మామూలు సంగతులే, తండ్రిగారు ఎందుకింత దుఃఖించు చున్నారు? అని చెప్పెను.

దుఃఖించుచున్న దశరథునకు రాముడు నమస్కరించగా, ఆయన ఏడ్చు చుండెను. మరియు రాముని గట్టిగా ఆలింగనము చేసికొనెను. రాముడు తండ్రితో "మీరు ధర్మ దురంధరులని, ఆపద సమయములో మహాపురు షులు ప్రతిజ్ఞాపాలనము చేయుదురని, 14 సం.లు ఇట్లే తిరిగి వచ్చునని చెప్పెను. మీ యొక్క ఆశీర్వాదము వలన అరణ్యంలో కూడ నాకు శుభము కల్గును. మరియు తరువాత నేను మీకు నమస్కరించుటకు వచ్చుదును" అని చెప్పెను.

దశరథుడు ఏమీ చెప్పలేకపోయెను. ఆయన మనస్సులోని కోర్కె ఏదోవిధంగా రాముడు అడవికి వెళ్ళకూడదని, ఆయన హృదయం నేను రామునితో ఎలా చెప్పను? నామాట అబద్ధమయినా సరే! రామా! ఎట్లయినా నీవు ఇక్కడే ఉండు ఎందుచేతననగా నీవు వెళ్ళి పోయిన నాప్రాణం కూడ వెళ్ళి పోవును అని చెప్పవాడగెను. కాని దశరథుడు ఏమీ మాట్లాడలేక పోయెను. కళ్ళ నుండి అశ్రుధారలు కురియుచుండెను.

తండ్రి గారికి నమస్కరించి రాముడు తల్లి కౌసల్య వద్దకు వచ్చెను. ఇప్పటి వరకు కౌసల్యకు ఇది ఏమీ తెలియదు. ఆమె ఈరోజు రాముని రాజ్యాభిషేకం కానున్నదని భావించుచున్నది. ఇందులకై ఆశీ ర్వాదం తీసుకొనుటకు వచ్చెనని, నీవు త్వరగా వచ్చావు మంచిదయింది. రాజ్యాభిషేకముకు ముందు కొంచెము తిను అని కౌసల్య చెప్పెను. దానికి రాముడు అమ్మా, నాన్నగారు నాకు అడవిరాజ్యం యిచ్చారు అని చెప్పెను. కౌసల్యాదేవి వ్యాకులత చెంది చాల దుఃఖించెను, తరువాత

ధైర్యము తెచ్చుకొని, కుమారా! మహారాజునకు నీపై అపారమైన ప్రేమ అటువంటప్పుడు నీకు ఒక్కసారిగ అరణ్యవాసం ఎట్లిచ్చెను? నీవు అడవికి వెళ్ళవలసి యున్న వెళ్ళవచ్చు. దానికి నాకు విచారము లేదు. కాని నీ జనకుడే నీ వియోగం సహించలేరు. అడవిలో వనదేవత నిన్ను రక్షించును. నాకు కూడ నీవెంట రావలయునని కోర్కె కలుగుచున్నది. కాని పతివ్రతా ధర్మము నన్ను విరోధించుచున్నదని రామునితో చెప్పెను.

సీతకు తెలిసిన ఆమె వచ్చెను. కౌసల్యకు సీత యింటిలో ఉండవ లయుననెడి కోర్కె కలదు. రాముడు సీతతో, తల్లి-దండ్రులకు సేవ చేయుటకు నీవు ఇచ్చటనే యుండవలయునని చెప్పెను. అడవిలోని కష్టములు నీవు సహించలేవు అనెను. అప్పుడు సీత నాథర్త లేకుండ స్వర్గలోక సుఖమైన నాకు నరకంతో సమానమే! నేను అడవిలో ఉండి మీకు సేవ చేస్తాను, నన్ను విడువకండి. నేను మీకు తోడుగా వెంటబడి వచ్చెదను. 14 సం.ల తరువాత మీరు అడవి నుండి తిరిగి వచ్చునప్ప టికి, ఈ సీత జీవించి ఉంటుందని, నమ్మక మున్నప్పుడే మీరు నాకు ఇచ్చట ఉండుటకు ఆజ్ఞ యివ్వండి అని రామునితో పల్కెను. ఎంత నచ్చజెప్పినప్పటికి రాముని వెంట వెళ్ళుటకే సీత సంసిద్ధురాలయ్యెను. అప్పుడు రాముడు సీతాదేవిని అడివికి వెంట తీసికొని వెళ్ళుటకు ఒప్పు కొనెను.

లక్ష్మణునకు వార్త తెలిసి పరుగెత్తు కొని వచ్చెను. ఆయన కొంచెము కోపముగా రామునితో మీ యొక్క రాజ్యాభిషేకం నేను చేస్తానని చెప్పసా డగెను. అప్పుడు రాముడు ప్రియమైన తమ్ముడా! ఈ జీవితం మిథ్య, యువ్వనం క్షణ భంగురం అడవిలోనికి వెళ్ళిన ఋషి మునుల యొక్క సత్సంగము లభించును. ఇటువంటి మంచి అవకాశము లభించునప్పుడు, నీవు ఎందుకు కోపగించుకొనుచున్నావు? కోపగించుకొన్న పుణ్యం నశిం చునని వివరించెను.

రాముడు ఉపదేశించగా లక్ష్మణుడు, మీరు అనుమతించండి. నేను కూడ మీ వెంట వచ్చెదనని చెప్పెను. రాముడు లక్ష్మణా! నీవు తల్లి దండ్రుల సేవ చేయుటకు, ఇంటి వద్ద ఉండమని చెప్పెను. లక్ష్మ

ణుడు మీరే నాతల్లి-తండ్రి అని పలికెను. చివరకు రాముడు నీవు సుమిత్ర అమ్మ అనుమతి తీసికొని రమ్మని చెప్పెను. సుమిత్ర లక్ష్మణుని తో కుమారా! నీకు ఒక్కడికే సేవ చేసికొను భాగ్యము కల్పించుట కొరకే రాముడు అడవికి వెళ్ళుచున్నాడు. ఆయన అయోధ్య మరచిపోవునట్లుగ సేవచెయ్యి, ఎవరి కుమారుడు రాముని సేవకుడగునో, ఆమె పుత్రవతిగాను, సౌభాగ్యవతియగు స్త్రీగాను పరిగణింపబడును. ఆ సమయంలో లక్ష్మణుని భార్య ఊర్మిళ అచ్చటికి వచ్చెను. ఆమె తన భర్త తనను వెంట తీసికొని వెళ్ళవలెనని కోరుటలేదని తెలిసికొనెను. నేను ఆక్షేపించుట ఎందులకని భావించెను. లక్ష్మణుడు కూడ ఏమి చెప్పలేదు. ఆయన పరుగెత్తి రాముని వద్దకు వెళ్ళిపోయెను.

## 42. అరణ్యమునకు వెళ్ళుట :-

అయోధ్య ప్రజలు కైకేయి ద్వారా జరిగిన యీ అనర్థం విని చాల క్షోభపడిరి. వారికి చాల బాధ కలిగెను. అందరు విచారంతో మేము కూడ, రామునితో అడవికి వెళ్ళెదమని చెప్పసాగిరి.

రామలక్ష్మణులు, మరియు సీత కైకేయి భవనమునకు వచ్చిరి. తండ్రి గారితో ఇప్పుడు మాకు అనుమతి యివ్వండని కోరిరి. అప్పుడు కైకేయికి చాల కోపము వచ్చెను. ఆమె రామునితో మీ తండ్రి మీకు ఎప్పటికీ అనుమతి యివ్వరు. కాని నేను ఇస్తున్నాను, అని చెప్పెను. కైకేయి నార చీరలు తెచ్చెను. సీతకు కూడ నార వస్త్రములు యిచ్చెను. ఆ సమయంలో వశిష్ఠుడు అక్కడకు వచ్చెను. ఆయన సీతాదేవి చేతి నుండి నారవస్త్రములు లాగుకొనెను. మరియు కైకేయితో, నీవు అరణ్య వాసం రాముడు చేయువలెనని కోరితివి, సీత కొరకు కాదు. మా కోడలు ఈ విలువగల బట్టలు, విభూషణములతోనే వెళ్ళునని చెప్పెను.

రామలక్ష్మణులు జానకి కూడ కైకేయి మాతకు నమస్కరించి, బయటకు వచ్చిరి. అప్పుడు దశరథుడు మంత్రితో చివరికి అడవికి వెళ్ళవద్దని తండ్రిగారి కోర్కెగా రామునికి చెప్పమని చెప్పెను. రథంలో కూర్చుండ

బెట్టుకొని తీసికొని వెళ్ళు. నాల్గు రోజులు అందరిని అడవిలో త్రిప్పి మరల అయోధ్యకు తీసికొని రమ్ము. ఒకవేళ రాముడు రాకున్నట్లయిన సీతను తప్పని సరిగా తీసికొని రమ్ము. ఆమెను చూసి అయిన నేను కొన్ని రోజులు బ్రతక గలను అని మంత్రితో పలువిధముల చెప్పెను.

రాముడు బయటకు రాగానే చాలమంది గుంపుగా చేరిరి. ఎవ్వరికి అయోధ్యలో ఉండుట మంచిదనిపించలేదు. రథము కదిలిన వెంటనే, దాని వెంబడి పరుగెత్తసాగిరి. ప్రజలు ఎక్కడ రాముడుండునో అదే అయోధ్య అని చెప్పదొడగిరి. అయోధ్య ప్రజలు, రామునిపై చాల ప్రేమ, ఆత్మీయత కల్గియుండిరి.

రాముడు అందఱకు నచ్చచెప్పెను. కాని ఎవరు ఒప్పుకొనలేదు. సాయంకాలము అందఱు తమసా నది ఒడ్డున బసచేసిరి. అందఱికి నిద్ర వచ్చెను. మధ్యరాత్రి రాముడు మంత్రి సుమంత్రునితో ఇప్పుడు అందఱు నిద్రించుచున్నారు. మనం ఇక్కడ నుండి త్వరగా ప్రయాణం చేయువలయును. ఎవ్వరికీ, మనం ఏ ప్రదేశమునకు వెళ్ళినది తెలియకుండ ఉండునట్లు రథమును నడపమని చెప్పెను.

ఉదయం ప్రజలు మేల్కొన్న తరువాత రాముని చూడలేక పోవుట వలన, అందఱు రోదించుచూ, అయోధ్యకు తిరిగి వెళ్ళిరి.

ఉదయమునకు రామలక్ష్మణులు మరియు జానకి శృంగవేరి పురము దగ్గరకు వచ్చిరి. అచ్చట పల్లెరాజు గుహునకు వార్త తెలియుట తోడనే, సీతారాములకు స్వాగతం చెప్పుటకు వచ్చెను. ఆయన రామునితో యీ రాజ్యం మీ పాదముల వద్ద సమర్పించు కొనుచున్నానని చెప్పెను. నేను మీ యొక్క సేవకుడను. మీరు ఇచ్చటనే ఉండండి. సుఖంగా ఉండండి అని పలికెను. అప్పుడు రాముడు నేను ఏ గ్రామములోను 14 సం. ల వరకు నివసించ కూడదని చెప్పెను.

గంగానది ఒడ్డున చెట్టు క్రింద అందఱు బసచేసిరి. రాత్రి దర్భగడ్డితో రెండు పక్కలు తయారు చేయుబడెను. లక్ష్మణుడు నేను రాత్రి పూర్తిగా

రామునికి కాపలా కాసెదనని నిశ్చయించుకొనెను. సీతారాములు దర్భతో తయారయిన పక్కలపై పడుకొని నిద్రించుట చూచి గుహునకు చాల దుఃఖము కల్గెను. ఆయన కైకేయిని నిందించెను. అప్పుడు లక్ష్మణుడు గుహునకు చేసిన ఉపదేశమునకు లక్ష్మణ గీత అని పేరు.

సుఖదుఃఖములు మనయొక్క కర్మ ఫలము కనుక జ్ఞాని ఎవరిపైన దోషారోపణ చేయడు. సుఖదుఃఖములు ఒకదాని వెనుక ఒకటి నిలచి ఉండును. అట్లా అనుకొని జ్ఞాని సుఖము కలిగినప్పుడు ప్రసన్నుడు కాడు మరియు దుఃఖము కల్గినప్పుడు విచారించడు. ఎవరో మనకు కష్టం కల్గించుచున్నారన్న ఆలోచన వల్ల మనలో ఇతరులపై రాగద్వేషములు కల్గును.

రాముడు అనంత స్వరూపుడు. కౌసల్యాదేవికి, కైకేయి రామునికి వనవాసం ఇచ్చినదని వినినప్పుడు, ఆమెకు విచారము కల్గెను. రాముడు ఆమెతో, అమ్మా! ఇది నా యొక్క కర్మ ఫలము. పరశురామావతారములో నేను అమ్మకు కష్టం కలిగించాను. రేణుక జమదగ్ని ఋషి భార్య, గంధర్వ కన్యలను చూసి, ఆమె మనస్సులో వికారము కల్గెను. ఋషి పరశురామునితో, మీ అమ్మ పాపి, ఆమెను చంపుమని ఆనతిచ్చెను. అందువలననే ఈజన్మలో కైకేయి మాత నాకు దుఃఖము కల్గించినది. అని చెప్పెను. రామావతారములో, భగవంతుడు చంపిన టువంటి వాలి, కృష్ణావతారంలో బోయగా వచ్చి, భగవంతునిపై బాణం వేసెను. చేసిన కర్మల ఫలము అనుభవించవలసియే యుండును.

శ్రీరాముడు ప్రాతఃకాలమున లేచెను. వటవృక్షము యొక్క పాలు తెప్పించెను. మరియు రాముడు వెంట్రుకలను కొప్పుగా చేసి తపస్వి యొక్క వేషము ధరించెను.

గంగ దాటుచుండిరి. రాముడు మంత్రి సుమంత్రునితో మీరు అయోధ్యకు తిరిగి వెళ్ళి తండ్రి పాదములకు నా నమస్కారములని చెప్పమనెను. అప్పుడు మంత్రి, ఈ సీతాదేవి నావెంటవచ్చిన దశరథునకు కొంత ఊరటకల్గునని చెప్పెను. కాని సీత జనకపురి మరియు అయోధ్య

వైభవము చూసినాను. ఎచ్చట నా భర్త ఉండునో అక్కడ ఉండుట నా ధర్మమని చెప్పెను.

గంగ దాటించుటకు నావ నడుపువాడైన గుహుని లక్ష్మణుడు పిలి పించెను. అతడు, "రాముని పాదములలో రాతిని స్త్రీగా మార్చగల శక్తి గలదు. నా పడవ కర్రతో చేసినది. ఈయన పాదస్పర్శ వలన నా నావ స్త్రీ అయిన నేను కుటుంబపోషణ ఎలా చేయగలను? అందుచేత నాకు రాముల వారి పాదములు కడుగుటకు అనుమతి యివ్వండి. అప్పుడే నేను పడవలో కూర్చొనగలను", అని చెప్పెను.

రామాయణంలో ఒకచోట, రాముడు అంతఃపురములోనికి వెళ్ళునప్పు టికి, లక్ష్మణుడు అంతకు ముందు నుంచి, అచ్చట కూర్చొని యుండెనని చెప్పబడినది. సీత వెనుక వచ్చుచుండెను. లక్ష్మణునితో పాదసేవ చేసే అధికారం నాదని చెప్పెను. అప్పుడు సీతాదేవి రామునితో లక్ష్మణుని ఇచ్చట నుండి వెళ్ళమని చెప్పండనెను. రాముడు వశిష్ఠుని నిర్ణయం మనమందరము శిరసావహించ వలయునని చెప్పెను.

రెండవరోజు సీత మరియు లక్ష్మణుడు వశిష్ఠుని ఆశ్రమమునకు వెళ్ళిరి. అప్పుడు వశిష్ఠుడు, సీతాదేవితో లక్ష్మణుడు జితేంద్రియుడని నిర్వికారు డని చెప్పెను. శ్రీ రాముని కుడిపాదం యొక్క సేవ ఆయనను చేయనిమ్మని, ఎడమ పాదం యొక్క సేవ నీవు చేయుమని చెప్పెను. రాముని రెండు పాదముల సేవకు అధికారులను ముందే నిర్ణయిం చెను. ఇది వశిష్ఠుని ఆనతి. ఈ రోజు పల్లెవాడు రెండు పాదములసేవ చేయగోరుచున్న ఇతనిది విలక్షణమైన భక్తి.

పల్లెవాడు పరుగెత్తి కర్రతెడ్డు తెచ్చెను. వనవాసములో 14 సం.లు రాముడు ఎటువంటిలోహపు పాత్రను ముట్టుకొనలేదు. అన్నం తినలేదు. ఈ పల్లెవాడు పూర్వజన్మలో క్షీరసముద్రంలో తాబేలు అయి ఉండెను. శ్రీమన్నారాయణుని చరణ సేవ చేయు భాగ్యం ఆకచ్ఛపమునకు లభిం చలేదు. అప్పుడు లక్ష్మీదేవి భగవంతుని పాదసేవ చేయుచుండెను. ఆమెయే ఇప్పుడు సీతగా అవతరించినది. శేషనాగు కూడ చరణసేవ

చేయుచుండెను. అది ఇప్పుడు లక్ష్మణుని రూపంలో వచ్చెను. తాబేలు ఇప్పుడు పల్లెకాపుగా వచ్చెను.

పల్లెవాడు సీత మరియు లక్ష్మణులతో, ఆరోజు మీరిద్దరు నన్ను ప్రభువు యొక్క పాదసేవ చేయ నివ్వలేదు. ఇప్పుడు మీరిద్దరు చూస్తూ ఉండండి నేను ప్రభువు యొక్క పాదసేవచేస్తున్నానని చెప్పెను.

సీతకు, చదువులేని ఈ పల్లె వానికి రామునిపై గల ప్రేమను చూచి, ఆశ్చర్యము కల్గెను. అప్పుడు ప్రభువు ఇతనికి ఏదయిన బహుమతి ఇవ్వవలెనని యోచించెను. వెంటనే సీత తన చేతి ఉంగరము తీసి రామునికి యిచ్చెను. రాముడు పల్లెవానికి ఇవ్వబోయెను. అప్పుడు పల్లెవాడు నాది మరియు మీది ఒకే జాతి అయినప్పుడు నేను బహుమానం ఎలా తీసికొనగలనని చెప్పెను.

లక్ష్మణునకు ఇది విని కోపం రాగా, ఏవేమి వాగుచున్నావు? నీది మరియు మాది ఒక జాతి కాదు అని చెప్పెను. అప్పుడు పల్లెకాపు. "నాది మరియు నీది ఒక జాతి కాదు నిజమే! కాని రామునిది, నాది ఒక జాతియే, నేను ప్రజలను గంగ దాటించుచున్నాను. రాముడు ప్రజలను సంసార సాగరము నుండి దాటించుచున్నాడు. నేను గంగానదిపై పడవవాడిని. ప్రభువైన రాముడు సంసార సాగరమునకు నావికుడు. ఇప్పుడు తెలిసికొనుమని" పలికెను.

గంగ దాటి, రామలక్ష్మణులు మరియు సీత ముందుకు వెళ్ళు చుండిరి. నడచుటలో కూడ మర్యాద, వినయము ఉండెను. లక్ష్మణుడు సీతా రాముల పాదములకు తగలకుండ నడుచు చుండెను. రాముడు క్రమము తప్పించెను. ముందు లక్ష్మణుడు, అతని వెనుక సీత మరియు అందరి కంటె చివర రాముడు ఈ విధముగ వెళ్ళు చుండిరి. బస చేసిన ప్రతిచోట ప్రజలు, సీతకు నమస్కరించి స్వాగత సత్కారములు పలికిరి.

తరువాత రఘునాథుడు ప్రయాగ వెళ్ళెను. ముగ్గురు త్రివేణిలో

స్నానం చేసిరి. భరద్వాజ ముని ఆశ్రమమునకు వెళ్ళిరి. భరద్వాజ ముని ప్రేమతో అందరిని ఆహ్వానించెను. ఈ రోజు వరకు నేను చేసిన తప స్సునకు ఫలితం ఇప్పుడు నాకు లభించినదని, అన్ని పూజల యొక్క, తపస్సాధన యొక్క ఫలము ప్రభుదర్శనమని భరద్వాజ ముని చెప్పెను.

రెండవ రోజు రాముడు ముందుకు ప్రయాణము చేయుటకు సిద్ధ మయ్యెను. భరద్వాజుడు తన నలుగురు శిష్యులను వెంట పంపెను. ప్రభువు వాల్మీకి ఆశ్రమమునకు వెళ్ళెను. వాల్మీకి రామరామ కు బదులు మరా మరా అని జపము చేసెను. అయినప్పటికి ఆయన ఋషి అయ్యెను. రాముడు మేము ఉండుటకు స్థలం చూపించమని అడిగెను. అప్పుడు వాల్మీకి, "మీరు ఎచ్చట లేరో చెప్పండి. మీరు సర్వవ్యాపి మరియు సర్వాంతర్యామియై జగత్తులో అన్ని చోట్ల సాక్షి రూపంలో ప్రకాశించుచున్నారు" అనెను. తరువాత వాల్మీకి లౌకిక నియమమునననుసరించి, మీరు చిత్రకూటము మీద ఉండమని చెప్పెను.

రామలక్ష్మణులు, జానకీ దేవి చిత్ర కూటమునకు వెళ్ళిరి. చుట్టు ప్రక్కలనున్న జనులు రామ దర్శనమునకై వచ్చుచుండిరి. మరియు మేము మీ సేవకులమని చెప్పిరి. మీరు సెలవిచ్చిన విధముగ మేము సేవచేసెదము. అందరు ప్రభువు మరియు అమ్మపై గల భక్తితో నిండియుండిరి.

సంసారముపై చింతన చేసిన పాపము కల్గును. కాని ఆ పాపము పరమాత్మను తలచుట వలన వదలును. జ్ఞాని ఎల్లప్పుడు పరమాత్మను ధ్యానించును. మనస్సుకు ఎప్పుడు అవకాశము లభించిన అది అప్పుడు సంసారమును స్మరించును. ఈ మనస్సు కోతి వలె చంచలమైనది. దీనిని ఎల్లప్పుడు భగవత్ భక్తిపై నుంచండి.

శరీరము నుండి ఆత్మ ఎప్పుడు వెళ్ళిపోవునో అప్పుడు జనులు ఈ శరీరమును ఇంటిలో నుంచరు. దేహదృష్టి ఉంచకూడదు. ఆత్మ పరిశీల నాదృష్టితో, ఆత్మీయ భావముతో, అందరితోను ప్రేమగా నుండుము. భగవత్ భావముతో వ్యవహరించుము.

పాపమంతయు శరీర చింతన వల్లనే జరుగుచున్నది. పరమాత్మ అందరికి కర్మానుసారం యిచ్చును. కాని కొంత మందికి ఎక్కువ, కొంత మందికి తక్కువ కన్పించును. వాస్తవముగా భగవంతుడు అందరి లెక్క సమానముగా నుంచును.

మనస్సు దీపము వంటిది. దీపముతో మీరు కావాలన్న దొంగతనం చేయవచ్చు కోరుకున్న రామాయణం చదవవచ్చు. దీపమునకు ఎవరి పైన రాగద్వేషము లుండవు. మీరు పాపము చెయ్యండి లేక భగవంతుని స్మరించండి. ఆత్మను సాక్షిగా చేసికొన్నప్పుడు, నామనస్సు చెడిపోయి నదా లేక నా మనస్సులోనికి పాపము వచ్చినదా? అనే దానికి అర్థం లేదు. అప్పుడు మనస్సుకు విశదపరచుము, మరియు వశములో నుంచుకొనుము. భగవంతుని నా మనస్సు సంసారములో బంధింపబడ కూడదని ప్రార్థించుము. మందిరంలో భగవంతుని దర్శించి బయట కూర్చొనుట ఆచారము, భగవంతుని స్వరూపమును చింతించుట కొఱకై కూర్చొనుటయే. అక్కడ విశ్రాంతి తీసికొనుటకు కూర్చొన వలసిన పని లేదు. దర్శనం చేసికొనిన తర్వాత భగవంతుని తిన్నగా మీ మనస్సులోనికి తీసి కొని వెళ్ళండి. భగవంతుడు మీ మనస్సులో నిలచినప్పుడే కృతార్థులగుదురు.

చిత్రకూటము దివ్యభూమి. అచ్చట అత్రి ఋషి ఆశ్రమం కలదు. ఆ ఆశ్రమంలో నుండే, మందాకినీ నది పుట్టినది. చిత్రకూటములో తులసీదాసుకు కూడ రఘునాథుని దర్శనమయ్యెను.

మీ చిత్తమును చిత్రకూటమువలె పవిత్రముగా తయారు చేసికొనిన, మీ హృదయంలో సీతారాములు సదా విరాజిల్లుదురు. పదే పదే పలు సార్లు ఋషులు, మునులు రాముని దర్శించు కొనుటకు రోజు చిత్రకూటమునకు వచ్చుచుండిరి. జగత్తు మొత్తం శ్రీరాముని యొక్క నామమును జపం చేయు చుండగా, రాముడు, భరతుని జ్ఞప్తికి తెచ్చుకొనెను.

భగవంతుడు మిమ్ము గుర్తుంచుకొనునట్లు సేవ, స్మరణ చేసినప్పుడు, మీకు శాంతి లభించును. కృష్ణుడు అవతారం చాలించునప్పుడు, విదురుని 3 సార్లు గుర్తుంచుకొనెను. భగవంతుడు ఎవరిని తనవారుగా

భావించునో, వారి జీవితం ధన్యంకావింపబడును. మనుష్యుడు మందిరమునకు వెళ్ళి భగవంతునితో నేను మీ వాడినని చెప్పును. కాని యింటికి వచ్చి భార్యతో నేను నీ వాడినని చెప్పును. ఎవరైతే మందిరంలో భగవంతుని వారో, వారు యింటికి వచ్చి ఇతరుల వారగుదురు. అందుచేత అటువంటివారు భగవంతునికి ప్రియమైన వారు కారు.

## 43. దశరథ మహారాజు ప్రాణత్యాగము :-

రాముని వెంట పల్లెకారు గుహుడు చిత్రకూటమి వరకు వచ్చెను. చిత్రకూటములో అతడు రాముని కొఱకు కుటీరము నిర్మించెను. తరువాత గుహుడు గంగానది ఒడ్డుకు తిరిగి వెళ్ళినప్పటికి, మంత్రి సుమంత్రుడు అక్కడ కూర్చొని యుండెను. గుహుడు యిద్దరు సేవకులను మంత్రి వెంట పంపెను. వారు మంత్రిగారిని అయోధ్య వరకు తీసికొని వచ్చిరి. మంత్రిగారు నేను రాముని వదలి తిరిగి వచ్చుట వలన ఏదో అన్యాయం జరిగినట్లనిపించు చున్నదని ఆలోచించ దొడగెను. దశరథుడు ఇప్పుడు జీవించలేరు. ఆయన నన్ను రాముని ఎక్కడ వదలి వచ్చావని అడిగినప్పుడు నేను ఆయనకు ఎలా తెలియజెప్పను? ఇందు మూలముగా మంత్రి మధ్య రాత్రి అయోధ్య చేరెను. కైకేయి భవనమునకు వెళ్ళిన తరువాత మంత్రికి దశరథుడు కౌసల్య భవనంలో మన్నట్లు తెలిసెను.

శోక తప్తుడైన దశరథుడు రామస్మరణ చేయుచుండెను. మంత్రిని రాముని యొక్క అన్ని విషయములు నాకు వినిపించండని అడిగెను. అప్పుడు మంత్రి రాముని విరహము గొప్ప దుఃఖ సముద్రము. ఆ సముద్రమును దాటుట చాల కష్టము. అయినప్పటికి మీరు కర్ణధారులు మీరే ధైర్యము కోల్పోయి నట్లైతే, మే మందరము ఏమి కావాలి? రాముడు మీ పాదములకు నమస్కారములని మరియు మీ యొక్క ఆశీస్సుల వలన అడవిలో కూడ మాకు శుభము కల్గుచున్నదని చెప్పెను. రాముడు వెళ్ళి అప్పటికి 6 రోజులు పూర్తిగా నిండెను. కౌసల్యాదేవి దశరథునకు మీరు ధైర్యంగా ఉండమని చెప్పెను. అప్పుడు దశరథుడు నావక్షస్థలములో నొప్పిగా మన్నదనియు, నేను ఈ నొప్పిని ఓర్చుకొన లేకున్నానవనియు

చెప్పెను.

పరమాత్మను విడచి సంసార సుఖములో తేలువాడు భక్తి ఏమి చేయు చును? పరమాత్మ వియోగము వలన దుఃఖము కల్గినప్పుడే మనిషికి భక్తి ప్రారంభమగును. కౌసల్యతో దశరథుడు నాకు శ్రవణుని తండ్రి గుర్తుకు వచ్చుచున్నాడు. అందుచేత నా ప్రాణం పోవుటకు సిద్ధంగా నున్నది. మరియు పుత్ర వియోగం వల్లనే, నేను మరణింతును. ఆశాప ఫలము యొక్క సమయము వచ్చినదని నాకు అనిపించుచున్నది. 'రామరామ' అని చెప్పుచునే దశరథ మహారాజు ప్రాణత్యాగం చేసెను.

జీవునికి జగత్తుతో సంబంధము అస్థిరము కాని పరమేశ్వరునితో గల సంబంధము స్థిరమైనది. భగవంతుని వివిధ స్వరూపములలో ఏదో ఒక రూపమును, ఇష్టదేవతగా ఎంచుకొని, దానిపై పరిపూర్ణ శ్రద్ధ ఉంచవలయును. పత్ని పతిపై అనన్య ప్రేమ ఉంచును కాని తన యితర బంధువుల పట్ల, సామాన్య ప్రేమను ఉంచును. దీపము వద్ద ఏరంగు అద్దము ఉంచిన ఆరంగు యొక్క ప్రకాశము తెలియును. అదేవిధంగా పరమాత్మ అనేక రూపములు దాల్చును.

మీకు ఏ స్వరూపముతో ఎక్కువ ఆనందము కల్గునో, దానినే ధ్యానిం చండి. నమస్కారము మరియు పూజ అన్ని దేవుళ్ళకు చేయుండి. కాని ధ్యానం మాత్రం ఒక్కదేవునిపైననే ఉంచవలెను. మీ కులదేవతనో, మీ యిష్టదేవతనో ధ్యానించండి. ఈ శరీరము 5 తత్వములతో చేయ బడినది. ఒక్కొక్క తత్వమునకు ఒక్కొక్క దేవత కలదు. ఈ 5 దేవతలు ఒక్కటే. పృధ్వీతత్వము గణపతి, జలతత్వము శివుడు, అగ్ని తత్వము సూర్యుడు, వాయుతత్వము శ్రీదేవి, ఆకాశతత్వము విష్ణువు. ఈ 5 దేవుళ్ళు ఒక్కటే, అందుచేత వారిపై భేద భావముంచవద్దు. ఒకే స్వరూపమును మనస్సులో పదేపదే ధ్యానించిన మానసిక శక్తి పెరు గును. మనస్సు ద్వారానే పరమాత్మ లభించును. శరీరంతో కాదు. మనకు నచ్చిన దేవతకు మానసిక సేవ ఆరాధన ప్రతిరోజు చేయుచుం డవలెను.

మానసిక సేవకు సమయం ఉదయం 4గం.ల నుండి 5గం.ల వరకు. సాధువులు సన్యాసులు ప్రోగుచేయురు. వారు మానసిక సేవ చేయు చుందురు. గృహస్థుడు మానసిక సేవ మరియు ప్రత్యక్ష సేవ, రెండూ చేయుచుండవలెను. భగవంతుని కావలయునన్న తండ్రిగా కాని, పుత్రు నిగా కాని తలంచుము. కాని వారిపై ప్రేమ పూర్వక సంబంధము మాత్రం తప్పక ఉంచుము. అప్పుడే మీ గృహస్థ జీవితం ప్రశంసనీయ ముగాను ఎల్లప్పుడు సుఖముగాను ఉండును.

బృందావనంలో ఒక మహాత్ముని కథ కలదు. ఆయన సంసారమును మరచుటకు ఒక ఉపాయమును పన్నెను. ఆయన కృష్ణుని తన పుత్రునిగా తలంచుచుండెను. కృష్ణునిపై ఆయనకు వాత్సల్యము కలదు. మహాత్ముని మనస్సులో ఈ శరీరం గంగాస్నానం చేయలేదని విచారం కల్గెను. కనుక ఒకసారి చేయవలెనని భావించెను. మానసిక సేవలో తన్మయత వచ్చినప్పుడు, ఆయనకు నాకన్నయ్య నన్ను వెళ్ళుటకు ఆటంక పరచుచున్నాడనిపించెను. ఒకరోజు, ఆ మహాపురుషుడు అలా ఆలోచన చేస్తూ చేస్తూ వైకుంఠవాసి అయ్యెను.

శిష్యులందరూ మహాత్ముని శవమును, శ్మశానమునకు తీసికొని వెళ్ళిరి. ఇంతలో 7 సం.ల వయస్సు కల ఒక బాలుడు, గంగా జలము కల ఒక కుండ తీసికొని వచ్చి, ఆయన నాతండ్రి. నేను ఆయన కుమారుడనని చెప్పెను. కాబట్టి అగ్నిసంస్కారము చేయుట నా హక్కు. మా తండ్రికి గంగా స్నానం చేయవలెననెడి ఒక కోర్కె గలదు అని పుత్రుడు తండ్రి శవము నకు గంగా స్నానం చేయించెను. అగ్ని సంస్కారము చేసెను. తరువాత బాలుడు అంతర్ధానమయ్యెను. అప్పుడు ప్రజలకు, మహాత్మునికి పుత్రులు లేరని గుర్తు వచ్చినది. కృష్ణుడే ఈయన కుమారుడుగా వచ్చెను. మహా త్మునికి కృష్ణుడే నాకుమారుడను భావన ఉండెను. కాబట్టి పరమాత్మ ఆయన భావన నెరవేర్చెను. ఆయన కోర్కె తీర్చెను.

రాముడు పరమాత్మ. దశరథుడు రాముని తన పుత్రునిగా తలం చెను. చివరి సమయంలో రాముని గుర్తుచేసికొనుచు, దశరథ మహారాజు

భగవంతుని సన్నిధికి చేరెను. జీవితమంత ఏది చింతన చేస్తామో, అదే చివరి ఘడియలలో జ్ఞప్తికి వచ్చును. ప్రతిక్షణము ఈశ్వరుని స్మరించు చున్న వాని మృత్యువు, సంస్కరింపబడును. జీవితంలో ధనం ముఖ్యం కాదు. పరమాత్మ ముఖ్యము. ధనం అధిక ప్రాధాన్యత పొందినప్పటి నుండి, జగత్తులో పాపం, పెరిగినది. పరమాత్మ సన్నిధికి చేరుటే మనిషి యొక్క జీవిత లక్ష్యము. కాని మనిషి తన లక్ష్యమునే మరచిపోయెను. భగవంతుడు మననుండి సంపద కోరుట లేదు. గౌరవము మరియు భక్తి భావము కోరుచున్నాడు.

డబ్బునకు భగవంతుడు లభించినట్లయిన శ్రీమంతులయిన ప్రజలు, భగవంతుని లక్ష లేక రెండులక్షల రూపాయలతో కొనియుండెడివారు. భగవంతుడు నేను లక్ష్మీపతిని నాకు సిరిసంపదలపై కోర్కెలేదు. భక్తుల నిజమైన ప్రేమ మీద అపేక్ష ఉండునని చెప్పుచున్నాడు. మీకు రాముని సేవ చేయవలెనని యున్నయెడల మీ మనస్సును అయోధ్యలోనే ఉంచ వలెను. మీ శరీరం ఎట్లా ఉన్నప్పటికి, మనస్సును అయోధ్యలో ఉంచి రామునిపై ఏకాగ్రత ఉంచవలెను. ఇది జీవాత్మ యొక్క ముఖ్యమైన విధి. దశరథుడు ప్రాణత్యాగం చేసిన తరువాత రాణులందరు ఏడువసా గిరి. వశిష్ఠుడు వెళ్ళి సిపాయిలను, మీరు వెంటనే కేకయ దేశమునకు వెళ్ళి, భరత శత్రుఘ్నులతో గురువుగారు వెంటనే పిలుచుకొని రమ్మన్నా రని చెప్పండి అని ఆజ్ఞాపించెను. సిపాయిల నుండి సమాచారము అందిన వెంటనే భరత శత్రుఘ్నులు అయోధ్యకు బయలుదేరిరి. వారికి త్రోవలో అనేకమైన అపశకునములు కల్గెను. వారు దుఃఖములో ఏదో అమంగళము జరుగనున్నదని కలత చెంద మొదలిడిరి.

## 44. రఘుపతి సేవయే మనకు శ్రేయోదాయకము :-

భరతుడు అయోధ్యలో ప్రవేశించెను. అప్పుడు బజారులు మూయబడి యుండెను. ప్రజలు నల్లదుస్తులు ధరించి, ఉండిరి. భరతుడు అప్పుడు కైకేయి భవనమునకు వెళ్ళి, నా సోదరులు కులాసాగా మన్నారా? నాన్నగారెక్కడ? అని ప్రశ్నించెను.

కైకేయి కపటముగ, కుమారా! నీ తండ్రిగారు స్వర్గస్థులైనారు అని చెప్పెను. భరతునకు తాను, తండ్రిగారి అంతిమ దర్శనం చేసికొనలేనందుకు దుఃఖము కల్గెను. కైకేయి రెండు వరముల కథ విన్పించి నప్పుడు భరతుడు ఆమెను తిరస్కరించెను. మంథర కూడ అక్కడ ఉండెను. శత్రుఘ్నుడు మంథరను చెంపదెబ్బ కొట్టెను.

తరువాత భరతుడు కౌసల్యాదేవి మందిరమునకు వెళ్ళెను. ఆమె మనస్సులో నలుగురు కుమారులపైన సమానమైన ప్రేమ కలదు. భరతుడు అమ్మను మా తండ్రి ఎక్కడ అని అడిగెను. కౌసల్య నీతండ్రిగారు భాగ్యశాలి, అయినారు అని చెప్పెను. ఆయన జీవితం మరియు మరణం ధన్యమైనవి.

అమ్మా! రాముడు అడవికి వెళ్ళటంలో నా అనుమతి ఉన్నట్లయితే, నేను నరకమునకు పోవుటకు సిద్ధము అని చెప్పి భరతుడు రోదించసాగెను. కౌసల్యాదేవి కుమారా! నీకు రాముడంటే ఎంతప్రేమో, అది నాకు తెలుసు. ఈ దోషము నా దుర్భాగ్యముది. అందుచేత విధాత ప్రతికూలముగా నుండును. తరువాత అక్కడికి వశిష్ఠుడు వెళ్ళెను. ఇద్దరు సోదరులకు నచ్చజెప్పి, ధైర్యము చెప్పెను. మరణించుట ఎక్కడైన గొప్ప విశేషము కాదు. కాని మరణించు నప్పుడు మనస్సు యొక్క స్థితి ఎలా ఉన్నది. దానిపై మృత్యువు తరువాత లభించు గతి ఆధారపడి ఉండును. కనుక మనస్సు భగవంతుని చరణములపై లేకున్న చెడిపోవును.

రామాయణంలో దశరథుడు, నా రాముడు అడవికి వెళ్ళెను. ఆ సమయంలో అది భరతునికి ఇష్టమయినచో అతని చేతిలో నాకు అగ్ని సంస్కారము జరుగగూడదని ఆజ్ఞాపించినట్లు వ్రాయబడినది. భరతుడు రాముని అడవికి పంపు విషయంలో ఒప్పుకొనలేదు. ఆయన దశరథునికి అగ్ని సంస్కారము చేసెను. ముగ్గురు రాణుల అగ్ని ప్రవేశమును భరతుడు నిలిపెను. 15 రోజుల తరువాత ఒకసారి సభ జరిగెను. దానికి వశిష్ఠుడు వెళ్ళి ప్రసంగించెను. భరతశత్రుఘ్నులను కూడ సభలోనికి పిలిచిరి. వశిష్ఠుడు దశరథుని జీవితము మరియు మరణము రెండు

ధన్యమైనవి, ఆయున గురించి దుఃఖించవలసిన పనిలేదు అని పలికెను.

బ్రాహ్మణులయి కూడ వేదములు తెలిసికొనక సత్కర్మహీనులుగ నుండువారు, దుఃఖించవలయును. స్వధర్మమును విడచి, భోగవిలాస ములకు దాసుడైన క్షత్రియుడు, దుఃఖించవలయును. దానం చేయని వైశ్యుడు కూడ దుఃఖించవలయును. వృధాగా వాదవివాదములు చేయు కార్మికుడు కూడ దుఃఖించవలయును. భర్తను మోసగించు స్త్రీ కూడ దుఃఖించవలయును. గురువాజ్ఞను పాటించని శిష్యుడు కూడ దుఃఖించవలయును. అతిథి అభ్యాగతులను పోషించని గృహస్థుడు కూడ దుఃఖించవలసిన వాడే. వీరందరి స్థితి శోచనీయము.

వశిష్ఠుడు, దశరథ మహారాజు సద్గుణ సంపన్నుడు. అటువంటి రాజు లేడు మరియు ఉండబోడు. తల్లిదండ్రులపై రామునికి చాల ప్రేమ కలదు. వారి ఆజ్ఞ పాటించుట కొఱకే అతను అడవికి వెళ్ళెను. అందుచేత మా అందరి కోర్కె మేరకు భరతునికి రాజ్యాభిషేకం చేయువ లయునని, దశరథ మహారాజు స్వర్గమునకు వెళ్ళెను. అయోధ్య అనాథ అయినది. దానిని సనాథను చేయువలెను అని చెప్పెను.

తరువాత మంత్రిగారు ప్రసంగించిరి. తరువాత భరతుడు చెప్పుటకు నిలబడెను. గురుదేవుల యొక్క మరియు, అయోధ్య ప్రజల యొక్క కోరిక నాకు రాజ్యాభిషేకం చేయువలెనని, కాని దీని వలన అయోధ్య ప్రజలు కాని, నేను కాని సుఖపడుదుమా! అందుచేత నేను సీతారా ములకు సేవచేయుటకు నిర్ణయించుకొనినాను. కైకేయి కుమారుడు కైకేయి కన్న అధముడు. నా జన్మ ఈ జగత్తులో జరుగ కున్న ఈరోజు అయోధ్య ప్రజలు దుఃఖపడి ఉండెడివారు కారు. ఈ అనర్థము లన్నిం టికి మూలం నేను.

భగీరథుడు, దిలీపు మహారాజు కూర్చున్నటువంటి సూర్యవంశపు సింహాసనమునకు నేను నమస్కారము చేయుదును. కాని దీనిపై కూర్చొ నుటకు నేను యోగ్యుడనుకాను. నామూలంగా సీతాదేవి మరియు రాముడు అడవిలో తిరుగుచున్నారని, నాకు ఒక్కటే దుఃఖముగా నున్నది.

నేను రేపు చిత్రకోటకు ప్రయాణమగుదును. ఆయునను శరణుజొచ్చెదను. మీరు సీతారాములు అయోధ్యకు తిరిగి వచ్చునట్లు వారు నాయొక్క అపరాధము క్షమించునట్లు ఆశీర్వదించండి. ఈ రాజ్యం ఆయునది. నేను ఆయున సేవకుడను అని భరతుడు చెప్పెను.

భరతుని ప్రసంగము విని వశిష్ఠుడతనిని కౌగలించుకొనెను. ఈ కైకేయి కుమారుడు తల్లివంటివాడు కాదు. భరతుడు రామప్రేమతో నిండిన మూర్తి. ధర్మము రెండు విధములుగ నుండును. దేహధర్మము మరియు ఆత్మధర్మము. భరతుని ఆత్మధర్మము, అడవికి వెళ్ళి రఘునాధుని శరణానుగ్రహం పొందవలయునని చెప్పెను.

భాగవతంలో గోపికల కథ వచ్చును. ప్రభువు గోపికలకు దేహధర్మము ఉపదేశించెను. గోపికలకు వారి భర్తల సేవకు వెళ్ళుటకు ఉపదేశించెను. అప్పుడు గోపికలు తప్పకుండ వెళ్ళిరి. భర్త దేహపుపతి అగును. కాని ఆత్మకు పతి పరమాత్మ మాత్రమే అయి ఉన్నాడు. ఎక్కడ దేహధర్మమునకు ఆత్మధర్మమునకు విరోధము కలగునో, అక్కడ మహాత్ములు ఆత్మ సంబంధమునకు ప్రాధాన్యత యిచ్చి, పరమాత్మను ప్రేమించుదురు.

కొంచెము ఆలోచించిన యింటిలో నివారు మనస్సును కోరరు కాని శరీరమును మరియు ధనమును కోరుదురని తెలియుచున్నది. ఈశ్వరుడు కేవలము మనస్సును కోరును. మీ యొక్క ఏ స్నేహితుని యింట్లో నయిన పెళ్ళి ప్రసంగము జరుగుచున్నదను కొనుడు. మీరు అతనితో నేను మీకు ఏమి ఇవ్వను. కేవలము నా మనస్సు మాత్రమే ఇచ్చెదను అని చెప్పినట్లయిన అతను అతనితో ఏమి లాభమును కొనును. కాని భగవంతుడొక్కడే మనస్సును కోరును. మరియు మనస్సును పొంది ప్రసన్నుడగును. బదులుగా మీకు శాశ్వతమైన ఆనందము నిచ్చును.

అందరికి ఆనందము కల్గుగాక అయోధ్య ప్రజలు కూడ రాముని దర్శించుటకు ఆత్రుతతో నుండిరి. కొంత మంది త్రోవలో ఉపవాసము చేసిరి. కొంతమంది ఒకసారి భోజనము చేసిరి. నేలపై నిద్రించిరి.

అందరికి సీతారాములను దర్శించవలయునని తీవ్రమైన కోర్కె ఉండెను.

మంత్రి మరియు మహాపురుషులందరు భరతునితో ఈ రోజే చిత్ర కూటమునకు వెళ్ళెదమని చెప్పిరి. మాకు కూడ అచ్చటకు వెళ్ళవ లెననెడి కోరిక కలుగుచున్నది. అందరు ఈ రాత్రి ఎట్లు జరుగునని తీవ్రముగ తలంచుచుండిరి.

## 45. చిత్రకూటపు త్రోవలో :-

ప్రాతఃకాలమున ప్రయాణమునకు అందరు సిద్ధమయిరి. వృద్ధులకు కూడ రాముని దర్శనంపై వాంఛ కలదు. ప్రజలు అక్కడకు వెళ్ళ లేకుండిరి. భరతుడు ఎవరికైతే కోర్కె కలదో, వారందరు రావచ్చని చెప్పెను. కొంత మంది రథంపై, కొంతమంది ఏనుగులపై మరి కొంత మంది గుర్రములపై కూర్చొనిరి. తల్లులు మరియు బాలికలు పల్లకీలపై కూర్చొనిరి. కైకేయిని కూడ శని విడచిపెట్టెను. ఆమె కూడ రామ దర్శనమునకు సిద్ధమయ్యెను. భరతుడు, రాముడు, అడవిలో వనయాత్ర చేయు చున్నప్పుడు నేను రథంలో ఎలా కూర్చొనగలనని చెప్పెను. అప్పుడు కౌసల్య వచ్చెను. కుమారా! ఒక వేళ నీవు నడచి వచ్చిన అయోధ్య ప్రజలు, ఎవ్వరు వాహనములలో కూర్చొనరు. అందుచేత నీవు రథంలో కూర్చొనమని కౌసల్య భరతునకు ఆజ్ఞనిచ్చెను.

ముందు రోజు శృంగవేరి పురము చేరిరి. సేవకులు వెళ్ళి రాజుకు భరతుడను పేరు గల రాజు వెంట సేనను పెట్టుకొని వచ్చుచున్నాడను వార్త చెప్పిరి. గుహుని మనస్సులో బహుశః భరతుడు రామునితో యుద్ధం చేయుటకు వస్తూ ఉండవచ్చునను శంక కలిగెను. తరువాత గుహుడు భరతుని కలిసికొనుటకు వచ్చెను. అప్పుడు భరతుడు రాముని ఒప్పించి తీసికొని వెళ్ళుటకు వచ్చుచున్నాడని తెలిసెను. గుహుడు భరతునికి భోజనము కొరకు 3 రకముల సామగ్రి తీసికొని వచ్చెను. అవి సాత్విక, రాజసిక మరియు తామసిక భోజనములు. ముందు వశిష్ఠుని చూచి గుహుడు నమస్కరించెను. అప్పుడు వశిష్ఠుడు రాముని స్నేహితుడు

మిమ్ములను కలిసికొనుటకు వచ్చెనని భరతునితో చెప్పెను. గుహుడు భరతునికి శ్రీరాముడు ఏ చెట్టు క్రింద విశ్రమించెనో ఆ చెట్టును గురించి చెప్పు చుండెను. తరువాత గుహుడు భరతుని గంగానది ఒడ్డుకు తీసికొని వెళ్ళెను. గంగను దాటిన భరతుడు ఇప్పుడు ఇక్కడి నుండి రాముడు నడచి వెళ్ళుట వలన నాకు కూడ రథంలో కూర్చొనుటకు అజ్ఞాపించకండని చెప్పెను. నేను రాముని యొక్క సేవకుడను, ఆయన అనుచరుడను అని పలికెను.

భరతుని మనస్సులో అనేక విధములుగ తర్క వితర్కములు జరుగుచుండెను. అతని మనస్సులో రాముని ఎదుటకు నేను ఎలా వెళ్ళవలెనని కొంచెము సంకోచము కల్గెను. ప్రయాగ రాజ్యంలో, త్రివేణి గంగకు భరతుడు నమస్కారం చేసెను. దానిలో స్నానం చేసెను. మరియు త్రివేణిని నాకు రాముని చరణములపై ప్రీతి కల్గి ఉండునట్లు వరము ఇమ్మని కోరెను.

జ్ఞాని అగుట ప్రభుసేవలో నిమగ్నమయి ఉండుటంతటి కష్టము కాదు. భక్తి లేని జ్ఞానము వృథా మరియు జ్ఞానం లేకుండ భక్తి గ్రుడ్డిది. రెండు కలసినప్పుడే జీవుడు భగవంతుని చరణములకు చేరుకొనగలుగును. భక్తి లేకుండ జ్ఞానంలో అభిమానం కల్గును. మరియు భక్తితో జ్ఞానము ఉన్నప్పుడు, దీనత కల్గును. అందుచేత భక్తి, జ్ఞానం వెంట నుండవలయును. జ్ఞానం వెంట భక్తి ఉన్నప్పుడు, భగవంతుడు సర్వత్ర కన్పించును. భగవంతుని అనుగ్రహం లభించును.

గంగ జ్ఞానము యొక్క స్వరూపము. యమున భక్తి స్వరూపము. అన్ని తీర్థములకు రాజు భరద్వాజ ముని ఆశ్రమము. ఏ మహా పురుషునితో నయిన సత్సంగము చేయవలసి నప్పుడే తీర్థయాత్ర చేయునగును. అప్పుడు సఫలత సిద్ధించును.

భరతునికి భరద్వాజముని వద్దకు వెళ్ళుటకు సంకోచము కల్గెను. ఆ మహర్షికి భరతుడు వచ్చెనని తెలిసెను. వెంటనే పరుగెత్తి బయటికి వెళ్ళి అతనిని లోపలికి తీసికొని వచ్చెను. అతను ఇక్ష్వాకుల నాతపస్సు

యొక్క ఫలితము వలన నాకు రాముని దర్శనమైనదని చెప్పెను. దాని తరువాత నేను రాముని దర్శనమునకు ఫలితమేమై యుండునని ఆలో చించితిని. ఈరోజు రామదర్శనమునకు ఫలితము భరత దర్శనమని తెల్సినది. భరద్వాజుడు, భరతునితో రామునికి నీపై చాల ప్రేమ కలదు. రాముడు నిన్ను రోజు స్మరించును అని చెప్పెను.

భరద్వాజుడు చిన్న కుటీరంలో ఉండెను. ఆయన ఆశ్రమంలో కామ ధేనువు ఆవు కలదు. ఆవు గడ్డి తిని పాలు యిచ్చును. సాధ్యమయిన ట్లయిన ఇంటిలో ఆవుని ఉంచండి. ఈరోజులలో సంస్కారణ వాదులు కేషను బాబులు కుక్కను పెంచుదురు. కుక్కపై మనస్సు నిల్పినప్పుడు, బహుశః తరువాత జన్మ కుక్కగా పుట్ట వలసి వచ్చును. గోవు మూత్రంచే స్నానము చేసిన శరీరము జబ్బు లేకుండ ఉండును. గో మూత్రము మనస్సు యొక్క మురికిని దూరం చేయును. చెడ్డ స్వభావం మార్పు చెందును. 6 నెలలు ప్రయోగం చేసి చూడండి.

భరద్వాజుని కోరికపై భరతుని పూర్తి సేనకు విశ్రాంతి పొందుటకు ఏర్పాటు చేయుబడెను. భరతుడు రాత్రి సమయంలో మంచము మీద నిద్రించుట లేదు. భరతుడు దర్భాసనం మీద కూర్చొని జపము చేయు చుండెను. భరద్వాజుడు వచ్చిచూడగా, భరతుడు ఉదయం వరకు పక్కను ముట్టుకొనలేదు. ఆయనకు భరతుని ప్రేమ నిజమైనదని నమ్మకము కలిగెను.

భక్తిరుచి తెలిసిన వారికి, సంసార భోగములు, రోగము వలె అనిపిం చును. మరియు సంసారులలో సంసారపు రుచి నిండి యుండునంతవరకు వారి మనస్సులలో భక్తి యొక్క రుచి కల్గదు. కామాభిలాష మాత్రమే కల్గును. కామము నిజమైన సుఖము నివ్వదు (వ్యధమయుమైనది).

ఒకానొకసేఠ్ కలదు. అతని కుమారుడు వేశ్య సహవాసంలో బంధిం పబడెను. తండ్రి నీవు ఈ చెడ్డ అలవాటు విడచిన, నీకు మంచి కన్యతో సంబంధము చేసెదనని చెప్పెను. అప్పుడతడు ముందు మీరు మంచి కన్యతో వివాహం చేయుండి తరువాత నేను వేశ్య స్నేహం

విడిచి పెట్టెదనని చెప్పెను. మనందరిది ఇదే కథ అయి ఉన్నది. విషయ వాంచల ఆసక్తి విడువకుండ భక్తిలో ఆనందము కల్గుట లేదని చెప్పెదుము. విషయవాంచలపై ఆసక్తిని విడువకున్న భక్తిలో ఆనందము ఎట్లు కల్గును? (కల్గదు).

భరతుని వైరాగ్యమును మహాత్ములు చాల ప్రశంసించుచుండిరి. రాజ్య వైభవము ఇతనికి దొరికినప్పటికి రాముని తిరిగి రమ్మని చెప్పటకు, అయనను ఒప్పించుటకు అడవికి వెళ్ళుచున్నాడని చెప్పకొనసాగిరి.

## 46. జీవుడు ఈశ్వరునితో కలియుట :-

9 రోజులు నడచిన తరువాత చిత్రకూటములోపల నుండి దర్శనము కల్గెను. అప్పుడు సీతాదేవికి, భరతుడు తమను కలియుటకు అయోధ్య ప్రజలతో వచ్చుచున్నట్లు స్వప్నము వచ్చెను. అత్తగారి వేషము అశుభ ముగా నున్నది అని చెప్పెను. రాముడు కలయొక్క ఫలితము మంచిది కాదని, కొంచెము విచార కరమయిన విషయము వినవలసి ఉండునని చెప్పెను.

కోయవారు రాముని వద్దకు పరుగెత్తుకొని వచ్చి భరతుడను పేరుగల రాజు, సేనలను తీసికొని మిమ్ములను కలియుటకు వచ్చుచున్నాడు అని చెప్పిరి. అది వినినప్పుడు లక్ష్మణుని మనస్సులో బహుశః రాజ్యము లభించిన తరువాత, భరతుని బుద్ధి చెడిపోయి ఉండవచ్చును. అందు చేత అతను సైన్యమును తీసికొని వచ్చుచున్నాడని సందేహము కల్గెను. అప్పుడు రాముడు లక్ష్మణునితో భరతునికి త్రిలోకాధిపత్యము యిచ్చినప్ప టికి గర్వము చెందడని చెప్పెను.

ప్రాతఃకాలమయ్యెను. భరతుడు పైకి వెళ్ళుటకు వశిష్ఠుని అనుజ్ఞ కోరెను. రాముని కలియుటకు చిత్రకూటము పైకి భరతుడు సాష్టాంగ దండ ప్రణామము చేయుచు వెళ్ళెను. భరతుడు, రాముడు తన చరణా రవిందములతో శోభింపచేసి, పవిత్రము గావించినటువంటి ఈ భూమిని తాను దర్శించుచున్నందుకు చాలా ప్రసన్నుడయ్యెను. భక్తితో విహ్వలుడ

యనందున భరతుడు ఏమి చెప్పలేక పోయెను. పారవశ్యముతో సాష్టాంగ దండ ప్రణామము చేసెను. రాముడు గద్గదుడై భరతుని లేపెను. మరియు అమితమైన వాత్సల్యంతో ఆలింగనము చేసుకొనెను.

చిత్రకూటములో ఈ జీవుడు మరియు ఈశ్వరుడు కలసెను. జీవాత్మ, పరమాత్మల యీ కలయికను స్మరించిన పాపములు దహింప బడును. రాముని భరతుని యొక్క అద్భుతమైన కలయిక వలన కల్గిన ఆనందమును ఎవరు వర్ణించగలరు?.

మనుష్యుడు స్వర్గమునకు వెళ్ళినా, గొప్పజ్ఞాని అయినా సరే, పర మాత్మని చరణార విందములను అందుకొనలేనంత వరకు, అతనికి శాంతి లభించదు. జీవుడు ఈశ్వరుని అంశము. ప్రపంచము, తోటి జీవుని సంబంధము, అశాశ్వతము. ఈశ్వరునితో అతని సంబంధము శాశ్వతము, ఇది ప్రియమైనది, సర్వులు కోరదగినది.

కొంత మంది, జీవుడు ఈశ్వరుని అంశమయినప్పుడు, ఆయన నుండి ఎలా మరియు ఎప్పుడు జీవుడు వేరయ్యెనని శంకించుదురు. కాని ఈ విధముగ చింతించుటకు బదులు, ఈశ్వరుని, జీవుని ఒకటి చేయుటకై సాధన చేసినప్పుడే నిజమైన శాంతి లభించును. మరియు మీరు నిర్భ యులగుదురు. శ్రీరాముడు మరియు భరతుని వలె కలసినట్లయిన మాట్లాడుట ఉండదు.

పల్లెరాజు గుహుడు ఇద్దరి ప్రేమ చూసి, ఆశ్చర్య చకితుడయ్యెను. భరతుని ఆశ్రమంలో కూర్చొనబెట్టి రాముడు వశిష్టునకు నమస్కరించెను. రాముడు ఒకేసారి అందరికీ ఆనందము కల్గించెను. ప్రభువు ఆనందము ప్రసాదించుటలో దయామయుడు.

కౌసల్యను చూసి సీతాదేవి కంగారుపడెను. కౌసల్యాదేవి, దశరథుని ప్రాణత్యాగపు కథ వినిపించెను. రాముడు దశరథునికి కర్మ గావించెను. రాముడు 14 సం.లు అరణ్య వాసంలో అన్నం తినలేదు. లోహపు పాత్రలు ముట్టలేదు. పూర్తి నిగ్రహంతో సాత్విక జీవితం గడిపెను.

కుమారులు తండ్రికి బహుశః శ్రాద్ధ కర్మలు చేయక పోయినప్పటికి, మనం సంపాదించిన డబ్బు మన చేతులతోనే సత్కార్మలకు ఖర్చు చేయుట మరియు దానము చేయుట శ్రేయస్కారము. సత్కార్మల వలననే సద్గతి లభించును. మీరు కోరు కొను మంచిని మీరు స్వయంగా చేయకపోయిన ప్పుడు, మీకుమారులు ఎలా చేయుదురు? భగవంతుడు యిచ్చినటువంటి, ఈ మనుష్య రూపము గల శరీరమును, శ్రద్ధగా పరోపకారపు పనులలో వినియోగించు వారికే ముక్తి లభించును.

రాముడు మనుష్య సమాజమునకు ధర్మము నేర్పుటకు మరియు శాస్త్రప్రమాణమును తెల్పుటకు అవతరించెను. చిత్రకూటములోని వృక్ష ములన్నియు ఫలపుష్ప భరితములయ్యెను. భిల్లులు అందరికి స్వాగతం చెప్పినప్పుడు అయోధ్య ప్రజలు వారికి అనేక కానుక లిచ్చిరి. కాని వారు తీసికొనలేదు. మరియు కొద్ది రోజుల ముందు యిచ్చిన మేము తీసికొ నెడి వారము. కాని ఇప్పుడు రాముని దర్శనమయిన తరువాత, మేము దొంగతనము చేయుట, దెబ్బలాడుట, మరియు మధువు త్రాగుట, పాపము చేయుట విడిచిపెట్టితి మని చెప్పిరి.

వశిష్ఠునకు భరతుడు ఇప్పుడు మీరు రామునితో అయోధ్యకు తిరిగి రావలసినదిగ చెప్పండని చెప్పెను. అప్పుడు రాముడు భరతునితో ఏ మాత్రము సంకోచించవద్దు. మనస్సులోని మాట చెప్పుము అని చెప్పెను.

అప్పుడు భరతుడు నాయొక్క వినయ పూర్వక ప్రార్థన ఏమనగా మీరు సీతతో అయోధ్యకు తిరిగి వెళ్ళండి. మేము ముగ్గురు సోదరులము అడవిలో ఉండుటకు సిద్ధము. మాపై మీరు కరుణించవలసినది అని చెప్పెను.

ఆ సమయంలో అచ్చటకు జనకుడు వచ్చెను. సీతాదేవి యొక్క తపస్వీ వేషము చూసి, నీవు రెండు వంశములకు మేలు చేసితివి. ఇప్పుడు నీవు నావెంట మిథిలకు రావలసినది అని చెప్పెను. అప్పుడు సీత నాపతి అరణ్యవాసం నాకు కూడ అరణ్య వాసమేనని, మీరు, నన్ను మీ కోర్కె నెరవేర్చనందుకు కోపగించవలదు అని చెప్పెను.

కౌసల్యాదేవి, జనకునితో రాముని వియోగంలో భరతుడు 14 సం.లు ఎలా జీవించగలడు. ఇతనికి ఓదార్పు కల్గునట్లు ఏదయిన చేయుండెను. ప్రజలు నన్ను బ్రహ్మజ్ఞాని అని చెప్పెదురు. కాని భరతుని ప్రేమ ముందు నాబుద్ధి పని చేయుటలేదు. నేను తన్మయుడ నగుచున్నాను అని జనకుడు చెప్పెను.

తరువాత మూడవ సభ జరిగినది. దానిలో రాముడు చివరి నిర్ణయాలు భరతునికి చెప్పెను. ఈ రోజు వరకు నిన్ను నేను ఎప్పుడు అసంతృప్తి పరచలేదు. కాని ఈ రోజు చేయువలసి వస్తున్నది. తండ్రి గారి ఆజ్ఞ పాలించుట మన యిద్దరి ధర్మము. ఒక ఆజ్ఞ నీవు పాటించవలయును. రెండవ ఆజ్ఞ నేను ఆచరించెదను అని చెప్పెను.

భరతుడు నా ప్రాణం నిల్పుటకు కొంత ఆధారం ఇవ్వండి అని అడిగెను. అప్పుడు భగవంతుడు భరతునికి చరణపాదుకలను ఇచ్చెను. భరతునకు యివి ప్రత్యక్ష రాముడనిపించెను. ప్రేమలో జడమును చైతన్యముగ, మరియు చైతన్యమును జడముగ మార్చగల శక్తి కలదు. భరతుని ప్రేమ ఎంత గొప్పదనగా ఆయనకు పాదుకలలో సీతారాముల దర్శనం కల్గుచుండెను.

భరతుడు పాదుకలను తలపై పెట్టుకొనెను. ఎందుచేతననగ శిరస్సు బుద్ధికి ప్రధానమైనది. దీనిలోనికి ప్రభువును తీసికొని వెళ్ళి ఉంచిన మనస్సులో ఎటువంటి వికార వాసనలు రాలేవు. భరతుడు అయోధ్య సింహాసనము మీద రాముని యొక్క పాదుకలను ప్రతిష్ఠించెను. మరియు స్వయముగ నంది గ్రామములో ఉండెను. భరతుడు 14 సం.ల వరకు అన్నము తినలేదు. భూమి మీదనే శయనించెను. మరియు బ్రహ్మచర్యమును పాటించెను. యాచకునకు, అన్నం దొరకనప్పుడు ఉపవాసం చేయువలసి వచ్చును. కాని అలాంటి నిస్పృహతో కూడిన ఉపవాసం వల్ల ఏమీ ఉపయోగం ఉండదు. ఇలా ఆకలి బాధతో చనిపోవువారికి ఉపవాసం అని చెప్పుట తప్పు. భరతుని వైరాగ్యము అద్వితీయమైనది. అతని తపశ్చర్య అసమానమైనది. భరతుడు శ్రీరాముని పాదుకల

ఆజ్ఞ లేకుండ ఏపని చేసెడివాడుకాడు.

భగవంతుని సలహా తీసికొనుట ఉత్తమము. ఏ స్నేహితుని సలహా అయిన రాగద్వేషములతో కూడి ఉండును. అందుచేత సలహా తీసికొన వలసి యున్న భగవంతుని నుండే తీసికొనుము. ఈశ్వరుని ఎల్లప్పుడు స్మరణ చేయుము. భరతుని శరీరం అయోధ్యలో నుండెను కాని అతని మనస్సు రాముని చరణ ద్వయముపై నుండెను. అయిన రాచకార్యము శ్రీరాముని చింతన తోడ్పాటు వలననే నెరవేర్చుచుండెను.

మీరు మీ నేత్రములను పవిత్రముగ నుంచుకొనిన, అప్పుడు మనస్సు చలించదు. భరతుడు పాదుకలపై దృష్టి స్థిరంగా ఉంచి సీతారాముల జపం చేయుచుండెను. రాముడు జగత్తులో సర్వత్ర నిండి విరాజిల్లుచు న్నాడు. పరమాత్ముడు ప్రత్యక్షంగా దర్శనం యిచ్చినప్పుడు, మనుష్యునికి శుభం కల్గును. ఏ రూపమును మీరు ధ్యానించుదురో, మరియు నామజపం చేయుదురో, ఆరూపంలోనే భగవంతుడు ప్రత్యక్షమగును. భరతునికి శ్రీ రాముడు ఆయన పాదుకలలో ప్రకాశించుచున్నాడనిపిం చెడిది. కృష్ణుడు గోపికలకు ప్రేమతో కూడిన, భక్తి యొక్క, దివ్యమైన ఆదర్శము నేర్పెను. ఎక్కడ జీవులకు రాముని వియోగముకల్గునో, వారు భరతుని చరిత్ర ఎల్లప్పుడు ఆచరించదగినది.

మనుష్యుడు డబ్బు గురించి వేషములు వేయును. కాని పరమాత్మ గురించి చేయడు. భగవంతుని వలె పవిత్రమైన జీవితం గడపిన పరమాత్మ తప్పక లభించును.

## అరణ్య కాండము

### 47. అత్రి మరియు అనసూయ :-

రామలక్ష్మణులు, సీత చిత్ర కూటములో నివసించుచుండిరి. ఋషులు మరియు మునులు సత్సంగము కొఱకు వచ్చుచుండిరి. ప్రభువు చిత్ర కూటమును విడువవలెనని అత్రి మహాముని ఆశ్రమమునకు వెళ్ళెను.

జీవుడు పవిత్రమైన జీవితం గడపినప్పుడు భగవంతుడు దయతో పిలువకుండానే వారి ఇంటికి వెళ్ళును. కృష్ణుడు విదురుని యింటికి పిలువకుండ వెళ్ళెను. విదురుని వలె మనం పవిత్ర జీవనం గడపిన భగవంతుడు మనయింటికి కూడ వచ్చును.

తుకారామ్ చరిత్రలో కథ వచ్చును. పండరి పురములో భగవంతుని దర్శించుటకు ఎక్కువ మంది భక్తులు వెళ్ళుట వలన, ఉదయు దర్శనం కొఱకు వెళ్ళిన వారికి, సాయంకాలము భగవంతుని దర్శనము గును. అప్పుడు లక్ష్మి "భక్తులు మీ దర్శనం కొఱకు వచ్చినారు. మరి మీరెందుకు ఉదాసీనముగ ఉన్నారని" భగవంతుని అడిగెను. అప్పుడు భగవంతుడు "వీరందరు స్వార్థపరులు. నేను ఎవరి దర్శనం చేసికొనవల యునని కొనుచున్నానో ఆయన ఇప్పటి వరకు రాలేదు." అని చెప్పెను. లక్ష్మీదేవి అతనెవరని అడిగెను. భగవంతుడు, నా తుకారాం, పాపము జబ్బు పడెను. అందువలన అతను ఈ రోజు రాలేకపోయెను. తుకారాం, భగవంతుడు మా యింటికి దర్శనం ఇచ్చుటకు వచ్చునని ఆలోచించు చుండెను. వేలకు వేలు వైష్ణవులు భగవంతుని దర్శనం చేసికొనుటకు మందిరమునకు వచ్చిరి. అయినప్పటికి భగవంతుడు తుకారాం యింటికి వెళ్ళెను. ఈ విధముగా అత్రి మహర్షి ఆశ్రమమునకు రాముడు స్వయంగా వెళ్ళెను.

ఈ శరీరం కొరకు భగవంతునితో కలియుట సాధ్యం కాదు. కాని మనస్సు కలువగలదు. ఆధ్యాత్మిక శరీరంతోనే, ఈశ్వరునితో కలియుట సాధ్యమగును. మరియు మనస్సు భౌతిక విషయములపై విరక్తి పొంది నప్పుడు మాత్రమే ముక్తి లభించును. రామాయణములో సత్వగుణము, రజోగుణము, తమోగుణము ఈ మూడింటి యొక్క ఉదాహరణములు ఇవ్వబడినవి. విభీషణుడు సత్వగుణ స్వరూపుడు. రావణుడు రజోగుణ స్వరూపుడు. కుంభకర్ణుడు తమోగుణ స్వరూపుడు. కుంభకర్ణుడు ఎక్కువ తినును మరియు నిద్రించును.

ఆదివారం రోజు సెలవు లభించిన ఎక్కువ పూజ చేయుము. కాని

మనుష్యులు సెలవు రోజులలో సోమరులగుదురు. అతని సమయమం తయు నిద్రలోను, వినోదములలోను గడచిపోవును. ఇది తమోగుణ లక్షణము. పూర్వకాలంలో అందఱు కష్టపడుచుండిరి. ఈ రోజులు యంత్ర యుగమయినందువలన, సోమరితనం పెరిగినది. మనుష్యులలో అలసత్వము పెరిగి, విలాసములకు దాసుడై కామాంధుడగుచున్నాడు. భగ వంతుని నామజపము చేసినట్లయిన మీ యొక్క నిద్ర కూడ భక్తి యగును. కామము, క్రోధము రజోగుణము యొక్క పుత్రులు, ఇంద్రియ ముల సుఖము, నిజమైన సుఖముకాదు. ఆ సుఖమును పశుపక్ష్యాదులు కూడ అనుభవించును. ఏ గృహస్థుడయిన మనకంటే సుఖముగ కన్పడిన అతని సుఖమును చూసి, మీ హృదయం ఈర్ష్య చెందకూడదు. సుఖదుః ఖములు పూర్వజన్మ యొక్క కర్మానుసారము అందఱికి లభించును.

జీవుడు అనేక జన్మల నుండి సంసార సుఖములు అనుభవిస్తూ వచ్చెను. అయినప్పటికి ఆయన తృష్ణ తీరుట లేదు మరియు వానికి తృప్తి కల్గుట లేదు. తృప్తి త్యాగం వలననే కల్గును. తృష్ణకు వృద్ధాప్యం రాలేదు కాని, ఇంతలో మనకు వృద్ధాప్యం మరియు శిథిలావస్థ వచ్చినది.

సంయోగము వలన సుఖము కలుగును కాని అది సంయోగము కొఱకే జరుగును. ఒక భక్తుడు కలడు, అతను జన్మతః ప్రభుభక్తి పారాయణుడు. ఇంటిలో చాల సంపద కలదు. అతడు యిల్లు వదలి బృందావనములో నివసించమొదలిడెను. ఒకసారి ఎవరో ఒక మహారాజు రాణి సంచా రము చేయుచు అచ్చటికి చేరుకొనిరి. ఆ మహాత్ముడు చెట్టు క్రింద కూర్చొని, ధ్యానయోగములో నుండుట చూచిరి. 24 సం.ల వయస్సు ఉండెను. ముఖముపై దివ్య తేజస్సు కలదు. రాణికి ఇటువంటి సుందర యువకుడు, ఆచ్ఛాదనలేని శరీరంలో ఎందుకు కూర్చొనెనని ఆశ్చర్యము కలగెను. ఇతడు సంసార సంబంధమైన సుఖ భోగములు అనుభవించిన ఎక్కువ సుఖపడునని ఆలోచించి రాణి ఆయనను తన రాజ్యమునకు రమ్మని ప్రార్థించెను. అప్పుడా మహాత్ముడు నాకు యీ లౌకిక సుఖములు అనుభవించవలెననెడి కోర్కె లేదు అని చెప్పెను. నేను ఇక్కడ

కూర్చొని చేయు భగవత్సేవలోనే ఆనందము కలదు. సంసారములో జీవులందరు దుఃఖము పొందుదురు. ఇంద్రియ సుఖములలో ఎవరైతే మునిగి ఉందురో వారికి నిజమైన సుఖం తెలియదని తెలుసుకొనవలయును.

రావణుడు జ్ఞాని అయినప్పటికి అతనిని రాక్షసులలో లెక్కించిరి. వేదాంతము మరియు బ్రహ్మజ్ఞానమును గురించి మాట్లాడుతూ మరియు ప్రేమను సంసార విషయముల యందుంచినవారు రాక్షస సమానులు. రావణుడు రజోగుణస్వరూపుడు.

విభీషణుడు సత్వగుణస్వరూపుడు. రాక్షస వంశములో పుట్టినప్పటికి, విభీషణుడు పరమాత్మ యొక్క భక్తుడు. అతడు జీవితాంతము ధర్మమును పాటించెను. విభీషణుడు రాత్రింబవళ్ళు రాముని స్మరించుచుండెను. అయినప్పటికి నేను ఏమి సాధన చేయుటలేదని చెప్పను. సాధన యొక్క అహంకారము, భక్తిని నాశనము చేయును.

కొంత మంది పూజ చేయుదురు కాని వారిలో భక్తి యొక్క అహంకారము పెంపొందును. కాని ఇది మంచిదికాదు. ప్రభువుని ప్రసన్నుని చేసికొనుటకు సాధనము దీనత్వము. మానవ హృదయంలో దీనత్వము కల్గనంతవరకు ఈశ్వరునికి అతనిపై భక్తి కలుగదు. భక్తి యొక్క సింహాసనము దీనత్వము. మనుష్యుడు సాధన చేయవలెను. ఆ సమయంలో అతనిలో సాధన యొక్క అహంకారం కల్గును. దీని మూలముగ అతను పతనమగును. ఒక గృహస్థునకు ఇద్దరు కుమారులు కలరు. ఒక కుమారుడు ఉదయం 4 గం.లకు లేచుచుండెను. రెండవవాడు ఉదయం 7 గం.లకు లేచుచుండెను. ఇతని స్నేహము మంచిది కాదు. ఏమి పని పాటలు లేకుండ కూర్చుండు వారి మనస్సులో నేను చాల బుద్ధిమంతుడనను అహంభావముండును. ఇతరులను నిందించు వారి మనస్సులోనికి, ఇతరుల యొక్క చెడ్డ భావములు వచ్చును. ఎవరి పట్ల విరోధభావము లేకుండుట, అశాంతి లేకుండ ఉండుట జ్ఞాని యొక్క ప్రధాన లక్షణము.

త్రిగుణములను జయించిన వారిని అత్రి అందురు, సత్వ గుణము చక్కని ఆదరణను, చక్కని ఆచారమును, నిగ్రహమును, సదాచారమును

వృద్ధి చేయును. కాని సత్వగుణంలో కూడ అహంకారము వచ్చును. నిర్గుణులయినప్పుడు మాత్రమే మీరు అత్రి అగుదురు. బొటనవ్రేలు బ్రహ్మరూపము. చిన్నవ్రేలు సత్వగుణము దాని ప్రక్కది తమోగుణము. ఆవ్రేలికి అధిమానం కలుగును. మాలతో జపం చేయుటకు కూర్చున్నప్పుడు, ఈ వ్రేలికి మాల తగల నివ్వరాదు. దాని పరిణామము ఏమిటయి ఉంటుందని ఆలోచించండి.

ఇప్పుడు మీరు కథ వినునప్పుడు కూడ మాలను త్రిప్పుచు, భగవంతుని జ్ఞాపకం చేసికొనుచున్నారు. కాని ఇంటికి వెళ్ళినప్పటికి కూడ బ్రహ్మసంబంధము ఉన్నప్పుడు బ్రహ్మానందము లభించును. భోజనము చేయుట చెడ్డది కాదు. కాని భోజనము చేయునప్పుడు భగవంతుని మరచి పోవుట తప్పు.

మీ కోర్కె భగవంతుని కోర్కెతో కలసినప్పుడు, మీరు ఈశ్వరునితో ఒకటి అగుదురు. మనిషి ఏది కోరుకొనునో అట్లా జరుగుట లేదు. ఈశ్వరుడు ఏది కోరుకొనునో అది జరుగును. ఎవరైతే అవసరమును గుర్తించి పని చేయుదురో వారిని గుణాతీతుడందురు.

మీరు ఎప్పుడు అత్రి అగుదురో, అప్పుడు బుద్ధి అనసూయ యగును. ఇందుచేతనే అత్రి ఋషి యొక్క పేరు ఉన్నది. ఎవరిలో ఈర్ష్య, మాత్సర్యము లేవో వారు అనసూయులగుదురు. ఎవరికైన సరే, మనం కష్టం కలుగు పనిని చేయకుందుము గాక!

బుద్ధిలో పెద్ద దోషమేదనగా అది అసూయ, ఇతరుల ఔన్నత్యం చూసి మనంతట మనం ఈర్ష్యపడుట, అసూయ అనబడును. అసూయయే ఈశ్వరుని మార్గములో వెళ్ళుటకు విఘ్నము కల్గించును. మీ మనస్సులో నున్న అసూయను తీసివేసిన తరువాత మాత్రమే, ఈశ్వరుని దర్శించనగును. ఒకసారి ఒక బ్రాహ్మణుడు, రాజుగారి సభకు అర్థించుటకు వెళ్ళెను. అప్పుడు రాజు నేను ఒకప్రశ్న అడుగుతాను దానికి మీరు సమాధానం చెప్పెదరా? అని అడిగెను. బ్రాహ్మణుడు ఒప్పుకొనెను. మీ తలపై వెంట్రుకలు కన్పించుచున్నవి, కాని మీ చేతి మీద

వెంట్రుకలు ఎందుకు లేవు? అని రాజు ప్రశ్నించెను. అప్పుడు బ్రాహ్మణుడు మీరు కొంచెము దానము తీసికొన్నచో, చేతి మీద వెంట్రుక లుండవని చెప్పెను. అప్పుడు రాజు, నేనెవరి వద్ద నుండి దానము తీసి కొనను మరి నాచేతి మీద వెంట్రుక లెందుకు లేవు అని అడిగెను. అప్పుడు బ్రాహ్మణుడు మీరు సదా దానము చేయుచున్నారు. గనుక తమ చేతి మీద వెంట్రుకలు లేవు అని జవాబిచ్చెను. సరే సభలో కూర్చున్న అందరి చేతులలోను ఎందుకు లేవని రాజు మరల ప్రశ్నించెను. మీరు దానం చేయుచుండగా ప్రజలు దానిని చూచి, చేతులు నలుపుకొ నుచున్నారు. అందుచేత వీరి చేతులకు వెంట్రుకలు లేవని సమాధానం చెప్పెను.

ఒకసారి నారదుడు పార్వతీదేవి భవనమునకు వెళ్ళెను. పార్వతి నార దమునికి ప్రసాదం యివ్వగా నారదుడు మీ లడ్డు బాగున్నది కాని, అన సూయ ఇంటిలో తయారయిన లడ్డు ఇంకా చాల బాగున్నదని చెప్పెను. పార్వతి ఈ అనసూయ ఎవరని అడిగెను. అప్పుడు నారదుడు మీరు పతివ్రతలు కాని అనసూయ తల్లి మహాపతివ్రత అని చెప్పెను.

శివుడు సమాధి నుండి లేచిన తరువాత పార్వతీదేవి ఎలాగయిన అనసూయ యొక్క పాతివ్రత్యం భగ్నం చేయవలయును. అటువంటి ఉపాయం ఆలోచించండి అని చెప్పెను. ఇతరులను గోతిలో పడవేయువ లెనని ఆలోచించువారు తమంతట తామే గోతిలో పడుదురని శివుడు చెప్పెను.

తరువాత నారదుడు వైకుంఠమునకు వెళ్ళెను. అక్కడ లక్ష్మి "ఈ రోజు మీరు చాల ఆనందముగ నున్నారు. ఏమిటి విశేషమని" అడి గెను. ఇప్పుడు అనసూయ ఆశ్రమంలోనే ఉండవలెనని కోర్కె కలుగుచు న్నది. నేను అచ్చట నుండియే వచ్చుచున్నాను. అందుచేత ఆనందముగ నున్నాను. అని నారదుడు చెప్పెను. తరువాత లక్ష్మి విష్ణువుతో మీరు అనసూయ పాతివ్రత్యం భగ్నం కాగల ఉపాయం ఆలోచించండని చెప్పెను.

తరువాత బ్రహ్మ విష్ణు, మహేశ్వరులు ముగ్గురు కలసి చిత్రకూ

టమునకు అనసూయను భిక్షమడుగుటకు వచ్చిరి. అనసూయ మాత ఆదరంతో భిక్ష తెచ్చెను. అప్పుడు ముగ్గురు దేవతలు మీరు నగ్నంగా తయారయి, భిక్ష యిచ్చినప్పుడు తీసికొందుమని చెప్పిరి.

అనసూయ, నగ్నంగా తయారయి భిక్ష యిచ్చిన నాపాతివ్రత్యం భంగమగును మరియు అతిథికి భిక్ష యివ్వకున్న పాపం చుట్టుకొనును అని ఆలోచించెను. అనసూయ ఆలోచించి, చివరకు ఒక నిర్ణయమునకు వచ్చెను. ఆమె సంకల్పము చేస్తూ చేస్తూ దేవతల మీద చిన్నవలుసంత నీరు విదిలించెను. అప్పుడు ముగ్గురు దేవతలు పసిపిల్లలయిరి.

ముగ్గురు దేవతలపత్నులు చిత్రకూటమునకు వచ్చి మా భర్తల విషయం కొంచెం తెలియజెప్పవలసినదని నారదుని అడిగిరి. ఈ ముగ్గురి దేవ తల తేజస్సు ఒక్కటై అనసూయ ఇంటిలో దత్తాత్రేయుడుగ, పుత్రుడై జన్మించెను.

చిత్రకూటములోనికి సీతారాములు, లక్ష్మణుడు వచ్చిరి. అప్పుడు అత్రి మహర్షి వారిని ఆహ్వానించెను. జ్ఞాన మార్గమును భగవంతుడు, సాధారణ నేత్రములతో చూడడు. భక్తితో దృష్టిని దివ్యముగ మార్చగల శక్తి కలదు. మరియు భగవంతుని ప్రత్యక్షంగా చూడవచ్చును. సీతాదేవి అనసూయను దర్శించుటకు లోపలికి వెళ్ళి నమస్కరించెను. అనసూయ సంతృప్తి చెందెను. ఏ స్త్రీ తన పతిలో భగవత్ భావముంచదో వారు ఇహలోకమును మరియు పరలోకమును రెంటిని కోల్పోవుదురు.

ఉత్తమ పతివ్రత స్త్రీ ఏపర పురుషుని, స్వప్నంలో కూడ తలంచదు. తరువాత అనసూయ, సీతాదేవికి రెండు దివ్యాలంకరణములు, రెండు వస్త్రములు ఇచ్చి, రఘునాథుని వెంట, నీవు వనవాసము పూర్తి చేసి, అయోధ్యకు ఆనందముగ వెళ్ళెదవని ఆశీర్వదించెను.

రాముడు అత్రి మహర్షితో మీరు మీ శిష్యులకు మాకు ముందుకు వెళ్ళుటకు త్రోవ చెప్పవలసినదిగ ఆజ్ఞ యివ్వండని, వినయపూర్వకముగ చెప్పెను.

## 48. ఋషుల యొక్క సత్సంగము :-

రాముడు శత్రువును కూడ ఉద్ధరించును. ప్రభువు సరభంగ ఋషి యొక్క ఆశ్రమమునకు వెళ్ళెను. సరభంగ ఋషి, పరమాత్మను స్తుతిం చుచూ ఈ శరీరమును వదలి, బ్రహ్మలోకమునకు చేరెను. అచ్చటి నుండి రామ లక్ష్మణులు మరియు జానకీ దేవి, సుతీక్ష్ణ ఋషి ఆశ్రమమునకు వెళ్ళిరి. ఎప్పుడైతే బుద్ధి సూక్ష్మమగునో, అది పరమాత్మను లాగుకొని వచ్చును. సరభంగ ఋషి యొక్క భక్తి అలౌకికమైనది. ప్రభువు స్వయ ముగ వచ్చుట చూసి ఋషికి ఆనందము కల్గెను. ఆయన ప్రభువుకు స్వాగతము చెప్పి, స్తుతించెను. కొద్ది రోజులు ప్రభువక్కడ విశ్రాంతి తీసికొనుటకు ఉండెను.

తరువాత వారు అగస్త్య ఋషి యొక్క ఆశ్రమమునకు వెళ్ళుచుం డిరి. సుతీక్ష్ణ అగస్త్యుని శిష్యుడు. గురువుగారు సుతీక్ష్ణునితో, నాకు శ్రీ రాముని దర్శనం చేయించ వలసినదని చెప్పెను. అతను రాముడు ఇటు వెళ్ళుచున్నప్పుడు, నేను ఆయనను గురుదేవుల ఆశ్రమము వరకు తీసి కొని వెళ్ళెదనని ఆలోచించెను. అందరు అగస్త్య ఋషి ఆశ్రమమునకు చేరిరి. సుతీక్ష్ణుడు లోపలికి వెళ్ళి గురుదేవులకు నమస్కరించి, గురుదేవా! మీరు ఒకసారి గురుదక్షిణ రూపంలో రాముని దర్శనం చేయించవలసి నదని కోరిరి. ఇప్పుడు రాముని సపరివారంగా తీసికొని వచ్చి దక్షిణ చెల్లించుకొనుటకు వచ్చినాను అని చెప్పెను.

ఇది విని అగస్త్యఋషి, హర్షోల్లాసములతో పరుగెత్తి వచ్చెను. మరియు స్వాగత సత్కారములతో అందరిని ఆశ్రమమునకు తీసికొని వెళ్ళెను. సేవ, స్మరణ చేసినట్లయిన, ఈశ్వరుని అపరోక్ష సాక్షాత్కారము లభించును. సర్వత్రా ఈశ్వరుని చూచువారు, స్వయముగ ఈశ్వరుడే అగుదురు. జ్ఞాన మార్గం మరియు భక్తి మార్గములలో వాస్తవముగ భేదము లేదు.

వేదాంతము వివర్తవాదులది. వైష్ణవులది పరిణామవాదము. వివర్త వాది పాలనుండి పెరుగు తయారు చేయువచ్చును. కాని పెరుగు నుండి పాలను తయారు చేయులేమని చెప్పను. పరిణామవాది, బంగారము నుండి

ఎటుల ఆభరణములు తయారు చేయబడునో అలాగే ఈశ్వరుని నుండి జీవుడు వికసించుచున్నాడు. అంతే కాని ఈశ్వరుని మూలస్వరూపము మార్పుచెందదు అని చెప్పెను.

జ్ఞాని, పరమహంస, జగత్తును మిధ్యగ భావించును. వైష్ణవులు ఈ అఖిలజగత్తును సీతారాములమయుం అని తలంచుదురు. జ్ఞాని యొక్క దృష్టి ఎవరైన స్త్రీపై నిలచిన ఇది అస్తి చర్మములతో కూడిన బొమ్మ అని తలచును. అది మలమూత్రములచే నిండి యున్నదని భావించును. కాని ఏవైష్ణవుని దృష్టి అయిన ఆస్త్రీపై నిలచిన, అతనికి ఆమె సాక్షాత్తు లక్ష్మీదేవి లాగ కన్పించును. అతను ఆమెకు నమస్కారించును. అగస్త్య మహర్షి రాముని పంచవటిలో ఉండవలసినదని ప్రార్థించెను. మరియు వారికి అచ్చట ఉండుటకు తగిన ఏర్పాట్లు గావించెను.

## 49. పంచవటి నివాసము :-

రామలక్ష్మణులు, జానకీదేవి గోదావరి ఒడ్డుకు వెళ్ళిరి. అచ్చటికి ఇంద్రుని కుమారుడు జయంత్ కాకి రూపము ధరించి వచ్చెను. అతను సీత యొక్క పాదములను ముక్కుతో పొడవ మొదలిడెను. రఘునాథుడు దానిని శిక్షించుటకు బాణము వదలెను. జయంత్ పరుగెత్తెను. అతనికి ఎక్కడ కూడ రక్షణ దొరకలేదు. ఎక్కడికి వెళ్ళినప్పటికి, రామబాణం అతని వెనుకనే వెళ్ళుచుండెను. జయంత్ కంగారుపడెను మరియు నారదుడు చెప్పిన పిమ్మట, అతడు రాముని చరణములపై వచ్చి పడెను. సీత రామునితో ఇతనిని క్షమించుమని చెప్పెను. ప్రభువు దాని యొక్క ఒక కన్ను పొడిచి దానిని విడిచిపెట్టెను.

భాగవతంలో శుక్రాచార్యుని ఒక కన్ను వామన ఆకారంలో నున్న భగవంతుడు పొడిచెనని కథ కలదు. రెండు కళ్ళతో, జగత్తును చూచుట విషమము, అందుచేత రాముడు ఒకేదృష్టితో చూడమని బోధించెను. ఇతను నావాడనియు, ఇతను పరాయివాడనియు భేదభావముంచరాదు.

కొంత మంది చాల చక్కగా నున్నట్లు నటింతురు. కథ వినుటకు

వచ్చినయెడల త్వరగా కూనిపోట్లు పడుదురు. కూర్చునియే నిద్రింతురు. తరువాత వారిని లేపి, లేపి కూర్చుండబెట్టవలెను. అయినప్పటికి అటువంటి తమను భక్తులుగ తలంతురు. మరియు శ్రద్ధ గల వారిగ భావింతురు.

రామచంద్రుని అవతారం మానవ సమాజమునకు శుభం కల్గించుట కొఱకే! మనుష్యుని యొక్క ప్రవర్తన రాముని వలె నుండవలెను. గృహస్తుని యిల్లు భోగభూమి. దాని మీద విరక్తి చెందకుండ పని జరుగదు. విషమత్వము నుండే పాపము జనించును. అందరియందు సమభావము నుంచుట వలన మనస్సు శాంతించును.

అడవిలో నుండి తపస్సు చేయుట వలన వాసనలు నశించును. సంవత్సరమునకు ఒకసారి ఏదయిన పవిత్ర తీర్థమునకు వెళ్ళి కనీసము ఒకనెల అయిన భక్తి సాధన చేయుము.

మార్కండేయ పురాణములో ఒక కథ వచ్చును. రాముడు, లక్ష్మణుడు మరియు జానకీదేవితో వెళ్ళు నప్పుడు, లక్ష్మణుని మనస్సులో కైకేయి అడవికి వెళ్ళమని రాముని కోరినది. నాకు ఈయన సేవ చేయవలసిన అవసరమేమున్నది అని చెడ్డ ఆలోచన కలిగెను. రాముడు అంతర్యామి అగుటవలన, లక్ష్మణుని మనస్సు చెడినదని గ్రహించి, అప్పుడు లక్ష్మణునితో రాముడు, ఇక్కడ మట్టిని కొంచెము నీ వెంట తీసుకొనమని ఆజ్ఞ యిచ్చెను. ఇక్కడ మట్టి లక్ష్మణుని వెంటనున్నప్పుడు, అతని మనస్సులో చెడ్డ ఆలోచనలు వచ్చుచుండెను. మరియు మట్టిని ఒక ప్రక్క పెట్టినప్పుడు అతనికి రామునిలో భగవంతుని దర్శనం కలుగు చుండెను.

లక్ష్మణుడు దీనిని గురించి రాముని అడిగెను. అప్పుడు రాముడు లక్ష్మణునితో దీనిలో నీదోషము ఏమియు లేదు. ఇది ఈ మట్టి యొక్క ప్రభావము. ఏ భూమిలో ఎలాంటి పని జరుగునో అలాంటి పరమాణువులు ఆభూమిలో నుండును. దాని ప్రభావం వాతావరణం మీద పడును. ఈ స్థలంలో యిద్దరు రాక్షసులు నివసించుచుండిరి. వారి

పేర్లు సుంద్ మరియు ఉపసుంద్ అయిఉన్నవి. వారు చాల తపస్సు చేసిరి. బ్రహ్మ వరమడగవలసినదని చెప్పెను. వారు మేము ఎల్లప్పుడు జీవించి ఉండవలెనని వరమివ్వమని అడిగిరి. బ్రహ్మ దాని నివారణోపాయము అడిగెను. ఇద్దఱు సోదరులకు చాల ప్రేమ కలదు. అందుచేత వారు బ్రహ్మదేవునితో మేమిద్దఱము ఒకరితో నొకరు కలహించినప్పుడు మాత్రమే మృత్యువు సంభవించునట్లు వరమివ్వమని కోరిరి.

వరము పొందిన తరువాత యిద్దఱు రాక్షసులు దేవతలను బాధించసాగిరి. దేవతలందఱు భగవంతుని శరణువేడిరి. భగవంతుడు తిలోత్తమ అను అప్సరసను సృష్టించెను. మరియు ఆమెతో నీవు ఆ ఇద్దరు సోదరులకు మధ్య ఏదో ఒక విధంగా వైరము సృష్టించవలసినదని చెప్పెను. అప్పుడు తిలోత్తమ అక్కడికి చేరగానే ఇద్దరి సోదరుల దృష్టి ఆమోహిని స్త్రీ పైకి వెళ్ళగా, ఆమెను పెళ్ళి చేసికొనుటకు సిద్దపడిరి. ఒకడు ఈమె నాది అనియు రెండవ వాడు ఈమె నీకు వదిన యగుననియు, చెప్పదొడంగిరి. ఫలితంగా యిద్దఱు కొట్లాడి మరణించిరి. ఈ భూమిలో ఇటువంటి మోహినీ మోహము యొక్క ఫలము ఇప్పటికీ కలదని చెప్పెను.

రాముడు జగత్తుకు, అడవిలో నుండి తపస్సు చేయకుండ, రావణ రూపియైన కామము నశించదను ఆదర్శము తెల్పెను. రాముడు యుక్త వయస్సులో అడవికి వెళ్ళెను. సీత వెంట ఉండెను. అయినప్పటికి రాముడు పూర్తి నిగ్రహం పాటించు చుండెను.

శరీరము వృద్ధత్వం పొందినప్పుడు దేహమునకు సేవ చేయువలసి యుండును. దైవమును సేవించుట కుదరదు. కళ్ళు కన్పించనప్పుడు కొంత మంది సినిమా చూచుట విడిచి పెట్టెదరు. కాని దీనికి ఏమి అర్థం లేదు. భగవంతుడు రెండింటిపై మానవులకు ఆసక్తి కల్పించి ఉంచెను. అవి స్త్రీ మరియు ధనము. జీవితంలో నిగ్రహము లేకుండ దివ్యత్వము పొందలేరు. రాముడు ప్రతిరోజు గోదావరిలో స్నానము చేయుచుండెను. సంధ్యా వందనం చేయుచుండెను. శంకరుని పూజించు చుండెను. ఋషులు, మునులతో సత్సంగము చేయుచుండెను. కందమూలములు

తినుచుండెను. ఈ విధంగా అక్కడ సాత్విక జీవనం గడుపు చుండెను.

## 50. రామచంద్రుని యొక్క ఉపదేశము :

ఒక రోజు రఘునందనుడు ఒక్కడే కూర్చొని ఉండెను. అయన ఆనందముగా నుండెను. అప్పుడు లక్ష్మణుడు వచ్చి నమస్కరించి, మహా రాజా! మోక్షమని దేనిని అందురు? ఈశ్వరునికి, జీవునికి ఏమి వ్యత్యాసమున్నది? ఈ తత్వజ్ఞానం నాకు చెప్పవలసినదని అడిగెను.

రాముడు, లక్ష్మణా! బంధము మనస్సు వల్ల కల్గును. మరియు ముక్తి కూడ మనస్సు వల్లే లభించును. సంసార చింతన చేసిన మనస్సు బంధన లోనికి వచ్చును. విషయముల చింతన విడచిన ముక్తి యొక్క ఆనందము లభించును. చనిపోక ముందే ముక్తి యొక్క ఆనందము పొందవలయును. మనస్సు సంసార విషయములతో ఏకత్వము చెందలేదు. మనస్సు చలించనప్పుడు పరమాత్మతో ఏక స్వరూపము చెందకలదు.

పాలలో రాళ్ళు వేసి పొంగించిన అవి ఎప్పటికి కరగవు. ఎందుకనగా ఈ రెండు వ్యతిరేక లక్షణములు గలవి. కాని, అదే, పంచదార పాలలో వేసిన కరిగిపోవును. ఎందుచేతననగా ఆ రెండు ఒకే లక్షణము కలవి గనుక. ఇదే విధంగా మనస్సు ఎప్పుడు కలసినా పరమాత్మ స్వరూపంతోనే కలవవలయును.

ఈ విధంగా రాముడు తత్వబోధ చేసి అనుగ్రహించెను.

మనస్సును పరమాత్మ స్వరూపంలోనికి తేగల్గిన దానినే ముక్తి అందురు. మాయ మూలంగా ఈశ్వరుడు కనిపించడు మరియు జగత్తు అసత్యం అయినప్పటికి కనిపించును. అంధకారము రెండు పనులు చేయును. వస్తువు యొక్క నిజస్వరూపమును మరుగుపరచును. అసత్య స్వరూపము పట్ల భ్రమ కల్పించును. ఎలాగంటే చీకటిలో త్రాడు పడి యున్న పాము భావన కల్గును, అట్లే భగవత్ జ్ఞానం కల్గిన వారికి సంసారము అసత్యమువకు నిదర్శనమని తెలియును. మనస్సుకు రెండు శక్తులు కలవు ఆవరణ శక్తి మరియు విక్షేప శక్తి.

కలలో ఎవరికైన లాటరీ వచ్చిన మనం ఆనందింతుము. మరియు దొంగతనం జరిగిన విచారింతురు. కాని స్వప్నం నుండి మేల్కొని నప్పుడు మాత్రమే అది స్వప్నమని తెలియును. మాయ అదే విధంగా జీవుని ఈశ్వరుని లోపలకు తీసికొనిపోవును. మాయ జీవుని ఓడించును. మరియు తాను గెలచును. జీవుడు ఓడిపోవును. మాయ మూల మునసే జీవుడు బంధంలోనికి వచ్చును. అజ్ఞానం నుండి మేల్కొనిన వారికి పరమాత్మ యొక్క అనుభవం కల్గును. ఒక మనుష్యునికి 3 సం. శిక్ష పడినట్లు దానిలో 2 సం. శిక్ష అనుభవించినట్లు స్వప్నం వచ్చును. ఇంతలో అతడు మేల్కొనెను. మిగిలిన ఒక సంవత్సరము శిక్ష ఎవరు అనుభవింతురు? ఇదే విధముగ జీవుడు అజ్ఞానమనే నిద్ర నుండి మేల్కొని నప్పడే భగవంతుడు సాక్షాత్కరించును. భగవంతుని సాక్షాత్కారము పొందుటకు తేలిక మార్గము భక్తి. మాయను గెలు చుటకు ఇంకను అనేక పద్ధతులు గలవు. కాని భక్తితో మనుష్యుడు సునాయాసముగ మాయపై విజయము పొందవచ్చును.

రామ లక్ష్మణులు జానకీదేవి, గోదావరి ఒడ్డున పంచవటిలో నివసించు చుండిరి. అప్పుడొక రోజు, రావణుని చెల్లెలు శూర్పణఖ, అక్కడకు తిరు గుటకు వచ్చెను. శూర్పణఖకు రాముడు చాల అందముగ కన్పించెను. ఆమె బాగా అలంకరించుకొనెను. శూర్పణఖలో వాసన కలదు. వాసన బయటికి అందంగా, సుందరంగా కన్పించును. కాని వాస్తవంగా జీవుని బాధపెట్టును. మరియు ఏడిపించును. ఈ వాసన చాల భయం కరమైనది. ఎప్పటికి తృప్తి చెందదు. శూర్పణఖ రామునితో, నేను ఇప్పటి వరకు పెండ్లి చేసికొనలేదు. కాని ఈ రోజు నిన్ను పెండ్లి చేసికొనవలయునను కోర్కెతో వచ్చినాను, అని చెప్పెను. రాముడు నేను ఏక పత్నీవ్రతం పాటించుచున్నాను. కాని నాతమ్ముడు లక్ష్మణుని అడు గవచ్చును అని చెప్పెను. తరువాత శూర్పణఖ లక్ష్మణుని వద్దకు వెళ్ళి పెండ్లి విషయం ప్రస్తావించెను. అప్పుడు లక్ష్మణుడు నేను రాముని యొక్క సేవకుడను, నన్ను పరిణయమాడిన నీకు ఏమి సుఖం దొరకును అని పలికెను.

వాసన ప్రారంభములో నమ్రతగా కన్పించును. కాని వాస్తవముగ భయంకరమైనది. దాని పట్టు నుండి ఏ మాత్రం వదిలించుకొనలేము. రాముడు లక్ష్మణునికి సైగ చేసెను. లక్ష్మణుడు శూర్పణఖ యొక్క ముక్కు, చెవులను కత్తిరించెను. ఈ విధంగా శూర్పణఖ రావణుని వద్దకు వెళ్ళి ఏడ్వ మొదలెట్టెను.

రావణుడు నీ యొక్క చెవులు ఎవరు కత్తిరించిరి? అని అడిగెను. రాముని వెంట ఆయన భార్య సీత కలదు. ఆమె చాల అందగత్తె. నేను ఆమెను నీ కొఱకై తెచ్చుటకు అచ్చటకు వెళ్ళితిని. అప్పుడు లక్ష్మణుడు ముక్కు, చెవులు కత్తిరించెనని అబద్ధము చెప్పెను.

రావణునికి ఆశ్చర్యము కల్గెను. రాముడు మనుష్యుడయినట్లయినచో నేను సీతను దొంగిలించి తెచ్చెదను. ఆయన పరమాత్మ అయిన, యుద్ధం చేసిన భగవంతుని సన్నిధికి చేరుదును అని ఆలోచించెను. తరువాత శూర్పణఖతో, "నీవు భయపడవద్దు నేను అచ్చటికి వెళ్ళుచున్నానని" చెప్పెను.

రాముడు సీతాదేవితో ఇప్పుడు మనం లీల చూపించవలసి యున్నదని చెప్పెను. రావణుడు సీతను ఎత్తకొని వెళ్ళినట్లు ఆమె సీత యొక్క నకిలీ రూపమని చెప్పబడినది.

## 51. రావణుని యొక్క మోసము :

రావణుడు రామునితో విరోధము పెట్టుకొను కోర్కెతో మారీచుని దగ్గఱకు వచ్చెను. మారీచునికి నీయొక్క సహాయం వలననే, నేను సీతాదేవిని దొంగిలించగలనని తెలియపరచెను. అప్పుడు మారీచుడు, "విశ్వామిత్రుని యజ్ఞమును రక్షించుటకు వచ్చినప్పుడు ఆయన నన్ను ఒక బాణంతో కొట్టెను. దాని మూలంగా నేను సముద్రతీరంలోనికి వచ్చి పడితిని. ఇందువలన మరల నాకు రామునికి ఎదురుగా తప్పు చేయుటకు ధైర్యం కల్గుటలేదు" అని చెప్పెను. తరువాత చాల చర్చ జరిగిన పిమ్మట మారీచుడు రావణునికి తోడ్పడుటకు అంగీకరించెను. ఈ విధంగా ఆలో

ఛించి ఇద్దరు పంచవటిలోనికి వచ్చిరి. మారీచుడు బంగారు లేడి యొక్క రూపము ధరించెను. మారీచుడు కూడ మాయలు తెలిసిన రాక్షసుడు.

సీత యొక్క దృష్టి ఆ బంగారు లేడిపై బడెను. ఆమె రామునితో ఈ లేడి చాల అందముగా నున్నది, దీనిని నా కొఱకు పట్టుకొని రావలసినదని చెప్పెను. అప్పుడు ప్రభువు లక్ష్మణునితో, నేను ఇప్పుడు వెళ్ళుచున్నాను. నీవు సీతను రక్షించవలయును అని చెప్పెను.

భగవంతుడు ఇది అంతయు తెలిసి ఉండి కూడ నాటకమాడుచుండెను. మారీచుడు రాముని చాల దూరము తీసికొని వెళ్ళెను. రాముని బాణం దానికి తగిలి నప్పుడు అది హే! లక్ష్మణా! అని బిగ్గరగా అరచి క్రింద పడెను.

సీత లక్ష్మణునితో, "నీ పెద్దన్న ఏదో ఆపదలో పడినట్లుతోచుచున్నది. అందుచేత ఇంత గట్టిగా నిన్ను పిలుచుచున్నాడు" అని చెప్పెను. అప్పుడు లక్ష్మణుడు సీతకు తెలియజెప్పుటకు ప్రయత్నించెను. అయినప్పటికి సీతాదేవి లక్ష్మణుని కొంచెము కఠినమైన మాటలు అనెను. దీని మూలముగ లక్ష్మణుడు చివరికి రాముని వెదకుటకు బయలు దేరి వెళ్ళెను.

సీతాదేవిని ఆశ్రమంలో ఒంటరిగ చూసి, తపస్వి యొక్క వేషం ధరించి, రావణుడు భిక్షమడుగుటకు వచ్చెను. అమ్మగారు భిక్షము పెట్టుటకు బయటికి వచ్చెను. రావణుడు "మీరు ఎవరని" అడిగెను. సీత, "నేను దశరథుని కుమారుని యొక్క భార్యను" అని చెప్పెను. "లక్ష్మణుడు నామరది. మేము 14 సం.లు అరణ్యవాసము చేయుటకై ఇక్కడ నివసించుటకు వచ్చినాము" అని చెప్పెను. తరువాత రావణునితో "మీ పరిచయం ఏమిటో తెలుపవలసినదని" అడిగెను. అప్పుడు రావణుడు, "నేను రాక్షసులకు, రాజాధి రాజునైన రావణుడను, మరియు నీకు యీ అరణ్యవాసం దుఃఖము నుండి విడిపించుటకు వచ్చినాను. ఇప్పుడు నీవు నావెంబడి రావలసి యుండును" అని చెప్పెను.

ఇది విని సీత బంగారు పడెను. అయినప్పటికి ధైర్యం తెచ్చుకొని, "రాముడు వచ్చినట్లయితే ఒక్క బాణం వేసిన, అప్పుడు నీవు జీవించి ఉండవు. జాగ్రత్తగా ఉండుమని" చెప్పెను. సీతాదేవి మాటలు విని రావణునికి చాల కోపమువచ్చెను. రావణుడు బలవంతముగ సీతాదేవిని తీసికొని వెళ్ళెను. సీతాదేవి ఆక్రందన చేసెను. జటాయువు ఈ ఆక్రందన విని, పరుగెత్తి వచ్చెను. జటాయువునకు రావణునకు భయంకరమైన యుద్ధం జరిగెను. రావణుడు జటాయువును క్షతగాత్రుని చేసి వదలి పెట్టెను.

రావణుడు సీతాదేవిని లంకలోనికి తీసికొని వెళ్ళి అశోక వనంలో ఉంచెను. సీతామాత శరీరం పాలిపోయెను. ఆమె అన్ని శృంగారములు విడచెను. రోజంతా రాముని ధ్యానించుచుండెను.

ధ్యానం చేయునప్పుడు, పురుషుడయిన, లేక స్త్రీ అయిన తమ యొక్క దేహభావం మరచి పోవలెను. అప్పుడు పరమాత్మ యొక్క సాక్షాత్కారమగును. ధ్యానమునకు, నిర్మలమైన మరియు పవిత్రమైన, దృఢమైన మనస్సు యొక్క తోడ్పాటు చాల అవసరము. అందుచేత మనస్సులో మంచితో నిండిన సంస్కారము తీసికొని వచ్చుట చాల అత్యవసరం.

సీత యొక్క ధ్యానంలో ఆమెకు చెట్టు యొక్క ప్రతి ఆకులోను రాముని దర్శనం కల్గెను. సీతామాత అంత తన్మయుత్వం పొందెను. సీతాదేవి యొక్క మంచి చెడ్డలు చూచుటకు ఉన్న రాక్షస స్త్రీలలో త్రిజట ఒకరు. సీతాదేవి త్రిజటతో నేను రాముని ధ్యానం చేస్తూ చేస్తూ ఒకవేళ స్వయంగా రాముడుగా అయిన, రాముని యొక్క సేవ ఎవరు చేయుదురని అడిగెను.

అప్పుడు త్రిజట, "ప్రేమ అన్యోన్యంగా నుండును. ఒక వేళ మీరు రాముడయినచో, రాముడు మీ యొక్క ధ్యానం చేసి, సీతాదేవి అగును" అని చెప్పెను. సీతారాముల వంటి శుభమైన జంట జగత్తులో సదా నిలిచి ఉండును.

ధ్యానం చేయుటకు కూర్చున్నప్పుడు మనస్సును సంసారము నుండి తీసివేయుండి. ఆహారం కొంచెముగ, అది కూడ సాత్వికాహారము తీసి కొనవలయును. ఎక్కువ భుజించిన బ్రహ్మ చర్య పాలన చేయలేరు. ధ్యానం చేయుటకు పరిమిత ఆహారం మరియు పరిమిత నిద్ర చాల అవ సరము. కాని ఇంద్రియములతో బ్రహ్మ చర్యమును పాటించవలయును. చాలమంది శరీరంతో బ్రహ్మచర్యమును పాటింతురు కాని మనస్సుతో పాటించరు.

పంచదారతో చేసిన బొమ్మ చివరకు పంచదారదే అగును. సీతా దేవి రాముని ధ్యానం చేస్తూ చేస్తూ, రాముడయినట్లే జ్ఞాని యొక్క దృష్టికి కూడ కైవల్యముక్తి లభించును. కాని భక్తి మార్గంతో జీవుడు, భగవంతుని నుండి, కొద్దిగా వేరుగా ఉండకోరును. దానితో వారు గోపికల దృష్టితో భగవంతుని భజన చేయగోరుదురు. భక్తుడు నేను భగ వంతుని కాకూడదుకాని, భగవంతుని సేవ చేయువలయునని తలంచును. వైష్ణవులు ముక్తిని కూడ కోరుకొనరు, నిష్కామ భక్తిని కోరుదురు!

ఒక్కసారి కృష్ణ భగవానుడు జబ్బుపడినట్లు నటించెను, భగవంతుడు, ఎవరైన వైష్ణవులు తమ పాద ధూళి యిచ్చినట్లైతే, ఈ జబ్బు తగ్గిపో వును అని చెప్పెను. అప్పుడు రాణుల నుండి పాదధూళి అడుగబడినది. కాని ఎవ్వరు యివ్వలేదు. ఎందుచేతననగా రాణులు పాదధూళి యిచ్చి నట్లయితే మేము నరకమునకు వెళ్ళెదమని భావించిరి.

చివరకు ఈ విషయం గోపికలకు తెలిసెను. గోపికలు కృష్ణునికి బాగ యిన, మేము మా పాద ధూళి యిచ్చి నరకమునకు పోవుటకు కూడ ఒప్పుకొనుచున్నాము అని చెప్పిరి. గోపికలు పాదధూళి యిచ్చిరి. నిజ మైన నిష్కామ ప్రేమకు పరీక్ష జరిగెను.

వేదాంతి ఆత్మకు బంధము లేనప్పుడు ముక్తి ఎందుకు? అని నమ్మును. వైష్ణవులు ముక్తి మా భగవంతుని దాసి, దాసికంటే మా భగవంతుడు శ్రేష్ఠమై ఉన్నాడు. అందుచేత భగవత్ భక్తి, ముక్తి కన్న శ్రేష్ఠమైనదని తలంతురు.

చేపలు నీటిలో మునిగి వెళ్ళినప్పటికి అవి నీటి సారము యొక్క అనుభవమును పొంద జాలవు. ఇదే విధంగా జీవుడు బ్రహ్మతో ఒకటై నప్పుడు, దుఃఖము నివారింపబడును. కాని ఆత్మానందము పొందలేరు వైష్ణవులకు భగవంతుని సేవలో ముక్తిని కూడ లెక్క చేయనటువంటి ఆనందము కల్గును.

జ్ఞానమార్గము చాల కఠినమైనది. జ్ఞాన మార్గములో ఇంద్రియ ద్వార ములను మూసివేయవలెను. విశ్వామిత్రుడు 60 వేల సంవత్సరములు సమాధిలో నుండెను. కళ్ళు తెరచి మేనకను చూడగానే మనస్సు వ్యామోహములో చిక్కు కొనెను. కళ్ళు తెరచి ఉన్నప్పటికి సమాధి స్థితిలో నుండవలెను. అది నిజమైన సమాధి.

గోపికలు కళ్ళు తెరచి యుండగానే సమాధి పొందుచుండెడివారు. గోపికలు సర్వత్ర కృష్ణుని దర్శించు కొనుచుండిరి. కృష్ణుడు మధురలో నున్నప్పుడే గోపికలకు, గోకులంలో కూడ కనిపించెడివాడు. ఇందు చేత ఉద్ధవుడు కృష్ణుని సందేశము తీసికొని, మధుర నుండి గోకులం వచ్చి నప్పుడు ఆయన గోపికలతో కృష్ణుడు, మధురలో ఆనందముగా నుండెనని చెప్పెను. అప్పుడు గోపికలు, కృష్ణుడు మా లోపలనే ఉన్నాడని మా హృదయంలో నున్నాడని రోమ రోమంలోను ఉన్నాడని, అటువంటప్పుడు, కృష్ణుడు మధురలో ఎట్లా ఉండునని పలికిరి.

ఉద్ధవుడు నేను సర్వవ్యాపి అయిన బ్రహ్మను స్మరిస్తున్నాను కాని ఈ గోపికలు ఎటువంటి ఆత్మానందానుభవము పొందిరో, అది నాకు ఈ రోజు వరకు లభించలేదు అని ఆలోచించెను. జ్ఞాని అగుట ఒక వంతు దానిని జీవితంలో అనుభవించుట వేరొక భాగము. అందుచే ఉద్ధవుడు గోపికల నుండి ప్రేమ లక్షణము భక్తి కోరెను. చివరికి గోపికలు పాద ధూళి తగిలినది. అందుచేత నేను బృందావనములో ఒక చెట్టుగానయిన ఉండుటకు సిద్ధంగా ఉన్నానని చెప్పెను.

## 52. రాముని యొక్క లీల :

ఈ విధంగా మారీచుని చంపి ఆశ్రమము వైపు తిరిగి వచ్చుచుండగా, త్రోవలో లక్ష్మణుడు కలిసెను. అప్పుడు రాముడు నేను నీకు సీతను కాపాడవలసినదిగ అజ్ఞను ఇచ్చితిని. "నీవు ఆశ్రమమును విడచి ఎందులకు వచ్చినావని" అడిగెను. "సీతాదేవి యొక్క కోపం వలననే నాకు, ఇటు రావలసి వచ్చినది. ఏమి చెయ్యను"? అని లక్ష్మణుడు జవాబు చెప్పెను. సేవకుడుగా నుండుట చాల కఠినమైనది. జ్ఞాని లేక యోగి యగుట చాల తేలిక. లక్ష్మణుని యొక్క మనస్సులో నేను చిన్న వాడిని అందుచేత రాముడు, నన్ను కోపపడునని భావించెను. రాముడు ఈ విషయం తెలిసి కొనిన తరువాత "లక్ష్మణా! కృష్ణావతారంలో నేను నీకు సేవచేసెదను" అని చెప్పెను. కృష్ణావతారంలో లక్ష్మణుడు బలరామునిగా జన్మించెను. ప్రభువు బలరాముని సేవచేసెను.

ఆశ్రమమునకు తిరిగి వచ్చిన తరువాత, రామునికి ఎవరో రాక్షసుడు సీతను అపహరించి తీసికొని వెళ్ళినట్లు తెలిసెను. రాముడు ఎప్పుడైతే ఆశ్రమంలో సీతను చూడలేదో అప్పుడు ఏడవ మొదలిడెను. పరమాత్మకు వాస్తవముగ సుఖదుఃఖములు పొందుట ఉండదు. కాని ఇది భగవంతుని అవతారం. ఆకాశములో మేఘములు పరుగెత్తు నప్పుడు, చందమామ పరుగెత్తు చున్నట్లుగ అనిపించును. ఇదే విధంగా, వాస్తవముగ మాయ ఏపని చేయదు. కాని ఈశ్వరుని శక్తి మాత్రమే చేయగలదు.

మనుష్యుడు చేయునది క్రియ, భగవంతుడు చేయునది లీల. క్రియ బంధించును, మరియు లీల బంధము నుండి ముక్తి నిచ్చును. భగవంతుని వలె ఎవ్వరు సృష్టి చేయలేరు. భగవంతుడు ఏది సృష్టించునో దానిలో ఆయనకు ఎటువంటి స్వార్థం ఉండదు. అంతయు లోకక్షేమం కొఱకే అయిఉన్నది.

సంసార దుఃఖము వలన బాధపడు మనుష్యులు భగవంతుని మహాత్మ్యం గురించి చెప్పు కథలను వినవలయును. దుఃఖము వలన తృప్తి చెందుట

మంచి మందు. మనుష్యులకు కథ వినిన మంచి తెలియును, మరియు కథ విన్నందువలన మనస్సు శాంతి నొందును.

స్వర్గంలో లభించు అమృతం కన్న కూడ, కథామృతం శ్రేష్ఠము. స్వర్గామృతం త్రాగిన పుణ్యం నశించును. వాసనలు పెరుగును. కాని కథామృతం త్రాగిన పాప క్షయమయి వాసనలు నశించును. అతి బీద వారు కూడ ఈ అమృతం వలన సుఖం పొందవచ్చును. స్వర్గామృతం అందఱికి సులభం కాదు కాని, కథామృతం అందఱికి సులభం. పని చేయు వారికి ఒక్క కథ విన్నందు వలననే శుభం కలుగదు కాని, కథ ద్వారా విన్న లేక ప్రతిపాదింపబడిన సత్కార్మను సరిగా ఆచరించుట వల్లనే శుభం కల్గును. ఈ విధంగా బ్రహ్మజ్ఞానం గురించి, మాట్లాడినంత మాత్రమున, మంచి జరుగదు కాని దానిని అనుభవించుట వలన శుభం జరుగును. భగవంతుని మహత్త్యంను తెల్పుకథ వినినంత మాత్రముననే శుభం కల్గను. అందువలననే రాముడు ఈ అవతారం ఎత్తెను. భవిష్యత్తులో ప్రజలు తన కథ వినవలయునని మరియు జగత్తుకు వినిపించినచో అందఱికి శుభం కల్గునని ఈ కథ వినిపించెను, ఈ లీలలు గావించెను. కథ వలన గంట లేక రెండు గంటలు, జగత్తును గురించి మర్చిపోదుము, మరియు శాంతి లభించును. సూర్యుని దగ్గఱకు చీకటి వెళ్ళలేదు. సూర్యనారాయణుడున్న ప్రతిచోట, కాంతి సదా ఉండును. ఈ విధంగా మాయ ఈశ్వరునికి కష్టమనిపించదు. జీవునికి బాధనిపించును. సీత నుండి రామునకు వియోగం కలుగదు. వారు ఎల్లప్పుడు ఒకటిగనే శోభిల్లుదురు. కాని ప్రభువు ఈనాటకం ఆడెను. ఎవరైతే ప్రేమతో రాముని గుర్తుంచు కొందురో వారికి దుఃఖము కల్గదు. అందు చేత రామునికి ఏ విధంగా దుఃఖము కల్గును?

రాముడు తమ్మునితో లక్ష్మణా! నాకు కంగారుగా ఉన్నది. సీత ఏ విధంగా లభించును? నా వియోగంలో ఆమె ఎలా జీవించును? అని చెప్పెను. అప్పుడు లక్ష్మణుడు పెద్దన్నయ్యా ధైర్యంగా ఉండండి. సీతాదేవి తప్పక లభించును అని చెప్పెను. రామునికి సిగ్గు కలిగెను.

ఆయన పైకి చూడగా, సూర్యనారాయణుడు, నా వంశములో స్త్రీకి రక్షణ కల్పించలేనటువంటి నీవు ఎలా జన్మించావని, క్రిందికి చూసిన భూమాత, నీ కారణంగా నాకుమార్తె బాధలు పడుచున్నదని చెప్పదొ డగిరి. అందుచేత ఆయన సిగ్గుపడి కళ్ళు క్రిందికి దించి కూర్చొని ఉండెను.

ఇతరుల దృష్టి సరిచేయువలయునని మీరు బాధపడవలసిన పనిలేదు. కాని మీ దృష్టిని మంచిగా నుంచుకొనండి. జగత్తును భోగబుద్ధితో చూడవద్దు. కాని భగవత్ బుద్ధితో చూడవలయును. మీలో ఎక్కువ శక్తి ఉన్నట్లయితే, అప్పుడు మీ యొక్క కుటుంబము మరియు చుట్టు ప్రక్కల వారిని బాగు చేయుటకు ప్రయత్నించండి. కాని సమాజమును బాగు చేయు సంకటములో పడవద్దు. సమాజమును మహాపురుషుడు కూడ బాగుచేయలేదు. మన మనస్సు ఎంతో చెడిపోయినది. మరియు కళ్ళు చెడిపోయినవి. అందుచేత ముందు మనదృష్టిని మనస్సును బాగు చేయండి. సృష్టి సుఖ దుఃఖములతో నిండి ఉన్నది. మీ దృష్టిలో దోష మున్నట్లయిన అప్పుడు ప్రపంచములో అందఱు చెడ్డవారిగనే కన్పింతురు.

సంసారములో పాపమున్నది కాని దానిని గురించి ఆలోచించవద్దు. ఎందుకనగా ఆ పాపమును దూరం చేయులేము. కాని జగత్తును చూసి దృష్టి మార్చుకున్నట్లయిన సృష్టి దానంతట అదే మార్పు చెందును.

దక్షిణ దేశంలో అగస్త్యాశ్రమము ఉన్నది. అది వింధ్యాచల పర్వతము మీద ఉన్నది. అగస్త్యుడు అక్కడ నివసించుచుండెను. రాముడు అచ్చ టకు వెళ్ళి, నేను దక్షిణ దేశయాత్ర చేసి రావలయునని, అంతవరకు మీరిచ్చట నుండి లేవవలదని, అగస్త్య ఋషిని ప్రార్థించెను. కాని భగవం తుడు తిరిగి వెళ్ళునప్పుడు, విమానంలో వెళ్ళెను. అందుచేత ఈరోజుకు కాడ వింధ్యాచల పర్వతం కదల లేకుండ ఉన్నది.

## 53. సీత యొక్క వియోగము :

రాముడు, సీత యొక్క ఎడబాటులో ఏడ్చుచుండెను. అప్పుడాయనకు

శివుని దర్శనం అయ్యెను. శివుడు ఈయన భగవంతుడయి ఉండి కూడ, ఈ విధముగ నాటకమాడుచున్నాడని మనస్సులో తలచెను. పార్వతీ దేవికి, భగవంతునికి కూడ ఈ విధంగా జరుగునాయని అనుమానము కలిగెను. ఈయన స్త్రీ వియోగంలో ఏడ్చుచున్నాడు. అప్పుడు శివుడు, రాముడు ఈశ్వరుడు. ఆయనకు సుఖదుఃఖములుండవు. ఆయన ఏడ్చు నట్లు కన్పించును. అయినప్పటికి లోపల శాంతముగా నుండెను. అని చెప్పెను. పార్వతి రాముడెందుకు ఏడ్చుచున్నాడని అడిగెను. అప్పుడు శివుడు రెండు మూడు రోజుల ముందు రావణుడు సీతను దొంగిలించి తీసికొనివెళ్ళెను. అందువలన రాముడు దుఃఖించు చుండెనని చెప్పెను.

శివుడు వైరాగ్య స్వరూపుడు. ఆయనను కృష్ణుడు బాగా కోపించిన తరువాత వివాహమాడెను. కృష్ణుడు రాధదేవితో శోభిల్లును. రాముడు సీతాదేవితో శోభిల్లును. కాని శివుడొక్కడే నివసించుచుండెను. ఎందుకనగా ఆయన నివృత్తి ధర్మమునకు గురువు. ఎవరికైతే శాంతి కావలయునో వారికి కొంచెము నివృత్తి పొందవలసి ఉండునని శివుడు చెప్పెను.

మట్టి పాత్రలో ఎలాగ మట్టి మాత్రమే ఉండునో అది వేరెట్లు కాదో అలాగే పరమాత్మ సర్వవ్యాపకుడు అయి ఉన్నాడు. ఆయనను బంధిం చుట ఎట్లు జరుగునని పార్వతి అడిగెను. అప్పుడు శివుడు సర్వవ్యాపి అయిన పరమేశ్వరుని మనస్సుతో బంధించవచ్చును మరియు సాకార పర మాత్మను ప్రత్యక్షముగ బంధించవచ్చును, అని చెప్పెను.

ఇంత తెలియ జెప్పినప్పటికి పార్వతికి ఇంకను సందేహముండుట వలన, శివుడు ఈయన ప్రత్యక్ష ఈశ్వరుడై ఉన్నాడు. పరీక్షించిన నీకే తెలుస్తుందని భావించిన అట్లే చేయుము అని చెప్పెను. పార్వతీ దేవి సీతాదేవి రూపం ధరించి, త్రోవలో నిలబడెను. రాముడు వేరొక త్రోవ తీసికొనెను. పార్వతి అచ్చటికి కూడ వచ్చి నిలబడెను. అప్పుడు రాముడు మూడవ త్రోవ తీసికొనెను. రాముడు పార్వతిని చూచెను. నమస్కరించి మీరు ఒక్కరే అడవిలో ఎందుకు తిరుగుచున్నారు? అని అడిగెను. నేను శివుని దర్శనం చేసికొనవలెను. అప్పుడు పార్వతికి

నిజంగా ఈయన జ్ఞాన స్వరూపుడైన పరమేశ్వరుడని లోపల జాగ్రత్తగా ఉండునని విశ్వాసము కలిగెను. శివుడు ఏది చెప్పుచున్నాడో అది నిజమే అని భావించెను. రాముని గుణముల వర్ణన చాల గ్రంథములలో వ్రాయుబడెను. పరమాత్మ సాకార రూపుడు మరియు నిరాకార రూపుడు కూడ అయి ఉన్నాడు. సాకార పరమేశ్వరుని ప్రేమించుట తేలిక. నిరాకార పరమేశ్వరుని అనుభవం ఒక్క గొప్పవారు బుద్ధితో మాత్రమే పొందగలరు. ఎందుకనగా ఆయన కనిపించడు. పరమాత్మ సర్వత్ర వ్యాపించి యున్నాడని ఎవరు భావింతురో వారి ద్వారా ఎప్పుడు పాపం చేయుబడదు.

రాజు మహలులో నివసించును. కాని రాజు యొక్క అధికారము పూర్తిగ రాజ్యమంతయు వ్యాపించి యుండును. అయినప్పటికి అధికారమునకు ఎటువంటి రూపము ఉండదు. భగవంతుడు కోరుకొన్న శంఖు, చక్రము, గద, పద్మము చేతిలో నుంచుకొనిన, త్రిశూల ముంచు కొనిన, లేక ధనుస్సు, బాణం ఉంచుకొనిన, అవన్నీ వేరు వేరయినప్పటికి ఒకే ఈశ్వరుని స్వరూపం మాత్రమే. ఆకారములు వేరువేరు అయినప్పటికి, అన్నింటిలోని ఈశ్వర తత్వము ఒక్కటే. ఆవురంగు తెలుపు, నలుపు, ఎరుపు, ఏదయినను దాని పాల రంగు మాత్రము మామూలు తెలుపే!

ఒక మహాత్ముని వద్ద, బంగారపు గణపతి, బంగారపు ఎలుక కలవు. మహాత్ముడు వానిని అమ్మకోరగా, గణపతి విగ్రహం 5 తులములు, మరియు మూషిక విగ్రహం 6 తులములుండెను. కంసాలి గణపతి విగ్రహము 1,000 రూ.లనియు, మూషికము వెల 1,200 రూ.లనియు చెప్పెను. మహాత్ముడు "సోదరా! గణపతి యజమానై యున్నాడు. ఆయనకు తక్కువ డబ్బు ఎందుకు యిచ్చుచున్నావని" అడిగెను. కంసాలి "నేను బంగారము యొక్క విలువ యిస్తున్నాను" అని చెప్పెను.

సనాతన ధర్మముననుసరించి దైవములు అనేకమైనప్పటికి కూడ ఈశ్వరుడు ఒక్కడే. భగవంతుడు, చీరధరించిన అమ్మవారగును. మనుష్యులు రోజుకు రెండు మూడు సార్లు బట్టలు మార్చినప్పటికి వ్యక్తిలో తేడా

ఏమీ ఉండదు. ఆదేవిధంగా భగవంతుడు మహాత్మ్యము చూపుటకు వేరు వేరు రూపములు ధరించును. అయినప్పటికి ఒక్క పరమాత్మయే అన్నిం టిలో నుండును. భగవంతుడు నేను భక్తునకు లోబడి యుందునని చెప్పెను. తత్వదృష్టిలో సాకారం మరియు నిరాకారం వేరువేరుకాదు. రాముడు లీల చూపించుచున్నాడు. శివునికి రాముడు ఈశ్వరుడేనని పూర్తి విశ్వాసం, శ్రద్ధ ఉండెను. కాని పార్వతికి మనస్సులో కొంచెము భ్రాంతి యుండెను. ఇప్పుడామెకు కూడ ఈయన నిజంగానే పరమాత్మ అని విశ్వాసము కల్గెను.

రామలక్ష్మణులు ముందుకు వెళ్ళు త్రోవలో జటాయువును చూచిరి. జటాయువు రావణుడు నా రెక్కలను ఖండించెను. మరియు సీతను తీసికొని దక్షిణవైపుకు వెళ్ళెనని చెప్పెను. రాముడు జటాయువును ఒడిలోనికి తీసికొనెను. మరియు నీవు కావలయునన్న నీకు బాగు చేయుదును అని చెప్పెను. జటాయువు మరణ సమయమున, ఎవరి పేరు తలచిన అధములకు కూడ ముక్తి లభించునో అట్టి ప్రభువును నేను చనిపోవునప్పుడు ప్రత్యక్షముగ దర్శించుచున్నాను. అలాంటప్పుడు, మరి ఏ పని పూర్తి చేయుట కొరకు, నేను ఈ శరీరమును బాగు పరచుకొనవలయును, అని పలికెను. జటాయువు ప్రాణత్యాగం చేసెను. మరియు భగవంతుడు దానికి సద్గతి కలిగించెను.

ఈశ్వరునితో కొంచెమయిన సంబంధము ఉంచిన చివరికి అది చాల ఉపయోగపడును. మృత్యువు సంభవించునప్పుడు, మనుష్యుడు కంగారు పడును. అతనికి నా స్థితి ఏమిటని భయం కల్గును. మృత్యువును బాగుపరచు కొనుటకు ప్రయత్నించువారికి, మరి జన్మ ఎత్తవలసిన పని లేదు. భక్తుడు నేను భగవంతుని చరణముల వద్దకు చేరువాడనని తలంచును. మృత్యువు ఎప్పుడు రావలసియున్న అప్పుడు వచ్చును. ఈ జగత్తులోని సంబంధములన్నియు అసత్యములు. భగవంతునితో సంబం ధము ఏర్పరచు కొనిన, జన్మ మరణ చక్రము నుండి విముక్తి కల్గును. జటాయువు పక్షి. పక్షులలో కూడ గ్రద్ద జాతి తక్కువగ పరిగణింపబ

దును. కాని జటాయువు రామునితో సంబంధము కలిగి యున్నది. అందువలన దాని మృత్యువు సంస్కరింపబడెను. అది ఉత్తమమైన భగవంతుని సేవకునిగ బుజువు చేయబడెను. జటాయువునకు దివ్యమైన సద్గతి సిద్ధించెను. రాముడు దానికి ముక్తి నిచ్చెను.

రాముడు సద్గుణ సంపన్నుడు. రాముని కొలువులో, ఎవరైతే ఆయన గుణములను జీవితంలో ఆచరించెదరో వారే ఆయనను దర్శింతురు. హనుమంతుడు రాముని ద్వారం వద్ద సదా నిలచియుండును. ఆయన భక్తునితో, శ్రీ రాముని యొక్క మర్యాదను పాటించితివా అని అడుగును. అప్పుడే నీకు లోనికి వెళ్ళి, రాముని దర్శించుటకు అధికారము కల్గును.

కథ విని కథలోని సిద్ధాంతమును కొంచమైన మన జీవితంలో ఆచరించ వలయును. కథ విని నంత మాత్రమున మీ పాపం పోదు. అయితే కథ విన్నందు వల్ల ఏమి ఉపయోగము? ఈ జీవితం అశాశ్వతము. ఆత్మ శాశ్వతము. ధర్మం వలననే ఆత్మశుద్ధికాగలదు. అందుచేత ధర్మమర్యాదను సదా ఆచరించవలయును.

బాగా చదువు కొన్నవారు ధర్మమర్యాదను పాటించరు. కొంతమంది భక్తి ఉన్నట్లు నాటకమాడుదురు. భగవంతుడు ఎవరిని క్షమించడు. అందుచేత అందరు తమతమ ధర్మములను పాటించవలయును. కొంత మంది తిలకం పెట్టుకొనరు. మాలవేసికొనరు. నామజపం పూజ పాఠములు వగైరా చేయరు. శాస్త్రములో ఇటువంటి భ్రష్టులను చూసిన పాపము కల్గునని వ్రాయబడినది.

శివుడు పార్వతీ దేవితో జటాయువు పక్షి అయిఉండికూడ రాముని చరణముల మీద ప్రేమ ఉంచి, పవిత్రమైన సిద్ధి పొందినది. ఈశ్వరుని ప్రేమించు వారి చేతితో పాపము జరుగదు. జగత్తులో రెండురకముల ఆనందము కలదు. ఒకటి విషయానందము. రెండవది భజనానందము. మొదటిది క్షణిక సుఖము నిచ్చును. రెండవది శాశ్వత సుఖమునిచ్చును. క్షణిక సుఖము కొఱకు తాపత్రయపడువారికి భగవంతుడు ప్రసన్నుడు

కాదు అని చెప్పెను.

అష్టా వక్రుని శరీరం 8 స్థలములలో వంకరగా నుండెను. చర్మ మును గురించి ఆలోచించిన ముందు జన్మలో మాదిగ వారి యింట్లో జన్మించవలసి యుండును. సంసారమును భోగదృష్టితో కాకుండ, భగవత్ దృష్టితో చూడవలసియుండును. అప్పుడే సుఖము, శాంతి లభించును.

ఒక గ్రామంలో నీటికి చాల యిబ్బందిగా నుండెను. ఒకసేట్ చాల ధనము వెచ్చించి మంచి నీటి బావి త్రవ్వించెను. ఒక రోజు ఒక సోదరుని పిల్లవాడు, దానిలో మునిగి పోయెను. అప్పుడా సోదరుడు సేట్ వద్దకు వచ్చి, తిట్టసాగెను. సేట్ పరోపకారపు పనిచేసెను. అతని కోర్కె ఎవరైన దానిలో మునిగి చావ వలయుననికాదు. భగవంతుని స్వరూపం ప్రజలను సంతోషముగ నుంచుట కొఱకే ఏర్పరుచబడినది. అయినప్పటికి మనం దానిలో మునిగిచావ వలసినదే! దీనిలో భగవంతుని దోషమే మున్నది? ఇందుచేత జ్ఞాని జగత్తును నిర్వికార భావముతో చూచును. ఆయున జగత్తులో అంతట ఈశ్వరుడు నిండి యున్నాడని నమ్మును.

## 54. ప్రేమమూర్తి శబరి :

రామలక్ష్మణులు అక్కడ నుండి తిరుగుచు, తిరుగుచు పంపా సరో వరమునకు వచ్చిరి. అక్కడ శబరి ఆశ్రమము కలదు. కాలము వృధా చేయుట వలన, సర్వస్వమును నాశనము చేసికొన్నట్లే అగును. పర మాత్మ అన్ని విధముల దయగలిగి ఉన్నప్పటికీ, కూడ కాలం వృధా చేయుటకు, ఒప్పుకొనడు. భారతదేశంలో నాలుగు ముఖ్యమైన సరోవర ములు కలవు. గుజరాత్‌లో బిందూ సరోవరం. అక్కడ కర్దమఋషి యొక్క ఆశ్రమము కలదు. దానిని మాతృగయ అందురు.

ఎవరైతే ఒక ఆసనంలో కూర్చొని 3 గంటలు భగవంతుని స్మరిం తురో అతనిని భగవంతుడు పాపము చేయుట నుండి కాపాడును. శాస్త్రములలో పరమాత్మను ప్రసన్నుని చేసికొనుటకు, 3 సాధనములు చెప్పెను. 1) అన్ని జీవులపైన ప్రేమతో కూడిన దయ 2) లభించిన

దానితో తృప్తి చెందుట 3) అన్ని ఇంద్రియములపై నిగ్రహము.

హిమాలయములలో రెండవది మానస సరోవరం కలదు. అక్కడ శంకరుడు నివసించును. దక్షిణమున పంపా సరోవరం కలదు. అక్కడ శబరి ఆశ్రమము కలదు. వ్రజ భూమిలో నాలుగవది ప్రేమ సరోవరం ఉన్నది. అక్కడ రాధాకృష్ణులు మొట్టమొదటి సారి కలిసి కొనిరి.

శబరి పూర్వజన్మలో ఒక మహారాణి అయి ఉన్నది. శబరి వచ్చే జన్మలో ఎవరో ఒక మహాపురుషుని సేవించుకొను భాగ్యము కల్గవలె నని కోరుకొనెను. అప్పుడామె త్రివేణిలో దేహము త్యజించెను. శబరి భిల్లుల రాజు యింటిలో కన్యగా జన్మించెను. బాల్యము నుండి శబరికి ప్రభువుపై చాల ప్రేమ కలదు. శబరి తండ్రి పెండ్లి చేయుటకు నిర్ణ యించుకొన్నప్పుడు, ఆమె పంపా సరోవరము వద్దకు వచ్చెను. మాతంగ ఋషి ఆశ్రమములో ఉంటూ వచ్చెను. ఉదయం త్వరగా లేచి భగవం తుని నామజపం చేసి, త్రోవలో నున్న దుమ్ము, ధూళి, ఊడ్చుచుండెను.

భక్తి చేయుట సులభముకాదు. భక్తి మార్గంలోనికి వచ్చిన తరువాత నీవు సుఖదుఃఖములను అనుభవించుటకు వాంఛించవద్దు. కొంత మంది సోదరీ మణులు మందిరంలో దర్శనం చేసికొనుటకు వెళ్ళునప్పుడు, పొగాకు కూడ వెంట తీసికొని వెళ్ళుదురు. అలా చేయకూడదు. ప్రపం చములో ఎందరైతే గొప్ప మహాత్ములు కలరో, వారందరిలో జ్ఞానం, వైరాగ్యం మరియు భక్తి సంపూర్ణముగ నిండియుండును. మందిరంలో నికి వెళ్ళిన తరువాత, ఏ స్త్రీ పురుషుల ముఖం చూడవద్దు. భక్తి భావంతో భగవంతుని మూర్తికి నమస్కరించి, త్వరగా తిరిగిరమ్ము. మన స్సును భక్తి యొక్క అధీనంలో ఉంచుము.

ఇద్దఱు మనుష్యులు మాట్లాడుకొనుచున్నప్పుడు, మనిషికి అది విను టకు వాంఛ కల్గును. కాని దాని వలన మీకు కొంచెము కూడ ఉపయోగముండదు. భగవంతునికి సేవ చేయుట వలన శరీరమునకు ఉపయోగముండదు, అని కాకుండ, ఈ శరీరము వృథా అని ఆలోచిం

చుము. మనస్సును ఆరోగ్యముగాను పరిశుభ్రముగాను ఉంచుము.

ఒకసారి మాతంగ ఋషి వైకుంఠమునకు వెళ్ళుచున్నప్పుడు, శబరికి రాముడు ఒకప్పుడు నీ యింటికి వచ్చునని, నీవు ఈ కుటీరములోనే ఉండి, భక్తి నలుపుచుండమని ఓదార్చెను. మాతంగ మహర్షి ధర్మము యొక్క మర్యాదను పాటించుచుండెను. అయన శబరికి రామనామ జపము చేయుమని ఉపదేశించెను. శబరి రామ మంత్రమును సదా జపించుచుండెను. మరియు మహాపురుషులకు సేవచేయుచుండెను. శబరి చాల భాగ్యశాలి అగుట వలన, రాముడు ఆమె యింటికి రానున్నాడు. ఆమె నాకు చదువు సంధ్య లేదు. నా వద్ద ధనము లేదు, అయినప్పటికి కూడ రాముడు నా యింటికి వచ్చునని యోచించెను.

వైష్ణవులు ఒక రోజు తప్పక భగవంతుని దర్శనం అగునని, అప్పటి వరకు సదాభక్తి సాధన చేయవలయునని, గొప్ప విశ్వాసంతో జీవింతురు. మీరాబాయి చరిత్రలో ఆమె రోజంత కీర్తన, మరియు సేవ ఏకాంతముగ చేసెనని చెప్పబడినది. ఆమె యొక్క ఒక దాసి పేరు వీణ అయి ఉన్నది. ఆమె ఒక రోజు మీరాబాయితో మీరు ఎవరితో మాట్లాడుచున్నారని అడిగెను. అప్పుడు మీరాబాయి, నేను గిరిధరగోపాల్ తో మాట్లాడుచున్నానని చెప్పెను. దానికి భగవంతుడు కూడ మాట్లాడునా అని ఆశ్చర్యము కలిగెను.

శబరి అడవి నుండి, ప్రతిరోజు చిన్నచిన్న రేగు పండ్లు తీసికొని వచ్చుటకు వెళ్ళు చుండెడిది. రోజంతా రామ నామ జపం చేయు చుండెడిది. మరియు సాయంకాలము వరకు రాక పోవుట వలన, ఋషి కుమారులకు పెట్టుచుండును. చాల రోజులు శబరి అక్కడ గొప్ప తపస్సు చేసెను. చివరకు వృద్ధురాలగుట వలన ఆమె శరీరం క్షీణించెను. చాలా చిక్కి పోయెను. అయినప్పటికి ఆమె ఒక రోజు రాముడు తప్పక మాయింటికి వచ్చును. మరియు నేను అతని దర్శనం పొందిన తరువాత, మాత్రమే చనిపోవుదునని ఆశతో జీవించుచుండెను. దీనినే వైష్ణవ మహా విశ్వాసమని చెప్పుదురు.

శబరికి భగవంతుని భోజనమునకు ఆహ్వానించు యోగ్యత, తన దగ్గఱ ఎక్కడనిపించెను. ఇచ్చట గొప్పగొప్ప ఋషులు, మునులు నివసించుచున్నారు. అయినప్పటికి గురు దేవుడు, నాకు ఆశీర్వాదం యిచ్చినారు కనుక రాముడు తప్పక వచ్చును. ఆశపెద్ద ఊతకర్ర వంటిది. పరమాత్మయందు ప్రీతి, అనంతమైన విశ్వాసమే వైష్ణవ ధర్మము యొక్క భక్తి యోగము.

రఘునాథుడు పంపా సరోవరం వద్దకు వచ్చెనని అందరు ఋషులకు తెలిసెను. అందఱు తమతమ ఆశ్రమములకు రావలసినదని చెప్పదొడగిరి. రాముడు నేను శబరి దగ్గఱకు వెళ్ళవలయునని చెప్పెను.

జ్ఞానిని అహంకారము బాధించును. జీవుడు తన యొక్క అహంకారమును విడిచి పెట్టినప్పుడే ఈశ్వరునిచే ప్రేమింపబడును. జీవుడు అభిమానంతో నేను పెద్ద పండితుడను జ్ఞానిని, తపస్విని, అని తలంచినప్పుడు, భగవంతుడు నేను నీకు దాదాను, నాకు నీ అవసరమేమున్నదని చెప్పును. ఎంతవరకు అహంకారము వదలదో అంతవరకు భగవంతుడు లభించడు.

ప్రభువు శబరి ఆశ్రమమునకు వెళ్ళెను. ఆసమయంలో శబరి రామ నామము జపించుచుండెను. జీవితాంతము ఎవరు తపస్సు చేయుదురో, అతనిని వెదుకు కొనుచు భగవంతుడు స్వయముగ వెళ్ళును. భగవంతుడు పరమ దయామయుడు.

మహాభారతంలో కథ కలదు. ద్వారకానాథుడు హస్తినాపురం వెళ్ళెను. అప్పుడు ధృతరాష్ట్రుడు తన భవనంలో భోజనము కొఱకు ఆహ్వానించెను. కాని భగవంతుడు నిరాకరించెను. ద్రోణాచార్యుడు భోజన సమయమైనదనియు, కనుక చెప్పినప్పుడు, భోజనము తప్పక చేయవలయునని దుర్యోధనుని దగ్గఱకు వెళ్ళనట్లయితే మా వద్దకు రండి అని చెప్పెను. కాని అప్పుడు భగవంతుడు ఈ రోజు గంగ ఒడ్డున ఉన్న విదురుని కుటీరమునకు వెళ్ళెదనని చెప్పెను.

మీ జీవితం పవిత్రముగ మంచుకొనిన భగవంతుడు ఆహ్వానించకుండగనే మీ యింటికి వచ్చును. శబరికి చాల ఆనందము కల్గెను. రామ లక్ష్మణులను దర్శనం చేసికొన్న శబరి నిశ్శబ్దమైపోయెను. శబరి దర్భాసనములు రెండు వేసెను. వాటిపై రామలక్ష్మణులు కూర్చొనిరి. ఇద్దరు సుందరమైన వీరులను శబరి దర్శించెను. మరియు నాకు ఇంకేమీ కోర్కె లేదని, మీరు ఈ రేగుపండ్లు తినండి ఇంకా నేను దర్శనం చేసికొందునని శబరి రామలక్ష్మణులతో చెప్పెను.

భగవంతుడు వాస్తవముగ జగత్తునకు ఆహారమిచ్చును. ఆయనకు ఆకలి వేయుదు. కాని భక్తుని ప్రసన్నుని చేయుటకు భగవంతుడు భుజించును. భగవంతునికి భక్తుడు చాలా ప్రియమైనవాడు ఎందుకనగా భక్తుడు భగవంతుని సుఖపెట్టును. శబరి యొక్క రేగుపళ్ళు రామలక్ష్మణులు మొదలంట తినసాగిరి. భగవంతుడు మీ నుండి సంపూర్ణప్రేమ కోరుకొనును. భగవంతుని ప్రసన్నుని చేసికొనుటకు, శారీరక, మానసిక, బౌద్ధిక బలములతో పని లేదు. జ్ఞానబలము, మరియు ద్రవ్యబలములతో కూడ పనిలేదు. కాని ప్రేమ బలము కావలయును. దానితోనే భగవంతుని గెలవవచ్చును. ప్రేమ బలము పెంచుకొనుటకు నమ్మకంతో ఎల్లప్పుడు భక్తి చేయవలయును.

ఎక్కువ చదువు కొన్నవారు తప్పు చేయుటకు భయపడరు. దీని మూలముగ వారు భగవంతుని సేవ చేయుటకు, సరిగా స్మరణ చేయుటకు సంసిద్ధులుకారు. ఎంత వరకు డాక్టరు మీద శ్రద్ధ ఉండదో అంత వరకు డాక్టరు మందు ఇవ్వడు. మరియు మందు కడుపులోనికి పోకుండ రోగము సరికాదు. ఎలాగు వ్యవహారములో ముందుగ శ్రద్ధ ఉంచవలసియుండునో అదే విధముగ పరమాత్మ మీద కూడ శ్రద్ధ ఉంచవలయును. భగవంతుని దగ్గర ఎట్టి చమత్కారములు లేకుండ నమస్కరించుట పద్ధతి. ఈ విధంగా చేసిచూడండి మరల ఎలాంటి మార్పు వచ్చునో మీరు చూడండి. ఈ జగత్తు తక్కువ అద్భుత మైనదికాదు. ఒక్క చిన్న విత్తనమునుండి తరువాత పెద్ద వటవృక్షమగును. ఇదేమీ తక్కువ

అద్భుతం కాదు.

నిజమైన మహాపురుషులకు ధనము పైన మరియు గౌరవముపైన వ్యామోహముండదు. అందుచేత వారు అద్భుతములను చేయరు. సిద్ధులు పెరిగిన ప్రసిద్ధి పెరుగును. మరియు ప్రసిద్ధి పెరిగినచో సాధనను వదిలిపెట్టును. అప్పుడు జీవుడు ప్రభువు నుండి విముఖుడగును. చదువు కొన్నవారు, భగవంతుడు మాకు ముందు మహిమలను చూపవలయునని ఆశించుదురు.

ఒక గ్రామంలో కథ జరుగుచున్నది. ఒక ప్రొఫెసరు గారు కథకు వచ్చిరి. ఆయన భగవంతునికి సుఖ సంతోషములు పొందవలసిన పని లేదని భావించెను. ఈకాలపు చదువులు చదివిన వారందరికీ, ఇలా వితర్క వాదం చేయుట అలవాటగుచున్నది. మన ఋషులు, మునులు, ఫలములు మరియు నీటితో సంతృప్తి చెందుచుండిరి. పాదల దగ్గఱ లేక చెట్ల క్రింద నివసించుచుండిరి. మరియు లంగూటముగా ఒక గుడ్డ పీలిక కట్టుకొనుచుండిరి. వారు పరమార్థమును లోకహితమును కోరు సాధకులు.

భగవంతునికి మనం ఏదయితే ప్రేమతో సమర్పించుకొందుమో, అది భగవంతునికి ప్రీతికల్గును. కన్నయ్య గోపికల వద్ద వెన్న కొఱకు నృత్యం చేసెడివాడు. మరియు గోపికల యిండ్ల నుండి, వెన్న తీసికొని, తన మిత్రులకు తినిపించెడివాడు. భగవంతుడు సారమును స్వీకరించును. పూవుల నుండి పరిమళము స్వీకరించును. అయినప్పటికి పూవుల బరువు తగ్గదు.

పరమాత్మ రసమును అనుభవించును. భగవంతుడు ఇది అంతయు నేనే చేసితిని మరియు నీవు నాకు సమర్పింపుము అని చెప్పుచున్నాడు. దీనిలో ఆశ్చర్య పడవలసిన పని లేదు. కాని నాకు సమర్పించకుండ, తినుట పాపము. కృతజ్ఞత మానవుల లక్షణం అని చెప్పెను.

శబరి, భగవంతుడెక్కడ పుల్లని రేగుపండ్లు తినవలసి వచ్చునో అని,

కొరికి రుచి చూసి ఇచ్చెను. కాని ప్రేమతో, శబరికి, ఎంగిలి పండ్లను, భగవంతునికి తినిపించుచున్నానని, ఇది తప్పా అని కూడ తెలియులేదు.

252 వైష్ణవుల కథలో పద్మనాభదాసుని కథ వచ్చును. ఆయన భగవంతునికి శనగల పొట్టును సమర్పించును. అయినప్పటికీ భగవంతునికి దానిలో మిఠాయి యొక్క రుచి వాసన వచ్చెను. భగవంతుడెప్పుడు వారు నాకు ఏమి సమర్పిస్తున్నారని చూడడు. కాని భక్తుడు ఏ భావంతో యిస్తున్నాడని చూచును. అప్పుడు అందరి హృదయం భగవంతుడు తెలిసికొనును. కాని బట్టలను చూడడు. ఈ విధంగా భగవంతుడు భక్తుల హృదయంలో ప్రకాశించును కాని వారి యొక్క వేష భూషణములలో కాదు.

అరణ్యకాండములో శబరి మరియు శూర్పణఖల కథలు వచ్చును. శూర్పణఖ కామమును మరియు శబరి ప్రేమను కలిగియున్నారు. రాముడు శూర్పణఖ యొక్క చెవులు కత్తిరింపచేసెను. మరియు శబరి యొక్క ఎంగిలి పళ్ళను ప్రేమతో తినెను. కథలో నుండి కొంతైనను మన హృదయములో నిలచిన, మీ యొక్క భక్తి పూర్వకమైన శ్రమ ఫలించును.

ఒక గృహస్తునకు కథ విను నియమము గలదు. 12 సం.ల నుండి కథ విను నియమము గలదు. బ్రాహ్మణుడు రోజు కథ చెప్పుటకు వచ్చుచుండెను. ఒక రోజు సేఠ్ బయటకు వెళ్ళ వలసి వచ్చెను. ఆయన బ్రాహ్మణునితో, నేను మీ కథ రోజు నియమానుసారం వినుటవలన, ఏమి ఫలము కలుగును? అని అడిగెను. అప్పుడు బ్రాహ్మణుడు ఒక రోజు, మీ కుమారుడు విన్నట్లయిన అది ఈసారికి చెల్లునని చెప్పెను. సేఠ్ "మాకుమారునకు ఒకవేళ మీ కథ విని, సంసారముపై వైరాగ్యము కల్గునేమో" అని అడిగెను. బ్రాహ్మణుడు "మీరు 12 సం.ల నుండి కథ వినుచున్నారు. ఇప్పటికి మీకు వైరాగ్యం కలుగలేదు. ఒక్క రోజు కథ విన్నంత మాత్రమున మీ కుమారునకు వైరాగ్యం ఎలా కల్గునని"? అడిగెను. అప్పుడు సేఠ్ "నేను కథ విని కూడ, మనస్సు యొక్క గట్టితనమును వదలుట లేదు" అని చెప్పెను. ఈ విధముగ

చేయరాదు. జ్ఞానం క్రియగా మారనంత వరకు దానికి ఎటువంటి విలువ ఉండదు. శబరి కథ విని, ఈ రోజు నుండి నేను నియమానుసారం, పూజ, ధ్యానం మరియు జపము చేయవలయునని నిశ్చయించుకొనవలెను. నిజమైన భగవత్ భక్తి పొందుటకు ఇదే ఉపాయముయి ఉన్నది.

ఎక్కువ జ్ఞానం పెరిగిన తరువాత మనుష్యుడు ఏదయిన వితండ వాదం చేసినచో దానికన్న అజ్ఞానిగా ఉండుటయే మంచిది. జ్ఞానం వాస్తవముగ పరమాత్మ యొక్క అనుభవం పొందుట కొఱకే లభించును. రాముడు నన్ను ప్రసన్నుని చేయుటకు, ఎక్కువ చదువుట లేక ఉన్నతమైన జాతిలో జన్మించుట, లేక ఎక్కువ ధనం గాని ఉండవలసిన అవసరం లేదని చెప్పెను. భక్తి మార్గము తేలిక మరియు సులభము నయి ఉన్నది. ఏ జాతి వారయిన ఎక్కడైన, ఏ సమయములోనయిన భక్తి చేయవచ్చును. ప్రజలు భగవంతుని ప్రేమించు ఉపాయము చెప్పవలసినదని అడుగుదురు. భక్తి లేక భగవంతుని ప్రార్థించుటకు, శ్రద్ధ, విశ్వాసము, ప్రయత్నము మరియు ధ్యానము అవసరము.

ఇంటి వారికి విశ్రాంతి లభించినప్పుడు, ఈదృష్టితో మీరు సేవ చేసినప్పుడు, మీకు వారిపై ప్రీతి, ప్రేమ కలుగును. ఈ విధంగానే, భగవంతుడు నాకు అర్హతను మించి, గౌరవము, యిచ్చినాడు. ఇది పూర్వ జన్మ సుకృతము. నా అదృష్టము అని భావించి, ఈ కృతజ్ఞతా భావముతో భగవంతుని ప్రేమించి చూడుము. భగవంతుడు జీవునికై అనేక ఉపకారములు చేసెను. మీ అంతట మీరు నాకు ఏ ధనము మరియు సుఖసంపత్తి భగవంతుడు ఇచ్చెనో దానికి నేను యోగ్యుడనయి ఉన్నానా? ఏమి అని అడుగుము. ఎల్లప్పుడు భగవంతునిపై ప్రీతి, కృతజ్ఞత కలిగి యుండుము.

జ్వరము తగ్గినయుమయినప్పుడు, ఈ విధంగా జనులు ఫలానా డాక్టరు అని గాని లేక ఫలానా ఇంజక్షన్ నన్ను బాగు పరచినదని కాని చెప్పుదురు. కాని నిజంగా జబ్బు నుండి విముక్తి కలిగించు శక్తి డాక్టరు వద్దనున్న, ఆయన ఇంటిలో ఎప్పుడూ, ఎవ్వరికీ చావు ఉండదు. దుఃఖము కూడ

భగవంతుని కృపగా భావింతుము. దుఃఖ నివారణ కూడ భగవంతుని కృప వలననే కల్గును. సుఖ దుఃఖములు మనం చేసినటువంటి మరియు చేయుచున్నటువంటి, కర్మల యొక్క ఫలితమై యున్నది.

మహాభారతంలో ధర్మరాజు ఒక్కసారి మాత్రమే అబద్ధం చెప్పినట్లు వ్రాయబడియున్నది. అయినప్పటికి ఆయన నరకమును దర్శించవలసి వచ్చెను. ఈ రోజు వరకు మనం ఎన్ని అబద్ధములు చెప్పి ఉన్నామని ఎప్పుడైనా మనం లెక్కించి ఉన్నామా? ఏ బీదవానికైనా 200రూ లేక 300రూ దానమిచ్చిన దానిని గుర్తుంచు కొందుము. కాని ఇంద్రియములను సంతోషపరచుటకు, నేను ఎంత ఖర్చుచేసితినని, దీనికి లెక్క ఎవ్వరూ ఉంచరు.

మనుష్యుడు భౌతిక పదార్థములను ఎక్కువ ప్రేమించును. కొంత మంది మందిరంలో సాష్టాంగదండ ప్రణామము చేసిన కోటు ఇస్త్రీ చెడిపోవునని భావింతురు. కాని హృదయము ఆవశ్యకమని తలంచరు. మనుష్యుడు తప్పక ప్రేమించుచున్నాడు. కాని జగత్తున కల వస్తువులను ప్రేమించుచున్నాడు. అదే ప్రేమ పరమాత్మునిపై చూపిన ఈ భవసాగరమును దాటగలడు. మనుష్యునకు అలాంటి స్వభావం కలదు. ఏదైతే తనకు మంచిదనిపించునో, దానిని ఇతరులకు ఇవ్వడు. ఎక్కువ ప్రేమించదగిన వాడు ఒక్క పరమేశ్వరుడే! భగవంతుడు, ఈ మనుష్యుని కోటు నా కంటె ఎక్కువ ప్రేమించదగినదా అని ఆలోచించును. మనుష్యుడు బట్టలు ఆవశ్యకమని భావించును. కాని భగవంతునికి చేరువగుటకు ప్రయత్నించడు. ఈ వినాశకరమగు జగత్తు భగవంతుని కంటె ఎక్కువది కాదని గుర్తుంచుకొనవలెను.

సంసార జీవితంలో ఏకొంచెము సుఖము కల్గుచున్నదో దాని వలన వెయ్యి రెట్లు దుఃఖము వియోగము వలన కల్గును. భగవంతుని ప్రేమలో అలాంటిది ఏమీ లేదు.

బాల్యంలో పిల్లలు తల్లిని ప్రేమింతురు. కొంచెము పెరిగిన తరువాత పుస్తకములను ప్రేమింతురు. యువ్వనంలో స్త్రీని ప్రేమింతురు. ఆ

ప్రేమ కూడ విలువదు. ఇద్దఱు ముగ్గురు సంతానము కల్గినచో మోహ ముపై గల ఆకర్షణ తగ్గిపోవును. అందువలన పరమాత్మను ప్రేమించిన, తప్పక జయము కల్గును. భగవంతుడు కేవలము ప్రేమ అను త్రాటికి బంధింపబడును. పరమాత్ముని ప్రసన్నుని చేసి కొనుటకు ఒకే ఒక సాధనము ప్రేమ లేక ప్రేమమయుమయిన భక్తి.

## 55. భక్తికి 9 సాధనములు :

ప్రభువు శబరితో, "నాపై భక్తి కలుగుటకు ఎక్కువ చదువు కొన వలసిన మరియు మంచి కులంలో జన్మించ వలసిన అవసరం లేదు. భక్తితో కూడిన ప్రేమ ముఖ్యం" అని చెప్పెను. మొదటి సాధన సత్సం గము ఏ మహాత్ములు, పరమాత్ముని ప్రేమించుదురో, వారితో కలిసి యుండుము. విలాసముగ నుండు వారితో కలియుట విడిచిపెట్టుము. చెడ్డ సహవాసం భగవత్ ప్రేమకు శత్రువు వంటిదని చెప్పెను.

ఎవరితో కలిసి మీరు ఉందురో అటులనే మీరు తయారగుదురు. మనుష్య జన్మ వలననే సిద్ధి కల్గును. బాలుడుగా నున్నప్పుడు ఎటువంటి దురలవాటు ఉండుటలేదు. విలాసముగ గడుపు వ్యక్తులతో కలియుట వలన, విలాసపురుషుడగుచున్నాడు. భక్తునితో కలసిన భక్తుడగును. రోజూ శంకరాచార్యుని వలె జ్ఞానము, మహాప్రభువు వలె భక్తి, శుకదేవుని వలె వైరాగ్యము నాకు లభించవలయునని కోరుకొనుము. రాముడు రోజు వశిష్ఠునకు నమస్కరించును.

సంసారములో ఉంటూ ఎక్కువ భక్తి చేయుట చాల కష్టము. దొంగతనము, మరియు వ్యభిచారము ఈ రెండు చాల పెద్ద జబ్బులు. ఏ వ్యక్తిని నిరాకరించవద్దు. కాని అతని బాణీ (నడతను)ని తిరస్క రించండి. ఎల్లప్పుడు మహాత్ములతో కలసి ఉండుము. మీ మనస్సుకు మహాత్ములతో సత్సంగము చేస్తూ ఉండవలసినదిగ బోధించగలరు. తీర్థ యాత్రలు తపస్సు మరియు యజ్ఞముల వలన, మనస్సు యొక్క మురికి దుమ్ము పోదు. కాని సత్సంగము వలననే దుమ్ము తొలగించబడును.

యోగ్యులయిన గొప్ప పండితులు చెప్పు కథలు వినండి. రాముని కథ విన్న రామునిపై ప్రేమ పెరుగును. కథ విన్న ప్రభువుపై ప్రేమ మేల్కొని నప్పుడే కథ వినినందువల్ల ప్రేమ పెరుగును. ఫలము కల్గును. ప్రభువు కథ వలన జగత్తును మఱచిపోవుట జరుగును. దేహధర్మము మరచును. రోజు నేను భగవంతునివాడను. మరియు నాయొక్క రక్షణ భగవంతుడు చేయుచున్నాడు అని భావించుచుండవలెను. కథ వినుట వలన మనస్సు శాంతించును.

భక్తి యొక్క 3వ సాధనం పరమాత్మను స్తుతించుట, అవకాశం లభించినప్పుడెల్లా మనస్సులో పరమాత్మను స్తుతించండి. మీరు చిన్నవా రుగ నున్నప్పుడు, మీకు ఆటవస్తువులపై ప్రేమ కల్గుచుండెను. ఇప్పుడు ఆట వస్తువులతో ఏమి ఆనందము కల్గును? భక్తి మార్గములో భగవం తుని భజన చేయుట ప్రధానముగా నుండును. సంసారమును గురించి ఆలోచించిన మనస్సు చెడిపోవును. మరియు పరమాత్మను చింతించిన, మనస్సు ఉద్ధరింపబడును, పునీతమగును. ప్రభువుపై ప్రేమ కల్గును. స్వదోషములను వర్ణించి మరియు భగవంతుని గుణములను ప్రశంసించిన భగవంతునికి మీపై కరుణకల్గును. ఆయునకు కృపకల్గును.

భాగవతంలో కృష్ణుడు గోపికలతో రాసలీల ఆడెనని చెప్పబడినది. ఆయున అదృశ్యమైనప్పుడు గోపికలు గోపీ గీతములో స్తుతించిరి. అప్పుడు భగవంతుడు ప్రసన్నుడై ప్రత్యక్షమయ్యెను. మాటను దుర్వినియోగం చేయుట పాపము. ఎప్పుడైనా సరే, నీటిని, మాటను దుర్వినియోగం చేయవద్దు. సాధ్యమయినంత వరకు భగవంతుని స్మరణచేయుము. ఆయు నను గుర్తుంచు కొనినందు వలన ప్రభువుపై ప్రేమ కలుగును.

4వ సాధనం భగవంతుని వచనములను వ్యాఖ్యానించుట. భగవం తుని ఆజ్ఞ కలిగిన, ఆయునను చింతించుట, మరియు మననము చేస్తూ వాటిని తెలుసుకొని, జీవితంలో అనుభవించవలయును.

5వ సాధనము గురువును పూజించుట, ఎవరితో కలిసిన తరు వాత మీకు భక్తిపై ప్రీతి కలిగెనో, అటువంటి సద్గురువుతో సత్సంగము

మరియు సేవ చేయువలయును. భగవంతునిపై ప్రేమ కల్గుటకు శాస్త్రములో చెప్పబడిన, నియమములను ఆచరించవలయును. ఈ రోజులలో చదువు కొన్నవారు ఏకాదశి పాటించుటలేదు. కాని డాక్టరు చెప్పిన ప్పుడు మాత్రం బలవంతముగ ఉపవాసము చేయుదురు. మీ యింటికి ఎవరైనా బంధువులు ఏకాదశి రోజున వచ్చిన వారితో వినయంగా, నేను యీ రోజున ఉపవాసం చేయుచున్నానని చెప్పవలెను. దయఉంచి మీరు కూడ ఉపవాసం పాటించండి. ఉపవాసము వలన దేహమునకు, మరియు మనస్సునకు రెండింటికి మేలు జరుగును అని చెప్పవలెను.

6వ సాధనము పరమాత్మను పొందుటకు సలుపు పూజ. ఇష్టదైవము యొక్క మూర్తిని ఉంచి భావముతోను, ప్రేమతోను సేవ చేయుము. భగవంతుని అలంకరించిన మీ మనస్సు శుభ్రపడును. మరియు మామూలు నేత్రములకు సమాధి లాంటి ఆనందము కల్గును. భగవంతుని సేవ యింటిలో పాటించుము. సంపదననుసరించి ఖర్చు చేయుము. భగవంతుని సుందర సింహాసనముపై కూర్చుండబెట్టుము. మరియు నాయింటిలో పూజించవలసిన స్వరూపము గల మూర్తి ఉన్నది. దానిలో భగవంతుడు ప్రవేశించుచున్నాడని భావింపుము. సేవలో దాస్య భావము ముఖ్యమైనది. దాస్యభావము హృదయమును త్వరగా ద్రవింపజేయును. దాస్య భావం వచ్చిన తరువాత హృదయం ప్రభువు యొక్క సేవలో ద్రవించును. దాస్యభావం వలన ఒక్క జీవితం బాగుపడుటయే కాకుండ మృత్యువు కూడ సంస్కరింపబడును. సేవ మరియు పూజలో కొంత వ్యత్యాసము కలదు. ఎక్కడ మంత్రము ప్రధానముగ ఉండునో, దానిని పూజ అని మరియు ఎక్కడ ప్రేమ ప్రధానముగ ఉండునో దానిని సేవ అని అందురు.

నామదేవుని చరిత్రలో, యింటిలో విఠలనాథుని పూజ జరుగు చుండెను. ఒకసారి తండ్రిగారు ఊరికి వెళ్ళవలసివచ్చెను. నామదేవుడు చాల చిన్నవాడు. తండ్రి కుమారా, ఇంటికి యజమాని విఠలనాథుడు. ఆయునకు సేవ చేయువలయునని, ఉదయం త్వరగా లేచి, స్నానం

చేసి పవిత్రత కల్గియుండి, భగవంతుని ప్రార్థించి, ఆయనను మేల్కొలుప వలెను. తరువాత అలంకరించవలెను. పిమ్మట పాల భోగము చేయు లెను. విఠల నాథుడు మొగమాట పడును. చాల సార్లు ప్రార్థన చేసిన తరువాత పాలు త్రాగునని చెప్పెను.

నామదేవుడు చాల చిన్నవాడగుట వలన తండ్రి చెప్పినటువంటి మాటలను అక్షరాల పాటించెను. మరియు భగవంతునికి పాలు నైవే ద్యముగ సమర్పించెను. భగవంతుడు పాలు త్రాగనప్పుడు, నామదేవుడు మీకు ఆకలి వేస్తూ ఉండాలి. పాలు ఎందుకు త్రాగరు? కొంచెము చక్కెర తక్కువయినదా ఏమి?

మీరు పాలుత్రాగకున్నట్లయిన, నేను మీ ముందు తల పగులకొట్టు కొని, ప్రాణత్యాగం చేసెదను అని పలికెను. అదే విధంగా బాలుడయిన నామదేవుడు తల పగులగొట్టుకొనుటకు సిద్ధమయ్యెను. అప్పుడు భగ వంతుడు పాలగిన్నె పైకి లేపెను. జడమూర్తి చైతన్యముగ మారెను. మరియు పాలు త్రాగ మొదలిడెను. భక్తులు భగవంతుని పరాధీనునిగ చేయుదురు.

ఏ మహాత్ముని వద్దనైన మంత్ర దీక్ష గ్రహించి, ఆమంత్రమును జపము చేయవలయును. ఇది ఏడవ సాధనం.

8వ సాధనం నాయొక్క పరమేశ్వరుడు, అంతట నిండియున్నాడు. అలా భావించి అందరిని ప్రేమించుము. సర్వకాల సర్వావస్థల యందు అందరి యందు భగవత్ భావము కలిగి యుండుము.

9వ మరియు చివరి సాధనము తత్వవిచారము. రాముడు శబరికి ఈ 9 సాధనములను ఆచరించిన ప్రభువుపై ప్రేమ కలుగునని ఉపదే శించెను. పుస్తకము ఎక్కువ చదువుట వలన విద్వాంసుడు కావచ్చును. కాని పరమాత్మను విడువనివారు మహాపురుషులగుదురు. విద్వాంసుడు శాస్త్రముల వెనుక పరుగిడును. మరియు శాస్త్రములు మహాపురుషుల వెనుక పరుగిడును.

శాస్త్రములు చదివి చెప్పువారు, విద్వాంసులు, కాని ప్రభువు యొక్క ప్రేమతో పిచ్చివారై చెప్పువారు మహాత్ములు. రాముడు శబరిని నీకు సీత యొక్క విషయం తెలుసునా అని అడిగెను. అప్పుడు "శబరి మీరు సర్వము తెలిసిన జ్ఞానులు అయినప్పటికి నేను చెప్పుచున్నాను. రావణుడు సీతాదేవిని దొంగిలించి, లంకకు వెళ్ళెనని, ఇచ్చటికి దగ్గఱలో ఋష్య మూక పర్వతము మీద సుగ్రీవుడు ఉండును. అతనితో మీరు స్నేహం చేసినచో, అతను సీతాదేవిని మీతో కలుపుటకు సహాయం చేయునని" చెప్పెను.

చివరికి శబరి "యీ పంపా సరోవరం నీళ్ళు చెడిపోయినవి. దానిని శుభ్రం చేయండి" అని ప్రార్థించెను. అప్పుడు రాముడు శబరి యొక్క చరణ తీర్థం యీ సరోవరంలో వేసిన నీళ్ళు శుభ్రపడునని చెప్పెను. అలాగే చేయుగా నీరు శుభ్రముగాను మరియు మధురముగాను మారెను. చివరకు శబరి యోగాగ్నిలో శరీరమును దహించుకొనెను. మరియు వైకుంఠము చేరెను. భగవంతుని భజన ఎక్కువగ చేయండి. సాధువుల పైన, మహాత్ములపైన విశ్వాసముంచండి. వారితో సత్సంగము చేయండి. వారి ఉపదేశమును ఆచరించండి. శబరి యొక్క పావనచరిత్ర మనవంటి మనుష్యులకు ఓదార్పును కలిగించును.

ఆమె దివ్యజీవన ధర్మము ఆచరించుటకు వీలయునది. మరియు స్మరించదగినది.

## కిష్కింధ కాండ

### 56. జీవునకు మరియు ప్రభువునకు స్నేహము :

శ్రీరాముడు జీవులకు మాత్రము నిజమైన స్నేహితుడు. భగవంతునకు బాహ్యానందము అవసరము లేదు. ఎందుకనగా ఆయన స్వయముగ ఆనందరూపుడయి ఉన్నాడు. ఆనందరూపుడయిన శ్రీరాముడు అంతట నిండియున్నాడు. మనుష్యుడు అన్నం తినును, కాని తిన్న దానిని అరిగించు శక్తి భగవంతునిలోనే కలదు.

భుజించిన తరువాత మనుష్యుడు నిద్రించును. భగవంతుడు నేను మేల్కొని ఉండి జీవుని మాత్రము రక్షించుచున్నాను. రైలులో ఇంజను నడుపు డ్రైవరు నిద్రించిన ప్రయాణీకుల పని "అచ్యుతం కేశవం" అగును. ఆ విధంగా పరమాత్మ ఎప్పుడు నిద్రించదు. ఎల్లప్పుడు మేల్కొని యుండును. పరమాత్మ, జీవుడు ప్రయాణీకుడు. నేను బండిని నడిపించు చున్నానని చెప్పను.

భగవంతుడు చాల దయామయుడు, ఆయన ఇవ్వదలచినప్పుడు ఇచ్చు టలో ఏ మాత్రం సంకోచించడు. అందుచేత ఆ పరమ దయామయుడగు ప్రభువు మీద విశ్వాసము మరియు ప్రేమ దృఢముగ ఉంచుము. మన ఆలోచనలలోను వ్యవహారములలోను భగవత్ భావము ఉంచవలయును.

శబరిని ఉద్ధరించిన, రామలక్ష్మణులు ఋష్యమూక పర్వతం వద్దకు వచ్చిరి. అచ్చట సుగ్రీవుడు తన నలుగురు మంత్రులతో కూర్చుని ఉండెను. సుగ్రీవుడు పంపించగా హనుమంతుడు రామలక్ష్మణుల వద్దకు వచ్చి నాగరిక భాషలో ప్రశ్నించెను. భగవంతుడు సర్వాంతర్యామి అగుట వలన లక్ష్మణునితో "ఈ బ్రహ్మచారి వ్యాకరణం చాల చదివెను. ఈయన జ్ఞాని, జితేంద్రియుడు" అని రాముడు చెప్పెను. అప్పుడు హనుమంతునితో "మేమిద్దరము అయోధ్యరాజయిన దశరథ మహారాజు కుమారులము. నా పేరు రాముడు మరియు ఇతడు నాయొక్క తమ్ముడు లక్ష్మణుడు. నా భార్య సీతాదేవి కూడ నా వెంట ఉండెను. కాని రావణుడామెను దొంగిలించెను. మేము ఆమెను వెదకుటకు బయలు దేరితిమి" అని తమ పరిచయము చెప్పెను.

హనుమంతుడు "నేను సుగ్రీవుని మంత్రిని, ఆయన మీ సేవ చేయు టకై నన్ను పంపించెను. నేను మిమ్ములను ఆయనతో స్నేహం చేయువలసినదిగ ప్రార్థించుచున్నాను" అని చెప్పెను. హనుమంతుడు రామలక్ష్మణులను ఋష్యమూక పర్వతము మీదికి, తీసికొని వెళ్ళెను. అప్పుడు సుగ్రీవుడు, నేను ఇక్కడ కూర్చున్నప్పుడు, ఒక రాక్షసుడు, ఆకాశమార్గంలో, ఒక సుందరస్త్రీని తీసికొని వెళ్ళుట చూపిరాను. ఆ

స్త్రీ నన్ను చూసి కొన్ని ఆభరణములు పడవేసెను. వాటిని నేను నావద్ద ఉంచితిని. బహుశః అవి సీతాదేవివి కావచ్చును అని చెప్పెను. రాముడు లక్ష్మణునితో చంద్రహారం మీ వదినదేనా అని అడిగెను. అప్పుడు లక్ష్మణుడు నేను ఎప్పుడు వదిన ముఖం చూడలేదు కాని ఆమె పాదములకు రోజు నమస్కరించుచున్నాను. కనుక ఆమె మట్టెలను, అందియలను నేను గుర్తించగలనని చెప్పెను.

ఇది విని రాముడత్యంత ప్రసన్నుడయి, లక్ష్మణుని కౌగలించుకొనెను. తరువాత సుగ్రీవుని నీవు ఈకొండపై ఎందుకు నివసించుచున్నావని ప్రశ్నించెను. సుగ్రీవుడు నా పెద్ద అన్న వాలి నన్ను చాల బాధలు పెట్టెను. మా రాజధాని అయిన కిష్కింధ నుండి, నన్ను వెడలగొట్టెను. మరియు నాభార్యను తన వద్దనే ఉంచుకొనెను. అని చెప్పెను. అప్పుడు రాముడు, అతనిని ఓదార్చుచు వాలిని నేను చంపుదునని కిష్కింధ రాజ్యం తిరిగి నీకు లభించునని, నీవు ఏమి విచారించవద్దని ఓదార్చెను. సుగ్రీవుడు, మీ దర్శనం అయిన తరువాత నాకు రాజు కావలెననెడి కోర్కె యిప్పుడు కలుగుట లేదు కాని, నేను ఎల్లప్పుడు మీ యొక్క భక్తి చేయుదును అని పలికెను. అప్పుడు రాముడు "నిన్ను కిష్కింధకు రాజుగ చేయుదును. ఇది నా కోరిక కూడ" అని చెప్పెను.

వాలి పత్ని పేరు తార. ఆమె వాలికి రామునితో స్నేహం చేయుమని చెప్పెను. కాని వాలి అందుకు అంగీకరించలేదు. సుగ్రీవునకు వాలికి భయంకర యుద్ధము జరిగెను. చెట్టు వెనక నుండి రాముడు వాలిపై బాణం వేసెను. ఇది చూసి వాలి "మహారాజా! మీరు ధర్మ ధురంధరులు. అయినప్పటికి అధర్మం ఎందుకు చేసిరి? నా ఏ తప్పు వలన మీరు నా పై బాణము వేసిరి" అని అడిగెను. అప్పుడు రాముడు "సోదరి, కన్య, తమ్ముని భార్య, మరియు కోడలు, ఈ నలుగురు సమానంగా భావించబడుదురు. అయినప్పటికి నీవు తమ్ముని భార్యను బలాత్కారం చేసినావు. కనుక నీవు గొప్ప పాపివి. అందుచేత నిన్ను చంపుటకు వచ్చినాను. నిన్ను శిక్షించుట నా కర్తవ్యమని" చెప్పెను.

వాలి భగవంతుని "ఏ శాస్త్రంలో పాపికి మీ దర్శనం అగునని వ్రాయు బడియున్నది? నేను చాల పుణ్యశాలిని. చివరకు మీ యొక్క దర్శనం చేసికొనుచున్నాను" అని చెప్పెను. అప్పుడు రాముడు, "సుగ్రీవుడు నా స్నేహితుడు నీవు అతని కుటుంబములోని వాడవు. అందుచేత నేను నీకు దర్శనం యిచ్చుటకు వచ్చినానని" చెప్పెను.

ఆ వాలియే తరువాత జన్మలో షికారిగా జన్మించి కృష్ణ భగవానుని పై బాణము వేసెనని చెప్పబడుచున్నది. వాలి సుగ్రీవులు ఒకరి నొకరు ఆలింగనము చేసికొనిరి. మరియు విరోధము మరచిపోయిరి. చనిపోయిన తరువాత విరోధమును త్యజించవలెను. రాముని దర్శనం చేసికొనుచూ వాలి ఆనంద పారవశ్యుడై ప్రాణ త్యాగము చేసెను.

ఈ శరీరము చనిపోవును. ఆత్మకు చావు లేదు. చనిపోవు వానికై విలపించుట బదులు 'హరిహరి' అని చెప్పిన భగవంతుని నామజపము యొక్క పుణ్యము కల్గును. మరియు మృతుని ఆత్మకు శాంతి కూడ లభించును. తరువాత వాలి శరీరమునకు అంతిమ సంస్కారము చేయు బడెను. వాలికి సద్గతి లభించెను.

కిష్కింధా రాజ్యం రామునికి లభించెను. కాని ఆయన సుగ్రీవునికి యిచ్చెను. మరియు ప్రతిఫలముగ ఏమీ తీసికొనలేదు. అందుచేత శివుడు పార్వతితో రామునితో సమానముగ మంచి చేయుగలవాడు ఈజగత్తులో ఎవరూలేరని చెప్పెను.

జ్ఞానము, భక్తి మరియు వైరాగ్యము యొక్క వర్షము ఎక్కడ నుండి ఎల్లప్పుడు కురియునో ఆ పర్వతం పేరు ప్రవర్షణ పర్వతము. ఆ పవిత్రమైన పర్వతము పైన రాముడు లక్ష్మణుడు నివసించుచుండిరి. అటువంటి పవిత్ర భూమిలో భగవంతుడు నిత్యము నివసించును. మీరు కూడ ఏదో ఒక పవిత్ర స్థలంలో, ఏకాంతముగ కూర్చొని ప్రభువును ధ్యానించుట మరియు కీర్తన చేయుట చేయుండి. మీ యొక్క మన స్సులో ప్రభువు యొక్క స్వరూపము కోరుకొనబడును. భక్తి భావము జాగృతమగును.

సుగ్రీవునికి రాజ్యము లభించిన తరువాత అతడు సుఖభోగములలో మునిగి పోయెను. భగవంతుని మరచిపోయెను. మరియు 4 నెలలవరకు రాముని కలియుటకు ఒక్కసారి కూడ రాలేదు.

ఈ జీవుడు చాల చెడ్డవాడు. భగవంతుని ఉపకారములను మరచిపో వును. కాని పరమేశ్వరుడు అన్ని పనులలో సహకరించును. సుఖములో సమానముగ మీరు భక్తి భావన కలిగియున్నట్లయిన, దుఃఖము ఎప్పటికి కలుగదు. చాలమంది దుఃఖములో భక్తి చేయుదురు. కాని ఎవరైతే సుఖములో భక్తి చేయుదురో వారు నిజమైన భక్తులు. సుఖదుఃఖము లలో సదా భగవంతుని తోడు ఉంచుకొనుము.

మహాత్ముల చరిత్రలు చదివినచో, వారు కూడ చాల దుఃఖములను అనుభవించవలసి వచ్చినట్లు తెలియును. తుకారామ్ యొక్క చరిత్రలో ప్రజలు ఆయనను గాడిద మీద కూర్చుండబెట్టుకొని, ఊరేగింపు జరుపు టకు నిశ్చయించిరి. అప్పుడతని భార్య కోపగించెను. అప్పుడు తుకారామ్ నా ప్రభువు నన్ను గురించి గరుడ వాహనము పంపించెను. అందరికి అది గాడిద వలె కన్పించుచున్నది, తుకారామ్ యొక్క భార్యకు గరుడుని వలె కన్పించెను.

జీవితములో సుఖ దుఃఖములు కల్గిన కంగారుపడరాదు. ఎవరైన అవ మానించిన కోపగించుకొనరాదు. జగత్తు యొక్క మాన అవమానముల పట్టిక, మృత్యువు సంభవించునప్పుడు కూడ వెళ్ళదు. జీవుడు దీనుడై ఈశ్వరుని పాదముల వద్ద ఉన్నట్లయిన అప్పుడు అతని మనస్సు మీద మాన అవమానముల యొక్క ప్రభావము ఉండదు.

భగవంతుడు మీకు చెప్పలేనన్ని ఉపకారములు చేసెను. ఆయన ఉప కారము ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. మీరు పుణ్యములను లెక్కింతురు కాని పాపములను కూడ లెక్కించవలయును. పాపములను గురించి ఆలోచించని వారిచేత ఎక్కువ పాపములు చేయబడును. పాపము భయం కరమైన శత్రువు. అందుచేత పాపమునకు భయపడవలయును.

ఏకాదశి రోజున మందిరములో ప్రసాదము లభించిన దానిని తిను టలో ఏమీ నిషేధము లేదు. కాని కిళ్ళీ, వక్కపొడి తినకూడదు. మనస్సు చాలమోసము చేయును. మనస్సు మనుష్యుని గోతిలో పడవే యును. మనస్సుపై ఎప్పుడు విశ్వాసముంచ వద్దు.

మీరు భక్తి చేయువలయునని భగవంతునితో నా జీవితంలో ఒకటి రెండు దుఃఖ సన్నివేశములు కావలయునని చెప్పండి. భాగవతంలో కుంతీదేవి, కృష్ణుని మాకు ప్రమాదములు కల్గుచుండవలయునని కోరుకొ నును. ఎందుకనగా ఆపదలలో మీ యొక్క స్మరణ మరియు దర్శనం కల్గును. సుఖము సమృద్ధిగా నున్న జనులు భగవంతుని మరిచి పోవుదురు.

జీవితంలో ఎక్కువ సుఖము లభించిన మనిషి ప్రమాదకరముగాను, విలాసుడుగాను, తయారయి, గర్విష్టి అయి భగవంతుని మరచిపోవును. చివరకు అతను పతనం చెందును. జీవుడు సజ్జనుడు కానట్లయిన అంత వరకు జీవితం బాగుచేయబడదు. కొంత మంది భగవంతుడు అనుకూలత మాకు చేసిన, అప్పుడు మేము భగవంతుని భక్తి చేయ మొదలు పెట్టెదమని కోర్కె కలిగి యుందురు. ఆ విధంగా అన్ని విధములయిన సౌఖ్యములు జగత్తులో ఎవ్వరికి లభించవు.

జీవుడు జగత్తులోనికి వచ్చునప్పుడు పాపము మరియు పుణ్యము రెండు తీసికొని వచ్చును. పుణ్యము యొక్క ఫలము సుఖము మరియు పాపము యొక్క ఫలము దుఃఖము. జీవునికి తన యొక్క కర్మల ననుసరించి రెండు లభించును. అన్నింటిలోను అనుకూలత ఎప్పుడు రాదు.

ఒక మనుష్యుడు సముద్రపు ఒడ్డున స్నానము చేయు కోర్కెతో వెళ్ళెను మరియు ఒడ్డున మెదలకుండ కూర్చొనెను. ఎవరో స్నానం ఎందుకు చేయుటలేదని అడిగిరి. అప్పుడు ఆ మనుష్యుడు ఈ తరంగములు శాంతించిన తరువాత, నేను స్నానము చేయుదును అని చెప్పెను. కాని సముద్రపు తరంగములు ఎప్పటికి శాంతించవు. మీరు స్నానము చేయ కుండ మిగిలిపోవుదురు. దుఃఖము వలన పాపము నశించును. అందుచేత

ఏదైన దుఃఖము వచ్చినప్పుడు మనస్సుకు మీ పాపము తగ్గుచున్నదని బోధించవలయును.

సుగ్రీవుడు ఎక్కువ సుఖము లభించుట వలన రామునికి సహాయమును చేయుట మరచిపోయెను. రాముడు చెప్పుట వలన లక్ష్మణుడు సుగ్రీవుని వద్దకు వెళ్ళుటకు ఒప్పుకొనెను. అప్పటికి హనుమంతుడు సుగ్రీవునితో మనం రాముని మరచిపోవుట మంచిది కాదని చెప్పి సంసిద్ధపరచెను. మరచిపోవుట సహజము, సర్వసాధారణ విషయము. కాని మరచిపోవు టను అంగీకరించకున్న చాల గొప్ప దోషము. లక్ష్మణుడు చెప్పగనే సుగ్రీవుడు తన తప్పును అంగీకరించెను. నేను తప్పు చేసితిని, నన్ను క్షమించండి అని వేడుకొనెను.

## 57. సీతాదేవిని వెదకుట :

ప్రవర్షణ పర్వతముపై రాముడు, ఒక్కడే కూర్చొని యుండెను. సుగ్రీవుడు అక్కడకు వెళ్ళెను. ప్రభువుకు నమస్కరించి మా వానరులు మొత్తం వచ్చుచున్నారని చెప్పెను. వారు నా గురించి ప్రాణం కూడ సమర్పించుటకు సిద్ధంగా ఉన్నారని, వీరికి ఒక నెల గడువు ఇచ్చుచున్నా ననియు, అప్పటికి వారు సీతాదేవి విషయం తెలిసికొని వచ్చెదరనియు చెప్పెను.

వానరులు విడి విడి గుంపులుగ తయారయిరి. వారు నాల్గు ప్రక్కలకు పంపబడిరి. వారిలో నల, నీల, జాంబవంతుడు మరియు హనుమం తుడు దక్షిణము వైపు పంపబడిరి. రామునికి యీ పని హనుమంతుని వలననే జరుగునని తెలియును. రాముడు తన పేరు గల ముద్రికను హనుమంతునకిచ్చి నామనస్సు సీత దగ్గఱ ఉన్నదని, నా సందేశము సీతా దేవికిచ్చి ఆమెను దర్శించి నీవు ఒక్క నెలలో తిరిగి రమ్మని చెప్పెను.

హనుమంతుడు దక్షిణం వైపు వెళ్ళినప్పుడు, ఒక యోగిని ఆసనం ధరించి, భగవంతుని ధ్యానించుచుండెను. హనుమంతుడు ఆమెతో నీవు ఎవరవని అడిగెను. అప్పుడామె నేను శంకర భగవానుని దాసిని, ఇచ్చట

తపస్సు చేసి కొనుచు, రాముని దర్శనం అగునని కూర్చున్నాను అని చెప్పెను. అప్పుడు వానరులందరు ఆమెను రాముని వద్దకు తీసికొని వెళ్ళిరి. ఆమె రామునికి నమస్కరించి చాల సం.లు తపస్సు చేసిన తరువాత ఇప్పుడు తమదర్శనం చేసికొని ధన్యురాల నైతిని అని పలికెను.

మీరు భగవన్నామము స్మరించిన జీవితం మరియు మనస్సు బాగు పడును. మనస్సు శుభ్రపడినప్పుడు భక్తిలో ఆనందము కల్గును. కలి యుగంలో నామ జపం మించి మరియే ఉపాయము లేదు. ఇంటిలో ఒకటే దీపమున్నప్పుడు ప్రజలు దానిని గది మధ్య నుంచెదరు. దాని లోపల మరియు బయటకు ప్రకాశించునట్లు ఉంచుదురు. ఈ జీవునిపై భగవన్నామము అనే దీపము ఉంచిన, మీ యొక్క లోపల మరియు బయట ప్రకాశము కనిపించును.

భగవంతునికి దీపం అవసరముండదు. మహాత్ములు తమ హృదయం లోనే ప్రకాశము కలిగి ఉందురు. ఇతర జీవులకు దైవ ప్రకాశము అవసరమైయున్నది.

జీవికి జపము చేయుటకై ఏమీ ఖర్చు కాదు. కాని పాపమే, జీవిని భగవంతుని నామము తలచకుండ, నిలుపును. నాలుకకు తీపి తినవలయు నని కోర్కె కలిగినప్పుడు దానికి నామరసం త్రాగించిన, మీ వశము లోనికి వచ్చును. మీరు మీ నాలుకను వశపరచుకొనినప్పుడు ఇతరులు ఎవ్వరు బాగుపరచుటకు వత్తురు?.

ఒక ఇంద్రియముతో పని జరుగును. అయినప్పటికి భగవంతుడు రెండు కళ్ళు, రెండు చెవులు మరియు గాలిపీల్చుటకు రెండు ముక్కు రంధ్రములు యిచ్చెను. కాని నాలుకకు రెండు పనులు చేయవలసి యుండును. తినుట మరియు మాట్లాడుట, ఇందుచేత నాలుక (జిహ్వ) మీద రెండవ అంకుశం కావలసి యున్నది.

జీవుడు వివేకముతో పనిచేయవలయును. ఒక్క మనుష్యుడు మాత్రమే భగవన్నామ జపం చేయగలడు. పాపి కూడ నిరాశ పడవలసిన పనిలేదు.

అతను ఒకవేళ నాలో నామజపం చేయుటకు కావలసిన శుభ్రత లేన ప్పుడు నేను ఎందుకు జపం చేయుదునని భావించినచో, అన్ని విధముల శుభ్రత ప్రసాదించుట కొఱకు, రామనామ జపం ఒక్కటే ఉపాయం, ఎంత ఘోర పాపి అయిన, భగవంతుని శరణు కోరిన అతను ఉద్ధరిం పబడును.

పశ్చాత్తాపము కల్గిన పాపము నశించును. భగవన్నామ జపము పాప ములను నశింపజేయును. వ్యవహారములలో కూడ మీరు వాక్కుపై దృఢమైన నమ్మకము కలిగియుందురు. పెండ్లి జరుగు చున్నప్పుడు కూడ, ఈ విధమైన పరమార్థములో కూడ, భగవంతునితో ముందుగా సంబంధము ఏర్పరచు కొనవలసియుండును. మరి ఎటువంటి ఇతర ఉపాయము లేదు. భగవంతుడు చూచుటలేదని కాదు. మూర్తిలో భగవంతుని భావం తలంచవలయును.

రాముడు యోగినికి నీవు బదరికా ఆశ్రమమునకు రమ్ము. అచ్చట ధ్యానం చేసిన నాసన్నిధికి వచ్చెదవు అని ఆజ్ఞాపించెను. బదరికా ఆశ్ర మము తపోభూమి అయి ఉన్నది. భారతదేశమున ప్రధాన దైవము నారాయణుడు. అన్ని అవతారములకు ముగింపు కలదు కాని, నారా యణ అవతారమునకు ముగింపు లేదు, మరియు ఉండబోదు. భారతదేశ ప్రజలకు శుభం కల్గుటకు బదరికాశ్రమంలో పరమాత్మ నారాయణుడు తపస్సు చేసెను. శాస్త్రములలో బదరీనారాయణుని శంకరాచార్యుల వారు ప్రతిష్ఠించిరని చెప్పబడియున్నది.

ఈ విధంగా వానరులందఱు సముద్రపు ఒడ్డుకు చేరిరి. ఇంత పెద్ద సముద్రము ఎట్లా దాటగల మని యోచించుచుండిరి. అచ్చట సంపాతిని చూచిరి. సంపాతి జటాయువు యొక్క సోదరుడు. అప్పటికి సంపాతికి అన్ని విషయములు తెలిసెను. అతను నేను వృద్ధుడనగుట వలన మీకు సహాయము చేయను. కాని మీకు మార్గం చూపగలను "సీతాదేవి లంకలో అశోక వనంలో లభించును. సముద్రము దాట గలిగిన వారికి సీతాదేవి దర్శనం కాగలదు" అని చెప్పెను.

తరువాత వానరుల సభ జరిగెను. సముద్రమును ఎవరు దాటగలరని చర్చించిరి. అప్పుడు జాంబవంతుడు హనుమంతుడు మాత్రమే తీవనికి యోగ్యుడని చెప్పెను. హనుమాన్ మీరు ఎందుకు మౌనముగ కూర్చు న్నారు. రామునికి సేవజేయుటకే మీరు జన్మించినది అని అడిగిరి. అప్పుడు హనుమంతుడు మీరు చెప్పినట్లయితే లంకను పూర్తిగ యిప్పుడు సముద్రంలో ముంచివేసెదనని చెప్పెను. అప్పుడు జాంబవంతుడు "లంకను పూర్తిగా ముంచివేసిన జానకీదేవి కూడ మునుగును కాబట్టి అలా చేయువద్దు. లంకకు మాత్రం వెళ్ళిరమ్ము" అని చెప్పెను.

రామభక్త హనుమంతుడు లంక వెళ్ళుటకు సిద్ధమయ్యెను. మరియు రాముని శక్తి ఆయన అనుగ్రహం వలన హనుమంతునికి లభించెను. హను మంతుడు అఖండ రామనామజపం చేయు భక్త శిరోమణి అయిఉన్నాడు.

## సుందర కాండ

### 58. హనుమంతుడు సముద్రమును దాటుట :

హనుమంతుడు తన తోటి వానరులకు మీరందఱు ఇక్కడనే ఉండండి. నేను సముద్రమును దాటి లంకలో సీతాదేవి యొక్క దర్శనం చేసికొని ఇప్పుడే వచ్చెదను అని చెప్పెను. హనుమంతుడు సముద్రము దాటుటకు ఆలోచించెను. మరియు ఆకాశ మార్గంలో ప్రయాణమయ్యెను. అతనికి సురస కలిసెను. ఆమె హనుమంతుని పరీక్షించుటకు వచ్చెను. ఇక్కడి నుండి ఎవరైతే వెళ్ళుదురో వారిని నేను భక్షింతును. నాకు ఆకలిగా నున్నది అనెను. ఇప్పుడు నేను రాముని పని చేయుటకు వెళ్ళుచు న్నాను. పనిపూర్తిచేసికొని తిరిగి వచ్చెదను. అప్పుడు నీవు నన్ను తినవచ్చును అని హనుమంతుడు ఆమెతో చెప్పెను.

సురస నోరు తెరవగానే హనుమంతుడు దాని కడుపులోనికి ప్రవే శించి బయటకు తిరిగి వచ్చెను. సురస ప్రసన్నురాలై నీ రామకార్య నిర్వహణలో పూర్తి విజయం లభించునని ఆశీర్వదించెను. ఈ సము ద్రమును బ్రహ్మచర్య బలము గలిగి, ఇంద్రియముల యొక్క కోర్కెలను

జయించిన వారు మాత్రమే దాటగలరు. హనుమంతుని వద్ద రామనామ బలము కూడ కలదు. అన్ని కొత్త రసములపై నాలుకకు కోర్కె కలుగును. కాని ఈ అన్ని రసములు చేదుగా నుండును. ఒక్క భగవత్ భక్తితో కూడిన ప్రేమరసమే మధురమైనది. అందుచేత ఇంద్రియములతో ఎక్కువగా సంబంధము పెట్టుకొనవద్దు. ఎప్పుడు జితేంద్రియుడవగుదువో అప్పుడు భక్తి చేయగలవు.

ఏకాదశి ఉపవాసం చేసిన మరుసటి రోజు ఏమి తినవలెనని జనులు ఆలోచింతురు. కాని ఈ విధంగా చేయరాదు. కొంత మంది ఏకాదశి రోజు బాగా యిష్టమయిన ఫలహారములు చేయుదురు. అలాగయిన ఏకాదశి వలన ఏమీ ప్రయోజనం ఉండదు.

అన్ని వ్రతముల కన్న ఏకాదశి శ్రేష్ఠమయిన వ్రతము. ఆరోజు భగవన్నామ జపము చేయుము. అన్నమును దర్శించ వద్దు. కిళ్ళీ, వక్కపొడి తినవద్దు, పగలు నిద్రించవద్దు. రాత్రి కొంచెము ఎక్కువగ కీర్తన చేయుము. అప్పుడు ఉపవాసం సఫలమగును.

ఏకాదశి రోజు బ్రాహ్మణునకు సన్మానము చేయుము. తరువాత ప్రసాదము స్వీకరించుము. ఆ ప్రసాదము మీకు మేలు చేయును. అప్పుడు భగవంతుడు మీకు శక్తి నిచ్చును. శాస్త్రములలో, వివేకముతో దుఃఖమును సహించువారిపై భగవంతుడు కరుణించును. భోగభాగ్యములపై ప్రేమ ఉండునంత వరకు భగవంతుని ప్రేమ లభించదని చెప్పబడినది.

ఆనందము ఏ వస్తువులోను లేదు. శత్రువులపై విజయము పొందిన వారికి భక్తి లభించును. జిహ్వకు దాసులయినవారు భక్తిచేయలేరు. భగవంతునికి భోగము అర్పించినప్పుడు చాలమంది కలుసుకొనుటకు వచ్చినచో, ప్రసాదమును దాచి ఉంచవలయునని అనిపించును. ఎందుచేతననగ యింత మందికి పంచిన తరువాత, మన కొరకు ఏమీ మిగలదని భావన వచ్చును. భగవంతుడు బీదవాని యొక్క నోటిలోనే విరాజిల్లును.

సంసార సముద్రమును దాటగల్గిన వారికి మాత్రమే సీతాదేవి యొక్క

దర్శనం కలుగును. భగవంతుని భజన మరియు పూజ చేయుచు న్నప్పుడు, మనస్సు వంట యింటి వైపు మరలిన సురస వచ్చినదని గ్రహించవలయును. ఈ సురసయే జీవుడు మరియు బ్రహ్మ కలియుటను నిలుపుచున్నది. హనుమంతుడు నిగ్రహము కల మూర్తి హనుమంతుడు లంకలో రాత్రి వేళ ప్రవేశించెను. లంక యొక్క వైభవము చూచెను. సీతా రాముల జపము జరుగుచుండెను. లంకిణీ అను ఒకరాక్షసి కలదు. ఆమె అనుమతి లేకుండ ఒక కోతి లంకలోనికి ప్రవేశించుట చూచెను. అప్పుడామె హనుమంతుని బలవంతముగ అడ్డగించెను. హనుమంతుడు గుద్దులతో లంకిణిని చంపివేసెను. అప్పుడు లంకిణి "బ్రహ్మదేవుడు నాతో నిన్ను ఎవరైన చంపగలిగిన, రావణుడు మరణించనున్నాడని, తెలిసికొ నవలయునని చెప్పెను. అట్లయిన ఇప్పుడు నీవు రాముని దూతవని తెలిసి కొనుచున్నాను. కాని లంకలోని రాక్షసులను, వారి విహారములను చూసిన తరువాత మీ కళ్ళల్లో వికారము కలుగవచ్చును. అందుచేత చాల మెలకువగా ఉండవలసినది" అని చెప్పెను. హనుమంతుడు బ్రహ్మ విద్యలో గురువు మరియు బాలబ్రహ్మచారి.

హనుమంతుడు ఇంద్రజిత్తు మందిరమునకు వచ్చెను. సులోచనను చూసిన తరువాత అతనికి ఆమె కూడ అందగత్తెగా కన్పించెను. కాని సీతకాదని తెలిసెను. ఒకసారి శివునికి అవతారం ధరించ కోర్కె కలిగెను. అప్పుడు పార్వతి నేను మీరు లేకుండ ఉండలేనని కోపగించు కొనెను. అప్పుడు శివుడు హనుమంతుడయ్యెను. పార్వతి అతని తోక అయ్యెను.

హనుమంతుడు తోకను పెంచినప్పుడు లంకలో చాల గొడవ జరిగెను. మొత్తం దీపములు ఆరిపోయెను. హనుమంతుడు రేపు లంకను తగుల బెట్టినప్పుడు ఎవరి యింటిలోను, నీళ్ళు లేకుండ ఉన్న బాగుండునని భావించెను. హనుమంతునకు అహంకారము కలుగలేదు.

ప్రాతఃకాలమున హనుమంతుడు విభీషణుని భవనమునకు వెళ్ళెను. విభీషణుడు లేచుటతోడనే, రామనామము స్మరించుచుండెను. ఆ నామ

యములోనే హనుమంతుడు విభీషణుని భవనములో ప్రవేశించెను. మరియు ఈ రాక్షసుల ప్రపంచములో వైష్ణవులు ఎవరైన ఉంటారని ఆలోచించసాగెను. విభీషణుడు హనుమంతుని ఆహ్వానించెను. ఇరువురు పరస్పర పరిచయములు కావించుకొనిరి. తరువాత విభీషణుడు సీతాదేవి అశోకవనములో నున్నదని చెప్పెను.

హనుమంతుడు అశోకవనములోనికి వచ్చెను. మరియు ఒక చెట్టు క్రింద చిక్కిపోయిన శరీరంతో సీతాదేవి కూర్చొని యుండెను. హనుమంతుడు రామకథ చెప్ప మొదలిడెను. అప్పుడు సీతాదేవి ఇక్కడ ఎవరు మాట్లాడుచున్నారని అడిగెను. నాకు ప్రత్యక్షంగా ఎందుకు కన్పించరు? అని ప్రశ్నించెను. భగవంతునికి అనేకమంది భక్తులుందురు. కాని భగవంతుడు ఒక్కడే అయి ఉన్నాడు. భక్తులందఱు భగవంతునికి ప్రియమైనవారే! రావణుడు సీతాదేవిని ఒప్పించుటకు చాల ప్రయత్నించెను. కాని ఆమెలో కామభావము కల్గుటలేదు. "నీవు మోసము చేసి దొంగిలించి తీసికొని వచ్చితివి. ఈ పాపము యొక్క ఫలితము నీవు అనభవించవలసియున్నదని" సీతాదేవి చెప్పెను.

రావణునకు చాల కోపము వచ్చెను. మరియు రెండు నెలలు గడువు ఇచ్చి అక్కడినుండి నిష్క్రమించెను. హనుమంతుడప్పుడు సీతను దర్శించుకొనెను. అతను సీతాదేవికి నమస్కరించి అనేక మంది వానరులను సీతాదేవిని వెదకుటకు పంపియుండిరి, వారిలో నేను ఒకడిని. నేను రామభక్తుడనైన హనుమంతుడనని చెప్పెను.

## 59. ఉత్తమమైన భక్తిని చూపించుట :-

హనుమంతుని నోటినుండి సీతాదేవి మొత్తం కథ వినెను. హనుమంతుడు రామముద్రికను సీతాదేవికి యిచ్చి నమస్కరించెను.

ముందు సీతాదేవికి ఎవరైన రాక్షసులు వానర రూపం ధరించి రాలేదు కదా! అని అనుమానం కలిగెను. అప్పుడు హనుమంతుడు "అమ్మా! నేను రాముని సేవకుడను. మీరు విచారించకండి. రాముడు

మిమ్ములను ఉపేక్ష చేయుటలేదు. రామలక్ష్మణులు త్వరగా వచ్చెదరు. రాక్షసులను నాశనం చేసి, మిమ్ములను అయోధ్యకు తీసికొని వెళ్ళెదరు" అని చెప్పెను. సీతకు విశ్వాసం కలుగుటలేదు. అప్పుడు హనుమంతుడు, "అమ్మా! నేను శ్రీరాముని కృపతోనే చాల అద్భుతమైన రూపం ధరించి, దానితోనే నేను ఈ సముద్రమును దాటి వచ్చితినని" మరల చెప్పెను. ఇది చెప్పి హనుమంతుడు తన గొప్ప శరీరంగల అద్భుత రూపమును సీతాదేవికి చూపెను. అప్పుడు సీతాదేవికి హనుమంతుడు, రామభక్తుడని మరియు సమర్థుడయిన రామదూత అనియు విశ్వాసము కలిగెను.

హనుమంతుడు "అమ్మా! మీకు యిష్టమయిన, నేను ఇప్పుడే మిమ్ములను శ్రీరాముని వద్దకు తీసికొని వెళ్ళగలను. మీరు నా భుజంపై కూర్చొనండి." అని చెప్పెను. అప్పుడు సీత "నీవు నా పుత్రునివంటివాడవు. నీవు బాలబ్రహ్మచారివి. పవిత్రుడవు. రాముడు ఇప్పటివరకు ఏ స్త్రీని స్పృశించలేదు. నేను నీ భుజంపై కూర్చొని వచ్చిన ధర్మ మర్యాదకు భంగము కలుగును. కనుక నీ పెట్టుదలను మన్నించుట ఉచితము కాదని" సీత హనుమంతునితో చెప్పెను.

స్త్రీలు ఏ సాధు, సన్యాసి లేక బ్రాహ్మణులను కూడ పాదస్పర్శ చేయరాదు. అట్లా చేసినట్లయిన స్త్రీ ధర్మపు మర్యాద ఉండదు. అప్పుడు హనుమంతుడు "అమ్మా! నాకు ఆకలిగా నున్నది. నేను పళ్ళు తినవచ్చునా"? అని అడిగెను. సీతాదేవి క్రిందపడినటువంటి పళ్ళను తినవచ్చును. పెట్టుకున్న పళ్ళు తుంచవద్దని చెప్పెను.

హనుమంతుడు సీతాదేవి పళ్ళు కోయుటను నిరాకరించినది. కాని చెట్టు ఊపుటను నిరాకరించలేదు అని ఆలోచించెను. ఈ ఆలోచనతో హనుమంతుడు అశోకవనంలోని చాల చెట్లను, మొక్కలను పెకలించెను. మరియు అశోకవనములో తుఫాను వచ్చినట్లుగ అయ్యెను. రాక్షసులకు అప్పుడు అశోకవనమునకు ఒక పెద్ద కోతి వచ్చినదని దాని వలన ఇంత ప్రమాదం జరిగినదని తెలిసెను. రావణుడు ఇంద్రజిత్తుకు "నీవు అచ్చ

టికి వెళ్ళి ఆ గడుగ్గాయి కోతిని పట్టుకొని తీసికొనిరమ్మని" ఆజ్ఞ యిచ్చెను.

ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమును విడువగా, హనుమంతుడు బంధింపబడెను. అప్పుడు హనుమంతుడు రావణుని కొలువుకు తీసికొని రాబడెను. రావణుడు నీవెక్కడినుండి వచ్చితివని అడిగెను. అప్పుడు హనుమంతుడు "నీవు శివుని ప్రసన్నుని చేసికొనినావు. మరియు సీతాదేవిని అపహరించి తీసికొని వచ్చితివి. ఇక్కడ నీవు సరిగా ప్రవర్తించలేదు. నీవు కనుక రాముని శరణుకోరిన, శుభం కలుగును. ఇప్పుడైన తెలిసికొనుమని" హనుమంతుడు పలికెను.

రావణునికి ఇతని తోకలో చాల శక్తియున్నది. దానిని తగులబెట్టవలెనని అనిపించెను. రాక్షసులకు ఆజ్ఞ యిచ్చెను. హనుమంతుడు తోక పెంచెను. లంకలో ఎన్ని బట్టలున్నవో అవి అన్నియు తోకకు చుట్టబడినవి. తరువాత హనుమంతుడు రావణునితో ఈ తోకకు జరుగు యజ్ఞమునకు మీరే యజమాని కనుక ఊదండి. అప్పుడే అగ్ని ఉత్పన్నమగును అని చెప్పెను.

## 60. లంకాదహనం :-

రావణుడు ఊదుచుండగా అతని గడ్డం, ముఖం మండుట మొదలుపెట్టెను. అతను కంగారుపడెను. రాక్షసులందరు హనుమంతుని కట్టివేసి కొట్టసాగిరి. తరువాత హనుమంతుడు లంకాదహనము మొదలు పెట్టెను. ఒక రాక్షసి సీతాదేవితో మీతో మాట్లాడి వెళ్ళిన కోతితోకకు రాక్షసులు నిప్పుపెట్టిరి అని చెప్పెను. అప్పుడు దయామయి అయిన అమ్మ అగ్నిదేవునితో నేను రాముని తప్ప ఏ పురుషుడునయిన మనస్సులో స్మరించకున్న మరియు పతివ్రతా ధర్మమును సరిగా పాలించియున్నట్లయిన మీరు శాంతించండి అని ప్రార్థించెను.

తరువాత హనుమంతుడు ఒక యింటినుండి వేరొక యింటిపైకి దూకుచు లంకను కాల్చసాగెను. రావణుని భవనం కూడ మండించెను.

మరియు రాక్షసులందరు భయపడిరి. అందరు ఇండ్లనుండి బయటకు వచ్చిరి. అందరికి తమ ప్రాణాలపై ప్రీతి కల్గను. అన్ని చోట్లనుండి అందరు 'రక్షించండి, రక్షించండి' అని అరవసాగిరి. రాక్షసులందరు మనస్సులో రావణుని, ఇతడు సీతాదేవిని అపహరించి తెచ్చినాడు. దీనికారణముగ ఈ అనర్థం జరిగినదని నిందించిరి. ఒక్క విభీషణుని నివాసం విడిచి లంకలోని అన్ని యిళ్ళు తగులబడిపోయెను. తరువాత హనుమంతుడు, సముద్రపు ఒడ్డుకు వచ్చి తోకను సముద్రంలో ముంచి నిప్పును ఆర్పెను.

అయిన మొత్తం లంక మండుట చూచెను. అతనికి ఒకవేళ అశోక వనం కూడ తగులబడియున్న సీతాదేవికి ఏమయినదోనని కంగారుపడెను. సీతాదేవి జగన్మాత, ఆమెను ఎవరు మండించగలరు?. హనుమంతుడు మరల సీతాదేవికి నమస్కరించుటకు అశోకవనమునకు వచ్చెను. అక్కడ ఒక చెట్టుకాని, పొదకాని ఏదియు తగులబడలేదు. సీతాదేవి హనుమంతునితో "నీకు శుభము కలుగుగాక! అని, నీవు త్వరగా రాముని తీసికొని రావలసినదని" ఆశీర్వదించెను.

రామాయణంలో రామునకు, హనుమంతుడు తన నోటితో తన పరాక్రమమును వర్ణించి చెప్పలేదని తెలుసబడినది. బ్రహ్మ ఒక ఉత్తరం వ్రాసి యిచ్చెను. ఆ ఉత్తరం హనుమంతుడు రామునకిచ్చెను. మరియు లక్ష్మణుడు చదివి వినిపించెను.

సుగ్రీవుడు లక్ష్మణునితో హనుమంతుడు తన పని పూర్తిగావించుకొని వచ్చినట్లు కనిపించుచున్నదని చెప్పెను. అపుడు హనుమంతుడు రామ నామజపం చేయుటలో నిమగ్నుడయ్యెను. రామునికి నమస్కరించెను. హనుమంతుడు రామునితో ప్రభూ! ఇది అంతయు మీ దీవెనల వల్లనే జరిగినది. సీతాదేవి కుశలము. మీ యొక్క నామజపము చేయుచున్నది అని చెప్పెను.

రాముడు నా విరహంలో జానకి ఎలా ఉన్నది? మరియు తన ప్రాణములను ఎలా రక్షించుకొనగలిగినది? అని అడిగినప్పుడు హనుమంతుడు

“ఆమెను మీ యొక్క దివ్యనామము రాత్రింబవళ్ళు కాపలా కాయుచు రక్షించుచున్నది. మరియు సీతాదేవి నేత్రములు ఎల్లప్పుడు మీ పాదము లపై లగ్నమయి ఉండును కనుక ప్రాణం పోవుటకు మార్గం లభించదు. మీ నామము మరియు ధ్యానము వదలినప్పుడు ఆమె ప్రాణం పోవచ్చును. అందుచేత సీతాదేవి మీ నామము జపించుచూ, ప్రాణములను నిలుపుకొనుచున్నదని” చెప్పెను. రాముడు ప్రసన్నుడయ్యెను. హనుమంతుని ఆలింగనము చేసికొనెను. అప్పుడు హనుమంతుడు “మహారాజా! ఇది అంతా మీ దయ యొక్క ఫలితమని నాలో ఇంత శక్తి ఎక్కడు న్నదని” చెప్పెను.

పుణ్యం చేయుట తేలిక, కాని పాపం వదలుట కష్టం. ఒక ప్రక్క మనుష్యుడు, పుణ్యం చేయును కాని పాపము కూడ ఆచరించుచుండును. అందుచేత చేతికి ఏమీ వచ్చుట లేదు. పాపము మొదట మనస్సులో ప్రవేశించును. తరువాత మాటలోనికి వచ్చును. తరువాత వ్యవహారములోనికి వచ్చును. పాపము మనస్సులోనికి ప్రవేశించిన వెంటనే ఆ సమయంలోనే చన్నీటి స్నానం చేసి భగవన్నామము స్మరింపుము, మరియు కీర్తన చేయుము. అప్పుడు పాపచింతన పోవును. పాపము చేయు అలవాటు విడుచుటకు ఇది ఒక ఉపాయము. భగవన్నామము అన్నిటికంటె ప్రధానమైనది. జగత్తు రాముని అధీనంలో ఉన్నది. రాముడు నామజపం అధీనంలో ఉన్నాడు. ఎక్కడ నామజపం జరుగునో అక్కడ భగవంతుడు ప్రత్యక్షం కావలసియే యుండును. భగవంతుడు భక్తవత్సలుడు మరియు భక్తులకు అధీనుడు.

ఈశ్వరుడు మీ హృదయంలో నిండియున్నాడు. అయినప్పటికి మీకు దుఃఖము తొలగుటలేదు. అందుచేత మీరు భగవంతుడు దయలేని వాడని కఠోరుడని ఆలోచించుచుండవచ్చును. దీనికి కారణం తెలిసికొనవలయును. చాలమందికి రాముని దర్శనం కలుగును. అయినప్పటికి ముక్తి లభించదు. భగవంతుని మనకు అనుకూలంగా పొందుటకు ఒక ఉపాయం కలదు. భగవన్నామము సదా జపించుట మరియు దృఢమైన

ప్రేమతో నిండిన భక్తి చేయువలయును.

నిర్గుణము కంటికి కనిపించనంత సూక్ష్మముగా నుండును. సగుణ స్వరూపము తేజోమయుమై దానిని దర్శించుట మన కళ్ళకు అసంభవము. మనలాంటి వారికి భగవంతుని యొక్క నామస్వరూపము అతి ఉత్తమమైనది. భగవంతుడు తన స్వరూపమును దాయువచ్చును కాని నామమును దాయలేడు. రాముడు ప్రత్యక్షముగ పృథ్వి మీద నివసించు చున్నప్పుడు అనేకులు ఆయన దర్శనభాగ్యమును పొంది తరించిరి. కాని తరువాత ఆయన నామజప ప్రభావం వలన కోట్లకొలది భక్తులు తరించుచు వచ్చుచుండిరి. భవిష్యత్తులో కూడ అట్లే అనేకమంది తరింతురు.

ఒకసారి, రాజభవనంలో ఒకడు నౌకరుగ పనిచేయుచుండెను. అతను ఒక రాజకుమార్తెను చూచెను. అతని మనస్సు చలించి రాత్రింబవళ్ళు ఆ రాజకన్యనే చింతన చేయుచొడగెను. అతని భార్య రాణిగారి దాసి. రాణికి ఆ నౌకరు మీద కుమారుని వలె స్నేహవాత్సల్యము కలదు. దాసి పతి యొక్క ఉదాసీనత చూసి, ఈ రోజులలో నీవు ఎందుకు దుఃఖముగా నున్నట్లు కన్పించుచున్నావని అడిగెను. అప్పుడు పతి ఆ రాజకన్య నాకు లభించినప్పుడే నేను సుఖంగా ఉండగలనని చెప్పెను. తరువాత దాసి రాణితో ఇదీ పరిస్థితి అని చెప్పెను. రాణి ఆమెతో ఒక ఉపాయము చెప్పెను. నీ భర్త సాధువుగా మారి, రామనామ జపం చేయాలి. అంతేకాదు నేను మహలులో నుండి తినుటకు పంపిన భోజనముతో 6 నెలలు తపస్సు చేసిన నా కుమార్తెను అతనికి యిచ్చెదనని పలికెను.

6 నెలల వరకు అతను నకిలీ సాధువయ్యెను. మరియు భగవన్నామము జపించుట మొదలుపెట్టెను. 6 నెలల్లో అతని బుద్ధి బాగుపడెను. రాజకన్య మీదనుండి మోహము తగ్గిపోయెను. సాత్విక ఆహారం తిన్నందువల్ల మనస్సు శుభ్రపడును. చివరికి అతను 6 నెలల తరువాత భార్యతో, రామనామము యొక్క ప్రభావము వలన, నా బుద్ధి శుభ్రపడినది. ఇప్పుడు నేను ఆ కన్యను ప్రేమించను. రామునిపై ప్రేమ,

భక్తి కలిగియుండును అని చెప్పెను.

సుగ్రీవుడు వానరసేన మీ కొఱకు ప్రాణము అర్పించుటకు సిద్ధంగా ఉన్నారు కాబట్టి, మేము లంకకు వెళ్ళుదము అని చెప్పెను. వానరులతో కూడ రాముడు విజయదశమి రోజున లంక వెళ్ళుటకు నిశ్చయించిరి.

## లంకా కాండము

### 61. రాఘవం శరణం గతః :-

రాముడు వానరసేనతో కూడ ప్రయాణము మొదలుపెట్టెను. రాక్షసులందఱు భయపడునట్లుగ హనుమంతుడు గర్జించెను. ప్రభువు సముద్రపు ఒడ్డుకు వచ్చెను. సముద్రమునకు నమస్కారం చేసి కూర్చొనెను. మరియు సముద్రము ఎప్పుడు మార్గము యిచ్చిన అప్పుడు మేము లంకకు వెళ్లగలమని చెప్పెను.

రావణుడు లంకలో సభ ఏర్పరచి, మంత్రులతో ఇప్పుడేమి చేయుదమని అడిగెను. అప్పుడు మంత్రులు, కోతులు మన ఆహారము, మీరెందుకు భయపడుచున్నారు? మనం వారందఱిని నాశనం చేస్తామని పలికిరి. ఆ సమయంలోనే విభీషణుడు సభకు వచ్చెను. అతను రాముని ముందు ఇంద్రజిత్తు కాని, కుంభకర్ణుడు కాని మిమ్ము రక్షించలేరు. మీకు రామునితో విరోధము మంచిదికాదు. అతని సేవకుడు ఒకడు ఇచ్చటికి వచ్చి మొత్తం లంకను కాల్చివేసి వెళ్ళెను. ఇప్పుడు నా యొక్క సలహా ఏమనగా, మీరు రాముని యొక్క శరణు వేడుకొనండి అని చెప్పెను.

రావణునకు కోపము కల్గెను. నీవు నాముందు శత్రువును ఎందుకు పొగడుచున్నావని చెప్పి, రావణుడు విభీషణుని కాలితో తన్నెను. అప్పుడు విభీషణుడు లంకను విడిచి వెళ్ళిపోయెను. ఎప్పటివరకు ఒక పుణ్యశాలి జీవి ఇంటిలో ఉండునో అప్పటి వరకు ఆ యింటివారికి ఎవరూ చెడు చేయలేరు. దుర్యోధనుడు విదురుని అవమానించెను. దీని మూలముగ కౌరవులు నశించిరి. ఈ విధంగా పరమభక్త విభీషణుని, అవమానం

చేయుటవలన రావణుడు మొదలగు రాక్షసులు నశించిరి.

విభీషణుడు రావణునితో మీరు నా పెద్దన్న. నన్ను కాలితో తన్నవచ్చు. అయినప్పటికీ నేను మీకు నమస్కరించుచున్నాను. కాని నా యొక్క అభిప్రాయము ఇది. "రాముడు పరమాత్మ. అతనితో విరోధము పెట్టుకొనిన మన వంశనాశనమగును. నీకెలా యుక్తమనిపించిన అది చేయుము" అని చెప్పెను.

విభీషణుడు "నేను రావణుని తమ్ముడినని భావించి రాముడు నన్ను తిరస్కరించకుండ ఉండవలయునని ఆలోచించుచుండెను. రాముడు అంత స్వామి అయి ఉన్నాడు. నన్ను తనవానిగ చేసికొనును." తరువాత విభీషణుడు సముద్రపు ఒడ్డుకు వచ్చెను. వానరులతో, "నేను రాముని శరణుగోరి వచ్చితిని" అని చెప్పెను. అప్పుడు సుగ్రీవుడు రామునితో రావణుని సోదరుడు విభీషణుడు వచ్చెను "నా సలహా ఇది. శత్రువులను విశ్వసించకూడదు" అని చెప్పెను.

రాముడు అతను "ఏమి చెప్పుచున్నాడని" అడిగెను. సుగ్రీవుడు "అతను మీ శరణుగోరి వచ్చెనని" చెప్పెను. తరువాత హనుమంతుడు సిఫారసు చేయుగా భగవంతుడు సుగ్రీవునితో "విభీషణుని పిలిపించమని" ఏ జీవి నా సమక్షమునకు వచ్చెనో అతని అన్ని తప్పులు క్షమించుట నా ధర్మము. నేను జీవుల దోషముల వైపు చూడను. ఎవరైతే శరణు గోరి వత్తురో వారిని నిరాకరించకూడదు. విభీషణుని సన్మానపూర్వకముగ పిలుచుకొని రావలసినదని" చెప్పెను.

విభీషణుని రాముడు ఆలింగనము చేసికొనెను. అప్పుడు విభీషణుడు నేను లంకలోని సమస్త సంపద త్యజించి, మీ శరణుగోరి వచ్చితిని అని చెప్పెను. అప్పుడే రాముడు విభీషణునికి రాజ్యాభిషేకం చేసెను.

రాముడు 3 రోజులు సముద్రుని ప్రార్థించెను. ఏమీ ప్రయోజనం లేకపోయెను. అప్పుడు రామునికి కోపం వచ్చెను. లక్ష్మణునితో "నా ధనుర్బాణములను తీసికొనిరా, నేను ఇప్పుడే సముద్రుని ఇంకించెదను".

అని చెప్పెను. అప్పుడు సముద్రుడు పరుగెత్తివచ్చి, నమస్కరించి రామునితో ప్రభూ, మీ వానరసేనలో నల మరియు నీల ఉన్నారు. వారు మీయొక్క అనుగ్రహంతో సముద్రం మీద వంతెనను నిర్మించుదురు. అప్పుడు మీ కీర్తి సదా నిలచియుండును అని చెప్పెను. రాముని ఆదేశం మేరకు వానరులందరు పర్వతముల యొక్క పెద్ద పెద్ద బండలు తీసికొనివచ్చి వంతెన నిర్మించుట మొదలుపెట్టిరి. రాముడు ప్రతిరోజు శంకరుని పూజించుచుండెను. ఒక రోజు రాముడు హనుమంతుని శివలింగము తెచ్చుటకు కాశీ పంపెను. హనుమంతుడు వచ్చుటలో ఆలస్యమయ్యెను. అప్పుడు రాముడు ఇసుకతో శివలింగము తయారుచేసి, రామేశ్వరుని స్థాపించెను. ఇచ్చటనే పుణ్యక్షేత్రము రామేశ్వరము వెలసినది.

భక్తుడు మరియు భగవంతుడు లోపల ఒక్కటే అగుదురు. హరిహరు లలో భేదము ఉంచువారికి మేలు జరుగదు, ఈ సిద్ధాంతము రామాయ ణము మరియు భాగవతములలో వర్ణింపబడినది. కొంతమంది వైష్ణవులు శివుని పూజించుటకు సంకోచించుదురు. కాని అన్ని దైవములు ఒక్కటే. ఇలా భావించి నమస్కారము, పూజలు అన్ని దైవములకు చేయవలెను. కాని ధ్యానం ఒక్క యిష్టదైవమునకే చేయవలయును.

వానరులకు రామనామము వ్రాసి, సముద్రములో వేసిన అవి తేలు నని తెలిసెను. రాళ్ళు రామనామముతో తేలుచున్నట్లయిన, మనుష్యుడు ఎందుకు తేలలేడు. విశ్వాసము ఉంచి, శ్రద్ధతో రామనామమును జపం చేయుండి. తరువాత వంతెన కట్టబడినది. అప్పుడు వానరులందరితో రాముడు సముద్రమును దాటి లంకకు వెళ్ళెను.

ఆ సమయంలో రావణుడు చూచుచుండెను. అతని మనస్సులో రకరకముల ఆలోచనలు కల్గుచుండెను. అతనికి ఒక సలహాదారుగ మూల్యవంత్ ఉండెను. అతను రావణునికి రాముడు పరమాత్మ అని మీరు అతనితో విరోధం విడిచిపెట్టమని సలహా యిచ్చెను. అప్పుడు రావ ణునికి కోపము వచ్చి మీరు వృద్ధులు అందువలన నేను శిక్షించను. ఎంత చెప్పినప్పటికి రావణుడు దురాగ్రహమును విడువడు. తరువాత రాముడు

అంగదుని పిలిపించి, రావణుని సభకు పంపెను. అంగదుడు రావణునకు నచ్చచెప్పుటకు చాల ప్రయత్నించెను. కాని రావణుడు ఒప్పుకొనలేదు. చివరకు యుద్ధం ప్రారంభమయ్యెను.

## 62. లంకలోని యుద్ధము :-

రామునికి జయ్ లక్ష్మణునికి జయ్ సుగ్రీవునికి జయ్ అని కేకలు పెట్టుకొనుచు వానరసేన రాక్షసులతో యుద్ధము చేయుచుండెను. వానరులకు జయము కలిగెను. రావణకుమారుడు ఇంద్రజిత్ యుద్ధము చేయుటకు వచ్చెను. అతని ఒక బాణం లక్ష్మణుని రొమ్మీద తగిలెను. అప్పుడు లక్ష్మణుడు మూర్ఛపోయెను.

హనుమంతుడు లక్ష్మణుని లేపి తీసికొని వచ్చెను. రాముడు లక్ష్మణుడు మూర్ఛపోవుట చూసి ఏడువసాగెను. ఆ సమయంలో 'సుషేణ' అను వైద్యుడు, రామునితో ద్రోణాచల పర్వతం మీద 'సంజీవని' అను వృక్షము ఉన్నది. దానిని సూర్యోదయమునకు పూర్వమే ఇచ్చటికి తెచ్చి లక్ష్మణునికి తినిపించిన అతనికి తగ్గిపోవునని ఓదార్చెను. హనుమంతుడు, ఆ ఔషధము తెచ్చుటకు సిద్ధమయ్యెను. రావణునికి ఇది తెలిసెను. అప్పుడొక 'కాలనేమి' అను పేరుగల రాక్షసుని వద్దకు వెళ్ళి హనుమంతుడు ద్రోణాచల పర్వతముతో తిరిగివచ్చునప్పుడు, కొంత ఆలస్యము జరుగునట్లు ఏదైన ఉపాయము చేయుమని చెప్పెను.

కాలనేమి ద్రోణాచల పర్వతం దగ్గర ఒక ఆశ్రమము తయారుచేసెను. వెళ్ళునప్పుడు హనుమంతుడు ఇక్కడ ఒక ఆశ్రమం చూసెను. ఇప్పుడు నాకు దాహంగానున్నది. అయితే ఈ సరోవరంలో నీళ్ళు త్రాగుదును అనుకొనెను. కాలనేమి హనుమంతుల మధ్యయుద్ధం జరిగెను. హనుమంతుడు ఆ సంజీవి వృక్షమును గుర్తించలేకపోయెను. అప్పుడు పూర్తి పర్వతం లేపి తీసికొని వచ్చెను.

రాముడు ఆత్రుతతో నా హనుమంతుడు ఇప్పటివరకు ఎందుకు రాలేదని నిరీక్షించుచుండెను. హనుమంతుడు వచ్చెను. వైద్యశిఖామణి,

ఆ సంజీవి యొక్క రసం లక్ష్మణునికి త్రాగించెను. అప్పుడు జాంబవంతుడు, సుషేణునితో ఔషధం బాగానే ఉన్నది కాని త్రాగించుట సరిలేదు అని చెప్పెను. అప్పుడు వైద్యుడు త్రాగించునప్పుడు ఏమి ఇవ్వవలయును అని అడిగెను. జాంబవంతుడు రాముని పాదధూళి, ఈ ఔషధములో కలిపిన అన్ని చక్కబడును అని చెప్పెను. అట్లాగే పాద ధూళి కలుపబడెను. లక్ష్మణుడు మేల్కొనెను.

తరువాత రామరావణులకు భయంకర యుద్ధము జరిగెను. రావణుడు అలసిపోయెను. రాముడు, "రావణా! రేపు యుద్ధం చేయవచ్చు. ఈ రోజు మీరు అలసిపోయి ఉన్నారు. కనుక విశ్రాంతి తీసికొనండి" అని చెప్పెను. ప్రపంచ చరిత్రలో ఇలాంటి దృష్టాంతము ఎక్కడ లభించదు. రాముడు శత్రువులతో కూడ నిష్కపటముగాను మరియు ఉదారముగ నుండెను.

తరువాత కుంభకర్ణుని లేపగా, అతడు నన్ను ఎందుకు లేపినారని? అడిగెను. అప్పుడు రావణుడు అన్ని విషయములు చెప్పెను. కుంభకర్ణుడు, నీవు భగవంతునితో ఎందుకు విరోధించుచున్నావు. రాముడు సాక్షాత్తు పరమేశ్వరుడు అని పలికెను. రావణునకు కోపము వచ్చెను. అతను "నీవు నాకు చిన్నతమ్ముడవై యుండి, నాకే ఉపదేశము చేయుచున్నావు. ఇది నీ యొక్క దురదృష్టము, నీవు నా ఆజ్ఞను పాటించి, రామునితో యుద్ధం చేయుము" అని పలికెను.

చివరకు కుంభకర్ణునితో రామునికి భయంకర యుద్ధం జరిగెను. రాముడతనిని వధించెను. తరువాత ఇంద్రజిత్తునకు నీవు యుద్ధమునకు వెళ్ళవలసినదని చెప్పబడినది. అతడు నేను దివ్యరథంలో కూర్చొని వెళ్ళిన చిరస్థాయిగా ఉండి పోదునని తలంచెను. అలా ఆలోచించి అతను 'నికుంబల' యజ్ఞమును ప్రారంభించెను. రాముడు 'కామము మరియు మోహమును జయించుట చాల కష్టమని' చెప్పెను. 12 సం.లు ఎవరైతే ఆహారము, నిద్ర లేకుండ పూర్తి నిగ్రహము కలిగియుందురో అట్టివారు మాత్రమే ఇంద్రజిత్‌ను చంపగలరు. అందుచేత రాముడు,

లక్ష్మణునితో "నీవు యీ రావణ కుమారుని చంపుము" అని చెప్పెను.

లక్ష్మణునకు, ఇంద్రజిత్‌నకు భయంకరమైన యుద్ధము జరిగెను. చివ రకు ఇంద్రజిత్ యొక్క తల తెగిపోయెను. దేవతలు మరియు గంధర్వులు వేయి పుష్పముల వర్షము కురిపించిరి. లక్ష్మణుడు హనుమంతునితో వెళ్ళి, రామునికి నమస్కరించెను. ఇంద్రజిత్ భార్య సులోచన రాముని వద్దకు వచ్చి, నమస్కరించి ప్రార్థించెను. కరుణామూర్తి అయిన రాముని ఆదేశంపై భర్త యొక్క తల ఆమెకు లభించెను. ఆమె పతివ్రతవారి. భర్త తలను పొంది సహగమనం చేసెను.

## 63. నా రాక్షసులందరికి ముక్తి లభించును :-

ఇంద్రజిత్ మృతుడయిన కారణంగా రావణుడు ఏడ్చుచుండెను. రావ ణుని పత్ని మండోదరి, అతనికి మీరు రామునితో విరోధం పెట్టుకొనవద్దని చెప్పెను. అప్పుడు రావణుడు, నేను ఒక్కడినే, రాముని ధ్యానించిన, నా ఒక్కడికే ముక్తి లభించును. మా వంశములో నున్న యీ రాక్ష సులు ఆయన పేరు తలంచరు. అందుచేత రామునితో యుద్ధం చేస్తూ చేస్తూ వారి ప్రాణం పోయిన అందరికి ముక్తి లభించును. ఇది తెలుసు కొని, నేను వంశం మొత్తమునకు శుభము కలుగజేయుటకు, రామునితో విరోధము పెట్టుకొనినాను అని మండోదరితో చెప్పెను.

చివరకు రావణుడు యుద్ధం చేయుటకు బయలుదేరెను. ఆకాశంలో దేవతలు, గంధర్వులు అందరు రామరావణ యుద్ధం చూచుటకు వచ్చిరి. రావణునకు 10 తలలు కలవు. అతని నాభిలో అమృతం కలదు. ఇద్దరు వీరుల మధ్య భయంకర యుద్ధం జరిగెను. రావణుడు చాలసార్లు చచ్చిపోతూ తప్పించుకొనెను. చివరికి రాముడు అగ్నేయాస్త్రంతో రావణుని నాభి వద్ద నున్న అమృతమును ఎండింపజేసెను. తరువాత అతని 10 తలలు నరికి, చివరకు వధించెను. దేవగంధర్వులు జయ జయధ్వానములు చేసిరి. భగవంతుడు రావణునికి కూడ సద్గతినిచ్చెను. ఏ కారణంగానయిన జీవుడు ఈశ్వరునితో సంబంధము కలిపియున్నచో, అతనికి శుభం కల్గును. అతడు ఉద్ధరింపబడును.

ప్రభువు విభీషణునికి రాజ్యాభిషేకం చేసెను. మరియు రావణునికి విభీషణుని ద్వారా విధి ప్రకారము దహన సంస్కారము చేయించెను. అప్పుడు విభీషణుడు మీరు లంకలోనికి రావలసినదని కోరెను. అప్పుడు రాముడు నేను 14 సం.ల వరకు ఏ గ్రామములో కాని, పట్టణములలో కాని ప్రవేశించను. ఇది నా ప్రతిజ్ఞ. కాని లక్ష్మణుడుండవచ్చును. అని చెప్పెను. విభీషణుడు వానరులకు వస్త్రములు, ఆభరణములు యిచ్చి సన్మానించెను. సీతాదేవి అందముగ అలంకరించుకొనెను. శుచిగ స్నానం చేసెను. వానరులందరు సీతాదేవికి నమస్కరించమొదలిడిరి. అప్పుడు ప్రభువు సీతతో, నీవు నీ యొక్క పవిత్రతను రుజువు చేసికొనుటకు అగ్నిలో ప్రవేశించవలయును అనెను. సీత అగ్నిదేవునితో, "నేను పతి వ్రత ధర్మమును, సరిగా పాటించియున్న మరియు ఏ పరపురుషుని, ఎప్పుడైనను చింతన చేయకుండయున్నట్లయిన ఓ! అగ్నిదేవా! మీరు చందనము వలె చల్లబడి పోవుదురుగాక" అని ప్రార్థించెను. తరువాత సీతాదేవి, అగ్నిలో ప్రవేశించెను. అందఱు దుఃఖముతో ఎక్కడ సీత కొఱకు ఇంత పెద్దయుద్ధము జరిగినదో, అక్కడ రాముడు ఇలా ఎందుకు చేస్తున్నారని విచారించసాగిరి. ఇది రాముని యొక్క చిత్రమైన మహత్త్వము.

ఆ సమయంలో అగ్నిదేవుడు, సీతాదేవిని తీసికొని బయటకు వచ్చెను. మరియు రాముడు సీతాదేవిని స్వీకరించెను. తరువాత రాముడు, ఇంద్రునితో ఈ యుద్ధంలో రాక్షసులు నా యొక్క వానరులను అనేకమందిని చంపిరి. వారందఱు మరల జీవించవలయును. కనుక మీరు అమృతవర్షం కురిపించండి అని ఆజ్ఞాపించెను. దేవతలకు రాజైన ఇంద్రుడు, రాముని యొక్క ఆదేశమును శిరసావహించి, అమృతవర్షం కురిపించెను. వెంటనే వానరులందఱు పునర్జీవులై లేచిరి. తరువాత ఇంద్రుడు, ప్రభూ! మీరు అయోధ్యకు వెళ్ళండి. రాజ్యాభిషేక సమయంలో మిమ్ములను దర్శించుకొనుటకు వచ్చెదను అని చెప్పెను. అప్పుడు రాముడు ఇప్పుడు 14 సం.లు పూర్తి అయినవి. నా తమ్ముడు భరతుడు ఇప్పుడు నన్ను ఎక్కువగ గుర్తు చేసికొనుచుండవచ్చును. త్వరగా అయోధ్యకు వెళ్ళవలయును

అని చెప్పెను.

తరువాత పుష్పక విమానంలో లక్ష్మణుడు మొదలుగా గల తన పరివారముతో, సీతారాములు కూర్చొనిరి. విమానం అయోధ్య వైపు వెళ్ళుచుండెను. రాముడు సీతతో ఒక్కొక్క స్థలం చూపించి, నేను ఇచ్చట రామేశ్వరుని ప్రతిష్ఠించినానని, ఇక్కడ నేను వాలిని చంపినానని మరియు ఇక్కడ సుగ్రీవునితో స్నేహం చేసినానని చెప్పెను. రాముడు దీని తరువాత ఇది చిత్రకూట పర్వతము. ఇక్కడ భరతుడు మనలను కలియుటకు వచ్చెను అని చెప్పెను. రాముడు హనుమంతునితో నీవు త్వరగా అయోధ్యకు వెళ్ళి, భరతునితో నేను వచ్చుచున్నట్లు వార్త అందజేయుము. రేపటికి చేరుదుమని చెప్పుమని చెప్పెను.

రెండవరోజు రాముడు మరియు సీత గంగను పూజించిరి. పల్లెరాజు గుహుడు వచ్చి రామునికి నమస్కరించెను. స్వాగత సత్కారములు చేసి వీడ్కోలు యిచ్చెను. తరువాత అందరు విమానంలో కూర్చొని అయోధ్య మార్గమున వెళ్ళుచుండిరి. సీతారాములు దివ్యదర్శనం పరమానందమ య్యెను. తోటి ప్రయాణీకులు, భక్తులు, పరిచారకులు, మహాభాగ్యంగా తలచిరి. మరియు సీతారాములకు జయజయధ్వనులతో స్తుతించుచు నమ స్కరించిరి. పూర్తి వాతావరణం ఆనందముతో నిండిపోయెను.

## ఉత్తర కాండము

### 64. రామరాజ్యము :-

అయోధ్య దగ్గరలోని నంది గ్రామములో భరతుడు నివసించుచుండెను. హనుమంతుడు అచ్చటికి వెళ్ళెను. భరతుని శరీరము చిక్కిపోయెను. 14 సం.ల వరకు అన్నం తినలేదు. సింహాసనముపై రాముని పాదుక లుంచెను. భరతుడు సీతారాముల నామజపము మరియు గుణకీర్తనలో తన్మయుడై ఉండెను.

భరతుడు రాముని స్మరించుచుండెను. లక్ష్మణుడు నాకంటె గొప్ప భాగ్యశాలి. ప్రభువు అతనిని తన సేవకై నియమించెను. ఇప్పుడు 14

సం.లు పూర్తి అగుచున్నవి. కనుక ఏదో ఒక వార్త రావలసి ఉన్నది అని గొప్ప ఆతృతతో శుభవార్తకై ఎదురు చూచుచుండెను. అంతలో హనుమంతుడు అచ్చటికి వచ్చి నేను రాముని దూతనని పరిచయము చేసికొనెను. మీకు నమస్కారించుచున్నాను. ప్రభువు రావణుని నాశనం చేసి, లక్ష్మణునితో జానకితో రేపు ఇచ్చటికి వచ్చును అను శుభవార్త చెప్పెను. ఇది విని భరతుడు అత్యంత ప్రేమతో హనుమంతుని ఆలింగనము చేసుకొనెను. భరతునికి అత్యంత ఆనందము కలిగి, కౌసల్యాదేవికి వార్త చెప్పుటకు పరుగెత్తెను. భరతుడు, కౌసల్య మొదలగు వారి ఆనందమునకు అవధులు లేకపోయెను.

ఈ సంతోషవార్త విని మొత్తం అయోధ్య ఆనందించెను. మరియు తమ శక్తి కొలది అలంకరించిరి. రాముని పాదరక్షలను భరతుడు శిరస్సున ధరించి సరయూనది ఒడ్డునకు వచ్చెను. దూరం నుండి విమానము కన్పించెను. సీతారాములు విమానం నుండి దిగుటతోడనే, అయోధ్య భూమికి మరియు ప్రజలకు నమస్కారించిరి. అందరి నేత్రములు ఆనంద భాష్పములతో నిండిపోయెను.

భరతుని చూడగనే రాముని నేత్రములు సజలమయ్యెను. నా ప్రియ సోదరుడు, భరతుడు ఇంత చిక్కిపోయెననుకొని భరతుని కౌగిలించుకొనెను. అప్పుడు ప్రజలు, వీరిలో భరతుడెవరో, రాముడెవరో పోల్చుకొనలేకపోయిరి. ఇద్దరి శరీరములు కృశించెను. మరియు ఒకే తీరుగా కన్పించెను.

రామలక్ష్మణులు మరియు జానకి ముందు వశిష్ఠునికి నమస్కారించి తరువాత కౌసల్య మొదలగు అమ్మలకు నమస్కారించిరి. అందరు పరమానందభరితులయ్యిరి. రాజరథము చక్కగ అలంకరింపబడెను. భరతుడు రథముతోలుచుండెను. అయోధ్య ప్రజలు కూడ ఆనందముతో నిండి, దివ్యదంపతులైన సీతారాములను దర్శించిరి.

ప్రభువు కైకేయి మందిరమునుండి వనవాసము ప్రారంభించెను. ముగింపుకూడ కైకేయి మందిరములోనే చేసెను. వైశాఖ శుక్ల సప్తమికి వశిష్ఠుడు, రాజ్యాభిషేకమునకు శుభముహూర్తం నిర్ణయించెను. అందరి

కంటె ముందుగా ప్రభువు ఆజ్ఞపై వానరులందరిని చాల గొప్పగా సన్మానించిరి. ప్రభువు భరతుని యొక్క శిఖను తన చేతులంతో తీసి వేసెను. మరియు తన శిఖను కూడ తీసివేసెను. తరువాత వశిష్ఠుడు వేదమంత్రములతో రామునికి రాజ్యాభిషేకం చేసెను. శుభముహూర్తంలో సీతాదేవితో రాముడు బంగారపు సింహాసనం మీద కూర్చొనెను. వశిష్ఠుడు రామునికి బొట్టు పెట్టెను. అనేక మంది సామంతరాజులు రాముని కలసి బహుమతులను సమర్పించుకొనిరి. ఆ సమయంలో భగవాన్ శంకరుడు కూడ వచ్చెను. సీతారాములను దర్శించిన తరువాత ఆయనకు పరమ సంతోషము కల్గెను. ఆయన తాను ధన్యుడయినట్లుగ భావించెను.

మీకు ఎలాంటి మైత్రి లభించిన అలాగే మీరు కూడ తయారయ్యెదరు. సాధువు మరియు మహాత్ములతో కలసిన వైరాగ్యము మరియు భక్తి యొక్క అనుభవము కల్గును. భక్తి పెరుగుటకు మహాత్ములతో సత్సంగము చేయువలయును.

సీత మెడలో ఒక సుందరమైన హారము కలదు. సీతాదేవి ఈ హారమును ఎవరికైన బహుమతిగ యిచ్చెదనని తలంచెను. అప్పుడు రాముడు నీవు ఎవరిపైన అధికప్రసన్నురాలివి అయినావో వారికి ఈ హారం ధరింపచేయుమని చెప్పెను. సీతాదేవి హనుమంతునికి ప్రసాదంగా హారమును ప్రసాదించెను.

రాముడి రాజ్యాభిషేకం జరుగుట వలన, ప్రజలు చాల సుఖముగా నుండిరి. రామరాజ్యంలో తమ కోరికకు విరుద్ధంగా ఏ జీవికి మృత్యువు సంభవించలేదు. ధన సంపాదనకు కూడ ధర్మము యొక్క మర్యాద యుండెను. అందరి యిండ్లలో సత్సంగము జరుగుచుండెను. ఎవ్వరు రోగగ్రస్తులు కాకపోవుటవలన వైద్యవృత్తి తక్కువనడచెడిది. అందరు సదాచారము నిగ్రహమును, మరియు మర్యాదను పాటించుచుండెడివారు. రామరాజ్యంలో ఎవరి గృహంలోను తగవులు వచ్చెడివి కావు అందుచేత న్యాయవాద వృత్తి కూడ చాల తక్కువ నడచెడిది.

ఒకసారి ఒక గూఢచారి వచ్చి, రామునితో మహారాజా! నేను ఇక్కడికి వచ్చుచున్నాను. త్రోవలో నాకు ఒక స్త్రీ కలిసినది. ఆమె రాముని స్త్రీని, రావణుడు 14 సం.లు ఇంటిలో నుంచుకొనెను. అయినప్పటికి రాముడు ఆమెను యింటిలో నుంచుకొనెను. రామునికి ఇంకొక స్త్రీ దొఱకలేదా? ఏమి? ఆమె లేకుండ రామునికి, ఆనందం లభించదా ఏమి? అని చెప్పుచున్నదని చెప్పెను. రాముడు ఈ లోకాపవాదము విని దుఃఖించెను. ఇది కూడ శ్రీరాముని మహిమయే!

ఇష్టదేవత ఎవరైన, ఏ ధర్మమును పాటించినప్పటికి రాముని సేవ తప్పక చేయువలయును. పురుషుని నడవడి రామునివలె నుండవలెను. స్త్రీ యొక్క నడవడి సీతాదేవివలె నుండవలయును. మనుష్యుడు స్వధర్మమును పాటించినప్పుడే అతనికి శాంతి లభించును. రాముని కథ విని రాముని గుణములను జీవితంలో ఆచరించుటకు ప్రయత్నించవలయును. మరియు ఆయన మర్యాదను పాటించవలయును. అప్పుడు పాపం నశించును. మరియు మనస్సు శుభ్రపడును. ఇప్పుడు కూడ కొంతమంది వైష్ణవుల గృహములలో ప్రభువు యొక్క కీర్తన జరుగుచుండును. వారి గృహములలోనికి కలియుగం ప్రవేశింపలేదు.

## 65. మీరు ఎవరై ఉన్నారు :-

రాముని సేవించకుండ జీవితం సఫలంకాదు. హనుమంతుడు రామునికి గొప్ప సేవచేయుచుండెను. ఆయన రాముని కోర్కెను తెలిసికొనగల్గెడివాడు. దాని ననుసరించి తగిన సమయములో సేవచేసెడివాడు. సీతాదేవికి మా కొఱకై హనుమంతుడు ఏ సేవ మిగుల్పుటలేదనిపించెడిది. రాముడు "ఈ హనుమంతుడు నాకు చాల సేవజేసెను. నేను యితనికి ఋణపడియున్నాను. ఇందుమూలముగ ఇతను సేవ చేసినందులకు ప్రతిఫలం యివ్వవలయునని" చెప్పుచుండెను.

సీతాదేవి, లక్ష్మణుడు, భరతుడు వారిలో వారే రేపటినుండి రాముని సేవ మనం చేయువలయునని నిర్ణయించుకొనిరి. రెండవరోజు హనుమంతుడు సూర్యోదయము కాగానే సేవచేయుటకు మందిరమునకు వచ్చెను.

అప్పుడు భరతుడు ఈ సేవ పెద్దన్న నాకు యిచ్చెనని నీవు పాదుకలను స్పృశించుటకు ఏమీ అవసరం లేదని చెప్పెను.

రాముడు స్నానం చేయుటకు వెళ్ళెను. అప్పుడు హనుమంతుడు, నేను పీతాంబరము రామునకు యిచ్చెదనని తలంచెను. అప్పుడు సీత వచ్చి ఈ సేవ నా భాగములోనికి వచ్చినదని చెప్పెను. నిస్పృహోయుడ యిన హనుమంతుని కొఱకు ఏ సేవ మిగిలి ఉండలేదు. హనుమంతుని జీవితమే రాముని సేవించుటకు. అమ్మా, మీరు కొంచెము కోపగించు కొన్నట్లున్నారు. నన్ను సేవ ఎందుకు చేయనివ్వుటలేదని హనుమంతుడు అడిగెను. అప్పుడు సీతాదేవి అన్ని సేవలు పంచుకొన్నాము. మరియు నీ కొఱకు ఏ సేవలు కొంచెము కూడ మిగులలేదని చెప్పెను. అప్పుడు హనుమంతుడు భగవంతునికి, ఆవలింత వచ్చినప్పుడు నేను చిటిక వేసె దనని చెప్పెను. ఇప్పటివరకు హనుమంతుడు భగవంతుని పాదములను చూచుచుండెను. ఇప్పటి నుండి భగవంతుని ముఖారవిందము చూచు చుండెను.

హనుమంతుడు ఎల్లప్పుడు రాముని వద్ద కూర్చుని ఉండును. రాముడు భోజనం చేయుచుండెను. మరియు సీతాదేవి వడ్డించునప్పుడు హనుమం తుని మీరు ఇక్కడి నుండి వెళ్ళమని చెప్పెను. అప్పుడు హనుమంతుడు భగవంతునికి ఆవలింత వచ్చినప్పుడు అది ఎలా తెలియునని అడిగెను. నేను చిటిక ఉపయోగించవలయును. చివరకు రఘునాధుడు నిద్రించెను. మరియు హనుమంతుడు వచ్చి కూర్చొనెను. తరువాత సీతాదేవి చెప్పగా అతను బయటికి వెళ్ళెను. ఇంటి కప్పుపై చిటిక వేయుచుండెను. రాముడు నా భక్తుడు హనుమంతుని బయటకు పంపినారని కోపగించు కొనెను.

ఒక వైష్ణవ దంపతులు గలరు. ఇంటిలో మూడవవ్యక్తి ఎవ్వరూ లేరు. పతి పత్ని రోజు భగవంతుని సేవ, స్మరణ చేయుచుండిరి. 14 సం.ల తరువాత వారికి ఒక పుత్రుడు కలిగెను. అప్పుడు వారిలో సంసారముపై ప్రీతి పెరుగుట వలన భక్తి యొక్క క్రమము తగ్గుచు

వచ్చెను. సంసార సుఖములో ఆటంకము కల్గినప్పుడు, ప్రభువు నాకు పరోక్ష పద్ధతిలో సుఖమును దయచేయుతలచినాడని తెలిసికొనవలయును.

భక్తుడు ఎంతవరకు మేల్కొనునో భగవంతుడు అంతవరకు నిద్రించడు. ఎందుకనగా భగవంతుడు భక్తుని గురించి రోజంతా ఆలోచించును. సీతాదేవి కంగారుపడి, మరియు కౌసల్యతో, రాముడు శ్వాస వదలినట్లు కనపడుచున్నదని చెప్పెను. ఆయన సహజమైన ఆనందములో లేడు. కౌసల్య మరియు వశిష్ఠుడు కూడ పరుగెత్తుకొని వచ్చిరి. వారు ఈ రోజు ఏదో చెడు జరిగినదని గ్రహించిరి. భగవానుని యొక్క భక్తుని ఎవరినో నొప్పించిరి. సీతాదేవి వశిష్ఠునితో హనుమంతుడు బాధపడుచు న్నాడని చెప్పెను. అప్పటినుండి రాముని యొక్క ఆరోగ్యము సరిలేదని చెప్పెను. వశిష్ఠుడు హనుమంతుని పిలిచి, సోదరా నీవు ఎవరవని అడిగెను. హనుమంతుడు శారీరకముగాను మరియు మానసికముగాను నేను సీతారాముల దాసానుదాసుడును, జీవబుద్ధితో నేను రాముని యొక్క అంశమును. మరియు ఆత్మదృష్టితో నాకు రామునికి ఏమి భేదము లేదు. రామభక్తుని ఈ జవాబు విని అందరు ఆశ్చర్యపడిరి.

రాముని చరిత్రలోని ఒక్కొక్క అక్షరం, విను వారియొక్క, మరియు చెప్పువారి యొక్క పాపములను భస్మమొనర్చును. రాముని కథ ఎవరు వర్ణించగలరు?. అది అపారము మరియు వర్ణింపనలవికానిది. ఆదర్శవంతమైన గుణములు కల్గిన సముద్రము వంటిది. భగవంతుని గుణములు అనంతం అయినప్పటికి క్లుప్తముగ రామకథ చెప్పబడినది. దీనిలో ఏ దివ్యత్వం కలదో, అది అంత గురుదేవుని అనుగ్రహమై యున్నది.

మహాపురుషులు ఎప్పుడు కూడ సత్కార్మను ముగించరు. జీవితంలో ఆఖరి శ్వాసవరకు, సత్కార్మ, రామనామజపం, సీతారాముల సేవ చేయుచుండవలయును.

ఇప్పుడు ఈ పవిత్రరామకథ చెప్పటంలో, వినటంలో, మరియు చదవటంలో, తెలిసి తెలియక ఏదయిన దోషం జరిగి ఉండినట్లయిన, తప్పులున్నట్లయినచో పరమాత్మ యొక్క దివ్యచరణములపై

భక్తిపూర్వకముగ సవినయముగ నమస్కారం చేయుచు మూడుసార్లు శ్రీహరియేనమః మంత్రమును బిగ్గరగా చెప్పండి. అట్లయిన దయాసాగరుడయిన ప్రభువు ఆపదలను మరియు తప్పులను క్షమించును. సీతారాములు అందరికి శుభము కల్గించుదురుగాక! సీతాపతి రామచంద్ర ప్రభువుకు జయ్!

మంగళం కోసలేంద్రాయ, మహనీయ గుణాబ్దయే!
చక్రవర్తి తనూజాయ, సార్వభౌమాయ మంగళం

ఓం నమః శివాయ

## ఓం నమః శివాయ

గ్రంథ ముద్రణకు ఆర్థిక సహాయమొనర్చిన ఈ క్రింది దాతలకు పరమాత్మ శ్రీ సీతారామచంద్ర ప్రభువువారి మరియు పూజ్యశ్రీ డోంగరే మహరాజ్ వారియొక్క దివ్యానుగ్రహం సదా ప్రాప్తించుగాక.

| | | |
|---|---|---|
| 1. | శ్రీ సోంపల్లి కోటయ్యగారు | కొవ్వూరు |
| 2. | శ్రీ కిషన్ చంద్ టికాన్ దాస్ తదానిగారు | హైదరాబాద్ |
| 3. | శ్రీ యం.వి. మురళీగారు | కొత్తగూడెం |
| 4. | శ్రీమతి కుందాల పిచ్చమ్మగారు | నకిరేకల్ |
| 5. | శ్రీ ఆర్. రమణయ్యగారు | మిర్యాలగూడెం |
| 6. | శ్రీ బంపాల మాలకొండయ్యగారు | మిర్యాలగూడెం |
| 7. | కీ.శే. దేవినేని రత్తయ్య, సీతారావమ్మగార్ల జ్ఞాపకార్థం | భట్లపెనుమర్రు |
| 8. | కీ.శే. ఆరి రామమూర్తిగారి జ్ఞాపకార్థం | మద్దిపాడు |
| 9. | శ్రీ దుర్గాశంకర్ శార్దాగారు | కొత్తగూడెం |
| 10. | శ్రీ కె. నరసింహారావు గారు | కొత్తగూడెం |